S. V. University Oriental Series-No. 16

సాధారణ సంపాదకుడు :

డైరెక్టర్, యస్. వి. యు. ఓ. ఆర్. ఇన్స్టిట్యూట్

అమలాపురపు సన్న్యాసి కవి విరచిత

సర్వాంధ్ర సార సంగ్రహము

(పద్యరూప నిఘంటువు)

పరిష్కరణ - టీకా రచన

డా॥ కె. జె. కృష్ణమూర్తి, ఎం. ఎ., పిహెచ్.డి.,

రీడర్ ఇన్ తెలుగు

యస్. వి. యు. ఓ. ఆర్. ఇన్స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ

ప్రాచ్య పరిశోధన సంస్థ

తిరుపతి

1987

S. V. University Oriental Series-No. 16

సాధారణ సంపాదకుడు :

డైరెక్టర్, యస్. వి. యు. ఓ. ఆర్. ఇన్‌స్టిట్యూట్.

అమలాపురపు సన్న్యాసి కవి విరచిత

సర్వాంధ్ర సార సంగ్రహము

(పద్యరూప నిఘంటువు)

పరిష్కరణ - టీకా రచన

డా॥ కె. జె. కృష్ణమూర్తి ఎం. ఏ., పిహెచ్.డి.,

రీడర్ ఇన్ తెలుగు

యస్. వి. యు. ఓ. ఆర్. ఇన్‌స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ

ప్రాచ్య పరిశోధన సంస్థ

తిరుపతి

1987

ప్రథమ ముద్రణ - 1987

500 ప్రతులు

© శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము

తిరుపతి - 517 502

ఆంధ్రప్రదేశ్

This book is printed with the grant-in-aid under the Central Government Scheme of Financial Assistance to voluntary organisations, educational institutions, libraries etc., for preservation, listing, cataloguing, evaluation, publication of manuscripts.

ముద్రణము :

భాగ్యంక్వాలిటీ ప్రింటర్స్

48-బి. రామానుజ అయ్యరు వీధి

మద్రాసు - 600 021

Dr. D. Sridhara Babu,
Director-in-Charge,
S. V. U. Oriental Research Institute,
TIRUPATI-517502.

PREFACE

It is a great pleasure to bring out the publication in Telugu, called "The Sarvāndhrasāra Saṅgrahamu" in the Sri Venkateswara University Oriental Series. In Indian literary tradition we come across the books on different Śāstras, written in verse-form with which the Indian Scholarship thought the memorisation of it becomes easy. In Indian linguistic tradition in the individual regional languges, this spirit reflects. Particularly in the Telugu literature we find many an example in this respect. The present publication is a lexicon written by Amalāpurapu Sannyāsi Kavi in Telugu verse-form. Among the other writings of this author, the Śatakas, the Prabandhas and the other literary forms have their due place. He is the śaivite author which fact mirrors in the dedicative verses of his work. It is very appropriate here to compliment the editor, Dr. K. J. KrishnaMoorthy, Reader in Telugu, S. V. U. Oriental Research Institute, who followed certain critical methods to edit the work. He edited this work of three chapters containing 589 verses with his thorough knowledge and experience with the following methods:

a) The corrections of scribal as well as grammatical errors and also errors of metres.

b) Giving the references as footnotes with cross-references from the Āndhra Bhāshārṇava, the Veṅkaṭeśāndhra, the Śabdaratnākara etc.

c) Giving the purport of the work by writing a ṭikā which gives notes and makes things clear to the reader by explaining all passages of this versified lexicon in Telugu.

d) The ordering of the words in the fashion of the Amarakośa by grouping them under one key-word which is well-known.

e) In the end, the Alphabetical Index is given for the benefit of the students of Telugu Lexicography. Dr. K. J. Krishna Moorthy, an experienced researcher in the area of Telugu language and literature is to be complimented for his laudable effort in this editing work.

I also thank the Government of India for the financial aid for the scheme of preservation and publication of the manuscripts with which the present work could be able to see the light.

పీఠిక

'సర్వాంధ్రసార సంగ్రహ'మనెడి యీ పద్యరూప నిఘంటువు రచయిత అమలాపురపు సన్న్యాసి కవి. శ్రీకాకుళము జిల్లాలో బొబ్బిలికి సమీపమునగల పాలతేరను గ్రామము ఇతని జన్మస్థలము. అనంతర కాలమున ఈ కవి సారస్వత పోషకులగు కిమ్మూరి వంశీయుల సంస్థానమైన సాలూరు[1]నందు స్థిరపడెను. సాలూరునకు సమీపమందలి వేగవతీ నదీ తీరమున వెలసియున్న పంచముఖేశ్వరుడు ఈ కవి యిష్టదైవము. గంగమాంబ, కాశీపతి యితని తల్లిదండ్రులు. విద్యాగురువు కట్టమూరి కామేశ్వర కవి; దీక్షాగురువు కల్యాణము త్రిపురాంతకుడు.

1. కవి :

శైవకవివర్యుడు, కులాల కుల సంజాతుడునైన సన్న్యాసి కవి' తుమురాడ పాపన్నశాస్త్రి (క్రీ. శ. 1770-1850) వంటి సమకాలీన విద్వత్కవీంద్రులచేతను, దేవులపల్లి చంద్రయ్యవంటి స్వశిష్యులచేతను సముచితముగా, ఉదాత్తముగా ప్రశంసింపబడినాడు.[2] ఆ ప్రశంసాపద్యముల (సీస మాలికల) వలన ఈ కవివర్యుని గూర్చిన మఱికొన్ని విశేషములు తెలియుచున్నవి :

i) సన్న్యాసికవి పద్య, గద్యమయములైన హరకథలను విబుధ సంఘములు బళిబళీ! యని ప్రస్తుతించునటుల శ్రావ్యముగా చదివి వివరించు నైపుణ్యము గలవాడు.

ii) లలితమౌ నాటకాలంకార సాహితీ చతుర వైభవము, సకల జనామోద సంధానకరమైన ఆంధ్రభాషా విలాసము, గోస్తనీ పరిపాక కోమల కవితా చమత్కార భూరి సామర్థ్యము—ఇవి యన్నియు కలిగి, విద్యలలో జాణయైన విద్వల్లలాముడు.

---

1. ఇదియు శ్రీకాకుళము జిల్లాలోదే. ఇది నేడొక తాలూకా కేంద్రము.
2. చూ. i) A Triennial Catalogue of Manuscripts, Vol. IV-Part 3-Telugu, G. O. M. Library, Madras (1934), పుటలు: 1439–1441. ఈ 1441 వ పుటలో నొక సీసమాలిక కలదు.
   ii) R 581 (Paper), ముఖలింగ శతకము etc., S. V. U. O. R. I. Library, Tirupati, పుట 86. ఈ పుటలో నింకొక సీసమాలిక యున్నది.

iii) ధర్మైక విపుల తాత్పర్యమెుప్పగా కాశీ మొదలైన పుణ్యక్షేత్ర ములకు యాత్రలు సలిపి, ఆ యా అధిదైవములపై శతకములు మొదలైన భక్తిరసమయ స్తుతి రచనలు కావించిన భక్తవరేణ్యుడు

iv) అఖిలవ్రతాధికమయిన నిత్య సోమవార మహావ్రతమును నిర్వహించిన శైవ దీక్షాధురంధరుడు.

v) అకలంక వృత్తిని సకలాంధ్రభాషా విశేషజ్ఞుడై, నిజ శిష్య సంచయమునకు మహాముద మొదవునట్లు కరతలామలకముగా అన్ని విద్యలను గఱపిన వివేకాత్ముడు.

vi) శ్రీమద్రామాయణ గ్రంథమును వ్రాసి, శ్రీరామ పట్టాభిషేకమును నిర్వహించిన ధన్యుడు.

vii) శాలివాహన శకాబ్దములు కరగజర్షి విధుసంఖ్య (౧౭౮౨) దగు రౌద్రివత్సర చైత్ర శుద్ధనవమీ మిత్రపుత్ర వారము (శనివారము)నాడు, 'ఇట్టి పురుషుండు ధాత్రిగలడె ! యనుచు జనులెల్ల నొక్కటై యభినుతింప'గా, సముజ్జ్వలముగ లింగైక్యమొందినాడు.

2. కాలము :

సన్న్యాసికవి లింగైక్యమందినట్లు తెల్పబడియున్న పైకాలము క్రీ. శ. 1860 మార్చి 31 వ తేదీ శనివారమునకు సరియగుచున్నది.[3] ఈ కవి తాను రచించిన 'సోమవాసర మాహాత్మ్యము'యొక్క అవతారికలో సాలూరు పాలకుడగు నొక సన్న్యాసిరాజును పేర్కొనియున్నాడు:[4]

సీ. ధారుణి యాబదియారు దేశములలో
ధృతి నొప్పు బర్బరదేశమందు
సన్యాశి జనపాల చంద్ర సంరక్షిత
సాలూరు పట్టణస్థల సమీప

---

3. See: An Indian Ephemeris, Vol VII, Page 122.
4. చూ. R 828 (b) (Palm-leaf) సోమవారవ్రత మాహాత్మ్యము, S. V. U. O. R. I. Library. Tirupati, leaf No. 5.

వేగవతీ తీర విమలతరోద్యాన
వాటికాకేళీ నివాసుడైన
పంచముఖేశుని భక్తితో కృతినాయ
కుని జేసి సత్కవిజనులు మెచ్చ

గీ. నే ప్రబంధంబు రచియింతు హృద్యములర
తప్పులున్నను ఒప్పులు తగ నొనర్పు
మంచు పంచముఖేశుని అభినుతించి
జనులు బొగడంగ జేతు షష్ఠ్యంతములను

పై సీసపద్యమున పేర్కొనబడిన 'సన్న్యాసి జనపాల చంద్రుడు' సాలూరు సంస్థానాధిపతియు, కిమ్మూరి రామచంద్రరాజు జ్యేష్ఠపుత్రుడును, 'అభినవ భోజుడు'గా కీర్తింపబడినవాడు నయిన సన్న్యాసిరాజే (క్రీ. శ. 1801-1830)గాని, వేఱొకడు కాడు. సన్న్యాసికవిని ఉదాత్తముగా ప్రశంసించియున్న తుమురాడ పాపకవిని కావ్య రచనకు ప్రేరేపించినవాడును ఈ సన్న్యాసి రాజే[5] యనుట నిస్సంశయము. కావున ఈ రాజు సాలూరును పాలించు చుండిన కాలమునకే సోమవాసర మాహాత్మ్యాది ప్రబంధములను రచించు చుండిన అమలాపురపు సన్న్యాసికవి క్రీ. శ. 1785 ప్రాంతమున జనన మందియుండునని నిశ్చయముగా భావింపవచ్చును. ఇందువలన ఈ కవి వర్యుని జీవితకాలము క్రీ శ. 1785-1860 సంవత్సరముల నడుమ విస్తరిల్లి నట్లు నిర్ణయింపబడినది.

3. కృతులు :

'శ్రీమత్పంచముఖేశ్వరానశ్వర శశ్వదనుకంపా సంపాదిత కవిత్వ మహత్త్వ సంపత్సంపన్ను'డైన[6] సన్న్యాసి కవీంద్రుడు రచించిన అనేక కృతులలో నేటికి తెలియవచ్చినవి ఈ క్రిందివి :

---

5. చూ. 'ఆంధ్ర సంస్థానములు – సాహిత్య పోషణము,' డా॥ తూమాటి దొణప్ప, ఎం ఏ., పి.ఎచ్. డి., ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, వాల్తేరు (1969), పుటలు 498 & 502.

6. చూ. 'సర్వాంధ్రసార సంగ్రహము,' ఆశ్వాసాంత గద్య.

1) శ్రీముఖలింగశతకము (వంశధారా నదీతీరమందలి ముఖలింగ క్షేత్రమున నెలకొనియున్న ముఖలింగేశ్వరునిపై రచింపబడిన కృతి. ద్విప్రాస కలది. 108 కందములు).

2) పంచముఖేశ శతకము (శతకమంతయు ఏకప్రాస. 'పరమకృపా రస నివేశ ! పంచముఖేశా !'—అను నాల్గవ పాదము మకుటము. 101 కందములు).

3) పంచముఖేశ్వర ప్రభు శతకము (109 చంపకోత్పలమాలలు).

4) గౌరీరమణ శతకము (శతకమంతయు 'ఏకప్రాస.' 'కైలాస నగేంద్రరమణ ! గౌరీరమణా !'—అనెడి చతుర్థపాదము మకుటము. 101 కందములు).

5) శివశతకము (దుష్కరప్రాస, 128 కందములు).

6) కాశీవిశ్వనాథ శతకము (కవి కాశీక్షేత్రమున కేగినపుడు రచించిన కృతి. 'భూరిగుణయూథ ! కాశికాపుర సనాథ ! విదళితామర్త్యరిపుయోధ ! విశ్వనాథ !'— అను మకుటము గలది. 116 సీసములు).

7) యోగావళి (కవి రామేశ్వర క్షేత్రమున కేగినపుడు రచించిన కృతి. 'రామేశా !'— అని మకుటము, 30 కందములు).

8) పంచముఖేశలింగ ద్వాత్రింశత్తు (32 సీసములు. 'భుజగ కేయూర ! సాలూరు పురవిహార ! ఈశ ! భవభంగ ! పంచముఖేశలింగ!'— అని మకుటము).

9) రుద్రాక్ష మాహాత్మ్యము (మూడాశ్వాసముల శైవప్రబంధము, పంచముఖేశ్వరున కంకితము).

10) సోమవాసర మాహాత్మ్యము (మూడాశ్వాసముల శైవప్రబంధము, పంచముఖేశ్వరున కంకితము).

11) గుండయ్య చరిత్రము (శైవప్రబంధము, పంచముఖేశ్వరున కంకితము).

*12) సర్వాంధ్రసార సంగ్రహము (మూడాశ్వాసముల పద్యరూప నిఘంటువు. పంచముఖేశ్వరున కంకితము).

4. ప్రకృత రచన :

పై కృతులలో వివరిదైన సర్వాంధ్రసార సంగ్రహము సాలూరు సంస్థానాధిపతియగు కిమ్మూరి సన్న్యాసిరాజు (క్రీ. శ. 1801-1830) నకు జ్ఞాతియు, వరుసకు సోదరుడునైన కిమ్మూరి జగన్నాథరాజు (క్రీ. శ. 1820-1890)[7] ఆదేశానుసారము రచింపబడినది. ఈ గ్రంథనామము కూచిమంచి తిమ్మకవి (క్రీ. శ. 18 శతాబ్ది పూర్వార్ధము) రచించిన 'సర్వలక్షణ సార సంగ్రహ' నామధేయమును పోలియున్నది. తిమ్మకవి తనగ్రంథము 'అదివరకు తెనుగులో వెలసిన సర్వలక్షణముల సారముయొక్క సంగ్రహము'— అనెడి యభిప్రాయము వ్యక్తమగునట్లు నామకరణమొనర్చిన పద్ధతిలోనే, సన్న్యాసి కవియు తనగ్రంథము 'సర్వాంధ్ర (దేశ్య, తద్భవముల) శబ్దముల సారముయొక్క సంగ్రహము' — అను భావము స్ఫురించు రీతిని ఈపేరు పెట్టెనని తోచుచున్నది.

ఈ పద్య నిఘంటువులో అవతారికా భాగమున 39, ప్రథమాశ్వాసమున 196, ద్వితీయాశ్వాసమున 229, తృతీయాశ్వాసమున 125—వెరసి 589 గద్య పద్యములు గలవు. అవతారిక, అశ్వాసాద్యంత భాగముల యందలి 58 గద్య పద్యములు పోగా, మొత్తము 531 పద్యములలో ఈ నిఘంటువు విస్తరించియున్నది. వీటిలో సీసము, కందము, తేటగీతి, ఆటవెలది తఱచుగను, చంప, కోత్పల, మత్తేభ, శార్దూలములు మిగుల విరళముగను ప్రయోగింపబడియున్నవి.

---

* 'ప్రమథమాలిక' యను మఱియొక గ్రంథమును గూడ ఈ కవి రచించియున్నట్లు 'వీరశైవాంధ్ర వాఙ్మయము'నందు పేర్కొనబడినది.

చూ. 'వీరశైవాంధ్ర వాఙ్మయము,' శిష్టా రామకృష్ణశాస్త్రి, (శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ ఇన్స్టిట్యూట్ స్టడీస్ – No. 6, తి. తి. దేవస్థాన ప్రచురణము - 1952), పుట-213.

7. చూ. 'ఆంధ్ర సంస్థానములు—సాహిత్య పోషణము', పుట 504.

5. రచనా ప్రణాళిక :

ఈ నిఘంటువు అంతకుమున్ను తెలుగులో వెలసిన ప్రాచీన పద్య నిఘంటువుల రచనా ఫక్కిక ననుసరించియే రచింపబడినది. సన్న్యాసికవి యీ విషయమును క్రింది పద్యమున తెలిపియున్నాడు.[8]

క. చెప్పెడిదేమున్నది? మును
జెప్పిన గ్రంథములు చూచి చెప్పఁదొణఁగితిన్
ఒప్పుగ నే నేతత్కృతి;
తప్పులు గల్గినను దీర్పఁదగుఁ గవివర్యుల్. —31 పద్యము.

పై పద్యమున తెల్పినటుల సన్న్యాసికవి చూచిన మునుపటి గ్రంథములలో—అనగా పూర్వ నిఘంటువులలో—అత్యంత ముఖ్యమైనది నుదురుపాటి (కోటి) వెంకనకవి (క్రీ. శ. 18 శతాబ్ది పూర్వార్ధము) రచించిన 'ఆంధ్రభాషార్ణవము' తెనుగునందలి పద్య నిఘంటువు లన్నింటిలోను పరిమితియందు ప్రసిద్ధియందు పెద్దదిగా పేరుగాంచిన యీ నిఘంటువులో ప్రఖ్యాతసంస్కృత నిఘంటువగు 'అమరకోశము' నందువలెనే మూడు కాండల విభజనము, ఆ యా కాండములయందలి వర్గముల క్రమము అమరియున్నవి. ఒక విధముగా నిది 'యమరకోశము'నకు తద్భవ, దేశ్య పద ఘటితమగు అనువాదమని చెప్పదగును. ఇందువలననే దీనికి 'ఆంధ్రామరకోశ' మనెడు ప్రసిద్ధనామాంతర మేర్పడినది.

సర్వాంధ్ర సార సంగ్రహము రచనా ప్రణాళిక మొదటి నుండియు పై 'ఆంధ్రభాషార్ణవము' యొక్క అడుగుజాడలలో (అత్యంత సంగ్రహీకరణదృక్పథముతో) కొనసాగియున్నది. అయినను, ఈకవి 'వేంకటేశాంధ్రము'[9] వంటి తదితర నిఘంటువులను సైతము ఎడనెడ సంప్రతించియున్నాడనుటకు, మఱి కొన్ని క్రొత్త పదములను సేకరించి, వానికి గతి కల్పించినాడనుటకును ఈ కృతిలో నిదర్శనములు కలవు.

---

8. చూ. సర్వాంధ్రసార సంగ్రహము, కృతిరచనా ప్రస్తావన, పుట 9.
9. ఈ నిఘంటు రచయిత గణపవరపు వేంకటకవి. ఈయన కాలము క్రీ. శ. 17 వ శతాబ్ది మధ్యభాగము.

సన్న్యాసికవి ఆంధ్రభాషార్ణవమునందువలెనే తన గ్రంథమునను మూడు విభాగములు పాటించి రచించియున్నాడు. అందులో మూడు కాండము లున్నట్లే, ఇందులోను మూడాశ్వాసము లున్నవి. కాని, అందులో వలె, సన్న్యాసికవి తన గ్రంథములో వర్గములను నిర్దేశింపలేదు. తన గ్రంథమును మిగుల సంక్షేపించి రచించు నుద్దేశమే యిందులకు కారణమై యుండును. సర్వాంధ్రసార సంగ్రహములో అట్లు వర్గములను వాచ్యముగా పేర్కొనక పోయినను, అమలాపురపు కవి వేంకనార్యుని ఆంధ్ర భాషార్ణవము నందలి వర్గముల క్రమమునే యనుసరించి తన రచనను కొనసాగించి యున్నాడు. కాని, ఆ యా వర్గముల నన్నిటిని అశ్వాసములుగా వింగడించుటలో మాత్రము ఒకటి రెండు ముఖ్యములగు మార్పులను కావించి యున్నాడు

అమలాపురపు సన్న్యాసికవి, ఆంధ్రభాషార్ణవమున ఆదినుండి ద్వితీయ కాండమందలి తొలి యైదు వర్గముల (భూ, పుర, శైల, వనౌషధి, సింహాది వర్గముల) వరకుగల మొత్తము పదునాలు వర్గములకు సంబంధించిన విషయములను ప్రథమాశ్వాసముగను, ద్వితీయకాండమున శేషించిన మనుష్య, బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్గములలో వైశ్యవర్గము వరకుగల నాలుగు వర్గముల విషయములను ద్వితీయాశ్వాసముగను, ద్వితీయ కాండము చివరనున్న శూద్రవర్గమును తృతీయకాండము మొదటనున్న విశేష్యనిఘ్న, సంకీర్ణ నానార్థవర్గములతో జతపఱచి —ఈ నాలుగు వర్గములను తృతీయాశ్వాసముగాను వింగడించియున్నాడు. మఱియు తృతీయ కాండము తుదినున్న అవ్యయ, క్రియావర్గములను రచింపక వదలి యున్నాడు. ఇట్లు చిట్టచివరి రెండు వర్గములను రచింపనందున సర్వాంధ్ర సార సంగ్రహమునందలి తృతీయాశ్వాసము పరిమితిలో తొలి రెండిటికన్న మిగుల చిన్నదైనది

6 కృతి ప్రాముఖ్యము :

సర్వవిధముల సంస్కృతీ వాఙ్మయానుసారియై వరలిన ఆంధ్ర సారస్వతమున, నిఘంటు రచన సైతము ఆ అడుగుజాడలలోనే కొనసాగినది. ఛందోనిబద్ధత, వర్గవిభజనము:—మొదలగు సామాన్య లక్షణము

లిందులకు నిదర్శనములు. అయితే, ఆదికావ్యమగు ఆంధ్రమహాభారత మవతరించిన ఐదాఱు శతాబ్దులకుగాని, తెలుగున నిఘంటు రచన ఆరంభింప బడలేదు. ఇందులకు ప్రధానహేతువు లివి :

i) ఆంధ్రసాహిత్యము తత్సమ పద ప్రచురమైయుండుటవలన సంస్కృత భాషా వైదుష్యము, అమరకోశాది సంస్కృత నిఘంటువుల యందు ప్రావీణ్యము — అనునవి ప్రాచీనాంధ్రకావ్యముల అవగాహనకు అవసరమైన అర్థావబోధమును, రచనావ్యాసంగమున కావశ్యకమగు పునః ప్రయోగ దక్షతను ప్రసాదింపజాలినవై యుండుట.

ii) ఇక, తత్సమేతరమగు తెలుగు భాషయందలి ప్రావీణ్యము కవిత్రయాది ప్రాచీన కవిపుంగవుల కృతులను క్షుణ్ణముగా పరిశీలించుట ద్వారా సమకూర్చుకొను వీలుండుట.

ఇట్లుండగా, శివకవుల దేశికవితోద్యమము, మఱికొందఱు మహాకవుల దేశీయతాదరము — కారణములుగా ఆంధ్రమున జానుతెనుగుపై అభిరుచి పెంపొంద జొచ్చినది. ఈ యభిరుచియే కాలక్రమేణ, కావ్యమంతయు అచ్చ తెనుగులో రచింపవలయుననెడి కుతూహలమును కవులలో రేకెత్తించినది రానురాను అదియొక రచనా ప్రక్రియగా రూపుదాల్చినది క్రొత్తదైన యీ 'అచ్చతెనుగు కావ్య రచనాప్రక్రియ' అందించిన ప్రేరణతో మఱికొందఱు కవులు తెలుగులో నిఘంటు రచనకు పూనుకొనిరి. అట్టి నిఘంటు రచయిత లలో (నేటికి తెలియవచ్చినంతవఱకు) ఆద్యుడు కవి చౌడప్ప (క్రీ. శ. 17 వ శతాబ్ది ప్రారంభకాలము). 'చౌడప్ప సీసములు' – అనెడి లఘు నిఘంటువు ఈతని రచన. తెలుగులో ఇట్టి పద్యరూప నిఘంటువులు ఇంచు మించు ముప్పదియున్నవి. వీనిలో కొన్ని యీనాటికిని అముద్రితములు గానే మిగిలియుండుట శోచనీయమైన సంగతి. అట్టివాటిలో, ఇపుడు ప్రచు రింపబడిన యీ 'సర్వాంధ్రసార సంగ్రహము' కూడ నొక్కటి.

---

10. చూ. 'తెలుగు నిఘంటువుల పరిశీలన', (అముద్రిత సిద్ధాంత గ్రంథము- శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము),
డా॥ టి ఉషారాణి, ఎమ్. ఏ., పిహెచ్. డి., పుటలు 288 & 289.

'అడిగిన యర్థంబు నంతయు సమకూర్చు. నడిగిన తత్క్షణం బమర నిచ్చు' నట్టి అకారాదిక్రమ నిఘంటువులు బహుళ ప్రచారము నొందియున్న ఆధునికయుగమున ప్రాచీన పద్యరూప నిఘంటువుల ప్రయోజనము స్థూల దృష్టికి అంత ముఖ్యముగా గోచరింపకపోయినను, భాషా చారిత్రక పరిణామ దృక్పథమున నివి పరిగణనీయమగు విలువకలవి యను విషయము నిస్సందేహము. మఱియు, ఆధునిక నిఘంటు నిర్మాణమున ప్రధానోపకరణములుగా పాత్రవహించినవి, వహించుచున్నవి—ప్రాచీన పద్యరూప నిఘంటువులే యనునది ఇట స్మరింపదగిన యంశము. పైగా, పద్యస్ఫూర్తితో గూడిన భాషా పైదుష్యమునకు ప్రాచీన పద్యనిఘంటువులు శరణ్యములనెడిమాట తిరుగులేని వాస్తవము!

అట్టి పద్య నిఘంటువులలో నొకటైన ఈ సర్వాంధ్రసార సంగ్రహము ఇంతకు మునుపు పేర్కొనినటుల ప్రసిద్ధమగు ఒక ప్రాచీన నిఘంటువునకు (ఆంధ్ర భాషార్ణవమునకు) సంగ్రహీకరణముగా రూపొందియుండుట, ఇది కళింగాంధ్ర కవులలో 'మఱుగున పడిన మాణిక్య'మైన అమలాపురపు సన్న్యాసి కవీశ్వరుని అముద్రిత కృతిరత్నములలో నొకటైయుండుట — ఈ యంశములు ఆంధ్ర వాఙ్మయమున దీని ప్రాముఖ్యము నినుమడింపజేయుచున్నవి. ప్రశస్తమైన యీ ప్రాముఖ్యమే ఈ కృతి పరిష్కరణ కార్యమునకు ప్రేరకము, ప్రోత్సాహకమునై వెలసినది.

7. పరిష్కరణ :

ఈ గ్రంథపరిష్కరణమున కాధారమైనది శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాచ్యపరిశోధన సంస్థ గ్రంథాలయమునందలి (R 611-Paper) అను సంఖ్యగల ఒకే యొక వ్రాతప్రతి. దీని స్వరూప వివరణ మిది:

కొలతలు: 27.5 సెం. మీ., x 24 సెం. మీ., 103 పుటలు, పుటకు 20 పంక్తులు గలవు. వ్రాత యొక మోస్తరు. అక్షర దోషము లున్నవి. ఇది నందబలగ (బొబ్బిలి ప్రాంతము) వాస్తవ్యుడైన తెన్నేటి పెద్దసన్న్యాసి శర్మగారి యొద్ద నుండిన ప్రతిననుసరించి 1919 నవంబరు— 1920 జనవరి మధ్యకాలమున వ్రాయబడినది వ్రాయసకాని పేరు లేదు. గ్రంథాంతమున—

Compared with the original manuscript
K. Sambamurthy Sastri
15-2-20

అని లిఖింపబడి యున్నది.

పై వ్రాతప్రతిని యథాతథముగా 'కాపీ' చేసికొని, ఒక్కొక్క పద్యమున గల పర్యాయ పదముల స్వరూపమును 'ఆంధ్రనామ సంగ్రహము' వంటి పూర్వనిఘంటువులందలి పదములతో సరిపోల్చి పరిశీలించుచు, ఆయా పదముల యర్థమును వివేచించుకొనుచు, పరిష్కరించు పనికి పూనుకొని కొనసాగించుచుండగా, అనతికాలముననే ఇది నుదురుపాటి వేంకనార్యుని 'ఆంధ్రభాషార్ణవము'నకు అత్యంతసన్నిహితముగా నున్నదను విషయము విదితమయ్యెను. అట్లే మఱికొంత మేర పరిశీలింపగా, ఇది యాంధ్ర భాషార్ణవమునకు సంగ్రహీకరణరూపమైయున్నదను యథార్థము వెల్లడియైనది. ఈకారణముచే నీగ్రంథమును పరిష్కరించు పనిలో పాఠస్వరూపనిర్ణయము విషయమున ఆంధ్రభాషార్ణవమును 'పలుకుతోడు'గా స్వీకరించుట జఱిగినది.

ఇందునిమిత్తమై సంప్రదించిన ఆంధ్రభాషార్ణవముద్రిత ప్రతులు రెండు :

i) క్రీ. శ. 1900 సంవత్సరములో పరవస్తు వేంకట రంగనాథ అయ్యవారలుగారిచే సంపాదింపబడి, విశాఖపట్టణము ఆర్ష ప్రెస్సునందు ప్రచురింపబడిన ప్రతి.

ii) క్రీ శ. 1931లో చెన్నపురియందు వావిళ్లవారిచే ప్రకటితమైన ప్రతి.

పైరెండు ప్రతులను పరికించి చూడగా, పరవస్తువారి ప్రతియే అమలాపురపు సన్న్యాసికవియొక్క సర్వాంధ్రసారసంగ్రహమునకు మిగుల సన్నిహితమై యుండుట గోచరించినది పరవస్తు వారి ప్రతిని, తొమ్మిది వ్రాత ప్రతులను శోధించి ముద్రించినట్లును, ఆ వ్రాతప్రతులన్నియు నొక్కరీతినె తప్పులు కలిగియున్నట్లును అందలి భూమికలో ప్రకాశకులు పేర్కొనిరి దీనినిబట్టి, యించుమించొకే రీతిగ నున్న ఆ వ్రాత ప్రతులన్నియు ఉత్తరాంధ్ర దేశము (విశాఖపట్టణము, శ్రీకాకుళము, గంజాం మండలముల ప్రాంతము)న వ్యాప్తిలో నుండినవే యని దృఢముగా నూహింపవచ్చును.

పరవస్తు వారి ప్రతి ముద్రితమైనకాలము (క్రీ శ 1900) నకు ఏబదియేండ్ల మునుపు (క్రీ. శ. 1850 ప్రాంతమున) సాలూరున జీవించి యుండిన సన్న్యాసికవి స్వకీయ నిఘంటువును రచించుట కాధారముగా గైకొనియుండిన అంధ్రభాషార్ణవము వ్రాతప్రతియు ఆ యుత్తరాంధ్ర ప్రాంతమున ప్రచారములో నుండిన వానిలో నొకటై యుండుననుట నిస్సంశయము. ఇట్లు, సన్న్యాసి కవి చూచియుండిన అంధ్రభాషావర్ణవ ప్రతియు, పరవస్తువారు శోధించిన తొమ్మిది ప్రతులును ఒకే ప్రాంతమందలి యొకే కుదురునకు చెందినవై యుండినందువలననే పరవస్తువారి అంధ్రభాషార్ణవ ప్రతి సర్వాంధ్రసార సంగ్రహమునకు మిక్కిలి సన్నిహితముగా నుండుట తటస్థించినది.

పై వ్రాత ప్రతిని పరిష్కరించుటలో అవలంబించిన పద్ధతులు సంగ్రహముగా ఈ దిగువ క్రోడీకరింప బడుచున్నవి:

i) వలపల గిలక (శీషఁము), సొంజ్ఞ, పొంజుల కమ్మ—ఇత్యాది ప్రాచీన లేఖన సంప్రదాయ రూపములు (Scribal tradition) నేటి లేఖన విధానమున కనుగుణముగా శీర్షము, సంజ్ఞ. పంజుల కమ్మ—ఇత్యాదిగా సవరింపబడినవి.

ii) లేఖకుని యొక్క భ్రాంతి, ఏమఱుపాటు, అజ్ఞత—మున్నగు కారణములవలన ఈ ప్రతిలో ఎడనెడ దొరలియున్న అక్షర, శబ్ద దోషములు (ఒక అక్షరమునకు వేఱొక యక్షరమును. ఒక పదమునకు మఱియొక పదమును వ్రాయుట వంటివి), గుణితమునకు, ఒత్తులకు సంబంధించిన దోషములు—మొదలయిన వ్రాత తప్పులు (Slip of the pen) ఇందు సరిదిద్దబడినవి.

iii) ఈ ప్రతి వ్రాయసకాడు లక్షణజ్ఞుడైయుండినందున, ద్రుతసంధి, గసడదవాదేశము, యడాగమము--మున్నగాగల వ్యాకరణ నియమములు, అరసున్న, శకటరేఫము, దంత్య చ, జలపై '—' గుర్తు మొదలగు చిహ్నములు ఇందు చోటు చేసికొన్నవి. కాని, ఈ నియమానుసరణము ఈ ప్రతి యందంతట నొకే విధముగా నుండక, కొన్నిచోటుల లక్షణ విరుద్ధముగను, మఱికొన్ని చోట్ల లక్షణము నంతగా పాటింపని (వ్రాతప్రతులలో సర్వసాధారణముగ గోచరించుచుండు) సహజ ధోరణిలోను కొనసాగినది.

ఇది పద్యరూప నిఘంటువు గావున, ఇందంతట నొకే విధమైన లక్షణ సమన్వయము నెలకొనియుండుట సముచితమనెడి యభిప్రాయముతో ఇందుగల లక్షణాతిక్రమణములు ఈ కవి హృదయమున కనుగుణముగానే సవరింపబడినవి. ముఖ్యముగా నిందు దుస్సంధులు, అనవసర యడాగమములు గల చోట్ల విసంధి పాటింపబడినది. దంత్య చ, జలపై '-' గుర్తు నుంచుట నేడు వాడుకలో లేనందున, ప్రకృత పరిష్కరణలో అది విడువబడినది.

iv) తదితర పద్య నిఘంటువులయందువలెనే ఈ నిఘంటువులోను ఆ యా పర్యాయపదములు (తద్భవ, దేశ్యములు) 'అంశముల' (Items) క్రమమున కూర్పబడియున్నవి. అనగా, ఒక 'యంశము'నకు జెందిన పదము లెల్ల ఒకేస్థలమున పేర్కొనబడియుండు నన్నమాట. వాటి చివర ఆ 'అంశము' యొక్క నామధేయమును తెలియజేసెడు సంస్కృత (తత్సమ) పదము కూర్పబడియుండును* అటు పిమ్మట మఱియొక 'అంశము'నకు సంబం

* తెలుగు నిఘంటువులలో నిట్లు తెలుగుపదముల చివర సంస్కృత పదములను అర్థవివరణకొఱకు సమకూర్చు పద్ధతిని తొలుత ప్రవేశపెట్టిన నైఘంటికుడు గణపవరపు వేంకటకవి—

"సీ॥ శ్రీకరంబుగను దేశీయముల్ తద్భవ
ములు తెనుగుపదములు గలయఁజేర్చి

....

....

సీసములుగ విరచించి యాహ్వయముల
తుదలందు సంస్కృతపదము లునిచి"

—వేంకటేశాంధ్రము, 2 ప.

పైడిపాటి లక్ష్మణకవి మున్నగు తదనంతర నిఘంటు రచయిత లెల్లరును పైపద్ధతినే అనుసరించియున్నారు—

"తే॥ దేవమానవ స్థావర తిర్యగాఖ్య
వర్గులోనరింతు నానార్థవర్గుగూడ
వర్గములుగాఁగఁ గూర్తు నాహ్వయములందు
నిడుదు వివరించునెడల సంస్కృతపదంబు"

— ఆంధ్రనామ సంగ్రహము, దేవవర్గు, 4 ప

ధించిన పర్యాయపదములు ప్రసక్తములగుచు, నిట్లే ఒకయంశము త...
వేఱొక అంశముగా నిఘంటువు కొనసాగుచుండును.

ఈ ప్రతిలో ఆ యా పర్యాయ పదములను, 'అంశ' నామ ధేయములను స్పష్టముగా నిర్దేశించు విరామచిహ్నము లేవియు లేవు. ఇందువలన ప్రతి పర్యాయపదము చివర కామా (Comma), అంశనామము తుదను సెమికోలను (Semi-Coln), విసంధి గావింపబడినచోట అడ్డుగీత (Hyphen) — ఇత్యాది విరామ చిహ్నములు నెలకొల్పబడినవి.

v) ఈ పరిష్కరణమున ఆవశ్యకమైన స్థలములయందు అధోజ్ఞాపికలు (Foot-Notes) చేర్పబడియున్నవి. అట్టివానిలో సన్న్యాసికవి యాంధ్ర భాషార్ణవమును సంక్షేపించుటలో శబ్దస్వరూప విషయమున, అర్థావగాహనమునను పొరబడిన చోటులు, ఛందోనిర్బంధమువలన ప్రాప్తించిన విపరీత సంధిరూపములు, అర్థనిర్దేశకములైన సూచనలు, 'ద్వంద్వగతి' వంటి ఛందోవిశేషముల వివరణలు మొదలైనవి కలవు.

vi) ఈ గ్రంథమున ప్రతిపద్యమునకు పిమ్మట నీయబడిన టీక పరిష్కర్త సమకూర్చినది. ఈ టీకా రచనమున ప్రధానముగా ననుసరించిన విధానమిది :

ఎ) పద్యములో ఒక యంశమునకు ఒకేపర్యాయపద మీయబడి యుండినచో, టీకలో—

"తొడుకు సాహిణి = శివుఁడు" (చూ. పుట 12)

అను రీతిని సమానార్థక (Is equal to) చిహ్నమున కెదురుగ అర్థమీయబడినది.

బి) మూలమున పర్యాయపదము లొకటికన్న నెక్కువగా నుండిన యెడల, టీకలో—

"కిత్తు, ముక్కాలి—అగ్ని పేళ్ళు" (చూ. పుట 14)

అను విధమున ఆ పర్యాయపదముల చిట్టచివర అడ్డుగీత— (hyphen) చిహ్నము నుంచి, 'ఫలానా అంశము పేళ్లు' అని బహువచనములో అర్థమొసగబడినది.

ఈ టీకా రచనలో సౌలభ్యదృష్టితో విసంధి పాటింపబడినది.

టీకను సమకూర్చుటలో వేంకటేశాంధ్రము, ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్ర భాషార్ణవము -- అను పద్య నిఘంటువులు, బ్రౌణ్యము, సూర్యరాయాంధ్రము, శబ్దరత్నాకరము, ఆంధ్ర వాచస్పత్యము—అనెడు అకారాది నిఘంటువులు, అట్లే, ఆంధ్రభాషార్ణవమునకు శ్రీ పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు రచించి, ఇటీవల(1979లో)ప్రచురించిన 'అచ్చతెలుగుకోశ' మనెడి వ్యాఖ్యయు పరిష్కర్తకు ఉపకరించినవి.

చిట్టచివర, ఈ పరిష్కరణ కార్యమున కంగముగా ఈ గ్రంథాంతమున చేర్పబడిన అకారాది పదసూచిక గమనింపదగినది.

"ఉత్తమ కవిత్వమందే చిత్తము
మత్కవిత నట్లు చేకొనుడు బుధుల్ !
నెత్తమ్మి పూసరుల, సుమ్మెత్తల
నొకభంగి శివుడు మెచ్చడె మదిలో.

శివకృతియగుటన్, మామక కవనము
నిస్సారవృత్తిగా జూడకుడీ !
లవమాత్ర సుధారసముం దవుల
బవిత్రములుగావె దర్భలు పుడమిన్."*

—అమలాపురపు సన్న్యాసికవి.

---

* చూ. రుద్రాక్షమాహాత్మ్యము (R No. 534- తాళపత్రప్రతి) అవతారిక, శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ, తిరుపతి.

కృతజ్ఞతలు

ఈ గ్రంథ పరిష్కరణలో నుపయోగించు నిమిత్తము తమ గ్రంథాలయమునందలి ఆంధ్రవాచస్పత్య నిఘంటువును, వ్వరవస్తు వారు క్రీ శ. 1900లో ప్రకటించిన ఆంధ్రభాషార్ణవమును అడిగినదే తడవుగా నొసంగిన గురువర్యులు, సహృదయులు ఆచార్య జీరెడ్డి, చెన్నారెడ్డి ఎమ్.ఏ., పిహెచ్.డి., (Ex-Director, S. V. U. O. R. Institute) గారికి—

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ తెలుగు అధ్యయన శాఖ యందలి 'తెలుగు నిఘంటువుల పరిశీలనము'—అను అముద్రిత సిద్ధాంత గ్రంథమును సంప్రతించుట కనుమతించుటతోపాటు, ఈ నిఘంటు పరిష్కరణ కార్యమున నన్ను మిగుల ప్రోత్సహించిన గురువర్యులు, సహృదయులు ఆచార్య జి. యన్ రెడ్డి, ఎమ్.ఏ., ఎమ్ లిట్ ,పిహెచ్.డి , (Ex-ViceChancellor S. V. University) గారికి—

ఈ యముద్రిత నిఘంటువును Central Government Scheme of Financial Assistance for preservation, publication etc,, of manuscripts ప్రణాళిక క్రింద ప్రచురించు నిమిత్తము పరిష్కరించుట కంగీకరించిన ఆచార్య యస్. శంకరనారాయణన్, ఎమ్ ఏ , పిహెచ్ .,డి, Ex-Director, S.V.U.O.R Institute) గారికి— ఈ గ్రంథ మీ విధమున ముద్రణ నొందుటలో ప్రధాన ప్రోత్సాహకులు డా॥ డి. శ్రీధరబాబు, ఎమ్.ఏ.,పిహెచ్.డి., (Director -in- Chrarge, S. V. U. O. R. Institute) గారికి—

టీక వ్రాయుటలో నుపకరించిన సుప్రసిద్ధ నిఘంటువుల రచయితలకు, వ్యాఖ్యాతలకు, ఆధునిక నిఘంటువుల నిర్మాతలకు —

ఈ గ్రంథ ముద్రణమున కనుమతించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాధికారులకు—

నా హార్దిక కృతజ్ఞతాభివాదములు.

ఈ గ్రంథము నీ రీతిగా ముద్రించిన భాగ్యం క్వాలిటీ ప్రింటర్స్ (మదరాసు) అధినేత శ్రీ జి. వీరబ్రహ్మం గారికి, వారి ముద్రణాలయ సిబ్బందికి నా కృతజ్ఞతలు.

ప్రభవ కార్తిక పౌర్ణమి
తిరుపతి,
5-11-1987

కె. జె. కృష్ణమూర్తి.

సర్వాంధ్రసార సంగ్రహము

విషయ సూచిక

ప్రథమాశ్వాసము (1-99)

ఇష్టదేవతాస్తుతి	....	1
గురు నుతి	....	3
సుకవి నమస్కృతి	....	4
కుకవి తిరస్కృతి	....	5
కవి వంశవర్ణనము	....	5
కృతి రచనా ప్రస్తావన	....	7
షష్ఠ్యంత కందములు	....	9

గ్రంథారంభము—

స్వర్గ వర్గము	....	11
వ్యోమ, దిగ్వర్గములు	....	17
కాల వర్గము	....	21
ధీ వర్గము	....	26
వాగ్వర్గము	....	30
శబ్దాది వర్గము	....	35
నాట్య వర్గము	....	37
పాతాళభోగి వర్గము	....	43
నరక వర్గము	....	46
వారి వర్గము	...	47
భూమి వర్గము	....	56
పుర వర్గము	....	59
శైల వర్గము	....	64
వనౌషధి వర్గము	....	67
సింహాది వర్గము	....	84

ఆశ్వాసాంతము	....	98
ద్వితీయాశ్వాసము		(100-192)
మనుష్య వర్గము	....	100
బ్రహ్మ వర్గము	....	136
క్షత్రియ వర్గము	....	143
వైశ్య వర్గము	....	164
ఆశ్వాసాంతము	....	191
తృతీయాశ్వాసము		(193-237)
శూద్ర వర్గము	....	193
విశేష్య నిఘ్నవర్గము	....	210
సంకీర్ణవర్గము	....	224
నానార్థ పదాంతర్గత పద్యావళి (నానార్థ వర్గము)	....	228
ఆశంస	...	235
ఆశ్వాసాంతము	....	236
అకారాది పద సూచిక	—	239
తప్పొప్పుల పట్టిక	....	321

సర్వాంధ్రసార సంగ్రహము

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతా స్తుతి

ఉ. శ్రీమదమర్త్యశైవలిని శీర్షమునందున, శైలరాజక
న్యామణి వామభాగమున పార్శ్వమునం దనరారుచుండ, స్వే
చ్ఛామతి సన్నికర్షమున స్కంద గజానను లాటలాడఁగా
వేమఱు నాత్మ నుల్లసిలు వేలుపుఁ బంచముఖున్ భజించెదన్. 1

క. శర్వాణీ, జటీకృత
గీర్వాణీ, సంతత ప్రకీర్ణ ప్రణతాం
తర్వాణీ, నమోఘోజ్జ్వల
నిర్వాణీ గొలుతు నధికనియమస్ఫురణన్. 2

క. సేవించెద నే నిత్యము
పావనగుణసాంద్రు, నాత్మభక్తామృత పా
రావారచంద్రు, శత్రు మ
హీవల్లభగోత్రముదయేంద్రు నుపేంద్రున్. 3

క. గర్గవిభండకముఖముని
వర్గవినుత దివ్యచరణవనరుహయుగు శ్రీ
భార్గవిసఖ, కవినివహ
స్వర్గవిని నుతింతు మదినిఁ జతురత మెఱయన్. 4

క. సిజసలినాసనమున ని
ల్చి, జగత్సముదయమెల్లఁ జిరతరమహిమన్
సృజియింపుచు నలరెడు పం
కజగర్భు నుతింతు వాక్యకౌశలమొప్పన్. 5

మ. నిరతంబున్ భయభక్తి నెమ్మనమునన్ నిండార, జోహారు సే
తు ఋభుక్షాది నిలింపసంఘ నవచేతోనీరజాతాలికిన్,
పరిభూతాఖిలకల్మషాలి, కనుకంపాశాలికిన్, వారిజో
దరు నిల్లాలికి దేహకాంతి విజితోద్యన్మల్లి కామాలికిన్. 6

క. కరములు మోడ్చెద లంబో
దరునకుఁ, బాశాంకుశాదిధరునకు, ద్వైమా
తురునకు, మోదకసంగత
కరునకు విఘ్నాంధకారఖరకరున కొగిన్. 7

సీ. ఒకమాటు ధూర్జటిముకుటేందురేఖ కే
వల మోదకంబను వాంఛ దవిలి
యొకమాఱు హారుకంఠ చకచకద్యుతి పక్వ
జంబూఫలాపేక్ష సంక్రమించి
యొక తేప గిరిచాపు నురగహారంబులు
బిసకాండములటంచుఁ బ్రేమ గల్గి
యొకసారె త్రిపురారినృకపాలమాలికల్
మునుకొని యంత్రములని తలంచి

తే. వెసఁ దివియఁ జూచి శంకించు విఘ్నరాజు
నాశ్రితామరభూజుఁ బద్మాప్తతేజు
హాటకోపమశుభదేహు నాఖువాహు
ననుపమస్వాంతు శ్రీగజాస్యుని నుతింతు. 8

తే. భైరవుని, వీరభద్రుఁ, గుమారు, భృంగి,
నందికేశులఁ దలంచి, పురంద, రాగ్ని,
యమ, నిరృతి, వరు, ణానిల, యక్షనాయ,
కేశుల భజింతు నిర్గతక్లేశ మొప్ప. 9

గురు నుతి

క. సాయుజ్య మొందుటకు నిర
పాయు, ననఘు, నిర్వికారు, భవదూరు, ముని
ధ్యేయు, నమేయు, నజేయున్,
మాయాతీతవిభు నల్లమప్రభు నెంతున్. 10

క. సాధున్, నిరతమహాగుణ
యూథున్, గల్యాణకులపయోరాశి సుధా
నాథున్ ద్రిపురాంతకగురు
నాథున్ సేవింతు నెమ్మనంబున భక్తిన్. 11

క. గురుఁ గట్టమూరికుల సా
గరసోము, సుదీర్ణ పూర్ణకామున్ గామే
శ్వరనామోపాధ్యాయున్
జిరభక్తి దలిర్పఁగా భజించెద నిష్ఠన్. 12

సుకవి నమస్కృతి

సీ. వాగ్ధురీణాతీతు వల్మీకసంజాతు
భాసురాగమకళాభ్యాసు వ్యాసు
భవ్య నవ్య శ్రావ్య కావ్యత్రయ స్ఫుట
ఘటనామహోల్లాసుఁ గాళిదాసు
సారవిభారవి భారవి, ధీర వి
చారవివేకసుశ్లాఘు మాఘుఁ
బరవాదిజనతాహివరమయూరు మయూరుఁ
జారుసన్మార్గప్రచారుఁ జోరు
తే. ధర్మపరివర్తనాపరదండి దండి
ముదిత సర్వబుధాననాంభోజు భోజు
గురువిభవభూతి భవభూతి, మఱియు ధరణిఁ
గలుగు గీర్వాణకవుల నుత్కలికఁ దలఁతు. 13

సీ. నందితకవివర్యు నన్నయభట్టార్యుఁ
బృథులహృన్నివసితభీము భీముఁ
బండితహృత్పద్మభాస్కరు భాస్కరు
సురుచిరగుణరాజి సోమయాజిఁ
జిత్తవశీకృతశ్రీనాథు శ్రీనాథు
సత్కవిత్వవిలాసు శంభుదాసు
నమితవైభవభాస్వదమరేశు నమరేశు
బుద్ధిసురాచార్యుఁ బోతనార్యు

తే. సురుచిరయశోవిజితపూర్ణసోము సోము,
నాంధ్రకవితాపితామహుండాదిగాఁగఁ
గలుగు నాంధ్రకవీంద్రసంఘముల నెల్లఁ
బ్రౌఢి మీఱంగ సతతంబుఁ బ్రస్తుతింతు. 14

కుకవి తిరస్కృతి

క. క్షీరము దిగనాడి యస్పృ
క్ప్వారముఁ గమిఁ గ్రోలు పిణుఁజుపోలికఁ గవితా
సారస్య మెఱుఁగనేరక
నైరస్యమొనర్తు రుక్కునం గుకవిజనుల్. 15

వ. అని యిట్లిష్టదేవతా, గురు, సుకవి నమస్కారంబునుం గుకవి తిరస్కారంబును గావించి, యనంతరంబ కవి సమయ సిద్ధాచారంబగు మదీయవంశావతారం బభివర్ణించెద. 16

కవివంశ వర్ణనము

ఉ. ఈ యవనిన్ గడంక నుదయించెఁ గులాలకులాలఘుండు నా
రాయణ సంజ్ఞ, నాతని పురంధ్రియుగంబున జ్యేష్ఠపత్ని ల
క్ష్మియనఁ, బాపమాంబయన మించెఁ గనిష్ఠసతీవతంస, మా
మేము గుణాఢ్యయై యనుగమించె నిజేశునితోడ మెప్పుగన్. 17

క. ప్రథమ సతియందుఁ బుట్టిరి
పృథుయశు లమలాపురీకులీనులు శివభ
_క్తిధురీణులు మల్లనా
భిధ, కాశీపతుఁ నంగఁ బృథివి వెలుంగన్. 18

క. ఆ యిరువురిలో నగ్రజుఁ
డ యతధీయుతుఁడు మల్లనాఖ్యుండు సుభ
ద్రాయుపతిం బెండ్లాడెఁ; ద
దీయ సతీరత్న మేగె దివికిం బతితోన్. 19

సీ. అక్షయలక్ష్మమ్మృగాక్షీతిలక జఠ
రక్షీర జలధి వళక్షకరుఁడు
ఋక్ష హార్యక్ష రాప్యక్షమాభృ త్సుధా
చక్షుశ్శైవేంద్ర సదృక్షయశుఁడు
దక్షప్రియాత్మజాధ్యక్ష పూజావిధా
నాక్షణ దీక్షా విచక్షణుండు
సక్షత్రరాణ్ముఖీ వీక్షానుమోదకృ
ద్దాక్షిణ్యలక్షణ లక్షితాంగుఁ

తే. డనఁగ జగతీతలంబున నలరుచుండె
నతులపంచేంద్రియోత్కరోద్ధతిజిగీషి
వినిహతాంతరవిద్వేషి విగతదోషి
సతతసూనృతభాషి కాశనమనీషి. 20

మ. అల కాశీపతి గంగమాంబను వివాహంబయ్యెఁ; దత్సాధ్వి; సూ
నులఁ గాంచెన్ సువదాన్యుఁ జిన్నయఘనున్, సోమన్న,
సన్న్యాసినా
మ్ములఁ, బుత్రీతిలకంబులన్ సలువుఁన్ మోదంబు దీపింపఁ, బె
ద్దలసాంగత్య మొనర్చి నేఁ జెలఁగితిం దైన్యయుక్తసేవారతిన్. 21

క. గురు కట్టమూరి కామే
శ్వరకరుణావాప్తకవనసంయుతుఁడన్, శ్రీ
కరకన్నమాకళత్రుఁడఁ
బరఁగితి సన్న్యాసి యనుచుఁ బ్రజలు పొగడఁగన్. 22

కృతిరచనా ప్రస్తావన

సీ. శ్రీ కిమ్మురన్వయక్షీరపాథోరాశి
మేదురపూర్ణచంద్రోదయంబు
చంద్రశేఖరనృపచంద్రశేఖరకృత
ప్రబలనైర్మల్యతపఃఫలంబు
సీతమాంబాపురంధ్రీతిలకోజ్జ్వల
తరగర్భశుక్తిముక్తాఫలంబు
ఘనసంస్కృతాంధ్రలక్షణ గజాశ్వాస్యక్ష
పద రత్నశాస్త్ర సంపన్నిధాన

తే. మనుచు బుధులు నుతింపఁ బ్రఖ్యాతిఁ గన్న
శ్రీ జగన్నాథరాజబిడౌజు సమ్ము
ఖమున సర్వాంధ్రసారసంగ్రహ మొనర్తు
ననుచు విజ్ఞాపనమొనర్ప, నాత్మ నలరి. 23

క. లోకోపకార మీ కృతి
వే కావింపు మచితోక్తి వెలయఁగ నని త
ద్భూకాంతాగ్రణి విపుల ద
యాకలితస్వాంతుఁడగుచు నాజ్ఞాపించెన్. 24

క. తదనుజ్ఞ హృదంతరమునఁ
బదివేలుగ నేఁ దలంచి ప్రమదాంబుధిఁ దే
లి, దివారాత్రులు యావ
త్సదమల వాఙ్మధురిమకుఁ బ్రసన్నాస్యుఁడనై. 25

క. జలము విడిచి దుగ్ధముఁ గొను
కలహంసల భంగి సుకవిగణము లబద్ధం
బులు ద్రోచి, సుబద్ధంబులు
వెలయింపుదు రురుకవిత్వవిభవముఁ గన్నన్. 26

తే. వామలూరూద్భవుండు గీర్వాణమునకు,
నన్నపార్యుండు తెనుఁగునకెన్న నాది
యంచు వచియింపుదురు పెద్ద; లమ్మహాత్ము
లకుసమాజవిద్య మదినిఁ దలంప సువ్వో! 27

క. ఈ ధారుణిలో వారికి
నాధారంబెద్ది చూడ నామ్నాయములే;
సాధారణులకుఁ దద్వ్యా
చాధోరణు లాస్పదంబు సత్యము సుండీ! 8

తే. అంత జగదుపకారార్థమని తలంచి
కావ్యముల నొనరించిరి కాళిదాస
ముఖ కవీంద్రులు; శ్రీనాథముఖ్యు లాంధ్ర
పద్ధతులఁ దేటపఱచిరి ప్రాజ్ఞులగుచు. 29

క. అకలంక స్థిరబుద్ధిన్
సకలాంధ్రమః లరసి, కొన్ని శబ్దము లొకచో
సుకరముగఁ గూర్తు నొగిఁ, జం
ద్రకిరీటా! పాణిధృతవిధాతృకరోటా! 30

క. చెప్పెడి దేమున్నది? మునుఁ
జెప్పిన గ్రంథములు చూచి చెప్పఁదొణఁగితిన్
ఒప్పుగ నే నేతత్కృతి;
తప్పులు గల్గినను దీర్పఁదగుఁ గవివర్యుల్. 31

క. షష్ఠ్యంతంబులనుఁ జతు
ష్షష్ట్యుపచారములుగా వెసం గొనుము; భవ
న్నిష్ఠ్యాతపీటికాసం
తుష్ట్యాత్ముఁడ నగుదుఁ గోవిదులు మెచ్చంగన్. 32

షష్ఠ్యంత కందములు

క. గోత్రమణివస్త్యునకు, నుత
మైత్రేయ మృకండుపుత్ర మంకణ విశ్వా
మిత్రోదంక భరద్వా
జాత్రేయ వసిష్ఠ నారదాగస్త్యునకున్. 33

క. దహనాక్షునకున్, శ్రీమ
త్తుహినక్షోణీధరేంద్రదుహితృకుచయుగీ
నిహితమృగీమదకాశ్మీ
రహరిద్రాముద్రిత స్ఫురద్వక్షునకున్. 34

క. అనుపమనృత్తునకుఁ, జిరం
తననవహేమోర్వశీ ఘృతాచీ ముఖ వా
రనితంబినీమణీకృత
ఘననటనామోదిత ప్రకటచిత్తునకున్. 35

క. దేహద్యుతిహసితాభ్రధు
నీ హార పటీర హార నీహారగుఁ ది
వ్యాహారునకున్, మృదుల
వ్యాహారునకున్, ద్విషత్త్రివ్యాడపహారునకున్. 36

క. నిజ పార్శ్వ ద్వయగత నీ
రజసంభవ చక్రభృత్కరస్థిత వాల
వ్యజనప్రభూతవాత
వ్రజధూతశిరోజునకును, రవితేజునకున్. 37

క. అభినవ పంచముఖేశ
ప్రభునకు, జితమాద్యదిభసుపర్వాకులద్వి
డ్విభునకు, ఋభుశ్రై వాలి
న్యభికునకుం, దరుణశశిమహాచ్ఛభికునకున్. 38

క. అంకిత మొనఁగూరిచి, ని
శ్శంకన్ సర్వాంధ్రసారసంగ్రహము నిరా
తంకమతి బుధులు మెచ్చఁగ
డంకన్ రచియింతు నేర్పడర నెటులన్నన్. 39

గ్రంథారంభము

క. శ్రీపాలూరు సమాఖ్య పు
రీసవిధవిశాలనిర్ఝరీతీరవసీ
వాసా! జగదవనకళా
భ్యాసా! దుర్జన వినాశ! పంచముఖేశా! 1

వ. అవధరింపుము. 2

స్వర్గవర్గము

సీ. తోడుకుసాహిణి యన ధూర్జటి నీకగుఁ;
బెరుమాళ్లునాఁగ శ్రీహరికిఁ జెల్లు;
దుగినుఁడనంగను ద్రుహిణాఖ్య వర్తిల్లు;
నమ్మికయుంచన నంబిక తగు;
శేతేన్నిసై దోడునా రమయగుఁ; దూఁడు
గానపువార్వంబుగల నెలంత
యన వాణికి సమాఖ్యయగును; పగడపంటి
దొరయన గణపతి వఱలుచుండు;

తే. బెరయు ముద్దుగతల్లుల బిడ్డ యనఁగ
స్కందునకుఁ బేరు; మన్మథసంజ్ఞ దనరు
క్షోణితలమున డెందమ్ముచూలి నాఁగ
నందితామల సందోహ! నందివాహ! 3

టీ. తొడుకుసాహిణి = శివుఁడు; పెరుమాళ్ళు = శ్రీహరి; దుగినుఁడు = బ్రహ్మ; అమ్మిక = పార్వతి; రేజేనిసైదోడు = లక్ష్మీదేవి; తూఁడుగాసపు వార్వంబుగల నెలంత = సరస్వతి; పగడపంటిదొర = గణపతి; ముద్దుగ తల్లుల బిడ్డ = కుమారస్వామి; డెందమ్ముచూలి = మన్మథుఁడు.

సీ. సహకార కైరవాబ్జ ప్రసవములు, భృం
గజ్యాసనాథేక్షు కార్ముకమునఁ,
గదళికా నిర్గుండికా కుంద కుసుమముల్
కిసలయ శింజిని, బిసధనువునఁ,
బాటల వకుళ చంపక లతాంతములు, పు
ష్పారు కాసనము, హ్రీబేరగుణము,
మల్లికాశోకముల్ మంకెనవిరులు, నె
త్తమ్మితూఁడున్నారి, తలిరు వింటఁ,

తే. గేసర శిరీష సత్కేతకీప్రసూన
పటలి, చంద్రాతపము మౌర్వి, పచ్చవెన్ను
సింగిణిం బొల్చు నీ రీ తనంగునకును
పచంకోదండములు దగుఁ బంచవదన! 4

టీ. సూచన:—పై పద్యమున నైదు విధములైన మన్మథుని విండ్లు, ఆ విండ్లకు గల అల్లెత్రాళ్ళు, ఆ విండ్లయం దెక్కుపెట్టెడు పుష్పబాణములు పేర్కొనబడియున్నవి.

(i) మామిడి, తెల్లకలువ, తామర—పువ్వులు; తుమ్మెదల అల్లెత్రాడు; చెఱకు విల్లు.

(ii) అరఁటి, నల్లవావిలి, మొల్ల—పూవులు; చిగురాకుల అల్లెత్రాడు; తామరతూఁడు విల్లు.

(iii) పాదిరి, పొగడ, సంపెంగ—పూవులు; కురువేరు అల్లెత్రాడు; ఆరుకమను ఓషధితోఁగూడిన పుష్పముల విల్లు.

(iv) మల్లె, అశోకము, మంకెన—పూవులు; తామరతూఁటి యల్లెత్రాడు; చిగురుటాకుల విల్లు.

(v) పొన్న, దిరిసెన, మొగలి—పూవులు; వెన్నెల అల్లెత్రాడు; పచ్చ వెన్ను (స్త్రీవశీకరణౌషధముగా వాడు ఒక యోషధి) విల్లు. ఈ రీతిగా మన్మథునకు ఐదు కోదండములు చెప్పఁబడినవి.

సీ. పగటిజోతియనంగ భానుమంతుండొప్పు;
వెన్నెలగుత్తినా వెలయు విధుఁడు;
వేగంటి యనఁగను వృద్ధశ్రవుండగుఁ;
గిత్తు, ముక్కాలినాఁ గృష్ణవర్త్మ
దగు; దుంతయెక్కిరింతయనాఁగఁ గీనాశుఁ;
డెఱచిదిండియనంగ నెసఁగు నిర్భతి;
చను వాననేస్తకాఁడనఁ బాశి; గ్రుడ్డిక
న్నాదుశాయనఁగను శ్రీదుఁడలరుఁ;

తే. కడదెసతుపాసి, జడముడిగలదొర యన
వసుధ నీశానుఁడగు; బల్లవాలునా సు
దర్శనాభిధ గొజలును; దమ్మికంటి
బూరగొమ్మను నామంబు గేరుఁ బాంచ
జన్యమునకు శుకాలాప! శశికలాప! 5

టీ. పగటిజోతి = సూర్యుఁడు; వెన్నెలగుత్తి = చంద్రుఁడు; వేగంటి = ఇంద్రుఁడు; కిత్తు, ముక్కాలి—అగ్ని పేళ్ళు; దుంతయెక్కిరింత = యముఁడు; ఎఱిచిదిండి = నిరృతి; వాననేస్తకాఁడు = వరుణుఁడు, గ్రుడ్డికన్నాదుశా = కుబేరుఁడు; కడదెస తుపాసి, జడముడి గల దొర—ఈశానుని పేళ్ళు; బల్లవాలు = సుదర్శనాయుధము; తమ్మికంటి బూరగొమ్ము = పాంచజన్యమనెడు శంఖము.

సీ. తొడలు లేనుఁగుసై దోడునా గరుడుండు;
తెలిగిబ్బనాఁగ నంది తనరారు;
ముయ్యంచువాలునా మొనయు శూలమునకు;
నేమంబుఁ గన్న మన్నీని తల్లి
యనఁ జెల్లుచుండు వియత్తరంగిణికిని;
జన్నపుఁదిండ్లునాఁ జను సురలకు;
నెగడునా నెగడును నీటి దయ్యమునకు;
రక్కసులనఁగను రాక్షసులకు;

తే. బొమ్మరాకాసియనఁగను బొలుచు బ్రహ్మ
రాక్షసుండు; హుటాహుటినా క్షితిపయి
నమరు వేగమునకు; లిబ్బియన నిధాన
మలరుఁ; బూడుపు నిక్షేపమగు గిరీశ! 6

టీ. తొడలులేనను(గుసైదోడు = గరుత్మంతుఁడు; తెలిగిబ్బ = నంది; ముయ్యంచువాలు = త్రిశూలము; నేమంబుఁగన్నమన్నీనితల్లి = గంగానది; జన్నపుఁదిండ్లు = దేవతలు; నెగడు = నీటిదయ్యము (జలగ్రహము); రక్కసులు = రాక్షసులు; బొమ్మరాకాసి = బ్రహ్మరాక్షసుఁడు; హుటాహుటి = వేగము; లిబ్బి = నిధి; పూడుపు = భూమిలో దాఁచిపెట్టిన ధనము.

తే. వెల్లమేనుదు నేదారి, నల్లవలువ
దారియనఁగను, దుక్కివాల్దాలుపనఁగ,
దాఁటిడాల్మేటియనఁ, గప్పుటేటిగొంగ
యన హలాయుధునకు సమాఖ్యలు మహేశ! 7

టీ. వెల్లమేనుదునేదారి, నల్లవలువదారి, దుక్కివాల్దాలుపు, తాఁటిడాల్మేటి, కప్పుటేటిగొంగ—బలరాముని పేళ్ళు.

చ. కరువలి, మింటిచూలి, వలి, గాడుపు, వేఁకుల బుట్టి, చిల్వమే
తరి, సుడిగొట్టునా, నొడలితాలుపుచాల్కుసురైన దిట్ట నా,
మరునరదంబు నా, సురటిమట్టనఁ, దమ్మికొలంకుకాఁపు, జిం
కరవుతు, మబ్బుమార్తురనఁగా శ్వసనాఖ్యలగున్ మహేశ్వరా! 8

టీ. కరువలి, మింటిచూలి, వలి, గాడుపు, వేఁకుల బుట్టి, చిల్వమేతరి, సుడిగొట్టు, ఒడలితాలుపు వాలుకు + ఉసురైన దిట్ట, మరునరదంబు, సురటిమట్టు, తమ్మికొలంకుకాఁపు, జింకరవుతు, మబ్బుమార్తురు—వాయువుయొక్క పేళ్ళు.

క. ఈఁదరయన, నీఁదనఁగా
సాదరగతి శిశిరవాయుసంజ్ఞలు తగు; నం
తేఁ దెమ్మెర, పయ్యరయనఁ
గాఁ దనరున్ మందపవనకనదాఖ్య లిలన్. 9

టీ. ఈఁదర, ఈఁద—చలిగాలి పేళ్ళు; తెమ్మెర, పయ్యర—మంద మారుతమునకు పేళ్ళు.

సీ. వసుధ నూఱంచులవాలునాఁ, బిడుగడి
దమ్మునా వజ్రాయుధమ్ము తనరు;
బాసవాల్సామి బాబాయనఁ, దెలివారు
వంబన నుచ్చైశ్శ్రవంబు వెలయు;
నైరావతాభిధ యగును దెల్లని గౌర
నంగ, జౌదంతియనంగ; నీవి
మ్రాఁకునా దైవతానోకహంబు చెలఁగుఁ;
దలఁపుఱాయనఁగఁ జింతామణి తగు;

గీ. విన్నుప్రోలన, జేజేల వీడనంగ
స్వర్గమగుచుండు; నప్సరస్సంఘములరు
నచ్చరలనంగ; నమృతసమాఖ్యలు చవి,
వేలుపులబువ్వనాఁగను విధువతంస! 10

టీ. నూఱంచుల వాలు, పిడుగడిదము—వజ్రాయుధమునకు పేళ్ళు; బాసవాల్సామి బాబా, తెలివారువము—ఉచ్చైశ్శ్రవమునకు పేళ్ళు; తెల్లగౌరు,

చౌదంతి — ఐరావతమునకు పేళ్లు; ఈవి ప్రాఁకు = కల్పవృక్షము; తలఁపు ఱా = చింతామణి; విన్నుప్రోలు, జేజేల వీడు = స్వర్గలోకమునకు పేరులు; అచ్చరలు = అప్సరసలు; చవి, వేలుపులబువ్వ — అమృతమునకు పేళ్లు.

క. వెలియావు అనంగను *నొది
కిలఁబడు పసి యనంగ, వింటిగిడ్డి యనఁగ, వే
ల్పుల మొదవు, పుడుకుఁ దొడుకనఁ
దిలకింపఁగ నలరుఁ గామధేను సమాఖ్యల్. 11

టీ. వెలియావు, ఒదికిలఁబడు (వెలికిలఁబడు ?) పసి, వింటి గిడ్డి, వేల్పుల మొదవు, పుడుకుఁ దొడుకు — కామధేనువునకు పేళ్లు.

వ్యోమ, దిగ్వర్గములు

క. ఇల వెన్నునడుగునా నభ
మలరున్; యోగ్యముగ దిక్కు అన నాస దగున్;
వలపల, డాపల కడలనఁ
జెలఁగు నవాగుత్తరములు శీతాంశుధరా! 12

టీ. వెన్నుని యడుగు = ఆకాశము; ఆస = దిక్కు; వలపల కడ = దక్షిణపు దిక్కు; డాపల కడ = ఉత్తర దిశ.

---

* ప్రతిలో - వెతికిలఁబడు - అని యున్నది. ఇది 'ఒదికిలఁబడు' - అనుదానికి వ్యావహారిక రూపము.

సీ. తూరుపు, పడమరల్ దోచును బ్రాచీ, బ్ర
తీచులనన్ జగతీతలమున;
నమరు రోకయనఁ గోణము; నీరుమోపరి
నా మేఘుఁడొప్పు; మందారమనఁగ
మేఘావృతి తనర్చు; మెఱుపునా విద్యుత్తు;
ఉఱుమునా గర్జితం బొనరుచుండుఁ;
బిడుగునా నశనికిఁ బేరగుఁ; గొరడునా
రోహి ఛాహ్వయము ధారుణి నెసంగు;
తే. *నాడె లనఁగను వర్షోపలాభిధాన
ములు విరాజిల్లు; వఱపునా మొగి నవగ్ర
హంబునకు; రతనపు విల్లు అనఁగ నింద్ర
చాపము వెలుంగుఁ గాంచనశైలచాప! 13

---

* 'ఆడేలు' అను పదమునకు 'మొగిలుదొంతి' యను అర్థము 'ఆంధ్రభాషార్ణవము'న చెప్పఁబడియున్నది :

క. అడెలన, నాగడపలన, నాడెబలన మొగిలుదొంతి కలరును బేళ్లీ
మూఁడును; వడగండ్లంచును వాడుదురు కవు ల్కరకల వాగీశనుతా!

—1 వ కాండము, 73 ప.

ప్రకృత నిఘంటుకారుఁడు ఈ పద్యము నన్వయించుకొనుటలో భ్రమపడి, 'ఆడెలు' అనగా 'వర్షోపలము'లని పేర్కొనెను. కనుక 'ఆడెలు' అనగా "మెట్లవలె దొంతులుగా నేర్పడియుండు మబ్బుతునకల వరుస"—అనెడి యర్థము గ్రహింపఁ దగినది.

టీ. తూరుపు = ప్రాచీ దిశ; పడమర = ప్రతీచీ దిశ; రోక = మూల; నీరుమోవరి = మేఘుఁడు; మందారము = మబ్బులు అంతట వ్యాపించియుండుట; మెఱుపు = విద్యుత్తు; ఉఱుము = మేఘగర్జితము; పిడుగు = అశని; కొరడు = వక్రముగాఁ గాక, ఋజురేఖగా నుండెడు ఇంద్రధనుస్సు; ఆడెలు = వడగండ్లు (?); వఱపు = అనావృష్టి; రతనపు విల్లు = ఇంద్రధనుస్సు.

సీ. వాన యనంగను వర్షాఖ్య తగు; నది
విడువక పట్టినా జడియనఁదగుఁ;
బసవసయనునది ముసురనం గస మీఱు;
నల్పవర్షము సోనయనఁ దనర్చుఁ;
దూర, జల్లనఁగను ధారాభిధానమౌ;
దనువైన నదియె సూ చినుకనంగ;
జలబిందు నామంబు లలరు బొట్టులనఁ; దుం
పరలన నల్పశీకరము లెసఁగుఁ;

తే. దుట్రయన మంచుఁ బోలిన తూర దోఁచు;
వాన వెలిసినఁ జూరునఁ బడిన నీరు
బొట్లు, వంగుడు నాఁగ, నట్లోట్లు నాఁగఁ
బేరులు వహించు నోర! కర్పూర గౌర! 14

టీ. వాన = వర్షము; జడి = విడువక కురియు వర్షము; పసవస = ముసురు (మేఘములు ముసురుకొని కొన్ని దినములు వెలియక కురియు వాన); సోన = అల్ప వర్షము; తూర (తువర), జల్లు — వర్ష ధారకు పేళ్లు; చినుకు = స్వల్పమగు వర్షధార; బొట్టులు = నీటి బిందువులు; తుంపరలు = చిన్న చిన్న నీటి బిందువులు; తుట్ర = మంచువలె పడుచుండు తూరవాన; బొట్లు,

వంగుడు (వంగుళ్లు), నట్లొట్లు — వాన వెలిసిన పిమ్మట చూరునుండి పడుచుండెడు నీటి బిందువుల పేళ్లు.

తే. ఓలిమి యనంగ వ్యవధాన మొప్పుచుండు;
బిల్ల, బిల్లిక యనఁగను బింబములరు;
సవమునా నరయంగను సగము పేరు
శ్రితజనాధార ! శాంభవీచిత్తచోర ! 15

టీ. ఓలిమి = వ్యవధానము (అడ్డము); బిల్ల, బిల్లిక — బింబమునకు (గుండ్రని యాకృతికి) పేళ్లు; సవము = సగము.

సీ. బద్దె, పత్రె, పఱియ, ప్రప్పు, కొఱయనంగ
శకలాభిధానముల్ జరుగుచుండు;
జిగియన సుషమాఖ్య చెల్లును; జలగము,
సిరియనఁ గాంతికిఁ బరిఢవిల్లు;
వలువొందు భువిఁ దేఱునాఁగఁ బ్రసన్నత;
గుడియనఁ, బరిదినా, గుడుసనంగఁ
బరివేషనామముల్ పరఁగు; మినుకు, మించు,
తళుకు, నిగ్గు పలుకు లెల్లఁ
తే గిరణ నామంబులగుచుండు; మెఱుఁగు నాఁగ
ధరణి సుప్రభ రంజిల్లు; మిఱిమిడియన
దురవలోకప్రభ చెలంగుఁ దోరముగను
విబుధజనభవరుగ్వైద్య ! వేదవేద్య ! 16

టీ. బద్దె, పత్తె, పఱియ, ప్రప్పు (వ్రప్పు), కొఱ—ముక్కలపేళ్లు; జిగి = మిక్కుటమగు కాంతి; జలగము, సిరి—కాంతిపేళ్లు; తేఱు = ప్రసన్నమగుట; గుడి, పరిది, గుడుసు—సూర్య చంద్ర బింబముల చుట్టు ఏర్పడెడి మండలమునకు పేర్లు; మిసుకు, మించు, తళుకు, నిగ్గు — కిరణమునకు పేళ్లు; మెఱుఁగు = సుప్రభ (మంచికాంతి); మిఱిమిడి = చూడ శక్యముగాని కాంతి.

సీ. జోతియనంగ విఖ్యాతిఁ బ్రకాశమౌ;
　　　నెండనా నాతపం బెసఁగుచుండు;
　ఈరెండ, నీరెండ నా రెండు నొగిఁ గించి
　　　దాతపమగుఁ; దీంద్రమన, రుటమనఁ
　దీక్ష్ణసమాఖ్య వర్తిలు; వెక్కనా నుష్ణ
　　　సంజ్ఞయౌ; గోరువెచ్చ, నులివెచ్చ,
　తనువెచ్చనాఁగను జనుఁ గదుష్ణమునకు;
　　　నెండమావన మృగతృష్ణ వెలయు.

టీ. జోతి = వెలుతురు (ప్రకాశము); ఎండ = ఆతపము; ఈరెండ, నీరెండ—కొంచెమగు ఎండకు పేళ్ళు; తీంద్రము, రుటము—తీక్ష్ణమైనదనుటకు పేర్లు; వెక్క = ఉష్ణము; గోరువెచ్చ, నులివెచ్చ, తనువెచ్చ—కొంచెముగా వెచ్చనై యుండు దానికి పేళ్ళు; ఎండమావు = మృగతృష్ణ.

కాలవర్గము

తే. అదను, హదను అనంగను, తతియనంగఁ,
　దచనమన, సావియనఁగను దనరుఁ గాల
　నామధేయంబులకును బినాకహస్త!
　లలిత నిర్జర నిర్ఝరీ కలిత మస్త! 17

టీ. అదను, హదను, తతి, తచనము, సావి—కాలమునకు పేళ్ళు.

సీ. అవనిలోఁ దొలుకారు అన వర్షఋతువొప్పు;
మంచుకారనఁగ హేమంతఋతువు;
తనరును చలికాలమన శిశిరర్తు; వా
మనినా వసంతర్తు వొనరుచుండు;
వేసవియనఁగను వెలయును గ్రీష్మర్తు;
వుబ్బలిం, పావిరి యొప్పు నూష్మ;
పదపడి పాడ్యమి, విదియనాఁ, దదియనాఁ,
జవితినా నాలుగు సరవితోడఁ

తే. బ్రతిపదాది చతుష్టయంబు తగుచుండుఁ;
బారసియనంగ ద్వాదశి పరఁగు; బూదె
యనఁ జతుర్దశి; పున్నమయనఁగఁ బౌర్ణ
మాసి; యమవస నా దర్శయగు సితాంగ! 18

టీ. తొలుకారు = వర్షఋతువు; మంచుకారు = హేమంత ఋతువు; చలికాలము = శిశిర ఋతువు; ఆమని = వసంత ఋతువు; వేసవి = గ్రీష్మ ఋతువు; ఉబ్బలింపు (ఉమ్మలింపు), ఆవిరి—ఉష్ణతాపమునకు పేళ్లు; పాడ్యమి, విదియ, తదియ, చవితి—ఇవి వరుసగా 'ప్రతిపత్తు' మొదలగు తొలి నాలుగు తిథులకు పేళ్లు; బారసి = ద్వాదశి; బూదె = చతుర్దశి; పున్నమ = పౌర్ణమాసి; అమవస = దర్శ.

ఆ. ప్రొద్దునాఁగ దినము పొలుచును; బగలన
నహము; పట్టపగలు అనఁగఁ జెల్లుఁ
దథ్యముగ ధరిత్రి మధ్యాహ్నమునకును
కవిమనోజ్ఞ భృంగ! కర కురంగ! 19

టీ. ప్రొద్దు = దినము; పగలు = అహస్సు; పట్టపగలు = మధ్యాహ్నము.

క. ఎల్లి యన రేపనందగు;
నెల్లికి నావలిది వెలయు నెల్లుండి యనా;
నెల్లుండియవలి దావలి
యెల్లుండి యనాఁ దనర్చు నిందువతంసా! 20

టీ. ఎల్లి = రేపు; ఎల్లుండి = రేపటి కావలి దినము; ఆవలెల్లుండి = ఎల్లుండి కవ్వలి దినము.

క. నిన్నన, మొన్నన, నావలి
మొన్ననఁ బ్రకృత తిథి ముందు మూఁడు వరుసగా
నెన్నఁగ సరిపడ వచ్చును
పన్నగ వర హార! భక్తభావ్యశరీరా! 21

టీ. నిన్న = క్రిందటి దినము; మొన్న = నిన్నటికి మునుపటి దినము; ఆవలి మొన్న = మొన్నటికి ముందటి దినము.

క. చనుఁ బురట, పుంటె సంజలు;
మొనయును సాయంబు మాపు; మునుమాపనఁగాఁ
దనరుఁ బ్రదోషము; మాందా
రనఁ గాందారన నిశీథమగు జగదీశా! 22

టీ. పురట, పుంటె—సంధ్యాసమయములకు పేళ్లు; మాపు = సాయం సమయము; మునుమాపు (మునిమాపు) = ప్రదోషము (రాత్రి యొక్క ప్రారంభవేళ); కాందారి మాందారి (ప్రొద్దు) = అర్ధరాత్రము.

సీ. వేగు అనఁగను వేకువ యగుచుండు;
గడియయనంగ సంఘటిలు ఘటిక;
జామన యామమగుఁ; జను నెలయన మాస;
మేఁడునా వత్సరం బెసఁగుచుండు;
నిరుడునాఁ బరుదాఖ్య పరఁగు; మున్నేఁడునా
మలయుఁ బరారినామంబు; సద్య
తన హాయనము భువిఁ దనరు నీయేఁడునా;
నొక్కనాఁడు అనంగ నొనరు అన్య
తే. దినము; దివసమునకు ముందు వెనుకనగు ది
నములు తొలునాఁడు, మఱునాఁడునాఁ దనర్చు
దేవనుత పదరాజీవ! దేవ! దేవ!
భాను శతకోటి సంకాశ! పార్వతీశ! 23

టీ. వేగు = వేకువ; గడియ = ఘటిక (ఇరువదినాలుగు నిమిషములు); జాము = యామము (ఏడున్నర గడియలు లేదా మూఁడు గంటలు); నెల = మాసము; ఏఁడు = సంవత్సరము; నిరుడు = పరుత్తు (కడచిన వత్సరము); మున్నేఁడు = పరారి (కడచిన దానికి ముందటి యేఁడు); ఈ యేఁడు వర్తమాన వత్సరము; ఒక్కనాఁడు = ఒకానొక దినము; తొలు (తొలి) నాఁడు, మఱునాఁడు — ఇవి వరుసగా 'ఒకానొక దినము'నకు ముందటి, తరువాతి దినములకు పేళ్లు.

తే. దొరలు దుమగతినాఁగను ధూమకేతు
వలరుఁ; ద్రుంగుడునాఁగను ప్రలయసంజ్ఞ;
కసటు పాపంబు తగు; ధర్మమొసఁగు దమ్మ
మనఁగ; వరుసమనంగను వార్షమలరు. 24

టీ. దుమగతి = తోకచుక్క (ధూమకేతువు); త్రుంగుడు = ప్రళయము; కసటు = పాపము; దమ్మము = ధర్మము; అరుసము = హర్షము.

తే. సంతసంబన సంతోష సంజ్ఞ యొప్పు;
హాయి, సుకము, సుమాళమంచనఁగ సుఖము;
జగతి లెస్సన క్షేమమహా; సకినమనఁగఁ
గొఱలు శకునాఖ్య; గొనమన గుణము పేరు. 25

టీ. సంతసము = సంతోషము; హాయి, సుకము, సుమాళము—సుఖమునకు పేళ్లు; లెస్స = క్షేమము; సకినము = శకునము; గొనము = గుణము,

క. నెట్టన నశుభంబొప్పన్
*కట్టడి, దయ్యంబు, బైసి, కట్టిడియనఁగాఁ;
బుట్టువు అన జన్మమునకుఁ
దొట్టెలు; నగజాభిరామ! దురితవిరామా! 26

టీ. కట్టడి, దయ్యము, బైసి, కట్టిడి—అశుభమునకు పేళ్లు; పుట్టువు = జన్మము.

---

* కట్టడి, దయ్యము, బైసి, కట్టిడి—ఈ నాలుగును నియతి (విధి)కి పేళ్లుగా 'ఆంధ్రభాషార్ణవము'న పేర్కొనఁబడియున్నవి:

తే. చేటు, చేటుపాటు, కీడుపాటు, చెట్ట, కీడు,
సేగి, వెడిది, సిలుఁగునాఁగఁ జెలఁగు నశుభ;
మలరుఁ గట్టిడి, బవిసి, దయ్యమ్ము, బైసి,
కట్టడి యనంగ నియతిగాఁ గాలకంఠ!

—1వ కాండము, 99 ప.

కావున, ప్రకృత నిఘంటుకారుని భ్రమవలన పై నాలుగును 'అశుభము' నకు పర్యాయ పదములుగా చెప్పఁబడినవనియు, నిజమున కివి 'నియతి' (విధి) కి పేళ్లనియు గ్రహింపవలయును.

క. హృదయమున కలరు మనసన,
నెదయన, నేదయన, నిచ్చ, యెడద, తలఁపునా;
నొాదవు సుచిత్తమునకు నె
మ్మదినాఁగ దయా పయోధి! మదన విరోధీ! 27

టీ. మనసు, ఎద, ఏద (యాద), ఇచ్చ, ఎడద, తలఁపు — హృదయమునకు పేళ్లు; నెమ్మది = సుచిత్తము (నిండు మనస్సు).

ధీవర్గము

క. లలి బుద్దియనఁగ బుద్ధికిఁ;
దలపోఁతన, వగపునాఁగఁ దగుఁ జింతకు; రం
జిలు నతివిచారణాభిధ
యిలలో నెవ్వగయనంగ వృషభతురంగా! 28

టీ. బుద్ది = బుద్ధి; తలపోఁత, వగపు — చింత (ఆలోచన)కు పేళ్లు; నెవ్వగ = అతి విచారణ (అధికమైన యాలోచన).

సీ. అనుమానము రహించు నంచన యనఁ; దారు
కాణమనంగఁ బ్రమాణమలరుఁ;
దరకటింపనఁగను దర్క మొప్పారు; సం
దియమంచనాఁగ సందేహమలరు;
దిట్టమంచనఁగఁ గన్పట్టు నిర్ణయ సంజ్ఞ;
బసయన సంకేత మెసఁగుచుండు;
బమ, బమ్మెర యనంగ భ్రాంతి విరాజిల్లుఁ;
బంతము, పద్దునాఁ బ్రతినయనఁ బొ

తే. సంగుచుండుఁ బ్రతిజ్ఞ; యజ్ఞాన సంజ్ఞ
వెలయు నెఱుఁగమినాఁగ నుర్వీ తలమున
భుక్తిసాత్కృతకాకోల! భక్తలోల!
ఈశ! భవభంగ! పంచముఖేశలింగ! 29

టీ. అంచన = అనుమానము ; తారుకాణము (తారకాణ) = ప్రమాణము; తరకటింపు = తర్కించుట; సందియము = సందేహము; దిట్టము = నిర్ణయము (నిశ్చయము); బస = సంకేతము (ఒడఁబాటు); బమ, బమ్మెర (బమ్మర) — భ్రాంతికి పేళ్లు; పంతము, పద్దు, ప్రతిన — ప్రతిజ్ఞకు పేళ్లు; ఎఱుఁగమి = అజ్ఞానము.

క. మేలగు సమ్మతిపే రీ
కోలన, సమకోలు, నియ్యకోలనఁగా, మే
కోలనఁగ, నొప్పికోల్, మై
కోలన, నొడఁబాటనంగఁ గుధరవిహారా! 30

టీ. ఈకోలు, సమకోలు, ఇయ్యకోలు, మేకోలు, ఒప్పికోలు, మైకోలు, ఒడఁబాటు — సమ్మతికి (అంగీకరించుటకు) పేళ్లు.

క. ఒగరనఁగఁ గషాయంబగు;
నొగి గాటనఁ, గారమనఁగ, నొట్టియనంగాఁ
దగుఁ గటువు; తీపునాఁగఁ జె
లఁగు మధురం; బుప్పునాఁగ లవణంబొప్పన్. 31

టీ. ఒగరు = కషాయము; గాటు, కారము, ఒట్టి—కటువునకు పేళ్లు; తీపు = మధురము; ఉప్పు = లవణము.

క. మను నామ్లము పుల్లన; చే
దనఁ దిక్తము; చప్పిడియనఁదగుఁ జప్పన; చ
య్యన రసనామంబగుఁ జవి
యనఁ, జవురన నార్యపక్ష! యార్యాపేక్షా! 32

టీ. పుల్లన ఆమ్లము; చేదు - తిక్తము; చప్పన = చప్పిడి (ఉప్పులేని తనము); చవి, చవురు—రసమునకు (రుచికి) పేళ్లు.

సీ. గబ్బు, కంపు, గవులు, గందంబు, వలపునా
గంధము వర్తిల్లుఁ; *గమ్మనయనఁ,
దావినా నామోదమై విలసిల్లును;
కలుపునాఁగఁ గలప గంధ మలరు;

---

* 'కమ్మన, తావి' — ఈ రెండు పదములు 'సువాసన' యను సామాన్యార్థము గలవిగా నిందు కూర్పబడినవని సందర్భమునుబట్టి తెలియు చున్నది.

కాని, 'ఆంధ్రభాషార్ణవము'న ఈ రెండిటికి ఇంచుక అర్థభేదము చెప్పఁబడియుండుట గమనింపఁదగినది :

" .... సురభి కమ్మనయన
నడరుఁ; దావి యనఁగ నామోదమై తోఁచు "

— 1 వ కాండము, 106 ప.

కమ్మన = ఇంపైన వాసన (సుగంధము); తావి = సుదూరము వ్యాపించు సుగంధము.

వేదునా, వెగటునా వికట గంధం బొప్పుఁ;
బు స్తునా, బూఁజునాఁ బూతిగంధ
మొదవు; విస్రాఖ్యయా గదురునాఁగను; వన్నె,
వన్నియ యనఁగను వర్ణ మొప్పు;

తే. వెల్ల, వెలినాఁగఁ, దెల్లన శ్వేతమలరుఁ;
సరవిఁ జామనచాయనా శ్యామ మమరుఁ;
గప్పు, కాఱియ, కఱియనాఁ, గందునాఁగ
నీలవర్ణంబు తగుచుండు నీలకంఠ! 53

టీ. గబ్బు, కంపు, గవులు, గందము, వలపు—గంధమునకు (వాసనకు) పేర్లు; కమ్మన, తావి—ఆమోదమునకు (సువాసనకు) పేళ్లు; కలుపు = కలపము (కొన్ని పరిమళ ద్రవ్యములు కలిపి చేసిన గంధము); వేదు, వెగటు—సహింపరాని వాసనకు పేర్లు; పుస్తు, బూఁజు—దుర్గంధమునకు పేళ్లు; గదురు = పచ్చి మాంసము మున్నగువాని వాసన; వన్నె, వన్నియ—వర్ణము (రంగు)నకు పేరులు; వెల్ల, వెలి, తెల్ల—తెలుపు రంగు పేళ్లు; చామన చాయ = శ్యామల వర్ణము; కప్పు, కాఱియ, కఱియ, కందు—నలుపు వన్నెకు పేళ్లు.

చ. అఱిఁదియనన్ హరిద్రరుచియౌ; ధరణీస్థలిఁ బాటలాభిధల్
పఱఁగును పల్ల, పస్సెయనఁ బయ్యెయనాఁ; దొవ, రెజ్జ, కావినా,
నెఱుపన, జాజు, జేవురన నేర్పడు రక్తమహాభిధానముల్;

టీ. అఱిఁది(అరిఁది) = పసుపు రంగు; పల్ల, పస్సె, పయ్యె—తెలుపు ఎఱుపు కలిసిన వన్నెకు పేళ్లు; తొవరు (తొగరు), ఎజ్జ(ఎజ్జన), కావి, ఎఱుపు, జాజు, జేవురు—రక్తవర్ణము(ఎఱ్ఱనిరంగు)నకు పేరులు.

వాగ్వర్గము

* కఱదనఁగాఁ జనుం దెనుఁగు, కన్నడ మాదిగ దేశభాషయై. 34

టీ. కఱద =పలుకు (తెనుఁగు, కన్నడము మున్నగు దేశభాష).

సీ. నుడి, నుడికారము, నొడి, నొడికారము,
నుడుగు, నుడువునాఁగ నడరుఁ బదము;
మాటనా వాక్యమై మను; వాకొనుటనాఁగ,
వాక్రుచ్చుట యనంగ వచనము తగు;
బచరింపునాఁగను వాచన సంజ్ఞయౌ;
మేదిని సూక్తియౌ మినుకనంగఁ;
జదువునా విద్య; ప్రాఁజదువునా శ్రుతి; యట్ల
మనఁ గాండసంజ్ఞ చెన్నలరుచుండుఁ;

తే. బన్నమనఁ బ్రశ్నమేపారుఁ; బనసయనఁగఁ
దగుఁ దదీయాంశ; వైనమెన్నఁగను వ్యాఖ్య;
కతయనంగను గథయగు; గాథయగును
జోలినాఁగను సర్వజ్ఞ! శుభితయజ్ఞ! 35

---

* 'కఱద' అను పదమునకు 'పలుకు'—అనియే అర్థము. 'తెనుఁగు, కన్నడము మున్నగుదేశ భాష'—అను నర్థము ఆంధ్ర భాషార్ణవములో పేర్కొన బడలేదు:

తే. వాకునా భాషయౌ; నఱవమ్ము, తెనుఁగు,
కన్నడంబన, మఱి యిట్లు కొన్ని దేశ
భాషలై యొప్పుఁ; గఱదనాఁ, బలుకునాఁగఁ
బొల్చు భాషితమై మాతృభూతలింగ!

—1 వ కాండము 110 ప.

టీ. నుడి, నుడికారము, నొడి, నొడికారము, నుడుగు, నుడువు — పదమునకు పేళ్లు; మాట = వాక్యము; వాకొనుట, వాక్రుచ్చుట—చెప్పుటకు (వచనమునకు) పేళ్లు; పచరింపు = పలుకరింత (మాటలాడించుట); మినుకు = సూక్తి (మంచి పలుకు); చదువు = విద్య; ప్రాఁజదువు = వేదము; అట్టము = కాండము (ఎనిమిది పన్నములుగల వేదభాగము); పన్నము = ప్రశ్నము (అట్టములో ఎనిమిదవవంతు); పనస = పన్నములోని భాగము (ఏఁబది పదములుగల వేదభాగము); వైనము = వ్యాఖ్యానము (వివరణము); కత = కథ; జోలి = గాథ (పురాణేతిహాసాదులందలి కథ).

సీ. కబ్బమనంగను గావ్యమౌఁ; గైకట్టు
నాఁగ సందర్భంబు నలువుమీఱుఁ;
పేరునా నామంబు; చీరునా నాహ్వాయ
మగును; పేర్కొనుట యాఖ్యాగ్రహణము;
వాదునా వాదంబు; వావాదనఁగ నుప
న్యాసంబు; ఎత్తు, జిత్తనఁగ యుక్తి;
భువి మందలింపన వ్యవహారమగు; నుదా
హరణంబు చాటువయనఁగఁ; దిట్టు
తే. నాఁగ శాపంబు తగు; నొట్టనాఁగ శపథ
మొనరు; నాశీస్సు వెలయు దీవన యనంగఁ;
బ్రశ్న మగుచుండు నడుగుటయనఁగ; నమిత
నమిత బాణ! పయోరుహానయన బాణ! 36

టీ. కబ్బము = కావ్యము; కైకట్టు = సందర్భము (రచనా సందర్భము); పేరు = నామము; చీరు (చీరుడు) = ఆహ్వానించుట (పిలుచుట); పేర్కొనుట = పేరెత్తి పిలుచుట; వాదు = వాదము; వావాదు =

ఉపన్యాసము; ఎత్తు, జిత్తు — యుక్తికి పేర్లు; మందలింపు = వ్యవహారము; (ధనాది సంబంధమయిన వివాదము); బాటువ = దృష్టాంతము; తిట్టు = శాపము; ఒట్టు = శపథము; దీవన = ఆశీస్సు; అడుగుట = ప్రశ్నించుట.

సీ. మాఱుమాటన, బదుల్మాటనఁ బ్రతివాక్య
మమరు; మిథ్యాభియోగము వళుకన;
బొబ్బరింత యనంగఁ బొలుచుఁ బ్రణాదంబు;
యశము ప్రశస్తయా నసమనంగఁ;
గైవారమనఁగఁ, బొగడ్తనా, నగ్గలిం
పనఁ, గొనియాడుటయనఁగ, మెప్పు,
మెచ్చునా వినుతియై హెచ్చును; గోసునా
ఘోషణ మగుచుండుఁ; గూయినాఁగఁ,

తే. గూఁత, వాపోకనాఁగ నాక్రోశ మొప్పుఁ;
గొసరునా ననులాపము కొమరు మిగులు
సచ్చిదానంద కంద! దోషశిఖకంద!
దీనజనతాముకుంద! వందిత ముకుంద! 37

టీ. మఱుమాట, బదులుమాట — ప్రత్యుత్తరమునకు పేరులు; వళుకు = అపవాదముతోఁ గూడిన తగవు; బొబ్బరింత = ప్రీతి గలిగిన సమయమున చేసెడు పెద్ద కంఠధ్వని; అసము = కీర్తి; కైవారము, పొగడ్త, అగ్గలింపు, కొనియాడుట, మెప్పు, మెచ్చు — వినుతించుటకు పేళ్లు; గోసు = బిగ్గరగా పలుకుట (చాటింపు); కూయి, కూత, వాపోక — రక్షణమునకై బిగ్గరగా అఱచుటకు పేళ్లు; కొసరు — మాటిమాటికి పలుకుట.

క. వదరు, వదావళి నాఁ బ్ర
ల్లదము, బజారమనఁగాఁ, బలవరింపనఁ జె
న్నొందవుఁ బ్రలాపము; కంటస
ము దనర్చును విప్రలాపమునకుం బేర్లై. 38

టీ. వదరు, వదావళి, ప్రల్లదము, బజారము, పలవరింపు — వినుట కప్రియములై, అర్థరహితములై, అప్రయోజకములై యుండు పలుకుల పేళ్లు; కంటసము = విరోధము ప్రకటించు మాట.

క. అటమటయన నపలాపము;
దిటముగను గృతప్రశంస దెప్పనఁగా; ము
చ్చటయనఁ, గుసగుసయన ను
త్కట సల్లాపంబు; రుశతియగు నెగ్గనగన్. 39

టీ. అటమట (అటమటము) = మోసపు పలుకు (మఱుఁగు మాట); దెప్ప = ఉపకారమును పొంది మఱచిపోయిన యొకని యెదుట, తాను చేసిన మేలును ప్రకటించుట; ముచ్చట, గుసగుస — గాఢమైన సంభాషణమునకు పేళ్లు; ఎగ్గు = రుశతి (అశుభవాక్కు).

క. నెఱిఁ దియ్యమనఁగ సాంత్వన;
మిరవుగ శిష్టోక్తి వెలయు నిచ్చకమనఁగాఁ;
గఱకు, కరుసు, కాఱొడ్డెము,
పరుసన నిష్ఠురము చటుల పశ్యన్నిటులా! 40

టీ. తియ్యము (తీయము) = బుజ్జగింపు పలుకు; ఇచ్చకము = ఇంపైన (ముఖప్రీతికరమైన) మాట; కఱకు, కరుసు, కాఱొడ్డెము, పరుసన—కఠినమైన మాటకు పేళ్లు.

క. సారేతరోక్తి ద్రాబనఁ
గాఱన; స్ఖలితోక్తి వెలయుఁ *గంటెసమనఁగా;
నారూఢిఁ దొచ్చె మనఁగఁ, దు
టారంబనఁ దుచ్ఛవచన డాంబిక మహరున్. 41

టీ. ద్రాబ, కాఱు—సారములేని మాట పేళ్లు; కంటెసము (గెంటసము) = తొట్రుపాటు, తబ్బిబ్బు గల పలుకు; తొచ్చెము, తుటారము—డంబముతో గూడిన, ఆడరాని చెడు వాక్కుల పేళ్లు.

సీ. చదురునాఁ జతురోక్తి; సడుగునా, నొడ్డార,
మొఱగొడ్డెమనఁగ వక్రోక్తి తనరుఁ;
బధరునాఁ ద్వరితోక్తి పరిథవిల్లును; గ్రచ్చు,
కొదుకునా గ్రస్తాఖ్య కొఱలుచుండు;
సొల్లుంతనం బొప్పు నుల్లసమనఁగను;
బూతునాఁగ, మఱియు బూమెనాఁగ, గొ
డిమెనాఁగ, మఱి వేడబ మనంగను నబద్ధ
సంజ్ఞయఁగాఁ; గేవల సత్యమొప్పు

తే. నిక్కువమ్మె, నిబద్దినా, నేటునాఁగఁ;
బొల్లునా, దబ్బఱయనంగఁ, గల్ల, డబ్బు,
తక్కుటు, హుళక్కి, తసుకునాఁ, దటవట, సట,
రవరవయనా నసత్యమౌ డమరుధారి! 42

*ఆంధ్రభాషార్ణవములో నిది 'గెంటసము'గా పేర్కొనబడియున్నది:
"......గెంటసమన స్ఖలితోక్తి సంజ్ఞ" —1కాం., 117 ప.
కావున 'గెంటసము' అనునదే సరియైన రూపము.

టీ. చదురు = చతురతతోగూడిన మాట; సడుగు, ఒడ్డారము, ఒఱ గొడ్డెము—మనసు నొప్పించు వంకరమాటకు పేరులు. పదరు= తొందర మాట; గ్రచ్చ (గచ్చు), కొదుకు (కొతుకు)—వర్ణ, పద లోపములుగల మాటకు పేళ్లు; ఉల్లసము = ఎత్తి పొడుపు పలుకు; బూతు, బూమె, కొడిమె, వేడబము—అసంగతములగు (అర్థపు పొందికలేని) మాటల పేళ్లు; నిక్కువము, నిబద్ధి, నేటు—సత్యము పేళ్లు; పొల్లు, దబ్బఱ, కల్ల, డబ్బు, తక్కుట, హుళక్కి, తసుకు, తటవట, సట, రవరవ—అసత్యమునకు పేర్లు.

శబ్దాది వర్గము

సీ. మ్రోఁత, నాదు, రవళి, మ్రోఁగుడు, వాఁగుడు,
చప్పుడు నాఁగను శబ్దమడరు;
నలబలంబనఁ గలకలరావ మడరుఁ; గ్రం
దన నతిదారుణధ్వని తనర్చుఁ;
దనరు మృదంగ వాద్యమ్ము దిముకు నాఁగ;
నలరు గీపెట్టునా నార్తరవము;
కంఠ స్వరాభిఖ్య క్రాలు నెలుంగు నాఁ;
గది యల్పమైనఁ జెన్నారుచుండు

తే. నీరెలుంగన; ముఁలుగునా నెసఁగుఁ బీడ
రొదకు; డగ్గుత్తికయన గద్గదగళాఖ్య;
అంకెయనఁగను వృషభవిరావము తగు;
గవనిఁ బశు కంఠరవ మొప్పు నఱుపనంగ. 43

టీ. మ్రోఁత, నాదు, రవళి, మ్రోగుడు, వాఁగుడు, చప్పుడు—శబ్దమునకు పేళ్లు; అలబలము = కలకలధ్వని; క్రందు = మిగుల భయంకరమగు ధ్వని; దిముకు = మద్దెల చప్పుడు; గీపెట్టు = ఆర్తనాదము; ఎలుఁగు = కంఠ స్వరము; ఈరెలుఁగు = సన్నని కంఠధ్వని; ములుగు (మూలుగు) = బాధతో గూడిన ధ్వని; డగ్గుత్తిక = వణకుచున్న కంఠధ్వని; అంకె = ఆఁబోతు కంఠధ్వని; అఱుపు(అఱవు) = పశువుల కంఠధ్వని.

క. ఊళన ఫేరవ రావం;
బోలన జల విహృతి శబ్ద మొప్పారును; చో
రాలి రహస్య కృత స్వన
మీలన వర్తిలు; శిఖండవృత శశిఖండా! 44

టీ. ఊళ = నక్క యఱుపు; ఓల = (కాంతలు) నీటిలో విహరించునపుడు సంబోధనాత్మకముగా పలికెడు శబ్దము ('ఓలలాడుట' యను క్రియా పదమునందలి 'యోల' ఇదియే!); ఈల = దొంగల సంకేతధ్వని.

క. ఓలిన్ పాటన గానముఁ;
నాలప్తి ప్రసిద్ధిఁబొందు నాలతి యనఁగా;
నేలన, సువ్వాలనఁగా,
జోలనఁగాఁ దద్విశేష సూచకము హరా! 45

టీ. పాట = గానము; ఆలతి = రాగాలాపన; ఏల = ఒకానొక శృంగార గేయము; సువ్వాల = 'సువ్వి' యను పదము ప్రతి చరణమున వచ్చెడు స్త్రీజన గేయము; జోల = పసిబిడ్డలను నిద్రపుచ్చు నిమిత్తము పాడెడు పాట.

నాట్య వర్గము

సీ. వీణె, వీణియయన వీణాఖ్య రాజిల్లు;
వాయింపు, వాపన వాదనమగుఁ;
గొడుపునా విలసిల్లుఁ గోణాభిధానంబు;
ఒళవునాఁగఁ బ్రవాళ మొప్పుచుండుఁ;
గరివెయనంగను గకుభంబు శోభిల్లుఁ;
దంతియనంగను దంత్రి వెలయు;
నలరును గుబ్బకాయయన నలాబువు;
బవిసెనమనఁగఁ దద్బంధనంబు;

తే. పరఁగు నుపనాహనామంబు బిరడయనఁగ;
సారె, మెట్లన సోపానసంజ్ఞ దనరు;
మేరువనఁగను విలసిల్లు మేరు సంజ్ఞ;
నందితామర్త్య సందోహ! నందివాహ! 46

టీ. వీణె, వీణియ — వీణకు పేళ్లు; వాయింపు, వాపు — వీణ మున్నగు వాద్యములను వాయించుటకు పేళ్లు; కొడుపు = వాయించు సాధనము; ఒళవు = వీణాదండము; కరివె = వీణాదండమున కమర్చిన దారు భాండము; తంతీ = తీగె; గుబ్బకాయ = వీణాదండమునకు అమర్చి యుండు సొరకాయ; బవిసెనము (బవిసినము, బవిసెన) = వీణదండెకు, సొరకాయకు వేయు కట్టు; బిరడ = వీణె మున్నగు వాని తీగెలను బిగించెడి కొయ్య; సారె, మెట్లు — వీణె మెట్లకు పేర్లు; మేరువు = వీణయొక్క అగ్రభాగము.

సీ. వీరాణమనఁగను వీరణము తనర్చు;
డోలు అనంగను ఢోల వెలయు;
డుబుడుక్క నాఁగ హుడుక్క శోభిలుచుండు;
డక్కి యనంగను ఢక్క వెలయు;
జమళిగయంచన యమళిక చెలువారుఁ;
గుంభవాద్యం బొప్పు గుమ్మెతయనఁ;
దమ్మటమనఁగను దమతాహ్వాయము సెల్లుఁ;
దంబురాయనఁగను దుంబుర తగు;
తే. నావజంబనఁగా నొప్పు నారజంబు;
మద్దెల యనఁగా నగును మర్దళంబు;
డమరుగంబనఁగా నగు డమరుకంబు;
డప్పనాఁగను ఝల్లరి యొప్పు నభవ! 47

టీ. వీరాణము = వీరణము (చర్మముతో చేసిన ఒకానొక మంగళ వాద్యము); డోలు = డోలువాద్యము; డుబుడుక్క = హుడుక్క (డమరుకమును బోలి, చిన్నదై యుండు చర్మ వాద్యము); డక్కి = ఢక్క (ఢంకా); జమళిగ (జమిడిగ) = ఒకానొక చర్మ వాద్యము; గుమ్మెత = కుండయాకారము గల యొక చర్మ వాద్యము; తమ్మటము = ఒక విధమగు తప్పెట; తంబురా = ఒక తంత్రీ వాద్యము; ఆవజము - ఆరజము (ఒక చర్మ వాద్యము); మద్దెల = మర్దళము (మృదంగము); డమరుగము = డమరుక వాద్యము; డప్పు (మాదిగలు వాయించు) చర్మవాద్య విశేషము.

తే. వంశనాళము తగుచుండు వాసెగ్రోలు
నాఁగ; నాగస్వరం బొప్పు నాగసరమ
నంగఁ; జయ్యంకి, కైముడినాఁగఁ దాళ
మలరుఁ; గాళెయనంగఁ గాహళికిఁ జెల్లు. 48

టీ. వాసెగ్రోలు = పిల్లనగ్రోవి; నాగసరము = నాగస్వరము (పాములవాని బుఱ్ఱ); చయ్యంకి, కైముడి—తాళమునకు పేళ్లు; కాళె = కాహళి.

తే. ఆటనా నాట్యమలరుఁ; గోలాటమనఁగ
నలరు హల్లీసకంబు; నాట్యములలోఁన
భేదములు గుజరాతినాఁ, బేరణియన,
జక్కిణియనంగ శీతలరుక్కిరీట ! 49

టీ. ఆట = నాట్యము; కోలాటము = గుండ్రముగా తిరుగుచు చేతి కోలలతో ఆడెడి యాట; గుజరాతి, పేరణి, జక్కిణి — ఆయా నాట్య విశేషముల పేళ్లు.

క. ధారుణిలో నెన్నఁగ వి
స్తారగతిన్ నాట్యయోగ్య శబ్దతతి తగున్
*తీరుకులు, నుగ్గడింపన
సారులునాఁ, గోపులనఁగ, జతులంచనఁగన్. 50

టీ. తీరుకులు, ఉగ్గడింపు (ఉగ్గళింపు), సారులు, కోపులు, జతులు— నాట్యమునకు యోగ్యమగు శబ్ద సమూహము యొక్క పేరులు (పాత్ర ఆడునపుడు నట్టువుడు ఉచ్చరించు మాటలు).

---

* ఆంధ్రభాషార్ణవములో తీరుకులు, సారులు, కోపులు — నాట్యగతి విశేషములు (నాట్యమునందు నడుచు నడకల భేదములు)గాను; జతులు — నాట్యమునకు యోగ్యమగు శబ్దములయొక్క పేరులుగాను; ఉగ్గడింపు (ఉగ్గళింపు) — నాట్య యోగ్యమగు శబ్దములను (తద్ధిత్తాదులను) ఉగ్గడించుటకు (ఉచ్చరించుటకు) పేరుగాను పేర్కొనఁబడియున్నది.

చూ. ఆంధ్రభాషార్ణవము 1 కాం., 130 ప.

ప్రకృత నిఘంటువునందలి పై 50 వ పద్యమున అట్టి వింగడింపు లేక, పదములన్నియు 'జతుల'కు పర్యాయ పదములుగా పేర్కొనఁబడియుండుట ప్రామాదికము.

సీ. కరకరియనఁగ మత్సర నామమగు; గర
గరికయనంగ శృంగార మొప్పుఁ;
దనరుఁ గోపంబు కాంతాళమనా; నీస
డింపు అనంగ నెగ్గింపు వెలయుఁ;
దుందుడుకనఁగను దోఁచు మనోవ్యథ;
మహి మిడుకన బతిమాలుట దగు;
ముసిరింత యన హాస్య మొప్పును; శీతల
మవు నివతాళింపనఁగఁ బుడమి;

తే. నెఱుకయన జ్ఞానమునకగు; నిలను నేరు
పనఁగ విజ్ఞానమునకు; గోహారునాఁగ
అవ్వ తగు; గెబ్బనంగ గర్వంబు తనరు
నాశ్రితాత్మరిరంస! చంద్రావతంస! 51

టీ. కరకరి = మత్సరము (అసూయతోఁ గూడిన పట్టుదల); గరగరిక = శృంగారము (చక్కఁదనము); కాంతాళము = కోపము; ఈసడింపు = ఎగ్గింపు (నిందించుట, దోషము నారోపించుట); తుందుడుకు (తుడుకు + తుడుకు) = మనోవ్యథ; మిడుకు = బతిమాలుట (దైన్యముతోఁ గూడిన మాట); ముసిరింత = హాస్యము (నవ్వు); ఇవతాళింపు = చల్లఁదనము; ఎఱుక = జ్ఞానము; నేర్పు = విజ్ఞానము; గోహారు (గొహారు) = అవ్వ (గోష్ఠధ్వని); గెబ్బు = గర్వము.

క. నుడువఁదగు నానవాలన,
నడియాలంబనఁగ, గుఱుతు - అనఁ జిహ్నాఖ్యల్;
అడియాసన వ్యర్థాశ నె
గడును కృపాభరణ! శత్రుగణభయదరణా! 52

టీ. ఆనవాలు, అడియాలము, గుఱుతు — చిహ్నమునకు పేళ్లు; అడియాస = అర్ధాశ (సమగ్రముగ నెరవేఱని - అనగా వ్యర్థమైన యాశ).

సీ. గబురనాఁ గపట; మగ్గలికనా నుత్కంఠ;
 యేకటనాఁ గాంక్ష యొసఁగుచుండు;
 నపదేశమగు నెపమనఁగ; నేమఱుపాట
 నంగఁ బ్రమాదాహ్వయంబు సెల్లు;
 సరవిఁ బోణిమినాఁగ సావధానంబు; త
 చ్చనయనఁ బరిహాస సంజ్ఞ; క్రీడ
 చెలఁగుఁ ద్రుళ్లాటనాఁ; జెమరునా స్వేదంబు
 రోమాంచకాఖ్య మీఱు గరుదాలు
తే. పనఁగ; గోడన రోదనం; బావులింత
 నాఁగ జృంభణమగు నీల్గనంగ మహిని
 దొరలు గాత్రవినామంబు; తుమ్మనంగ
 క్షుతము వర్తిల్లు శిఖినేత్ర! శుభ్రగాత్ర! 53

టీ. గబురు (గౌరు) = కపటము; అగ్గలిక = ఉత్కంఠ (వేగిరపాటు); ఏఁకట = కోరిక; అపదేశము = నెపము; ఏమఱుపాటు = (ఏమఱిపాటు) = ప్రమాదము (ఏకాగ్రత లేకుండుట); పోణిమి = అవధానము గల్గియుండుట; తచ్చన = పరిహాసము; త్రుళ్లాట = క్రీడ; చెమరు = స్వేదము; గరుదాలుపు = గగుర్పాటు; గోడు = ఏడుపు; ఆవులింత = జృంభణము; నీల్గు = ఒడలు విఱుచుట; తుమ్ము = క్షుతము.

క. చనుఁ బడకన శయనము; కూ
ర్కన నిద్రానామధేయ మమరున్; గుఱువె
ట్టెననంగ సుప్తరవ మొ
ప్పును; గల యన స్వప్నసంజ్ఞ భూతాధిపతీ! 54

టీ. పడక = శయనము; కూర్కు = నిద్ర; గుఱువెట్టెను = నిద్రించు నపుడు చేసెడు ధ్వనికి 'గుఱుక' యని పేరు. ఆ ధ్వని చేయుటకు 'గుఱుక వెట్టుట' యని యర్థము; కల = స్వప్నము.

తే. కలవరింతయనంగను, గళవళమన
మెఱయు స్వప్నోక్తి; మేకొంట, మేలుకొంట,
మెలఁకువన, నుపవడమన మీఱును—అవ
బోధకాఖ్యలు ధవళాంగ! భూశతాంగ! 55

టీ. కలవరింత, కళవళము — స్వప్నమున మాటాడుటకు పేళ్లు; మేకొంట, మేలుకొంట, మెలఁకువ, ఉపవడము — నిద్రనుండి మేల్కాంచుటకు పేళ్లు.

క. గళనంబు వెలయు జాఱన;
వలి, వలిపిరి, వడఁకనంగ వఱలున్ గంపా
ఖ్యలు; పబ్బమనంగ నుత్సవ
మలరు విరూపాక్ష! సంతతామరపక్షా! 56

టీ. జాఱు (జాఱుడు) = జాఱుట; వలి, వలిపిరి, వడఁకు — కంపమునకు (వణఁకునకు) పేళ్లు; పబ్బము = ఉత్సవము (పండుగ).

తే. బొమముడియనంగ భ్రూకుటి పొలుచు; సాజ,
మోజయనఁగ స్వభావాఖ్య లొప్పుఁ; దొట్రు
పాటునాఁగను, జీరుకుపాటునాఁగ
స్ఖలననామంబు లలరారుఁ గరధృతైణ! 57

టీ. బొమముడి = భ్రూకుటి; సాజము, ఓజ — స్వభావమునకు పేళ్లు; తొట్రుపాటు, జీరుకుపాటు — స్ఖలనమునకు పేళ్లు.

పాతాళ భోగి వర్గము

తే. నేలయడుగన నొప్పుఁ బాతాళ సంజ్ఞ;
బిలమునకు సొరంగమనఁగను, బెలమనంగఁ;
దూమనం, గన్నమనఁగను, దూపరమన
గ్రంతయనఁ, దూఁటనఁగఁ గందరమ్ము రుద్ర! 58

టీ. నేలయడుగు = పాతాళము; సొరంగము, బెలము — బిలమునకు పేళ్లు; తూము, కన్నము, తూపరము, క్రంత, తూఁటు — బెజ్జమునకు పేళ్లు.

తే. బడిలియన, గండియన రంధ్రమపరు; లాఁగ,
కలుఁగు, బొందయనంగను గర్తమలరు;
వదియనంగను గంటకావరణ ఖాత
మగును; సుషిరాఖ్య లొత్త, లొటారమనఁగ. 59

టీ. బడిలి, గండి — రంధ్రము పేళ్లు; లాఁగ, కలుఁగు, బొంద — నేలయందలి బొఱియకు పేళ్లు; వది = ముండ్లతో కప్పబడిన గుంత; లొత్త, లొటారము — లోపల బోలుగా నుండుదానికి పేళ్లు.

తే. ఇరులునాఁ, జీఁకటియనంగ నెసఁగు నంధ
కారనామంబు; కటికచీఁకటియనంగ
నంధతమసాఖ్య; మసకయనంగఁ, *జిమ్మఁ
జీఁకటన నవతమసాఖ్య చెలఁగు శర్వ! 60

టీ. ఇరులు, చీఁకటి — అంధకారమునకు పేళ్లు; కటిక (కటికి) చీఁకటి = గాఢమైన అంధకారము; చిమ్మఁజీఁకటి, మసక — తక్కువయైన చీఁకటికి పేళ్లు.

క. మేదిని శేషాఖ్యలు తగు
సీదరపుంబెద్దయనఁగఁ, జిలువల దొరనాఁ
గాఁ, దడవుల నిడుపఁడు, సుడి
కైదువు పాన్పనఁగ దేవ! గరళగ్రీవా! 61

టీ. సీదరపుఁబెద్ద, చిలువలదొర, తడవుల నిడుపఁడు, సుడికైదువు పాన్పు — ఆదిశేషుని పేళ్లు.

క. చనుఁ బుడమితాల్పుతోఁబు
ట్టన, మినుసికవేల్పు రవణమనఁ, గవ్వపు గ
ట్టునఁజుట్టుత్రాడనంగా
ననయము వాసుకి సమాఖ్య లమరు మహేశా! 62

టీ. పుడమితాల్పుతోఁబుట్టు, మినుసికవేల్పు రవణము, కవ్వపు గట్టునఁ జుట్టు త్రాడు — వాసుకి పేళ్ళు.

---

*'చిమ్మఁజీఁకటి' యను పదమునకు 'గాఢాంధకారము' అను నర్థము కూడ కలదు.

సీ. గోనసంబగుచుండుఁ గొండచిల్వ యనంగ;
నజగర నామధేయమగును పెనుఁ
బామునాఁగను; నీరుపామునా సలిలాహి;
డుండుభంబగు మనుదిండియనఁగ;
నాగుఁబామనఁ, ద్రాఁచునాఁగను ఫణి; బోర
ప్రాఁకుడునాఁగను, బామనంగ,
వీనులకంటినా, విసదారినా, గాలి
దిండినాఁ జిలువనాఁ దేజరిల్లుఁ
తే. బన్నగాఖ్య; లాహేయమాఁ బాఁపదియనఁ
బడగనాఁగ ఫణాభిఖ్య పరఁగును; చిలు
మనఁగ, విసమన విషమొప్పు; నవనిఁ గుప్ప
సంబనఁగఁ గంచుకాభిఖ సాంబమూర్తి! 63

టీ. గోనసము = కొండచిలువ; పెనుఁబాము = అజగరము (ఒక జాతి పెద్దపాము); నీరుపాము = నీరుకట్టె (సలిలాహి); మనుదిండి = డుండుభము (మన్నుదినెడి యిరుదలల పాము); నాగుఁబాము, త్రాఁచు — ఫణికి (పడగగల పామునకు) పేళ్ళు; బోరప్రాఁకుడు, పాము, వీనులకంటి, విసదారి, గాలిదిండి, చిలువ — సర్పమునకు పేళ్ళు; పాఁపది = పామునకు సంబంధించిన విషము, ఎముక మున్నగు వస్తువుల పేరు; పడగ = ఫణము; చిలుము, విసము — విషమునకు పేళ్ళు; కుప్పసము = పాము కుబుసము,

తే. విసపువెజ్జన విషవైద్యుఁడెసఁగు; గార
డీఁడనంగను, బాములవాఁడనంగ
నొప్పు నహితుండికుండు పయోజినీవ
రాయుత విభాస! కృత రజతాద్రివాస! 64

టీ. విసపు వెజ్జు = విషవైద్యుఁడు; గారడీఁడు, పాములవాఁడు — పాములను బట్టుకొని యాడించువాని పేళ్ళు.

నరక వర్గము

క. క్షితి బిద్దె, బిస్తయన దు
ర్గతి; కాటియ, నొప్పి, నొవ్వి, గాసి, సలుపునా,
వెత, వందురు, దురటిలునా,
వెతారమనఁగను వ్యథాఖ్యావితతి తగు శివా! 65

టీ. బిద్దె, బిస్త — దుర్గతికి (నరకమునకు) పేళ్ళు; కాటియ, నొప్పి, నొవ్వి, గాసి, సలుపు, వెత, వందురు, దురటిలు (దురపిలు), వెతారము — బాధకు పేరులు.

క. చనుఁ గ్రుక్కు డదుము, డొత్తడ
మనఁగా, నొత్తు-అనఁ బీడనాభిఖ్యలు; వి
ష్టి నెగడు వెట్టి యనంగా
వననిధి తూణీర! కలుషవనదసమీరా! 66

టీ. క్రుక్కుడు, అదుముడు, ఒత్తడము, ఒత్తు — పీడనమునకు (ఒత్తిడికి) పేళ్ళు.

తే. బడప, పల్లట, మల్లట, బాము, చోద,
చోడు, మగచా, టిడుమనా వసుమతిలోన
నలరుఁ గష్టము; బిడ్డకుట్టనఁ బ్రసూతి
వేదనకుఁ దగు సితదేహ! వేదవాహ! 67

టీ. బడప, పల్లటము, అల్లట, బాము, చోద, చోడుమ, అగచాటు, ఇడుమ — కష్టమునకు పేళ్ళు; బిడ్డకుట్టు = ప్రసవ వేదన.

వారి వర్గము

క. పేరులు పొల్పారు భువిన్
క్షీరాబ్ధికిఁ బాలవెల్లి, జిడ్డు కడలినా,
నాఱవ సంద్రంబనఁగా;
క్షారార్ణవమొప్పు నుప్పు సంద్రమనంగన్. 68

టీ. పాలవెల్లి, జిడ్డుకడలి, ఆఱవ సంద్రము — క్షీరాబ్ధి పేళ్ళు; ఉప్పు సంద్రము = క్షారార్ణవము.

క. నీరనఁగ, మొగులు విరియును
నీరంబున కొప్పు; మేదినీస్థలిలోఁ బ
న్నీరన హిమజలము భవా
నీరమణా! నాగయామినీచరహరణా! 69

టీ. నీరు, మొగులువిరి — నీటికి పేళ్ళు; పన్నీరు = హిమజలము.

క. తరఁగనఁ, దరంగయనఁగాఁ,
గరడనఁ, గర, తెరయనంగఁ, గడ, లలయున వి
స్తరిలున్ వీచీనామము;
లరుదారఁగ సుడియనంగ నావర్తమగున్. 70

టీ. తరఁగ, తరంగ, కరడు, కర, తెర, కడలు, అల — వీచి (తరంగము) పేళ్ళు; సుడి = ఆవర్తము (నీటి సుడి).

సీ. బుగ్గయనంగ బుద్బుద మొప్పు; బొట్టునా
బిందువు; నురుఁగునా ఫేనమమరు;
జలవినిర్గమసంజ్ఞ చనుఁ దూపరాణ, పు
టమ్మనఁ, దూ, మొప్పరమ్మనంగఁ;
దట్టన, నొడ్డన, దరియనఁ దటమగు;
నద్దరియంచనఁ నడరుఁ బార;
మిద్దరియంచన దెసఁగు నవారంబు;
దీవి, లంకయనంగ ద్వీపము తగుఁ;
ఆ. దనరు వాలుకాభిధానంబు లిసుమన,
నిసుకనాఁగ; రొంపి, యసలంనగ,
నడుసనంగ, ఱొచ్చు - అనఁ, బొదుగనఁగను
కర్దమాఖ్య లొప్పుఁ గాల కంఠ! 71

టీ. బుగ్గ = బుద్బుదము; బొట్టు = నీటిచుక్క; నురుఁగు = ఫేనము; తూపరాణ, పుటము, తూము, ఒప్పరము — నీళ్ళు బయల్వెడలు ద్వారమునకు పేళ్ళు; తట్టు, ఒడ్డు, దరి — తీరము పేళ్ళు; అద్దరి = ఆవలియొడ్డు; ఇద్దరి = ఈవలియొడ్డు; దీవి, లంక — ద్వీపము పేళ్ళు; ఇసుము, ఇసుక— ఇసుకపేళ్ళు; రొంపి, అసలు, అడుసు, ఱొచ్చు, బొదుగు — బురద పేర్లు.

తే. వఱద యనఁగను, వఱ్ఱునా వఱలును పరి
వాహ నామము; లధిక ప్రవాహసంజ్ఞ
వెలయుచుండును వెల్లినా, వెల్లువ యన
సల్లలిత గుణ ఝూట! పశ్వల్లలాట! 72

టీ. వఱద, వఱ్ఱు — ప్రవాహము పేళ్లు; వెల్లి, వెల్లువ — అధిక మైన ప్రవాహమునకు పేర్లు.

తే. నావనా, జోగునా, నోడనాఁగఁ దరణి;
పడవ యన నల్పతరణి చెన్నడరుచుండుఁ;
గలమనంగను పోతాఖ్య క్రాలును; అరి
గోలు నాఁ గోల మలరుఁ గుత్కీలనిలయ! 73

టీ. నావ, జోగు — ఓడపేళ్లు; పడవ = చిన్నయోడ; కలము = **పోత**ము (ఒక రకమగు నావ); అరిగోలు = దోనెవంటి చిన్న పడవ.

క. **పనివడిఁ దగుఁ దేపనఁ, దె**
ప్పనఁ బ్లవ నామంబు; నబకయన నభ్రి వెలుం
గును; ద్రోణి దోనెయనఁగను;
గొనకొని సేచనము పొల్చు గూడయనంగన్. 74

టీ. తేప, తెప్ప — కఱ్ఱలచే నేర్పఱుపఁబడిన తరణ సాధనమునకు పేళ్లు; అబక = అభ్రి (ఓడలో నుపయోగించు కొయ్యగుద్దలి); దోనె = కఱ్ఱతో చేయఁబడిన చిన్నపడవ; గూడ = ఓడలోనికి వచ్చిన నీళ్లను **తోడి** వేయుట కుపయోగించు వెదురు పాత్ర.

తే. వెలయు మాలిమి కాఁడన, బీలికాఁడు
నాఁగ, మఱి యోడవాఁడునాఁ నావికాహ్వ
యమ్ము; లచ్చికమనఁగను, నచ్చమనఁగఁ,
దేఱినదినాఁ బ్రసన్నాఖ్యలై రహించు. 75

టీ. మాలిమికాఁడు, పీలికాఁడు, ఓడవాఁడు — ఓడనడుపు నావికుని పేళ్లు; అచ్చికము, అచ్చము, తేఱినది — తేఱినదాని (నీటి) పేరులు.

క. కలుషంబునకు సమాఖ్యలు
కలఁగినయది, కలఁత యనినఁ గన పట్టును; ని
చ్చలు గాలుష్యము తనరున్
కలఁకయనా నఖలభక్త కామితఫలదా! 76

టీ. కలఁగినది, కలఁత — మలినమైన దానికి (నీటికి) పేళ్లు; కలఁక = కాలుష్యము (మాలిన్యము).

క. తగు లోఁతన గంభీరం
బగుఁ; బల్లమ్, మ్రాకుఁ, బల్లు - అన నిమ్నము; మెం
డుగ మెట్ట, మిఱ్ఱునాఁగను
జగమున నుత్తాన సంజ్ఞ చను సర్వజ్ఞా! 77

టీ. లోఁతు = గంభీరము (అగాథమైనట్టిది); పల్లము, ఔకు (అవుకు), పల్లు — క్రొంచెము లోఁతైనదాని పేళ్లు; మెట్ట, మిఱ్ఱు — మెరకయై యుండు దాని పేర్లు.

క. జాలరియన ధీవరుఁడగు;
జాలంబగు వల యనాఁ; వెసం గొడిమె యనాఁ

గా లలిత ఝవేణి తగున్;

గాలంబన బడిశమలరు గాలవవంద్యా! 78

టీ. జాలరి = బెస్త; వల = జాలము; కొడిమె = చేపల బుట్ట; గాలము = చేపలను బట్టుట కుపయోగించు లోహపు కమ్మి.

క. మీనన, మచ్ఛ్యము, చేపన

మీనాఖ్య లెసంగుఁ; జోణిమిం గొఱ్ఱనఁ బా

ఠీనంబు సెల్లుఁ; జోఁ అనఁ

గానగు రాజీవ సంజ్ఞ, గజదనుజహరా! 79

టీ. మీను, మచ్ఛెము, చేప — మీనము పేళ్లు; కొఱ్ఱ = పాఠీనము (పెక్కు కోఱలుగల చేప); బోఁఅ = రాజీవము (పెద్ద కన్నులుగల యొక విధమగు చేప).

ఉ. క్రాలును గండెయంచనఁగ గండక నామము; ప్రోష్ఠి మొట్ట నాఁ;

వాలసిపాఖ్య వర్తిలును వాలుగనాఁ; జిసుమాను జెల్లనాఁ;

దూలయనంగఁ, దూరయనఁ దోఁచు ఝషాభిధ లుర్విఁ; క్షుద్రమ

త్స్యాళి చెలంగు రొయ్యలన; నద్దిర బేడిసనాఁగ గుల్మహా. 80

టీ. గండె (గెండె) = చేపపిల్ల ('ఒక జాతి చేప'యని కొందఱు); మొట్ట = మిట్టిపడు నొక తెగచేప; వాలుగ = వాలసిపము (ఒక జాతి పెద్ద చేప); జెల్ల = 'మొట్ట' చేపను బోలిన యొక జాతి చేప; తూల, తూర — ఝషమునకు (లావైన యొక జాతి చేపకు) పేళ్లు; రొయ్యలు = చిఱు చేపలు; బేడిస = వెండివలె తెల్లనై నీళ్లలోపల ఎగిరెడి చేప.

క. నెటి శుష్కమత్స్యమొప్పన్
కరవాడన, నుప్పుచేఁపనాఁగఁ; గుళీరం
బిరవగు నెండ్రిక యనఁగ; మ
కరమగు బైరి, మొసలనఁగఁ గరధృతహరిణా! 81

టీ. కరవాడు, ఉప్పుచేఁప — ఎండిన చేపకు పేళ్లు; ఎండ్రిక = కుళీరము (ఎండ్రకాయ); బైరి, మొసలి — మకరమునకు పేళ్లు.

క. గొనకొని కమఠాహ్వయములు
తనరును తాఁబేలు, నల్లదాసరిగాఁడం
చనఁ, దామేలనఁగా; జల
గనఁగ జలూకాభిధానమగు సర్వేశా! 82

టీ. తాఁబేలు, నల్లదాసరిగాఁడు, తామేలు — కమఠము పేళ్లు; జలగ = జలూక.

క. మండూక నామ మురర్వర
నిండారును కప్పయనఁగ; నెమిడిక యనఁగా
గండూపదాఖ్య తరమగు
చుండును; చిందంబనంగ, నొగి సంకువనన్. 83

టీ. కప్ప = మండూకము; ఎమిడిక = ఎఱ్ఱ (గండూపదము); చిందము, సంకువు — శంఖము పేళ్లు.

క. క్షుల్లక సమాఖ్య గుల్లనఁ
జెల్లును; జలశుక్తి కప్పచిప్పయనన్; రం
జిల్లు కరాటము గవ్వన
హల్లకమిత్రాబ్జబాంధవానలనేత్రా! 84

టీ. గుల్ల = క్షుల్లకము (చిన్న శంఖము); కప్పచిప్ప = ఆలి చిప్ప; గవ్వ = వరాటము (శంఖము దినుసు).

చ. ఉడుగక నీరుటెంకియన నొప్పు జలాశయనామ మిద్ధరన్;
మడుఁగనఁగా హ్రదంబు తగు; మానుగ గాఁడియనా నిపానమా;
విడువక నూయినాఁగను భువిందగుఁ గూప సమాహ్వయంబు; చొ
ప్పడు నుపకూపసంజ్ఞ చెలమంచన శౌరివిరించనార్చితా! 85

టీ. నీరుటెంకి = జలాశయము; మడుఁగు = హ్రదము; గాఁడి = పశువులు నీరు త్రావు నిమిత్తము బావియొద్దున నుంచిన దీర్ఘచతుర స్రాకృతిగల తొట్టి; నూయి = కూపము; చెలమ = ఉపకూపము (లోఁతు లేని యూట చెలమ).

క. కలుఁజన, తూకట్టనఁగాఁ
బొలుచు శిలాబంధ సంజ్ఞ; పుష్కరిణీ విభా
సిలుఁ గోనేరనఁ; జెఱువన
వెలయుఁ దటాకంబు శాంభవీ హృదయేశా! 86

టీ. కలుఁజు, తూకట్టు — బావి మున్నగు వానినుండి నీళ్ల ప్రవహిం చుటకై నలువైపుల తాతితో మూసి నిర్మించిన జలమార్గమునకు పేళ్లు; కోనేరు = పుష్కరిణి (చుట్టుమెట్లు కట్టిన నలుచదరపుఁ జెఱువు); చెఱువు = తటాకము.

క. జల నిర్గమ స్థలంబగు
నలుఁగనఁ; గుంటయన, గుంటయనఁగా భువిలో
పల నల్ప తటాకాఖ్యలు
చెలఁగున్ భూషణిత సర్ప! జిత కందర్పా! 87

టీ. అలుఁగు = చెఱువునందలి నీళ్లుపోవుట కేర్పఱచిన దారి; కుంట, గుంట — చిన్న తటాకమునకు పేళ్లు.

క. పుడమిన్ గాసారాభిధ
లడరును కొలనన, గొలంకు–అన; బల్వలమౌ
బడె, పడియ, మేచనా; నుర
వడి డిగ్గియ, బావియనఁగ వాపి తనర్చున్. 88

టీ. కొలను, కొలఁకు — సరస్సు పేళ్లు; పడె, పడియ, మేచ — పల్వలము (అల్ప సరస్సు) పేర్లు; డిగ్గియ, బావి — దిగుడు బావి పేళ్లు.

క. అమరు నది యేఱనంగా;
సమరసగతిఁ దద్విశేషసంజ్ఞలు వెలయున్
జమునయన, పెన్నయనఁగను
శమనావష్టంభదమన ! సద్గోగమనా ! 89

టీ. ఏఱు = నది; జమున, పెన్న — ఇవి ఆ యా నదుల పేళ్లు.

క. క్రీడాఖాతం బొప్పును
కేళాకూళియన; గుల్యక్షితిలోఁ బరఁగున్
కాలువయన, *కయ్యాయ; నా
వాలంబగుఁ బాదియనఁగ వస్త్యకృతనగా ! 90

టీ. కేళాకూళి (కేళాకుళి) = క్రీడాసరస్సు (నడబావి); కాలువ, కయ్య— కుల్యకు పేరులు; పాది = ఆలవాలము,

* కయ్యయనన్ + ఆవాలంబగు — అని పదవిభాగము.

Note :—'కయ్యయ; నావాలంబగు'— ఇందలి ద్రుతలోపము ఛందోనిర్బంధమువలన నేర్పడినదిగా గ్రహింపవలెను.

సీ. కలువయనంగ నుత్పలము; చెంగలువనా
హల్లకంబగుచుండుఁ; దెల్లగల్వ
యనఁ గైరవాభిధ యగు; నల్లగల్వన
నిందీవరాభిఖ్య చెందియుండుఁ;
దమ్మినా వెలయుఁ బద్మమ్ము; కెందమ్మి, చెం
దమ్మినా నరుణాంబుజమ్ము; వెల్ల
దమ్మినాఁ బుండరీకమ్మగుఁ; గ్రోవినా
నాళంబు పొలుచు; మృణాళసంజ్ఞ
తే. తనరుఁ దూఁడనఁ; దామరతంపర యనఁ
గమల షండము; కేసర మమరు నకరు
లనఁగ; సంవర్తికాఖ్య రేకనఁగ; దుద్దు
ముద్దెయనఁ గర్ణికాభిఖ్య మొనయు నభవ! 91

టీ. కలువ = ఉత్పలము; చెంగలువ = ఎఱ్ఱగలువ (హల్లకము); తెల్లగల్వ = కైరవము; నల్లగల్వ = ఇందీవరము; తమ్మి = పద్మము; కెందమ్మి, చెందమ్మి — ఎఱ్ఱ దామర పేళ్లు; వెల్లదమ్మి = పుండరీకము; క్రోవి = నాళము; తూఁడు = తామరకాడ (మృణాళము); తామరతంపర = పద్మముల సమూహము (కమలషండము); అకరులు = తామరపూవునందలి దుద్దుచుట్టునుండు సన్ననిరేకలు; రేకు = పూవునందలి దళము; దుద్దు, ముద్దె — పూవు నడుమనుండు దిమ్మ పేళ్లు.

తే. నాఁచునాఁ, బెద్దప్రాఁచినాఁ దోఁచు శైవ
లాభిధంబులు; జగతి నీరాకనంగ
వారిపర్ణి చెలంగు దేవారిగణని
షద్వరాంభోజహిత! దివిషద్వరనుత! 92

టీ. నాఁచు, పెద్దప్రాఁచి — శైవలమునకు పేళ్లు; నీరాకు = నీటిలోఁ బెరిగెడి సన్నని యాకులుగల యొక తెగనాఁచు (వారిపర్ణి).

భూమి వర్గము

సీ. భువి నేల, మన్ను, పంటవలంతి, పుడమినా
సర్వంసహాభిఖ్య జరుగుచుండు;
గరుసు అనంగను ఖరభూమి వెల్గొందుఁ;
గృష్ణభూమి తనర్చు రేవడయన;
మృత్తిక తగు మట్టి, మిత్తిక యంచన;
శుద్ధమృత్తిక యొప్పు సుద్దయనఁగ;
దనరును బంకమన్ననఁ గుంభకరమృత్తు;
నూషరమృన్నామ మొదవుచుండుఁ.
తే. జౌడునాఁ; బిచ్ఛిలావని చను జిడి యనఁ;
బహుళ విస్తార నిమ్నమై పరఁగు పృథివి
మెఱయు బొడువయనఁగను; మెట్ట, మెరక
నా స్థలి సమాఖ్యలగు మకుట స్థితాబ్జ! 93

టీ. నేల, మన్ను, పంటవలంతి, పుడమి — భూమి పేళ్ళు; గరుసు = (గులకరాతితోఁ గూడి) కఠినముగా (గట్టిగా) నుండు నేల; రేవడ = నల్లని భూమి; మట్టి, మిత్తిక — మన్ను పేర్లు; సుద్ద = స్వచ్ఛమైన (తెల్లని) మట్టి; బంకమన్ను = కుండలుచేయుట కుపయోగపడు మన్ను; చౌడు = ఒక విధమగు ఉప్పుతోఁ గలిసిన మట్టి; జిడి (జేడె) = చిక్కని (బురదయైన) నేల; బొడువ = చాలదూరము విస్తరించిన పల్లపు నేల; మెట్ట, మెరక — కేవల వర్షాధారమున సహజముగా ఫలించు ఎత్తైన నేల పేళ్ళు.

క. పరువడి నెద్దడి నేలన
మరుభూమిసమాహ్వయంబమరుఁ; గొఱనఁగాఁ,

గొఱుకు అన బీడు వెలయును;
పఱగు నదీప్రాంతభూమి పడిగ, మడియనన్. 94

టీ. ఎద్దడినేల = నీళ్ళు లేని భూమి; కొఱను, కొఱుకు, బీడు — దున్నని భూమి పేళ్ళు; పడిగ, మడి — నదీప్రాంతపు భూమి పేరులు.

తే. అవని జగమున భువన మొప్పారు; నాణె
మంచనంగను దేశాహ్వయంబు; నాఁడు
నాఁగఁ దద్దయు జనపదనామము తగు;
సీమనాఁగను దుర్గాఢ్యభూమి వెలయు. 95

టీ. జగము = లోకము (ప్రపంచము); అణెము = దేశము; నాఁడు = జనపదము; సీమ = కోటతోఁ గూడియున్న భూమి.

క. విష్టపమందునఁ దగుఁ ద్రా
ఘిష్ఠముగా శర్కరోర్వికిన్ మొరపయనా;
గోష్ఠమగు దొడ్డినాఁగను;
గౌష్ఠీనము పెంటనాఁగ ఖండితయాగా! 96

టీ. మొరప = గులకరాతి యిసుకనేల; దొడ్డి గోవులు మున్నగు పశువులుండు శాల (గోష్ఠము); పెంట మునుపు గోవుల మంద యుండిన చోటు (గౌష్ఠీనము),

క. కట్టన సేతువు మడువనఁ;
బుట్టన వల్మీకమున కవున్; గోమ యనాఁ
దొట్టిలుఁ దదగ్ర దేశము
ఘట్టిత రిపు జాల! శైలకన్యాలోలా! 97

టీ. కట్ట, మడువ—నీటికి అడ్డుగా వైచిన సేతువు పేరులు; పుట్ట= వల్మీకము; కోమ = పుట్ట చివరి భాగము.

క. తెరువనఁగ, దారి, డొంకన,
సరవి, చనుప, నడవ, చొప్పు, జాడయునంగా
ధరణిసిఁ బద్ధతిపేళ్ళగు
భరితాజాండా! త్రిశూలభాగ్భుజదండా! 98

టీ. తెరువు, దారి, డొంక, సరవి, చనుప, నడవ, చొప్పు, జాడ—మార్గమునకు పేర్లు.

క. ఇరవై ఘంటాపథమిలఁ
బరఁగున్ బాటయున, బండి బాటన; నుపని
ష్కరమగు నుక్కశమనఁ; గా
ల్తెరువన నేకపది తగు సుధీనికరనిధీ! 99

టీ. బాట, బండిబాట—రాజమార్గము పేళ్ళు; ఉక్కశము = పట్టణమున కరిగెడు రాజమార్గము (ఉపనిష్కరము); కాల్తెరువు = ఒకఁడు నడచుటకు వీలైన కాలిత్రోవ.

శా. ఏకక్రోశము పర్వునేల యనఁగా నేపారుఁ; గ్రోశద్వయం
బై కన్పట్టిరుపర్వునేలనఁ; దృతీయ క్రోశనామంబు లో
కైక ఖ్యాతిఁ దనర్చు ముప్పరువునేలన్నన్; భువిన్ యోజనా
ఖ్యాకంబొప్పుచునుండు నామడయనా నర్ధేందుచూడామణీ! 100

టీ. పర్వునేల = ఒక క్రోసు దూరము; ఇరుపర్వునేల = రెండు క్రోసుల దూరము; ముప్పరువునేల = మూఁడు క్రోశముల దూరము; ఆమడ = నాలుగు క్రోసుల దూరము (యోజనము).

క. తారసిలుఁ గనుమయనఁ గాం
తారాహ్వయ; ముప్పలమ్మునాఁగను దోఁచున్
ధారుణి లవణాకరము; శ
తారామల విగ్రహా! సుతారాద్రి గృహా! 101

టీ. కనుమ = రెండు కొండల నడిమి దారి (కాంతారము); ఉప్పలము = ఉప్పు అధికముగాఁగల పొలము (లవణమునకు ఆకరము).

పురవర్గము

క. తగుఁ గోటనఁ బ్రాకారం;
బగడితయన ఖేయనామమగు; సాల శిఖా
ఖ్య గొఱలుఁ గొమ్మన; వీడన
నగరము చెన్నొందుఁ; బేఁటనా విపణియగున్. 102

టీ. కోట = ప్రాకారము; అగడిత = కందకము; కొమ్ము (కొమ్మ) = కోటగోడ చివరి భాగము; వీడు = నగరము; పేఁట = అంగడి వీథి.

క. తలమునకుఁ బేరు తగుఁ దా
వలమనఁ దానకమనంగ వఱలు; నిరవునా,
నెల, విక్క, టెంకి, నిట్టన,
లలిఁ గంగవ, యిక్కువనఁ జెలఁగు స్థానాఖ్యల్. 103

టీ. తావలము, తానకము — తలమునకు (ప్రదేశమునకు) పేర్లు; ఇరవు, నెలవు, ఇక్క, టెంకి, నిట్ట, కంగవ, ఇక్కువ — నివాసమునకు పేరులు.

సీ. దీము నా గృహము వర్ధిలు; మెల్లయన నిక
ర్షణము; సిగ్రంబగుఁ గొణిగ యనఁగ;
జగిలెనా, నరుఁగునా నగుచుండు వేదిక;
తిన్నె యనంగ హస్తినఖ మొప్పుఁ;
దలుపన నరరంబు దగు; మెట్టునాఁగ సో
పానం; బిడుపునాఁగ ద్వార నికట
భిత్తిక తగు; వాస్త్వభిఖ్య లోఁగిలియన
మించు; బిడారునా, మళిగనాఁగ
తే. నాపణము విస్తరిల్లును; అర్గళమగు
గడియనాఁగ; *నయోమయార్గళము చెలఁగు
బీగమనఁ, దాళమనఁగ; నిశ్శ్రేణియనంగ
శోభిలుచునుండు నిశ్రేణి శూలపాణి! 104

టీ. దీము = గృహము; మెల్ల = జనుల వినోదకార్యక్రమముల నిమిత్త మేర్పడిన బయలు ప్రదేశము; ఇంటివెనుక ప్రదేశము; కొణిగ = చూరుయొక్క ముందుభాగము; జగిలె, అరుఁగు — వేదికపేళ్లు; తిన్నె = వాకిట మట్టితో నిర్మించిన యరుఁగు (పట్టణపువాకిట శత్రువులరాక నరికట్టు నిమిత్తము మట్టితో నెగుడు దిగుడుగా నేర్పరచిన తిన్నె; తలుపు = కవాటము; మెట్టు = సోపానము; ఇడుపు = ద్వారసమీపమందలి గోడ

* సామాన్యముగా ద్వారమునకు లోపలివైపున వేయునది 'గడియ' యనఁబడును. అట్లే ద్వారమునకు ముందువైపున వేయఁబడునది తాళము,లేదా బీగము — అనఁబడుచున్నది. ఇతరులను లోనికి రానీయక నిరోధించుట యనెడి ప్రయోజన సామ్యము నాధారముగాఁ గొని, నిఘంటుకారుఁడు పై పద్యమున తాళము, బీగము — అను పదములకు 'అయోమయార్గళము' (ఇనుప గడియ) అను నర్థము చెప్పినట్లు తోఁచును.

భాగము; లోఁగిలి = ఇల్లు నిర్మించుట కనువైన చోటు (నివేశనస్థలము); బిడారు, మళిగ — అంగడి పేళ్లు; గడియ = అర్గళము; బీగము, తాళము— ఇనుపగడియ పేళ్లు; నిచ్చెన = నిశ్రేణి.

సీ. రాణివాసంబన రాణించు శుద్ధాంత;
మట్టడియనఁగను నట్టమలరు;
మొగసాల యనఁగను ముఖశాల; మహలునా
హర్మ్యంబు; కొంపనా నల్పగృహము;
గుడిసె నాఁగఁ గుటీర మడరుఁ; జతుష్కంబు
పరఁగును చవికెనాఁ; బడకటిల్లు
ఓవర; మఱియన నొప్పు వాసగృహంబు
పుత్రికాగేహంబు పోలుచు బొమ్మ
తే. రిల్లునాఁ; బురుటిల్లునాఁ జెల్లు సూతి
కాగృహము; గోపురంబగు గవని యనఁగ;
నాకుటిల్లనఁ బర్ణశాలాభిధ; పొద
రిల్లునాఁ జూడఁ గుంజమౌ నిందుచూడ! 105

టీ. రాణివాసము = అంతఃపురము; అట్టడి = కోట వాకిటి మీది గది; మొగసాల = ముఖశాల (తలవాకిటి చావడి); మహలు = సంపన్నుల భవనము, కొంప = చిన్నయిల్లు; గుడిసె = కుటీరము; చవికె = నలువైపుల స్తంభములు గల కట్టడము (మండపము); ఓవర = పడకిల్లు; అఱ = వసించు గృహము; బొమ్మరిల్లు = చిన్నపిల్లలు బొమ్మలుంచి యాఁడుకొను గృహము; పురుటిల్లు = ప్రసూతి గృహము; గవని = కోట వాకిలి (గోపురము); ఆకుటిల్లు = పర్ణశాల; పొదరిల్లు = తీగలవలన నేర్పడిన చిన్నయిల్లు (కుంజము).

సీ. దేవళంబనఁగను దేవాలయంబగు;

బండారమన భాండభవన మొప్పుఁ;

టంకసాలయనా నడరు శిల్ప సదనంబు;

కొటలుఁ గొటారునాఁ గోష్ఠగృహము;

స్థిర రథంబు తనర్చుఁ గురుఁజునా; సోరణ

గండియనా గవాక్షంబు వెలయు;

సజ్జన సౌధసంజ్ఞ జెలంగుఁ; గడపనాఁ

గను దేహళి వెలుంగుఁ; గంబమనఁగ

తే. స్తంభ మొప్పారు; గోడనాఁ దనరు భిత్తి;

తగు విటంకంబు టాకునా; దారబంద

మనఁగ నలరారు ద్వారబంధాహ్వయంబుఁ;

దోరనంబనఁగా బహిర్ద్వార మధవ! 106

టీ. దేవళము = గుడి; బండారము = ధనాగారము (నాణెములు పోసిన భాండములుంచెడి భవనము); టంకసాల = శిల్పులు నాణెములను తయారుచేయు శాల; కొటారు = కొట్టిడి (Store house); కురుఁజు = రథమువలె ఎత్తుగా కట్టిన యొక విధమైన కట్టడము (మంచె); సోరణగండి = గవాక్షము; సజ్జ = ఒక విధమగు మేడ (సౌధము); కడప = దేహళి; కంబము = స్తంభము; గోడ = కుడ్యము; టాకు = ఇంటి ముంజారునం దేర్పఱచిన పావురపు గూఁడు (విటంకము); దారబందము = చౌకట్టు; తోరణము = వెలుపలి వాకిలి.

సీ. రచ్చయనంగను రథ్యాభిధేయమౌ;

సజ్జారమన గజశాల వెలయు;

మందురాభిఖ్య పెంపొందు లాయమనంగఁ;

గలయంపి యన గోముఖంబు తనరు;

వఱలు ముగ్గన రంగవల్లి కా శబ్దంబు;
చలిపందిరి యనంగఁ జనుఁ బ్రపాభి
ధానంబు; మఱి కాయమానవిశేషమాఁ
జప్పరంబనఁగను; గుప్పమనఁగ

తే. గ్రామనామంబు విలసిల్లు; గడియనంగఁ
బరఁగుఁ బొలిమేర పేరు; వ్రేపల్లెనాఁగ
ఘోషమగు; గూడెమనఁగను, గోడెమనఁగఁ
బక్కణంబగు సర్వేశ! పార్వతీశ! 107

టీ. రచ్చ = ప్రధాన (రాజ) వీథి, (ఆ వీథినంటియుండు ఎత్తైన ప్రదేశము); సజ్జారము = గజశాల; లాయము = గుఱ్ఱపు సాల (మందురము); కలయంపి (కలాఁపి) = ఆవుపేడ కలిసిన నీళ్ళతో నింటి ముందు అలుకుట; ముగ్గు = రంగవల్లిక; చలిపందిరి = దప్పి గొన్న వారికి చల్లని నీళ్ళిచ్చు ఆకుటిల్లు (పానీయ శాల); చప్పరము = పందిరి; కుప్పము = గ్రామము; గడి = పొలిమేర (గ్రామపు సరిహద్దు); వ్రేపల్లె = గొల్లపల్లె; గూడెము, గోడెము—బోయపల్లె పేళ్ళు.

తే. గృహపురోభాగ మొప్పు ముంగిలియనంగఁ;
బెరడునాఁగఁ దదాలయ పృష్ఠమలరుఁ;
జీఁపురు అనంగ శోధని; చెత్తనాఁగ
నవకరంబొప్పు నవకలాపావతంస! 108

టీ. ముంగిలి = ఇంటి ముందు ప్రదేశము; పెరడు = ఇంటివెనుక నుండు ప్రదేశము (దొడ్డి); చీఁపురు = పొరక; చెత్త = అవకరము.

శైలవర్గము

తే. గుట్టయన, మెట్టయనఁగను, గుబ్బలియనఁ,
గరువయనఁగను భూధరాఖ్యలు తనర్చుఁ;
గల్లనంగను, ఱాయనఁగాను, రాయి
యన శిలానామకములు సూర్యవనధుర్య! 109

టీ. గుట్ట, మెట్ట, గుబ్బలి, గరువ—కొండపేళ్ళు; కల్లు, ఱాయి, రా— శిలల పేర్లు.

సీ. మేలిమిగట్టునా మేరువు తగు; మడి
కాసుగుబ్బలనఁ గైలాస మడరు;
నివముకొండయనంగ హిమవన్నగము మించుఁ;
దరిమలయనఁగ మందరము వెలయు;
వింజమనంగను వింధ్యాచలము చెల్లుఁ;
పొడుపుగుబ్బలినాఁగఁ బూర్వశిఖరి;
క్రుంకుఁగొండన నస్తకుధరంబు తగుఁ; జక్ర
వాళశిలోచ్చయాహ్వయము బటువు
తే. నేలతాల్పన; మలయకుత్కీలము ధరఁ
దోఁచు గంధపుమెట్టన, దూముగుట్ట;
మందుమలయన ద్రోణాద్రి మలయుఁ; గ్రౌంచ
సానుమన్నామమెన్నఁ గొంచమల యనంగ. 110

టీ. మేలిమిగట్టు = మేరుపర్వతము; మడికాసు గుబ్బలి = కైలాస పర్వతము; ఇవము కొండ = మంచుమల (హిమాలయము); తరిమల = చిలుకుఁ గొండ (మందరము); వింజము = వింధ్య పర్వతము; పొడుపు

గుబ్బలి = ఉదయాద్రి; క్రుంకుఁ గొండ = అస్తాద్రి; బటువు నేలతాల్పు = గుండ్రని పర్వతము (చక్రవాళము); గందపు మెట్ట, దూము గుట్ట — మలయ పర్వతమునకు పేళ్లు; మందుమల = ద్రోణగిరి; కొంచమల = క్రౌంచపర్వతము.

క. చలుపయనఁ, జాఁపరాయన
నిలఁ బక్షవిహీనశిల; మహీమగ్నంబౌ
శిల చట్టన; గుండన వ
ర్తుల శిల; బండన విశాలరూపశిల యగున్. 111

టీ. చలుప, చాఁపరాయి — చాఁపవలె పలుచగా, చదరముగా నుండు శిలపేళ్లు; చట్టు = భూమిలోని ఱాయి; గుండు = గుండ్రని శిల; బండ = విశాలమగు శిల.

క. ఉరవడి మొరపమునా శ
ర్కర సంజ్ఞ తనర్చుఁ; బలుఁగు రాయి యనఁగఁ బాం
డుర శిలయగు; బలపమనా
నిరవగు ఖటికయగు; నిటిక యిష్టక మొప్పున్. 112

టీ. మొరపము = లావు ఇసుక(గులక); పలుఁగు రాయి = ఒక విధమగు తెల్లని రాయి(పాండుశిల); బలపము = పలకపుల్ల (ఖటిక); ఇటిక = ఇటుక.

క. సిగరమన, గుబ్బ, పేటనఁ
దగు శిఖర సమాహ్వయములు; ధరణిఁ జఱియనా
నెగడుఁ బ్రపాతము; ప్రస్థం
బగు నెత్తమనంగ మండనాఖిలనాగా! 113

టీ. సిగరము, గుబ్బ, పేటు — పర్వత శిఖరము పేళ్లు; చఱియ = కొండయొక్క వాలు ప్రదేశము; నెత్తము = కొండమీఁది సమతల ప్రదేశము.

క. మొంగన, బుగ్గన, నూట య
నంగా నుత్సాభిధము తనరు; గిరినది యొ
ప్పుం గడు స్రవంతన, వాఁకయ
నంగను, సెలయేఱనంగ నంగజ భంగా! 114

టీ. మొంగ (మొగ్గ), బుగ్గ, ఊట — నిరంతరము పైకుబుకు చుండెడి నీటిధారకు పేరులు; స్రవంత, వాఁక, సెలయేఱు — కొండనుండి ప్రవహించు నది పేళ్లు.

ఆ. కోనయనఁగ దీర్ఘ కుధర కోణంబగు;
గొందియా నగాల్ప కోణమొప్పు;
శైలమధ్యభూమిసంజ్ఞ లోయయనంగ;
నొనరు నాకరాఖ్య గనియనంగ. 115

టీ. కోన = కొండమీఁది పొడుగాటి కోన; గొంది = కొండయందలి చిన్నమూల; లోయ = కొండల నడిమి భూ భాగము; గని = కొండయందు రత్నములు, లోహములు లభించెడు ప్రదేశము (ఉనికిపట్టు).

క. అవిరళగతి గుహ వర్తిలు
గవినాఁగా; జేగుఱనఁగ గైరిక నామం
బవు; జాదు, జాజు నాఁగను
భువి ధాతు సమాఖ్య విశదభూరిసమాఖ్యా! 116

టీ. గవి = గుహ; జేగురు కొండయందలి యెఱ్ఱని శిలా వికారము; జాదు, జాజు—గైరికాది ధాతువు పేళ్ళు.

వనౌషధి వర్గము

క. సారస్యముగాఁ జనుఁ గాం
తార సమాభిఖ్య లడవినాఁ, గానయనాఁ;
బేరడవినాఁ దనర్చు మ
హారణ్యము; తోఁటనా గృహారామమగున్. 117

టీ. అడవి, కాన — కాంతారము పేర్లు; పేరడవి = మహారణ్యము; తోఁట = ఇంటి నానుకొనియున్న ఆరామము.

క. చను నుపవన నామము తోఁ
పన; సింగారంపుఁదోఁట యనఁదగుఁ బ్రమదా
వనసంజ్ఞ; ప_క్తి తగు *బం
తనఁ, బొఁజన, సోలి, సొలపు—అనఁ, జాలనఁన్. 118

టీ. తోఁపు = పెంచిన తోఁట (ఉపవనము); సింగారంపుఁదోఁట = అంతఃపురస్త్రీలు విహరించు తోఁట; బంతి, పొఁజు, సోలి, సొలపు, వాలు— పంక్తికి (వరుసగా నుండుటకు) పేళ్ళు.

క. †మఱి సారిది, పదుపు, బారన;
నఱిముఱి రేకయన రేఖయగు; దొంతియనా,
దోరన, దొంతరయనఁగను
ధరలో నుత్పఙ్క్తి సంజ్ఞ తనరు నుమేశా! 119

టీ. సొరిది, పదుపు, బారు — ఇవియును పంక్తికి పేళ్లు (చూ. 118 వ పద్యము చివర); రేక = దట్టమైయున్న వరుస; దొంతి, దోర, దొంతర— నిలువుగా పైకి పేర్చిన వరుసకు పేళ్లు (ఉత్పఙ్క్తి).

---

* బంతి + అనన్ - అని పద విభజనము.

† ఈ పాదమునకు పై పద్యముతో అన్వయము కలదు.

ఆ. మొలక, మోక, మొక్క, మోసు, ఈరికము, మొలవ
వనఁగ నంకురాహ్వయములు తనరు;
నాఱునాఁగఁ బేరు మీఱును వాప్యాంకు
రాళి సంజ్ఞ, దేవతాగ్రగణ్య! 120

టీ. మొలక, మోక, మొక్క, మోసు, ఈరికము, మొలవ — అంకురము పేళ్లు; నాఱు = మఱియొకచో నాటుటకై దట్టముగ పెంచిన మొక్కల సమూహము.

తే. మ్రాఁకనంగను; మ్రానునా మనఁ బలాశి;
మోటు, మోడన స్థాణువు నీటుగాంచు;
గున్న యనఁగను తీఁపు తగు; గుల్మ
మలరు నవనిఁ బొద, పొద, రీరము అనఁ గపర్ది! 121

టీ. మ్రాఁకు, మ్రాను — వృక్షము పేరులు; మోటు, మోడు — కొమ్మలులేని చెట్టు (స్థాణువు); గున్న = గుజ్జుగాఁ బెరిగిన చెట్టు; పొద, పొదరు, ఈరము — బోదెలేని తీఁగల గుంపునకు పేరు.

క. లతికయగుఁ దీఁగె, తీవన;
లతికోరు విశేషమగు నులమ యనఁగ; నగున్
క్షితిలో లతాప్రతానిని
జతనంబుగ జొంపమనఁగ సదయాత్మా! శివా! 122

టీ. తీఁగె, తీవ — తీఁగకు పేళ్లు; ఉలమ (అలమ) = అల్లుకొనుచు వ్యాపించెడి ఒకానొక తీఁగ; జొంపము = తీఁగెల సమూహము.

తే. పొలుచు నుచ్ఛ్రాయనామంబు పొడవనంగఁ;
బొదలుచుండుఁ బ్రకాండము మొదలనంగఁ;

బంగయున స్కంధ శాఖాఖ్య పరఁగుఁ; గొమ్మ
యనఁగ శాఖ తనర్చు ధృతాబ్జరేఖ! 123

టీ. పొడవు = ఎత్తు(ఉచ్ఛ్రాయము); మొదలు = ప్రకాండము; పంగ = చెట్టుమొదటి పెద్ద కొమ్మ; కొమ్మ = వృక్షశాఖ.

క. బరిగె, సెల, రెమ్మనా, రెం
బ, రివటు, రివ్వయనఁ, గోల, బలుగు, చివకనా,
సురిగెయన, సోగ, మల్లె, జ
బర, చివ్వయనంగ నిలఁబ్రబలు నుపశాఖల్. 124

టీ. బరిగె, సెల, రెమ్మ, రెంబ, రివట, రివ్వ, కోల, బలుగు, చివక, సురిగె, సోగ, మల్లె, జబర, చివ్వ — సన్నని నిడుపాటి కొమ్మల పేర్లు.

క. అనువొప్పఁగ శిఫ తగు నూ
డనఁ; దల, కొన, మొనయనంగ నగ్రాభిధ; వే
రన, దుంపన మూలము; చే
గనఁ, జేవయనంగ సార మగజాదారా! 125

టీ. ఊడ = మఱ్ఱి మున్నగు చెట్లనుండి క్రిందికి దిగు వేరు; తల, కొన, మొన — కొనలకు పేళ్ళు; వేరు, దుంప—మూలమునకు పేర్లు; చేగ, చేవ—సారము పేళ్లు.

క. తొడిమయనా వృంతము చొ
ప్పడుఁ; బర్ణం బాకు అనఁగఁ, బత్తిరియన; నే
ర్కుడు శుష్కదళాభిధ క
న్పడుచుండుం బండుటాకునాఁ బరమాత్మా! 126

టీ. తొడిమ = పూవు మున్నగు వాని కాడ; ఆకు, పత్తిరి — పర్ణముల పేళ్లు; పండుటాకు = పండి శుష్కించిన యాకు.

క. అలరుఁ ద్రుమాఖ్యలు చెక్కనఁ,
దోలుగ, తడప, తోడు, పట్ట, తొంటనఁగా; వ
ల్కల నామము నారయనఁగ;
ములు, వసియనఁ గంటకాఖ్య మొనయు మృగాంకా! 127

టీ. చెక్క, తోలుగ, తడప, తోడు, పట్ట, తొంట—చెట్టు పట్ట పేరులు; నార = వల్కలము; ములు, వసి—కంటకమునకు పేర్లు.

సీ. కాష్ఠాభిధేయమౌఁ గట్టె, కట్టియ యన;
స్థూల దారు వెసంగు దుంగయనఁగఁ;
జెక్కన ఖండంబు చెలఁగును; చిదుగునాఁ
దోఁచును సమిధాఖ్య; తొఱ్ఱ, తొఱ్ఱు,
తొఱటనాఁ, దొఱ్ఱనా దొరలుఁ గోటరము; గొ
లయనంగ నొప్పు వల్లరి సమాఖ్య;
చిగు, రిగురనఁగను జెల్లుఁ బల్లవ సంజ్ఞ;
ఫలము విరాజిల్లుఁ బండనంగఁ;
తే. గాయయన శలాటువు గ్రాలుఁ; బిందె
నాఁగ బాల శలాటువు బాగు మీఱుఁ;
బూపనాఁ బూవుఁ బిందెనాఁ బొడలుచుండు
నధిక బాలశలాటువు పృథు కపర్ద! 128

టీ. కట్టె, కట్టియ — కఱ్ఱ పేళ్లు; దుంగ = లావుపాటి కొయ్య (మొద్దు); చెక్క = దుంగలో నొక భాగము; చిదుగు హోమమున కుపయోగించు మోదుగువంటి సన్నని పుల్ల; తొఱ్ఱ, తొఱ్ఱు, తొఱట, తొఱ్ఱ — కోటరమునకు పేళ్లు; గొల — పూవులు, పండ్లు మున్నగు వాని

గుత్తి; చిగురు, ఇగురు — చిగురుటాకుల పేరులు; పండు = ఫలము; కాయ = పచ్చికాయ (శలాటువు); పిందె = లేఁతపచ్చికాయ (బాల శలాటువు); పూప, పూవుఁబిందె — మిక్కిలి లేఁతదైన శలాటువు పేళ్లు.

క. చను శుష్క శలాటువు వరు
గనఁగను; బీజాభిధంబులగు విత్తన, వి
త్తనము, గిజరనఁగ, గింజనఁ
గను; బేశము పేసె మనఁగఁ గ్రాలు గిరీశా! 129

టీ. వరుగు = ఎండినకాయ; విత్తు, విత్తనము, గిజరు, గింజ — ధాన్యపు గింజల పేర్లు; పేసెము - పండునందలి గుజ్జు (ఫలరసము).

క. క్షారకమగుఁ బసిమొగ్గనఁ;
గోరకమగు ననయనంగఁ; గుచ్చు, గుది యనాఁ
గేరు గుళుచ్ఛము; మొగడనఁ
గా రంజిలు ముకుళమునకు గౌరీనాథా! 130

టీ. పసిమొగ్గ = పచ్చిమొగ్గ (క్షారకము); నన = ఇంచుక వృద్ధి నొందిన మొగ్గ (కోరకము); కుచ్చు, గుది — పూవులు మున్నగువాని గుత్తికి పేరులు; మొగడ = మొగ్గ (ముకుళము).

క. పూ, పూవు, పువ్వు, పువు, విరి
నాఁ బుష్పము తగుఁ; బరాగనామకమగు నెం
తేఁ బుప్పొడినా; సుమరస
మాఁ బూఁదేనె యన భూషణాయితశేషా! 131

టీ. పూ, పూవు, పువ్వు, పువు, విరి—పుష్పము పేళ్లు; పుప్పొడి = పరాగము; పూఁదేనె = సుమరసము.

క. ఒనరున్ నైయగ్రోధం
బనవరతము మఱ్ఱిపండు అన; నాశ్వత్థా
ఖ్య నిజంబు రావి పండనఁ;
బనుపడుఁ బ్లాక్షంబు జువ్విపండు అనంగన్. 132

టీ. మఱ్ఱిపండు = నైయగ్రోధము; రావిపండు = ఆశ్వత్థము; జువ్విపండు = ప్లాక్షము.

ఆ. ఇంగుదాభిధానమగు గారపండన;
బదర మొప్పు రేఁగు పండనంగ;
నెగడు జాంబవంబు నేరేడు పండన;
బార్హతంబు ములకపండనంగ. 133

టీ. గారపండు = ఇంగుదము; రేఁగుపండు = బదరీఫలము; నేరేడు పండు = జాంబవము; ములక పండు = బార్హతము.

సీ. జంబూ సమాఖ్య పొసంగు నేరేడు నా;
మారేడునాఁగ మాలూర మలరుఁ;
గర్ణికారాఖ్య నెగడుఁ గొండగోఁగునా;
రేఁగు అనా బదరీకుజమగుఁ;
బిప్పలపాదపాభిఖ్యయా రావినా;
వెలఁగనాఁగఁ గపిత్థ వృక్షమొప్పు;
మఱ్ఱినాఁగ వటద్రుమంబగు; నత్తినా
నౌదుంబరాగమాహ్వయము వఱలుఁ;

తే. గరక నాఁగ హరీతకి; కతకమడరుఁ
బుడమి నిండుపునాఁ; బ్లక్షభూరుహంబు
నివ్వటిలు జువ్వినాఁగను నిక్కువముగఁ
గవిసమాజ పచేళిమ కల్పభూజ! 134

టీ. నేరేడు = జంబూవృక్షము; మారేడు = మాలూర వృక్షము; కొండగోఁగు = కర్ణికారము; రేఁగు = బదరీవృక్షము; రావి = పిప్పల పాదపము; వెలఁగ = కపిత్థవృక్షము; మఱ్ఱి = వటవృక్షము; అత్తి = మేడి చెట్టు; కరక = హరీతకవృక్షము; ఇండుపు = చిల్లచెట్టు; జువ్వి = ప్లక్షవృక్షము.

సీ. మల్లెనా మల్లిక; మొల్లనాఁ గుందము;
గురిగింజనా గుంజ; మఱియు బండి
గురివిందనాఁగను మెఱయును మాధవి;
తలపోటము తనర్చుఁ దంగెడనఁగ;
నుసిరికనా ధాత్రి యొప్పును ధాత్రిలోఁ;
బనసనాఁ గంటకి ఫలమెసంగు;
దాడింబ నాఁగను దాడిమి తగు; నెల్లి
నా నగ్నిమంథాఖ్య; నల్లమద్ది
తే. నాఁగ సాలము; కఱివేము నాఁగఁ గృష్ణ
నింబము చెలంగు; నెమ్మినా నేమి వెలయుఁ;
బాలయనఁగను క్షీరిక పరఁగు భృతక
పాల! దిక్పాల పాల! కృపాలవాల! 135

టీ. మల్లె = మల్లిక; మొల్ల = కుందము; గురిగింజ = గుంజ; బండి గురువింద = మాధవీలత; తంగెడు = తలపోటము; ఉసిరిక = ధాత్రి; పనస = కంటక ఫలము (ముండ్లతోఁగూడిన పండ్లుగలది); దాడింబ = దానిమ్మ; నెల్లి = అగ్నిమంథము (ఒక విధమైన కూరాకు చెట్టు. దీనికే 'కూరనెల్లి' యనియు వ్యవహారము); నల్లమద్ది = సాలవృక్షము (ఇనుమద్ది చెట్టు); కఱివేము = కృష్ణ నింబము (కఱివేఁప చెట్టు); నెమ్మి = వంజుల వృక్షము (అడవిలో నుండు ఒకానొక ఫలవృక్షము); పాల = పాలచెట్టు (క్షీరిక).

సీ. అలరారు నీడనా నైరావతాభిధ;
        బెరయుఁ గుంకుడు నాఁగ ఫేనిలంబు;
    చీఁకటిమ్రానునాఁ జెలఁగుఁ దమాలంబు;
        అతసీ సమాహ్వయం బగిసెయనఁగ;
    జీడియనంగను జెల్లు భల్లాతకి;
        వేఁగినా నసన పృథ్వీజ మడరు;
తే. హ్రాదిని తనర్చు నందుగ యన; ముసిండి
    యనఁగఁ గింపాక సాలాహ్వయంబు ప్రబలుఁ;
    దాడినాఁ దాలమగు; నేలతాడి నాఁగఁ
    దగు శిలీంధ్రము యక్ష గంధర్వ రక్ష! 136

టీ. ఈడ = ఐరావతము (ఒక జాతి నారింజ చెట్టు); కుంకుడు = ఫేనిలము; చీఁకటి మ్రాను = తమాలవృక్షము; అగిసె (అవిసె) = అతసీ వృక్షము; జీడి = భల్లాతకి; వేఁగి (వేఁగిస) = అసనసాలము (దీనికే పీతసాలమనియు పేరు); అందుగ (అందుగు) = హ్రాదిని (సల్లకీవృక్షము); ముసిండి = ముష్టిచెట్టు (కింపాకము); తాడి = తాటిచెట్టు; నేలతాడి = శిలీంధ్రకము (మూలవ్యాధి నివారకమగు ఒకానొక మూలిక).

క. తొలసియనాఁ దులసియగున్;
స్థలసారస మలరు మెట్టతామరయనఁగా;
నలరుం గురంటకాభిధ
చెలువుగ గోరింటనంగ సింధు నిషంగా! 137

టీ. తొలసి = తులసి; మెట్టతామర = స్థలసారసము; గోరింట = కురంటకము.

సీ. ఘంటారవాభిఖ్య గ్రాలుఁ గిలిగిచ్చన;
ఘోంటాహ్వయంబగు గొట్టె యనఁగ;
నాస్ఫోటమగుచుండు నడవిమల్లె యనంగఁ;
బుట్టకొక్కనఁగ భూస్ఫోట మొప్పు;
ముల్లుచ్చ్రేఁతయనంగఁ జెల్లు నలర్కము;
జిల్లెడునాఁగ రంజిల్లు నర్క;
మగు నడ్డసరమన నటరూషమది తోఁచు;
పెంచ్చుఁ గాచస్థాలి గచ్చయనఁగ;
తే. సోమగంధము మనుచుండు సోమిదయన;
మదనసంజ్ఞ చెలంగును మంగ యనఁగ;
ధన్వనామకమగుచుండుఁ దడయనంగ
వ్యాఘ్రఘుకృత్తి సువస్త్ర! నారాయణాస్త్ర! 138

టీ. గిలిగచ్చ (గిలిగింత) = ఘంటారవ యను పేరుగల చెట్టు (ఒక రకమగు జనుము); గొట్టె (గొట్లె) = ఘోంట (అడవిరేఁగు); అడవిమల్లె = ఆస్ఫోటము; పుట్టకొక్కు (కుక్కగొడుగు) = భూ స్ఫోటము; ముల్లుచ్చ్రేఁత (ముల్లుచ్చ్రేఁత) = ములుముస్తె కూరచెట్టు (అలర్కము); జిల్లెడు = అర్క

వృక్షము; అడ్డసరము = 'వైద్యమాత' యను పేరుగల ఒక యోషధి (అటరూషము); గచ్చ(గ్రచ్చ) = కాచస్థాలి; సోమిద = సోమెదకూర (సోమవల్లి); మంగ = గాడిదగడప (మదనము); తడ = ధనుర్వృక్షము.

సీ. అరఁటినాఁ గదళి; యేఁడాకుల యరఁటినా
సప్తపర్ణాభిఖ్య జరుగుచుండు;
వావిలినా సిందువారము తగు; దేవ
దారియనా దేవదారు వలరుఁ;
దుమ్మికనాఁగఁ దిందుక మొప్పు; జమ్మినా
శమియొప్పు; నిమ్మనా జంబిరంబు;
గుమ్ముడు నాఁగను గుముదిక; తుమ్మనా
నరిమేదమగు; మోదుగనఁ బలాశ;

తే. మాముదమునాఁగ నేరండ మనుసరించు;
గొలుగునాఁ బీలు; మఱి కొండగొలుగు నాఁగఁ
గందరాళము; ఇప్పనాఁగను మధూక
మొప్పు సేవితనాకేశ! వ్యోమకేశ! 139

టీ. అరఁటి = కదళీవృక్షము; ఏఁడాకుల యరఁటి = సప్తపర్ణము; వావిలి = సిందువారము; దేవదారి = దేవదారు చెట్టు; తుమ్మిక(తుమ్మికి) = తిందుకము; జమ్మి = శమీవృక్షము; నిమ్మ = జంబీరము; గుమ్ముడు = కుముదిక (టేఁకు); తుమ్మ = అరిమేదము (ముండ్లుగల యొక జాతిచెట్టు); మోదుగ (మోదుగు) = పలాశవృక్షము; ఆముదము = ఏరండము; గొలుగు (గొనుగు) = గోఁగుచెట్టు; కొండగొలుగు = కొండ గోఁగు (కందరాళము); ఇప్ప = మధూకము.

సీ. పొన్న యనంగను బున్నాగమగుఁ; గర
వీరంబు దనరుఁ గన్నేరనంగ;
సంపంగి యనఁగను జంపకాహ్వయమగుఁ;
బొగడనా వకుళంబు పొగడిక గను;
గేదఁగినాఁగను కేతకి విలసిల్లుఁ;
బారిభద్రంబగు బారిజమన;
బూరుగు అనఁగను పూరణి పెంపారు;
గారనా నింగుది మీఱుచుండుఁ;
తే. గానుఁగు - అనఁ గరంజకాఖ్యలు చెలంగు;
మావిమ్రాను అనంగ నామ్రమ తరువొప్పుఁ;
జంద్రనాఁగను ఖదిరసంజ్ఞ వెలుఁగొందుఁ
ద్రిపుర రక్షో విభంగ! ధాత్రీ శతాంగ! 140

టీ. పొన్న = పున్నాగము; గన్నేరు = కరవీరము; సంపంగి (సంపెంగ) = చంపకము; పొగడ = వకుళవృక్షము; గేదఁగి = మొగలి (కేతకి); బారిజము (వారిజము, బారిదము) = పారిభద్రము; బూరుగు = పూరణి; గార = ఇంగుది(తాపసతరువు); కానుఁగు = కరంజకము; మావి = మామిడి; చంద్ర = ఖదిరవృక్షము.

సీ. పాదిరినా నొప్పుఁ బాటల క్ష్మాజంబు;
వేమునాఁ బిచుమంద విటపి తనరుఁ;
గొణిసె యనంగను గుటజశాఖి తనర్చు;
గొజ్జంగినాఁగను గుబ్జ మొప్పు;

డావరడంగినా దేవతాడి తనర్చు;
దాసనంబన జపాతరువు మించు;
దింటెన గిరికర్ణి; దిరిసెమనా శిరీ
షము; విరవాది నా సప్తలాఖ్య;
తే. కొలు నూడుగనంగ నంకోల సంజ్ఞ;
పరఁగు నిరువుడునా శింశుపమ్ము!; కడిమి
నాఁ గదంబము; సేవంతినాఁగ జగతి
నొప్పుఁ జేమంతి వృషళశ్వదుత్తమాశ్వ! 141

టీ. పాదిరి = కలిగొట్టు (పాటలక్ష్మాజము); వేము = పిచుమందము (వేఁపచెట్టు); కొణిసె (కొడిసె) = కొండమల్లె చెట్టు (కుటజము); గొజ్జంగి = గులాబి (కుబ్జము); డావరడంగి (దావరడంగి) = దేవతాడి చెట్టు; దాసనము = జపావృక్షము; దింటెన (గింటెన) = గిరికర్ణి (విష్ణుక్రాంతము); దిరిసెము (దిరిసెన) = శిరీషము; విరవాడి = నవమల్లిక (విరజాజి); ఊడుగు = అంకోలము; ఇరువుడు (ఇరుగుడు) = శింశుప (అగురు వృక్షము); కడిమి = కదంబ వృక్షము; చేమంతి = సేవంతి చెట్టు.

తే. కాఱుకంది యనంగను గహన తువరి;
నేతిబీఱన నాజ్యకోశాతకి తగు;
నుమ్మెతయనంగ నున్మత్త మొనరు; గొణిసె
ప్రాలునా నింద్రయవమొప్పుఁ బాండురాంగ! 142

టీ. కాఱుకంది = అడవి కంది; నేతిబీఱ=ఆజ్యకోశాతకి; ఉమ్మెత = ఉన్మత్తము; కొణిసెప్రాలు (కొడిసె పాల) = కొడిసె విత్తనములు (ఇంద్రయవము).

సీ. గురుగు – అటన్నను కురకటంబగు మందు;
వాయింటనాఁగ బర్బరము తనరుఁ;
దండులీయం బొప్పుచుండుఁ జిట్టియన; గో
క్షురము పల్లేరు; నిక్షురము గొబ్బి
యగుఁ; బ్రేంకడమనంగఁ జనుఁ బ్రేంకణాభిధ;
కాశాదనీ సంజ్ఞ కాసరయనఁ;
గోరిందనాఁగఁ బెంపారు జతూకము;
సీకాయచెట్టన శిఖ తనర్చుఁ;
తే. దిప్పతీఁగె యనంగ వర్తిలు గుడూచి;
ప్రాఁచినాఁగను వారాహి పరఁగుచుండు;
వెణుతురు అనాఁ గరీరము వినుతిఁగాంచు
హరివయస్య! నిరంతరాచరితలాస్య! 143

టీ. గురుగు (గునుగు) = ఒక దినుసు కూరాకు చెట్టు (కురకటము); వాయింట = ఒక దినుసు కూరమొక్క (బర్బరము); చిట్టి = తండులీయము (ఒకానొక కూర మొక్క); పల్లేరు = గోక్షురము; గొబ్బి = గొలిమిడి చెట్టు (ఇక్షురము — బీఱ జాతికి చెందిన మొక్క); ప్రేంకడము = ప్రేంకణపుఁ జెట్టు (దీని గింజలు ఒక విధమగు సువాసన గలవైయుండును); కాసర (కాఁచర) = కాశాదని (ఇది కాసమును హరించు ఒక దినుసు కాయలు గాయు తీఁగ); కోరింద = లక్కనిచ్చు చెట్టు (జతూకము); సీకాయ చెట్టు = శిఖావృక్షము; తిప్ప తీఁగ = గుడూచి; ప్రాఁచి (పాఁచి) = వారాహి (మజ్జిగను చిక్కఁబఱచు ఒకానొక తీఁగ); వెణుతురు = కరీరము (ఒకజాతి వెదురు మొలక).

క. శాకోటంబగుఁ బంజిక;
నా కరమర్దమవు నోఁకయనఁ; గింపాకా

నోకహము ముసిండియనా;
వ్రాఁకుడన నిదిగ్ధికాఖ్య న ర్రిల్లు శివా! 144

టీ. పంజిక (పంజియ) = శాకోటము (ఒక రకమైన టేఁకు); ఓఁక = కరమర్దము (వాకచెట్టు); ముసిఁడి (ముసిఁణి) = కింపాకము (విషముష్టి చెట్టు); వ్రాఁకుడు (వాఁకుడు) = నిదిగ్ధిక (సన్నని ముండ్లుగల యొక చెట్టు — ముండ్ల సన్న).

క. స్థిరలో నారికెడంబనఁ
బొరిఁబొరిఁదగు నారికేళ భూమీజము; కొ
బ్బెరయనఁ దత్పేశము; క
జ్జరమన ఖర్జూరసంజ్ఞ సా_త్త్వికహృదయా! 145

టీ. నారికెడము (నారికేడము) = టెంకాయ చెట్టు; కొబ్బెర = టెంకాయ లోపలిగుజ్జు; కజ్జరము(కజ్జూరము) = ఖర్జూరపు చెట్టు.

క. కిసిమిసియన గోస్తని; వే
తసమగుఁ బ్రబ్బయన; లోధ్ర తగు లొద్దుగునాఁ;
బసుపన హారిద్రమగు; వె
క్కసముగ గుగ్గిలమునాఁగఁ గౌశికము శివా! 146

టీ. కిసిమిసి = సన్నద్రాక్ష; ప్రబ్బ (ప్రబ్బలి) = వేతసము; లొద్దుగు = లోధ్రవృక్షము; పసుపు = హారిద్రము; గుగ్గిలము = గుగ్గులువృక్షము (ఈ చెట్టుయొక్క జిగురునే గుగ్గిలమందురు).

తే. పోఁకచెట్టు అనంగ ఖపురము వెలయుఁ;
బూగఫల నామధేయంబు పొదలుఁ బోఁక
యనఁ; దమలపాకు తీఁగెనా నడరు నాగ
వల్లి నాఁగవరోష్ణీష! వైరిశోష! 147

టీ. పోక చెట్టు = ఖపురము (వక్కచెట్టు); పోఁక = పూగఫలము (పండువక్క); తమలపాకు తీఁగె (తీఁగ) = నాగవల్లి (తాంబూలవల్లిక).

తే. కొమ్మరేఁగన లకుచాభిధమ్ము మెఱయు;
నెగడుఁ బెనుమ్రాను నా మహానింబ కుజము;
ఇసుకమ్రాఁకన నులిమిరి పొసఁగుచుండుఁ;
బరఁగు నామ్రాతకంబు నంబాళమనఁగ. 148

టీ. కొమ్మరేఁగు (కమ్మరేఁగు) = లకుచము (రేఁగు జాతికి చెందిన యొక చెట్టు); పెనుమ్రాను (పెదమ్రాను) = పెదవేఁప చెట్టు; ఇసుకమ్రాఁకు, ఉలిమిరి (ఉలిమిడి)—వరుణ వృక్షము (ఒక దినుసు మందు చెట్టు); పేళ్లు; అంబాళము = నల్లమామిడి చెట్టు.

క. చింతయనాఁ జించ చెలఁగు;
నెంతయు గుళిసెయనఁ దత్ఫలైకాంశమగున్;
వింతగఁ బిచ్చెయనంగ వ
చింతురు తద్బీజమునకు శితికంఠ! శివా! 149

టీ. చింత = చించ; గుళిసె (గుడిసె) = చింతపండులో నొక భాగము; పిచ్చె (పిచ్చ) = చింతగింజ.

తే. మలయజంబొప్పు గందపు మ్రాఁకు నాఁగఁ;
గేరు హ్రీబేర మిలఁ గురువేరునాఁ; ను
శీర మొప్పారు భువి వట్టివేరునాఁగ;
నౌరునా వీరణంబగు నంబికేశ! 150

టీ. గంధపు మ్రాఁకు = శ్రీ గంధవృక్షము (మలయజమ్ము); కురువేరు = సువాసనగల యొక వేరు (హ్రీబేరము); వట్టివేరు = ఉశీరము; ఔరు (అవురు) = ఒక జాతి యడవి గడ్డి (దీనితో నిండ్లు కప్పుదురు).

క. తుంగన ముస్తాభిధ మొ
పృం; గరిమిడినాఁగ గటిక; బొంగనగాఁ జె
ల్లుం గీచకాఖ్య; వెదురు - అ
నంగను వేణువగు; గనుపునాఁ బర్వముగున్. 151

టీ. తుంగ = ముస్త (తుంగ గడ్డి); గరిమిడి = గటిక; బొంగు = కీచకము (లావు వెదురు); వెదురు = వేణువు; గనుపు (కనుపు, కణుపు) = పర్వము (వెదురు, చెఱకు మున్నగువానియందలి ముడి).

క. రసదాడి యన రసాల
మ్మొనఁగుం; దవ, వడె యనంగ నిక్ష్వగ్రముగున్;
వెస గండ్రిక, గనె, గండ్రనఁ
బొసఁగును నిక్ష్వాది ఖండము మహాదేవా! 152

టీ. రసదాడి (రసదాళి) = రసాలము (ఒక రకము చెఱుకు); దవ, వడె (వాడె)—చెఱకుగడయొక్క పై భాగమునకు పేర్లు; గండ్రిక, గనె, గండ్ర—చెఱుకు మున్నగు వాని భాగము (ముక్క)లకు పేర్లు.

క. గంజనవాచక మొనరున్
గంజాయియనాఁ గరంబు; గాఁజరయనఁగా
రంజిల్లుఁ గలంజాఖ్య; త
గం జెలగున్ మస్తు సంజ్ఞ గసగసలనఁగన్. 153

టీ. గంజాయి = మత్తు కల్గించు ఒకానొక మొక్క; గాఁజర = ఒక రకమైన పొగాకు (కలంజము); గసగసలు = మస్తు (మదము) గలిగించు సన్నని గింజలు (నల్లమందు విత్తులు).

సీ. గుమ్మడి యనఁగను గూష్మాండము తనర్చు;
వార్తాకమలరును వంగయనఁగఁ;
జనుఁ గళింగము పుచ్చయనఁ; జిక్కుడన శింబి
తగు; దోసయనఁగను ద్రపుసమొప్పుఁ;
గారవల్లి తనర్చుఁ గాఁకరనాఁగను
పొలుచుఁ బటోలిక పొట్లనాఁగ;
గండీల మింపొందుఁ బెండలంబనఁగను;
కందనా సూరణాఖ్య తగు; బృహతి
తే. చెల్లు ములకన; మునగనా శిగ్రు వలరు;
బింబి రంజిలు దొండనాఁ; దుంబి వెలయు
నానుగంబన, సొఱకాయనా నగాధి
రాజ కన్యాముఖాబ్జాళి! రాజమాళి! 154

టీ. గుమ్మడి = కూష్మాండము; వంగ = వంగమొక్క (వార్తాకము); పుచ్చ = కళింగము (కళింగరి తీఁగె); చిక్కుడు = శింబి; దోస = త్రపుసము; కాఁకర = కారవల్లి (కారవేల్లము); పొట్ల = పటోలిక; పెండలము = ఒక దినుసు కూరదుంప; కంద = సూరణము; ములక = టొమెటో జాతికి చెందిన మొక్క (నేల ములక, రామములక మున్నగు జాతు లిందుఁగలవు); మునగ = శిగ్రువు; దొండ = బింబ లత; ఆనుగము, సొఱకాయ— తుంబి చెట్టు పేళ్ళు.

సీ. పరఁగు నుపోదకి బచ్చలినాఁగను;
ద్రోణశాకంబొప్పుఁ దుమ్మినాఁగ;
క్షేత్రనాళంబు వఱలుఁ గోయి గూరనాఁ;
గొఱలు శాకిని తోఁటకూరనాఁగ;

మత్స్యాక్షి దొరలు నిమ్మహిఁ బొన్నగంటినాఁ;
బ్రబలు గాంగేరుకి బలుసునాఁగ;
జుంగాభిధానము సూ బొద్దినాఁగ; ఝు
రసి ప్రకాశిలు; జేత్రరాసినాఁగ;
తే. మోహాళంబగు గనుసునా, మోళమనఁగ;
వఱలు నల్లేరునా వజ్రవల్లి; లశున
నామకము చెల్లు వెల్లుల్లినాఁ; బలాండు
వలరు నీరుల్లినాఁగ భస్మాంగరాగ! 155

టీ. బచ్చలి = ఉపోదకి (ఒకానొక యాకుఁగూర); తుమ్మి = ద్రోణశాకము (శివపూజ కుపయోగించు తెల్లని పూలు పూసెడు చిన్న మొక్క); కొయిగూర (కొయ్యగూర) = రక్తనాళము (ఇంచుక యెఱుపైన కాడలు గల్లది ; తోఁటకూర = శాకిని; పొన్నగంటి = మత్స్యాక్షియను పేరుగల కూర; బలుసు = గాంగేరుకి(ముండ్లుగల యొక జాతి చెట్టు); బొద్ది = జుంగము (బొద్దికూర); చేత్రరాసి = ఝురసి (గోళికూర); గనుసు, మోళము — చిరుగడ్డము పేర్లు; నల్లేరు = వజ్రవల్లి; వెల్లుల్లి లశునము; నీరుల్లి = పలాండువు (ఉల్లిగడ్డ).

సింహాది వర్గము

క. చెలువగు వ్యాఘ్రాఖ్యలు బె
బ్బులియనఁ, బసిదిండియనఁగఁ, బులినాఁగను, జా
అల మెకమనఁగా, ముప్వ
న్నెలమెకమన సానువ్యాఘ్ర! నృత్యవినోదా! 156

టీ. బెబ్బులి, పసిదిండి, పులి, చాఱల మెకము, ముప్వన్నెల మెకము—పెద్దపులి పేర్లు,

తే. నెరసరి యనంగ, దుగ్గివాపురమనంగ,
వెడఁదనోటిమెకంబన, జడల మెకమ
నంగఁ, దెలిడాల్ మెకంబన, సింగమనఁగ,
నేనుఁగుల గొంగయన సింహమౌ నగేశ! 157

టీ. నెరసరి, దుగ్గివాపురము (దుగ్గివాహనము?) వెడఁదనోటిమెకము, జడలమెకము, తెలిడాల్‌మెకము, సింగము, ఏనుఁగుల గొంగ—సింహమునకు పేళ్లు.

క. వాలము, వేఁగియనంగను
వ్యాళము గుఁ; దరక్షువౌఁ జివంగియనంగాఁ;
జాల గోటారింపన శా
ర్దూలారావము చెలంగుఁ దుహినాంశుధరా! 158

టీ. వాలము, వేఁగి—చిఱుతపులి (వ్యాళము) పేళ్లు; చివంగి (సివంగి) = తరక్షువు (దుముకుచు నేగి జంతువులఁ జంపెడి యొక క్రూర మృగము); గొటారింపు (గాటారింపు, గోఁడిరింపు) = పులి గాండ్రింపునకు పేరు,

సీ. సలుఁ, గేకలమ్ము, జాగిలముల మిత్తి, ము
చ్చలమేఁత మెకమనఁ, జప్పరించు
మెకమనంగను, ముట్టె మెకమన, వాలుఱమె
కము, పీటవెట్టు మెకమ్ము, పంది,
కొమ్ముకాఁ, డొంటరి, గుఱ్ఱురించు మెకమ్ము
నాఁగను భూదారనామకముగు;
ముట్టెనాఁ దద్ఘోణము; తదుర్వ్యారాఘాతి
బుడ్డగింపనఁగను బొలుచుచుండుఁ;

తే. దిమ్మఁడనఁ, గోఁతి, కొమ్మమెకమ్ము, తరుల
మోరమెకమనఁ గపినామములు ఘటిల్లు;
నవనిఁ గొండంగి, కొండముచ్చనఁగ వెలయు
చుండు గోపుచ్ఛసంజ్ఞ పయోధితూణ! 159

టీ. సలుఁగు, ఏకలము, జాగిలముల మిత్తి, ముచ్చల (ముచ్చుల?) మేఁతమెకము, చప్పరించు మెకము, ముట్టె మెకము, వాలు మెకము, పీట వెట్టు మెకము, పంది, కొమ్ముకాఁడు, ఒంటరి, గుర్గురించు మెకము—అడవి పంది పేళ్లు; ముట్టె = ఘోణము(పందిమోర); బుడ్డగింపు పంది ముట్టెతో నేలను పెళ్లగించుట; తిమ్మఁడు, కోఁతి, (క్రోఁతి) కొమ్మమెకము, తరుల మోరమెకము—కపి నామములు; కొండంగి, కొండముచ్చు (కొండముచ్చు) —గోపుచ్ఛము (గోలాంగూలము)—అనఁగా నల్లనిముఖముగల పెద్దకోఁతికి పేరులు

క. భల్లూక సమాఖ్యలు వ
ర్తిల్లు నెలుఁగు, పుట్టకూడుదిండి మెకమునా,
బొల్లిమొగంబు మెకంబనఁ,
దెల్లని బోర మెకమన సతీప్రాణేశా! 160

టీ. ఎలుఁగు, పుట్టకూడు దిండి మెకము, బొల్లిమొగముమెకము, తెల్లని బోర మెకము—ఎలుఁగుబంటి పేళ్లు.

ఆ. కాఱుదున్న యనఁగఁ, గాఱెనుఁబోతునా
వనలులాయ మొప్పు; వఱడు, నక్క,
పీక్కు మెకము, ఎండ్రి మొక్కు మెకము, బద్ది
యన శివాఖ్యలగు శివానుషంగ! 161

టీ. కాఱుదున్న, కాఱెనుపోతు—అడవిదున్న పేళ్లు; వఱడు, నక్క, పిక్కమెకము, ఎంఁడ్రిమెక్కుమెకము, బద్ది(?) — నక్క పేర్లు.

క. మేలగు వృకాభిధము తో

డేలన; శల్యాఖ్య నివ్వటిలు నేదనఁగాఁ;

జీలియనఁ, బిల్లి యన మా

ర్జాలాభిఖ్యలు పతంగచంద్రరథాంగా! 162

టీ. తోడేలు=వృకము; ఏదు (ఏదు పంది) = ముండ్లపంది; చీలి, పిల్లి—మార్జాలము పేళ్లు.

మ. మలయున్ బావురుఁ బిల్లి నాఁగను మహామార్జారనామంబు; జాం

గల మార్జాలము జంగుఁబిల్లి యనఁగా; గంధాఖుభుఙ్నామముల్

గులుకున్ భూస్థలి బూతపిల్లి యనఁ, బున్గుంబిల్లినా; సంకు నాఁ

దలపోయంగ జవాదిపిల్లి యనఁగా దాక్షాయణీనాయకా! 163

టీ. బావురుఁబిల్లి=గండుఁబిల్లి; జంగుఁబిల్లి=అడవిపిల్లి; బూతపిల్లి, పునుఁగుపిల్లి—పునుఁగు అనెడి సుగంధద్రవ్యము నిచ్చు పిల్లి పేర్లు; సంకు=జవ్వాది (జవ్వాజి) యను సుగంధ ద్రవ్యము నిచ్చు నొక జాతిపిల్లి.

తే. ఉడుమునా గోధికాహ్వయ మొనరుఁ; గొండ

గొఱియనా రోహిషాఖ్య తగుం గరంబు;

కణుఁజునాఁగను మెఱయు గోకర్ణసంజ్ఞ;

తగుఁ గడంతియనంగ గంధర్వ మభవ! 164

టీ. ఉడుము=గోధిక (బల్లివంటి యాకృతిగల పెద్ద జంతువు); కొండగొఱియ=రోహిషము; కణుఁజు, కడఁజు (కణఁజు కడఁజు) = ఒక జాతి దుప్పి (గోకర్ణము); కడఁతి = గంధర్వమృగము (ఒకజాతి మృగము—అనఁగా శరభమను పేరిటి జంతువు).

క. మనుఁబిళ్ళు, మన్ను, మనుఁబో
తన ఖుర్యము తనరు; దుప్పియనఁ బృషతాభి
ఖ్య నిలుచు; ఖేచరి కేసరి
యన; సవరపు మెకము, జల్లి యనఁ జమరి తగున్. 165

టీ. మనుఁబిల్లి, మన్ను, మనుఁబోతు—గుఱ్ఱమువంటి యాకారము గలిగి ముందుకొమ్ముగల మృగము పేళ్లు; దుప్పి = పెద్దకొమ్ములు, మచ్చలుగల జింకజాతి; కేసరి = ఖేచరి (సింగపు జాతికిఁ జెందిన యొక మృగము); సవరపు మెకము, జల్లి—చమరీమృగము పేళ్లు.

క. రామాఖ్య మీఱు దుప్పియ
నా; మను గురుపోతు, గోవనా గవయాఖ్యల్;
వేమఱు శశాఖ్య లమరున్
గోమండన! చెవులపోతు, కుందేలనఁగన్. 166

టీ. దుప్పి = రామము (ఒకజాతి పెద్ద దుప్పి); గురుపోతు, గోవ— గవయము (ఎద్దువలె నుండెడు ఒకానొక అడవి జంతువు) పేళ్లు; చెవులపోతు, కుందేలు—శశము పేరులు.

ఆ. తగును మూషికాభిధానముల్ గరిమిడి
కొక్కు నాఁగఁ, బందికొక్కు, కొక్కు
నాఁగఁ; జంచుటెలుక నా గంధమూషి చ
నున్ నిరస్తదోషి! నుతమనీషి! 167

టీ. గరిమిడికొక్కు, పందికొక్కు, కొక్కు—పందివలె బలిసియుండు ఒకతెగ యెలుకకు పేరులు; చంచుటెలుక (చంచు) = గంధమూషి (కంపు గొట్టెడు ఒక జాతి యెలుక.

క. ఉఱుతయనఁగ, నుడుతయనాఁ
దరు మూషక నామకములు దళు కొత్తును; ఊ
సరవెల్లి, తొండయనఁగా
సరటాఖ్యలు, బల్లి నా ముషలిసంజ్ఞ తగున్. 168

టీ. ఉఱుత, ఉడుత—చెట్లపై తిరుగాడు బొఱల యెలుక పేళ్లు; ఊసరవెల్లి, తొండ—సరటమునకు పేరులు; బలి = ముషలి.

క. పొలుపొందు రక్తపుచ్ఛిక
నలికిరియన, మిండయనఁగ, నల్లికనాఁగాఁ;
జెలఁదియనాఁ, బాదంట్రన
నలువుగ లూతాఖ్యలగు ఘనాఘనచికురా! 169

టీ. నలికిరి, మిండ, నల్లిక — నలికండ్లపాము (నలికేఁచు) పేళ్లు; చెలఁది, పాదంట్ర (పాదాంట్ర, పాదొట్టు)—సాలెపురుగు పేర్లు.

క. పురువనఁగఁ, బుర్వనంగను,
బురుగనఁ గ్రిమి తనరుఁ; జీడపురువనఁగా శ్లో
భిలు వత్సకీటకము; రా
గిలు నత్తన క్షుద్రశంఖకీటంబు హరా! 170

టీ. పురువు, పుర్వు, పురుగు—క్రిమికి పేర్లు; చీడపురువు = వత్సకీటకము; నత్త = గుల్లలయందుండు పురుగు.

క. తేలన వృశ్చికమగు; ను
ద్వేలంబుగఁ గొండెయనఁగ విలసిలుఁ దల్లాం
గూలంబు; చీమనాఁగఁ బి
పీలిక; మత్కుణమగున్ భువి నల్లియనన్. 171

టీ. తేలు = వృశ్చికము; కొండె (కొండి) = తేలుతోఁక; చీమ = పిపీలికము; నల్లి మత్కుణము.

క. పేనన఼గను యూకాభిధ
మా; నీరన లిక్ష; పిఱుఁజు అనఁ, బిడుఁదనఁగా
జానుగ గోమారి తగు న
మానాథా! దంతిముఖ కుమార సనాథా! 172

టీ. పేను = యూకము; ఈరు = లిక్ష (పేనుగ్రుడ్డు, ఈపి); పిఱుఁజు, (పిడుఁజు), పిడుఁదు—గోమారి (ఎద్దులు మున్నగు పశువుల నంటియుండి నెత్తురు పీల్చెడు సన్నని క్రిమి)కి పేళ్లు.

క. పారువమనఁ, బావురమనఁ
బారావతనామకములు పరఁగుచునుండున్;
శారిక తగు గోరింకన,
గోరికయన, గోరువంక, గొరవంకయనన్. 173

టీ. పారువము, పావురము—పారావతముల పేళ్ళు; గోరింక, గోరిక (గోరెక), గోరువంక, గొరవంక (గొరువంక, గొరంకి)—శారిక (గోర) యొక్క నామములు.

క. చిలుకయనఁ, దమ్మియనఁ, జదు
వుల పిట్టనఁ, దొవరు మోము పులుఁగనఁగాఁ, బూ
విలుతు తురికి, రామయనా
విలసిల్లు శుకాభిధములు విశ్వాధీశా! 174

టీ. చిలుక, తమ్మి, చదువుల పిట్ట, తొవరుమోము పులుఁగు పూవిలుతు తురికి, రామ—చిలుక పేళ్లు.

చ. అలరును గోకిలాభిధము లన్నుఁడు, పెంపుడు గున్ననంగఁ, గో
యిలయనఁ, గెంపు కన్నుగవ సెందెడు గువ్వయనాఁగ; జాలె, డే
గ, లగుడు, బైరి, గిద్దు, జలగంటెన, వేసడము, నోరణంబు, చెం
చలమన, సాళువంబనఁ బ్రశస్తముగాఁ దగు శ్యేనభేదముల్. 175

టీ. అన్నుఁడు, పెంపుడు గున్న, కోయిల, కెంపుకన్నుగవసెందెడు గువ్వ—కోకిలయొక్క నామములు; జాలె, డేగ, లగుడు, బైరి, గిద్దు, జలగంటె (జలకట్టె), వేసడము, ఓరణము, చెంచలము (చెంచడము), సాళువము—ఇవి డేగజాతికిఁ జెందిన వేర్వేఱు పక్షుల పేళ్లు.

సీ. ఘూకాభిధేయమౌఁ గోట, బుండ్రంబు, గూ
బన; భరద్వాజవిహంగమంబు
గ్రాలు నేట్రింతనా; ఖంజరీటంబగుఁ
గాటుక పిటనఁ, గంకణమన,
రాపులుఁగనఁగఁ బరఁగు లోహపృష్ఠాఖ్య;
మనుకొని ట్టాఁకటి మువ్వనాఁగ
ఘూమ్యాటనామంబు దోఁచు; గికీదివా
హ్వాయ ముర్విలోఁ బొలయుంచనంగఁ;
తే. బైఁడి కంటెక, సకినాల పక్కియనఁగఁ
దనరుఁ గనకాక్షిపక్షి; చాతకము వెలయు
వానకోయిలయన; మెట్టవాలుపిట్ట,
కోడి, పుంజు - అనంగఁ గుక్కుటము శర్వ! 176

టీ. కోట (కోటఁడు), బుండ్రంబు, గూబ—గ్రుడ్లగూబ పేళ్లు; ఏట్రింత = భరద్వాజపక్షి; కాటుకపిట్ట = ఖంజరీట పక్షి; కంకణము,

రాపులుఁగు—లోహపృష్ఠము (రాబందు)నకు పేర్లు; కూఁకటి మువ్వ (కూఁకటి మూఁగ) కళింగపక్షి; పాల = కికీదివము (పాలపిట్ట); పైఁడికంటిక (పైఁడి కంటి), సకినాల పక్కి (సకినాల పులుఁగు)—(కనకాక్షిపక్షి) శకున పక్షి పేళ్ళు; వానకోయిల = వాతపక్షి; మెట్టవాలు పిట్ట, కోడి, పుంజు—కోడి పేళ్లు,

సీ. కక్కెరయనఁగను కర్కరేటువు తగు;
బిచ్చికయనఁగ శోభిల్లుఁ జటకము;
వ్రానోటుపులుఁగునా మలయు దార్వాఘాట
సంజ్ఞ; కాకన వాయసంబు జగతిఁ;
గూఁటలు దాత్యూహంబు కూకురుగుండెనా;
గృధ్రాఖ్య గ్రద్దనాఁ గేరుచుండుఁ;
గొంచ, కొంగయనంగఁ గ్రౌంచము చెలువొందు;
బకమగు, నారణపక్కి, వక్కు

తే. నాఁగ; నాడెలు, బాతు అనాఁగ నాటి;
కౌఁజనఁ గపింజలాభిధ తేజరిల్లు;
బెగ్గురనఁగను సారసాభిధము విశద
కీర్తి! తుంబురు నారదోద్గీతమూర్తి! 177

టీ. కక్కెర = పెద్దకొక్కెరపక్షి; పిచ్చుక (పిచ్చిక) = చటకము (పిట్ట); వ్రానిపోటు పులుఁగు వడ్రంగిపిట్ట; కాకి = వాయసము; కూకురుగుండె = (కూకురు గుండంగి) దాత్యూహపక్షి; గ్రద్ద = గృధ్రము; కొంచ, కొంగ—క్రౌంచపక్షి పేళ్ళు; నారణపక్కి, వక్కు (వగ్గు)—ఒక జాతి కొంగపేళ్లు; ఆడెలు (ఆడేలు), బాతు, ఆటి (అడి)—బాతువు పక్షి పేర్లు; కౌఁజు(క్రైజు) = కపింజలపక్షి; బెగ్గురు = సారసమను పేరుగల జలపక్షి.

ఉ. పాలను నీరు వేర్పఱచు పక్కులనంగను, తమ్మిచూలిబా
బాలనఁ, దొల్కరింగలఁగు పక్కులనంగను, నంచలంచనాఁ
గా, లలి వెల్లిపిట్టలనఁగాఁ బొగడొందును హంసనామముల్
నీలగళా! శిరోనిహిత నిర్మల నూతన చంద్రమః కళా! 178

టీ. పాలు నీరు వేర్పఱచు పక్షులు, తమ్మిచూలి బాబాలు, తొల్కరిని కలఁగు పక్కులు, అంచలు, వెలిపిట్టలు—హంసల పేళ్లు.

ఆ. సారిదిఁ గోకసంజ్ఞ చుట్టువాల్ పేరిటి
పక్కి, జోడుపక్కి, జక్కవ యన,
బండియుండ పేరఁ బరఁగెడు పులుఁగునా
నగు నిరంతరాయ! యమివిధేయ! 179

టీ. చుట్టువాల్ పేరిటి పక్కి, జోడుపక్కి, జక్కవ, బండియుండ పేరఁ బరఁగెడు పులుఁగు—చక్రవాకపక్షి పేళ్లు.

క. చొక్కముగ బలాకము తగుఁ
గొక్కెరయనఁగాను; గ్రుడ్డి కొక్కెరయనఁగాఁ
బిక్కటిలన్ కోయష్టిక;
దృక్కర్ణవరాంగదా! మథిత సర్వగదా! 180

టీ. కొక్కెర (కొక్కిరాయి) = బలాకము (పెద్దకొంగ); గ్రుడ్డికొక్కెర = కోయష్టికము (గ్రుడ్డికొంగ).

తే. వసుధఁ జిపురకనఁ, జీకురువాయినాఁగఁ,
జీకురాయియనంగ జతూక మిగులుఁ;

దైలపాయిక సంజ్ఞలు తనరు గబ్బి
డాయి, గబ్బిలమనఁగ సూతాయితాజ ! 181

టీ. చివుక (చీవుక), చీకురువాయి, చీకురాయి (చీకురా)—ఒక తెగ గబ్బిలమునకు పేళ్లు; గబ్బిడాయి (గబ్బిడా, గబ్బిలాయి), గబ్బిలము—సాధారణమగు గబ్బిలము పేరులు.

క. ఈఁగన మక్షిక; కడుఁదురు
నా గండోలి; మధుమక్షికాహ్వయమగా జుం
టీఁగ యనంగను; దోమ య
నాఁగా మశకము తనర్చు నాగాభరణా ! 182

టీ. ఈఁగ = మక్షికము; కడుఁదురు (కణుఁదురు) = గండోళి (కందురీఁగ); జుంటీఁగ (జున్ను + ఈఁగ)=తేనెటీఁగ; దోమ=మశకము.

క. మిడుతయన శలభమగు; నా
అడుగుల పక్కి యనఁ, దేఁటియనఁ, దుమ్మెదనాఁ
గడునగు నళి; ఖద్యోతము
మిడుఁగుఱుఁబురువనఁగఁ జెలఁగు మేరుశరాసా ! 183

టీ. మిడుత=శలభము; ఆఅడుగుల పక్కి, తేఁటి, తుమ్మెద—అళికి (భృంగమునకు) పేళ్ళు; మిడుఁగుఱుఁబురువు (మిణుఁగుఱుఁ బురుఁగు) = ఖద్యోతము.

క. చిమ్మెటయన ఝిల్లి తగున్;
నెమ్మిన, జుట్టుపులుఁగనఁగఁ, నెమలియనఁగ, ని
క్కమ్ముగ నట్టువపిట్టన
నిమ్మహిని మయూరమునకు నెగడు సమాఖ్యల్. 184

టీ. చిమ్మట (చిమ్మట, చిమ్మెట)=ఝిల్లి (ఈలకోడి); నెమ్మి, జుట్టు పులుఁగు, నెమలి, నట్టువపిట్ట—మయూరము పేళ్లు.

క. కేకాభిధ కేకిసయనఁ,
గేకయనాఁ; జంద్రకాఖ్య గేరుఁ గను—అనాఁ;
గూఁకటియన శిఖ; పురియనఁ
గాఁ గుంభినిఁ బింఛనామకంబగు రుద్రా! 185

టీ. కేకిస, కేక— నెమలికూత పేళ్లు; కను (కన్ను) = నెమలిపురి కన్ను (చంద్రకము); కూఁకటి= నెమలిజుట్టు; పురి = నెమలి పింఛము,

సీ. తగుఁ జకోరము మంచుద్రాగుడు పులుఁగు, ని
ప్పులుమ్రింగు పుల్గు, వెన్నెల పులుఁగనఁ;
దీతువయనఁగఁ దిత్తిరి పెంపు గనుఁ; గంప
పులుఁగనఁ గుక్కుభమలరుచుండు;
లావాహ్వయంబవు లావుకయున; లకు
ముకియనఁ డిట్టిభాఖ్య కనుపట్టు;
మీఁలవల్లఁకియన మించు వర్తిక; వర్త
కాభిధ వెలిచెనా; హారితకమగుఁ

తే. బృథివిఁ బసిరికయనఁ, బచ్చపిట్టయనఁగఁ;
ఎన్నఁ గారండవంబగుఁ గన్నెలేడి
యనఁ; బులుఁగు, పక్కి—నా, గువ్వయన ఖగమగుఁ
భారిపజ్జాత చత్వర పారిజాత! 186

టీ. మంచుద్రాగుడు పులుఁగు, నిప్పులు మ్రింగు పులుఁగు (నిప్పు తిండి), వెన్నెలపులుఁగు — చకోరపక్షి పేళ్లు; తీతువ = తిత్తిరిపక్షి; గంపపులుఁగు (గబ్బులుఁగు) బెళగువ్వ (కుక్కుభము); లావుక లావకము (ఇది బిఱుపొదలలో నివసించు పక్షి దీని స్వరము శ్రావ్యముగా నుండును); లకుముకి = టిట్టిభపక్షి; మీలవల్లఁకి (మీనువల్లంకి, మీనుల్లంకి) నీటిపై కుఱికి చేపలను బట్టు పక్షి (వర్తిక); వెలిచె (వెలిసె) = వర్తకము - అను పేరిటి యొక పక్షి; పసిరిక, పచ్చపిట్ట—పచ్చని వన్నెగల యొక పక్షి (గిజిగాఁడు); కన్నెలేడి = పెద్ద ఱెక్కలుగల యొక పక్షి (కారండవము); పులుఁగు, పక్కి, గువ్వ—ఇవి పక్షి సామాన్య నామములు.

క. గఱి, డాక, యీఁక, చట్టుప,
యెఱకయనాఁ బక్షమౌ మహిం; బక్షతి సం
జ్ఞ రహించు ఱెక్కనాఁగ; న
లరు ఖగపుచ్ఛాఖ్య లావు, లవుటియనంగన్. 187

టీ. గఱి, డాక, ఈఁక, చట్టుప, ఎఱక—పక్షి ఱెక్కకు పేరులు; ఱెక్క = పక్షతి (ఱెక్కమొదలు, ఱెక్కగూఁడు); లావు, లవుటి—పక్షితోఁకకు పేళ్ళు.

క. అండజగతి తగు నెగపన;
నండంబగు గ్రుడ్డునాఁగ; నవని జెనయనా
నండద్రవమగు; గూఁడన
నిండుగ్ నీడాఖ్యఁ గంకణీభూతఫణీ! 188

టీ. ఎగపు (ఎగుపు) = పక్షి యెగురుట; గ్రుడ్డు (గుడ్డు) = అండము; జెన (సొన) = అండమునందలి ద్రవము; గూఁడు = నీడము (పక్షియొక్క గూఁడు).

క. కూనయన, బోదులాయనఁ
గా, నిసువనఁ, గొదమ, బోదు, కందు, నిసుఁగునాఁ
గా నెసఁగుం దిర్యక్పో
తానీక సమాహ్వయము లనంగ ధ్వంసీ! 189

టీ. కూన, బోదులా (బోదువా), నిసువు, కొదమ, బోదు (బోదె), కందు, నిసుఁగు—ఇవి పశుపక్ష్యాదుల పిల్లలకు (తిర్యక్పోతానీకములకు) పేళ్లు.

క. పోతనఁగా, గండంచనఁ
గాఁ దిర్యక్పురుషసంజ్ఞ గ్రాల్; పెంటియనాఁ
గాఁ దత్స్త్రీనామంబగుఁ
బో; తన్మిథునంబు పెంటిపోతులనంగన్. 190

టీ. పోతు, గండు—తిర్యక్కులందలి మగజాతికి పేళ్లు; పెంటి = పశుపక్ష్యాదులలోని స్త్రీజాతి పేరు; పెంటి పోతులు = తిర్యక్కుల మిథునమునకు (జంటకు) పేరు.

క. యమళాభిధేయములు తగు
యమడన, జోడు - అన, దోయియన, జంటయనా,
జమిలిక, కవ, దంటయనా
నమరవిసర వినుతచరణ! యతిజనశరణా! 191

టీ. యమడ(అమడ), జోడు, దోయి, జంట, జమిలిక (జమిలి, జమళి), కవ, దంట—జంటగా కలిసి యుండెడి వాటి (కవలల) పేళ్లు.

క. దిమ్ము, గుబురు, మొల్లమి, య
త్తమ్ము, గుమురు, గుంపు, పిండు, దాఁటు, పయిళ, మొ

త్తమ్ము, గుమి, తెట్టె, గమి, మొ
ల్లమ్ము, తుటుము, లంపునాఁ జెలఁగు బృందాఖ్యల్. 192

టీ. దిమ్ము(దిమ్మ), గుబురు, మొల్లమి, అత్తము, గుమురు, గుంపు, పిండు, దాఁటు, పయికము, మొత్తము, గుమి, తెట్టె, గమి, మొల్లము తుటుము, లంపు—బృందము(సమూహము)నకు పేరులు.

క. మూఁక యొప్పఁగను సంఘం
బౌఁ; గదుపనఁగను సమజం బలరుచునుండున్;
ప్రోకయనఁ బ్రోగు, ప్రోవు - అ
నాఁ, గుప్పనఁ, గువ్వ, రాసియన రాశియగున్. 193

టీ. మూఁక=సంఘము (మానవ సమూహము—అనగా 'సమాజము'); కదుపు=సమజము (పశువుల సమూహము); ప్రోక, ప్రోగు, ప్రోవు, కుప్ప, కువ్వ, రాసి—ధాన్యము మున్నగు వాటి రాశికి పేర్లు.

ఆశ్వాసాంతము

ఉ. రాజిత కీర్తిమండల పరాజిత హీర! నిశాతఖడ్గ ధా
రాజిత వైరి వీర! కృతరాజతభూధర రాడ్విహార! ఘో
రాజితలోగ్రసారరుచిరాజితనూజ కిరీటరత్న నీ
రాజిత పత్సరోజ! యనురాజిత మోదినరాజమండలా! 194

క. (ఉత్సాహవృత్తము) పావనద
శ! వర్ణాయిత సద్గుణా! విశాల మధుర వా
క్పూర్ణా! గజత్వపాట
న వర్ణా! చక్రతాయితోర్ధగవ రేణ్యాఘణా! 195

మాలిని

నిరతముదితశిష్టా! నిర్జితాశేషదుష్టా!
స్ఫురితగుణగరిష్ఠా! పూరితేంద్రాద్యభీష్టా!
గరళహరణ తుష్టా! కంఠికా దీర్ఘపృష్ఠా!
పరిహృతభవకష్టా! భాపిధానాష్ట కాష్ఠా! 196

గద్య

ఇది

శ్రీమత్పంచముఖేశ్వరానశ్వర
శశ్వదనుకంపా సంపాదిత
కవిత్వ మహత్త్వ సంపత్సంపన్న
సమున్నతామలాపుర్వాన్వయోత్పన్న
యవిచ్ఛిన్నానారత శివార్చనారత
కాశీపతి సమాఖ్యా తనూజాత*సకల విద్వత్కవివిధేయ
సన్న్యాసినామధేయ ప్రణీతంబయిన సర్వాంధ్రసార సంగ్రహంబను
నైఘంటుక శాస్త్రంబునందుఁ బ్రథమాశ్వాసము.

* * * *

శ్రీ మదుమారమణీ ప్రమథగణ సమేత
శ్రీమత్పంచముఖేశ్వరార్పణమస్తు.

---

* 'బుధజన విధేయ సన్న్యాసి కవి నామధేయ ప్రణీతంబయిన'

Note:- ఈ పాఠాంతరము ద్వితీయ, తృతీయాశ్వాసముల చివరి గద్యలనుండి గైకొనఁబడినది. ఈ పాఠ భేదమొకటి తప్ప, తక్కిన గద్య స్వరూపమంతయు మూఁడాశ్వాసములలోను ఒకేరీతిగానే యున్నది.

సర్వాంధ్రసార సంగ్రహము

ద్వితీయాశ్వాసము

క. శ్రీ ధరణీధృత్కార్ముక!
శ్రీధరరాట్కర్ణపూర! శ్రితమందారా!
శ్రీధరశర! శారీరవి
భానూతోత్ఫుల్లకాశ! పంచముఖేశా! 1

వ. అవధరింపుము. 2

మనుష్య వర్గము

క. మానిసియన, మనిసియనా
మానుష సంజ్ఞలు తనర్చు; మందియనంగా
మానవ నివహం బొప్పును
భానుబృహద్భాను శిశిరభాను విలోచనా! 3

టీ. మానిసి, మనిసి—మనుష్య సామాన్యమునకు(మనుజునకు, మనుజస్త్రీకి) పేళ్లు; మంది = మనుష్య సమూహము.

తే. ఆంధ్రుఁడగును తెనుంగువాఁడనఁగ; నారె
యన మహారాష్ట్రుఁడగు; ద్రావిడాఖ్యుఁ డఱవ
యనఁగ; గుజ్జరియన ఘూర్జరాభిధంబు;
చూడఁ గర్ణాటకుఁడు గన్నడీఁడనంగ. 4

టీ. తెనుఁగువాఁడు = ఆంధ్రుఁడు (తెలుఁగు దేశీయుఁడు); ఆరె = మహారాష్ట్ర దేశీయుఁడు; అఱవ = ద్రావిడ (తమిళ) దేశస్థుఁడు; గుజ్జరి = గుజరాతి దేశీయుఁడు (ఘూర్జరుఁడు); కన్నడీఁడు = కర్ణాటక దేశమువాఁడు.

క. మగవాఁడన, మగఁడనఁ దలఁ
పఁగఁ బురుషసమాఖ్య లమరుఁ; బౌరుష మొప్పన్
మగఁటిమినా, మగతనమన
జగదాధారా! మదార్యచల శతధారా! 5

టీ. మగవాఁడు, మగఁడు—పురుషుని పేళ్లు; మగఁటిమి, మగతనము—పౌరుషము(పురుషలక్షణము)నకు పేరులు.

సీ. అ, న్నన్నువ, వెలంది, యాఁటది, యాఁడుది,
పైదలి, వెలఁదుక, పడఁతి, మడఁతి,
చెలి, చామ, లేమ, కోమలి, చెల్వ, బిత్తరి,
మెలఁతుక, నెలఁతుక, మెలఁత, నెలఁత,
కొమ్మ, యుగ్మలి, ముద్దుగుమ్మ, బంగరుబొమ్మ,
కలికి, జక్కవచంటి, కలువకంటి,
చేడియ, సుదతి, పూఁబోఁడి, తెఱవ, సకి,
చాన, తొయ్యలి, లతకూన, బోటి,
తే. గోతి, యెలనాఁగ, ప్రోయాలు, నాతి, నవల,
మగువ, వాల్గంటి, యొయ్యారి, సొగసుకత్తె,
కొమ, పొలఁతి, యింతి, చిలుకల కొలికి, జోటి,
చెలియ, యతివయనాఁ జెల్లు స్త్రీల పేళ్ళు. 6

టీ. అన్న, అన్నువ, వెలఁది, ఆఁటుది, ఆఁడుది, పైదలి, వెలఁదుక, పడఁతి, మడఁతి, చెలి, చామ, లేమ, కోమలి, చెలువ, బిత్తరి, మెలఁతుక, నెలఁతుక, మెలఁత, నెలఁత, కొమ్మ, ఉగ్మలి, ముద్దుగుమ్మ, బంగరు బొమ్మ, కలికి, జక్కవచంటి, కలువకంటి, చేడియ, సుదతి, పూఁబోఁడి, తెఱవ, సకి, చాన, తొయ్యలి, లతకూన, బోటి, గోతి, ఎలనాఁగ, ప్రోయాలు

నాతి, నవల, మగువ, వాల్గంటి, ఒయ్యారి, సొగసుకత్తె, కొమ, పొలఁతి, ఇంతి, చిలుకల కొలికి, జోటి, చెలియ, అతివ—స్త్రీల పేళ్లు.

క. చేడియ గొంతియనా నెం
తేఁ గుంతీ సంజ్ఞ; ద్రౌపదికి ద్రోవదియాఁ;
గైకేయీ నామంబగుఁ
గైకన; దేవేరి నా జగతి మహిషి తగున్. 7

టీ. గొంతి = కుంతీదేవి; ద్రోవది = ద్రౌపది; కైక = కైకేయి; దేవేరి = పట్టమహిషి (పట్టపు రాణి).

క. బేలయనఁగ, ముద్దియయన,
గోలయనఁగ, ముద్దరాల్, ముగుదయనఁగాఁ బే
ళ్లోలి లభించును ముగ్ధకు;
ఫాలేక్షణ! ప్రోడనాఁగఁ బ్రౌఢ తనర్చున్. 8

టీ. బేల, ముద్దియ, గోల, ముద్దరాలు, ముగుద—ముగ్ధయగు స్త్రీకి పేర్లు; ప్రోడ = ప్రౌఢయువతి.

తే. ధరణి నిల్లాలనంగను, గరితయనఁగ,
గేస్తురాలు అనంగను గృహిణి యొప్పు;
నాలు, పెండ్లామనంగను గ్రాలు భార్య;
కన్నె, కన్నియనాఁగను గన్య తనరు. 9

టీ. ఇల్లాలు, గరిత, గేస్తురాలు—గృహిణి పేళ్లు; ఆలు, పెండ్లాము—భార్య నామములు; కన్నె, కన్నియ—కన్య పేర్లు.

క. అప్పుఁ గొమరిసాఁ గుమారిక;
జవరాల్, గుబ్బెత యనంగ, జవ్వనియనఁగా

యువతి తగుఁ; జిరంటియగున్
భువిఁ బేరంటాలనంగ భువన శరణ్యా! 10

టీ. కొమరి (కొమిరె) = కుమారిక(బాల్యదశనుండి యౌవన దశలో నడుగుపెట్టుచున్న స్త్రీ); జవరాలు, గుబ్బెత, జవ్వని—యువతి(యౌవనదశయందున్న స్త్రీ) పేళ్ళు; పేరంటాలు=సువాసిని(ఐదువరాలు)అయిన స్త్రీ.

క. వెలిచవులన్ మరగిన తొ
య్యలినాఁగా, అంకులాఁడియనఁ, జెడిపెయనాఁ
గులటా సమాఖ్య; యనదన
నలరు ననాథాభిధేయ మఖిలధ్యేయా! 11

టీ. వెలిచవులన్ మరగిన తొయ్యలి, అంకులాఁడి, చెడిపె—కులట (జారిణి) పేళ్లు; అనద=దిక్కులేని స్త్రీ (అనాథ).

తే. పుడమి సకి యన సఖియొప్పు; బోటి, బోటి
కత్తియయనంగఁదగు దూతికాసమాఖ్య;
యువని నైదువరాలన నైదువ తగు;
నదియె ముదిసినయేని ముత్తైదువ యగు. 12

టీ. సకి=చెలికత్తె (సఖి); బోటి, బోటికత్తియ(బోటికత్తె)—దూతిక పేళ్లు; ఐదువరాలు=సుమంగళి (సువాసిని) యగు స్త్రీ; ముత్తైదువ=వృద్ధురాలైన సువాసినీ స్త్రీ.

సీ. రాజ్ఞినామములు మెఱయు దొరసానినా,
రాణినాఁగను; జనుఁ బ్రాజ్ఞి తలఁప
కత్తెయనంగ; నాగప్పసానియనంగ,
నాపసానియనంగ నాకబలిచ్చి

రంటికిఁ బేళ్ళు పరఁగు; మాచకమ్మనా
నగుఁ బోటు; ముట్టుతయన నుదక్య;
చూలాలనంగఁ బొల్చును గర్భిణీ సంజ్ఞ;
గర్భంబు తగుచుండుఁ గడుపు, చూలు,

తే. వ్రేఁకటియనంగ; బయ్యంక, వైకనాఁగ
నమరుచుండును దౌహృదాఖ్యలు; తదరుచి
చిట్టుములునాఁగఁ; గాన్పనాఁ జెల్లు నిలఁ బ్ర
సూతి; బాలెంతనాఁగఁ బ్రసూత వెలయు. 13

టీ. దొరసాని, రాణి—రాజుభార్య పేళ్లు; తెలివికత్తె = ప్రాజ్ఞి; నాగపసాని(నాగపసాని), నాపసాని—వివాహమున నాకబలి(నాగవల్లి) యను సంస్కార విశేషమును నిర్వహించు ముత్తైదువ పేర్లు; మాచకమ్మ = పురుష లక్షణములు (మగబొమ్మ, మీసములు) గల స్త్రీ; ముట్టుత(ముట్టుది) = బహిష్ఠయైన స్త్రీ (ఉదక్య); చూలాలు = గర్భిణి; కడుపు, చూలు, వ్రేఁకటి (వేఁకటి)—గర్భము పేళ్లు; బయ్యంక, వైక—వేవిళ్ల పేర్లు; చిట్టుములు = గర్భవతులకుఁ గలుగు నోటి యరుచికి పేరు; కాన్పు = ప్రసూతి; బాలెంత = ప్రసవించిన స్త్రీ.

క. చను బ్రొద్దునెలయనా వై
జననాఖ్య జరాయువగు రసన్ మావియనం
గను; దాపికత్తెయనఁ, గుం
టెనకత్తియ యనఁగఁ గుట్టనీనామమగున్. 14

టీ. ప్రొద్దునెల = వైజననము (ప్రసవమాసము); మావి = పిండము చుట్టు నావరించియుండు మాంసపుఁబొర; దాపికత్తె, కుంటెనకత్తియ—నాయికను, నాయకునిఁగూర్చు తార్పుడుకత్తె పేళ్ళు.

తే. తోఁచుఁ జేటి సమాభిధ తొత్తునాఁగ,
బోనకత్తియ, వాడిక, బానిసయన,
వరవు, డింటిబిడ్డన ధరావలయమందు
సరసవాగ్భామ! దైవత సార్వభౌమ! 15

టీ. తొత్తు, బోనకత్తియ (బోనకత్తె), వాడిక, బానిస, వరవుడు, ఇంటి బిడ్డ—చేటి (ఇల్లు చూపెట్టుకొని యుండెడి దాసి) పేళ్ళు.

క. వెలయాలు, బోగముది, రో
నెలఁతయనఁగ వేశ్య; సంగినీనామము పెం
పొలయుఁ దగులాటకత్తెనఁ,
బలువిడి బిడ్డయనఁగా నపత్యంబు తగున్. 16

టీ. వెలయాలు, బోగముది, రోనెలఁత—వేశ్య పేర్లు; తగులాటకత్తె= సంబంధము గలిగిన స్త్రీ (ఉంపుడుకత్తె) బిడ్డ = సంతానము (అపత్యము)

తే. కొమరుఁడనఁ బుత్త్రుఁడగుచుండుఁ; గూఁతురనఁగఁ
బుత్త్రి తగు; జనకాఖ్యలు పొలుచు నబ్బ,
యప్ప, యయ్యనఁ దండ్రన; నమ్మ, యవ్వ,
తల్లియన మాతృసంజ్ఞలు తగు గిరీశ! 17

టీ. కొమరుఁడు = పుత్త్రుఁడు; కూఁతురు = పుత్త్రిక; అబ్బ, అప్ప, అయ్య, తండ్రి—జనకుని పేళ్ళు; అమ్మ, అవ్వ, తల్లి—మాత(జనయిత్రి) పేర్లు.

క. నెలకొను శ్వశ్రూ శ్వశురా
ఖ్యలు ధరలో నత్తమామయన; నల్లుఁడనం
జెలఁగును జామాత; మహిం
బలుకంబడున్ భావుకాఖ్య బావయనంగన్. 18

టీ. అత్త = శ్వశ్రువు; మామ = శ్వశురుఁడు; అల్లుఁడు = జామాత; బావ = భావుకుఁడు (సోదరిభర్త).

తే. బాంధవాభిఖ్య యమరును బంధుగులన;
నగ్రజుండగు నన్నన; ననుఁగు గాఁగ
ననుజుఁ డొప్పును; తోఁడఁబుట్టినదియనఁగ
భగిని తగుఁ; గోడలన స్నుష పరఁగు భర్గ! 19

టీ. బంధుగులు = చుట్టములు; అన్న = అగ్రజుఁడు; అనుఁగు = తమ్ముడు; తోడఁబుట్టినది = భగిని (సోదరి); కోడలు = కొడుకుయొక్క ఆలు (స్నుష).

క. సవతియన సపత్న్యాహ్వయ
మవు; మగఁడు అనఁగఁ జెలువుఁడనఁ బెనిమిటి నా
థవుఁ డమరు; అంకు అనఁగా
నవు వ్యభిచారాఖ్య క్రతుభుగవనవిచారా! 20

టీ. సవతి - తోడిభార్య(సపత్ని); మగఁడు, చెలువుఁడు, పెనిమిటి—భర్త పేళ్లు; అంకు = వ్యభిచారము (చీఁకటి తప్పు).

క. డంబుగ విటాఖ్య చెలఁగు జ
గంబున విటకాఁడు, ననుపుకాఁడు, బోజుఁగునాఁ;
లంబియన, లెంబి యనఁగఁ గు
టుంబాఖ్యలు; భావముగపడున్ వావియనన్. 21

టీ. విటకాఁడు, ననుపుకాఁడు, బోజుఁగు—విటుని పేళ్లు; లంబి, లెంబి—కుటుంబము పేళ్లు; వావి = చుట్టఱికపు సంబంధమైన యర్హత (భావము).

క. పొగడొందును క్రొత్తడియన
నగణితపతిదేవతాహ్వయం; బేతులనాఁ
దగుపాటి యింతి యొప్పును;
జగమున నేల్కోటియనఁ బ్రజాకోటి తగున్. 22

టీ. క్రొత్తడి(కొత్తడి) = పతివ్రతయైన స్త్రీ; ఏతుల = తగుపాటి స్త్రీ (సాధారణ వనిత); ఏలుకోటి = ఏలుబడిలోని జనము (ప్రజాకోటి).

తే. ఊఁగయన, జంతనా, గట్టివా, గయాళి
యనఁగ ధూర్తవధూసంజ్ఞ తనరు; షండ
నామములు పేడినా, దూబనాఁగఁ బంద
నాఁగ; నీడనఁ బ్రాయమౌ నవమృగాంక! 23

టీ. ఊఁగ, జంత, గట్టివా, గయాళి (గయ్యాళి)—పెద్దనోరు(కంఠస్వరము) గల దుష్టస్త్రీ; పేడి, దూబ, పంద—షండుని (నపుంసకుని) పేళ్లు; ఈడు = ప్రాయము (వయస్సు లేదా యౌవనము).

క. మను బాల్యము చిన్నఱికం
బన; ముప్పన ముసలితనమునగుఁ; బలితంబా
య్యన నర, నరపనఁ; బసి బి
డ్డన స్తనపాయి తగు మిత్రితోరగశాయీ! 24

టీ. చిన్నఱికము(పిన్నఱికము) - బాల్యము; ముప్పు, ముసలితనము—ముదిమి పేళ్లు; నర (నెర), నరపు (నెరపు)—వార్ధక్యమువలన వెండ్రుకలు తెల్లనగుటకు పేళ్లు; పసిబిడ్డ = చనుఁబాలు త్రావు శిశువు (స్తనపాయి).

క. బుడుతయనఁ, బాప, పాపఁడు,
దుడుకఁడు, పిన్నయనఁ, జిన్న, దుడ్డె, చిఱుతనా

బొడిగయన, నవ్వ, నప్పన,
గొడుకన బాలకసమాఖ్య గొలుఁ బినాకీ! 25

టీ. బుడుత, పాప పాపఁడు, దుడుకఁడు, పిన్న, చిన్న, బుడ్డె, చిఱుత, బొడిగ(బొడిక), నవ్వ, నప్ప, కొడుకు—బాలకుని పేళ్లు.

క. అరగడము, పక్కు, పన్ను, ము
దురు, ముసలి, పెద్ద, డొక్క, ముదుకు, డొక్కు—అనా
నరుమగ వృద్ధాభిధయగు
మఱి బడుగన, బక్కనా నమాంసుం డొప్పున్. 26

టీ. అరగడము, పక్కు, పన్ను, ముదురు, ముసలి (ముదుసలి), పెద్ద, డొక్క, ముదుకు (ముదుగు, ముదుక), డొక్కు—వృద్ధులైన వారి పేళ్లు; బడుగు (బడుపు), బక్క—దుర్బలుడైనవాని పేర్లు.

క. బలియుఁడు, బలిసినవాఁడన,
బలితము, లావరియనంగ, బల్లిదుఁడనఁగా,
బలుపు, వలము, వలుఁదయనా
బలవంతుండలరు నిరత బలభేదినుతా! 27

టీ. బలియుఁడు, బలిసినవాఁడు, బలితము, లావరి, బల్లిదుఁడు (బలిమికాఁడు), బలుపు, వలము, వలుఁద—బలవంతుని పేళ్లు.

తే. పొన్నారులవాఁడునాఁ గేశి వన్నెగాంచు;
బోఁడఁడనఁగను, బోడవా, బోడునాఁగ
ముండుఁడొప్పును; దొందునా, బొజ్జవాఁడు,
బొసుకయనఁ దుందిలాభిఖ్య పొసఁగు నీశ! 28

టీ. పెన్నెరులవాఁడు = కేశి (ఘంటి తలవెంట్రుకలు గల వాఁడు); బోడఁడు (బోడివాఁడు), బోడ, బోడు (బోడి)— ముండుని(తల వెంట్రుకలు లేనివాని) నామములు; దొందు (దొంద, దొద్దు), బొజ్జవాఁడు(పొట్టవాఁడు), బొసుక—తుందిలుని (పెద్ద బొజ్జగలవాని) పేళ్లు.

క. భువి బంబోతు అనా నె
ద్దువలెన్ బలిసిన జనుండు దోఁచు; బధిరుఁడౌ
లవిటియన; నంధకుండగు
నవిటియనా నగనివేశ! యవిసంకాశా! 29

టీ. బంబోతు = ఎద్దువలె నొడలు బలిసియుండువాఁడు; లవిటి = చెవిటివాఁడు; అవిటి = అంధుఁడు.

ఆ. వఱలు మెల్లకంటివాఁడనఁ గేకరా
హ్వయము; లొట్టకంటివాఁడనంగఁ
గ్లిన్నదృష్టి మీఱుఁ; గేరు నున్నేత్రుండు
వాటిలు మిడిగ్రుడ్లవాఁడనంగ. 30

టీ. మెల్లకంటివాఁడు = కేకరుఁడు (ఓరచూపువాఁడు); లొట్టకంటి వాఁడు = కంటిజబ్బుచే గుంటగా నుండి నీరు గాఱు కన్నుగలవాఁడు (క్లిన్నాక్షుఁడు); మిడిగ్రుడ్లవాఁడు = ఉన్నేత్రుడు(మిట్టగ్రుడ్లుగలవాఁడు).

తే. మూఁగనా మూకుఁడలరును; బాగుగాంచుఁ
బతితదంతాభిధుఁడు తొఱ్ఱివాఁడనంగ;
బర్బరద్విజుఁడగు గొగ్గిపండ్లవాఁడ
నంగ నీహారగిరిజా హృదబ్జభృంగ! 31

టీ. మూఁగ = మూకుఁడు; తొఱ్ఱివాఁడు = పండ్లూడిపోయినవాఁడు; గొగ్గిపండ్లవాఁడు = ఎగుడు దిగుడుగ నున్న గఱుకుపండ్లవాఁడు.

ఆ. దంతురాభిధంబు తగు మిట్టపండ్లవాఁ
డనఁగ; గూనివాఁడు అనఁగఁ గుబ్జుఁ
డలరు; ఖంజసంజ్ఞయగుఁ గుంటివాఁగను,
ప్రజ్ఞుఁడగుఁ *గునిష్టియన మహేశ! 32

టీ. మిట్టపండ్లవాఁడు - ఎత్తైనపండ్లు గలవాఁడు; గూనివాఁడు = కుబ్జుఁడు; కుంటి, కునిష్టి (కునుస్టు)—కుంటికాలివాని (ఖంజుని) పేర్లు.

క. మట్టుగను వామనాఖ్యలు
మొట్టె, పొదటి, కురుఁజు, గుజ్జు, మొటిక, కుసులి నా,
మట్టసము, కుఱుచ, కొట్రనఁ,
బొట్టె, గిటక, టెంగణయన, బురికి, బుడుకనన్. 33

టీ. మొట్టి, పొదటి(పొదిటి, పొదడు), కురుఁజు, గుజ్జు, మొటిక, కుసులి (కుసుని),మట్టసము (మట్టసి, మట్టము, మట్టు), కుఱుచ, కొట్ర(కుట్ర) పొట్టి, గిటక (గిటక), టింగణ (ఠింగణా), బురికి (బుడిగి), బుడుక(బుడుత, బురుక)—వామనుని (పొట్టివాని) పేళ్లు.

క. క్షతి దనరు గాయమన; నా
యతమగుఁ గిణసంజ్ఞ కాయయనఁ; గాలకసం
జ్ఞ తగున్ మచ్చయనా మ
ర్దితపాపీ! ప్రకటముకుటధృత సుర వాపీ! 34

టీ. గాయము = కత్తి మున్నగు వానివలన నేర్పడిన నఱుకు; కాయ = చేతులు, భుజములు మున్నగువానిపై నేర్పడెడి కాయ; మచ్చ = కాలకము (పుట్టుమచ్చ).

---

* 'కునిష్టి' అనఁగా 'కుంటివాఁడు' అని యర్థము. పై పద్యమున దీనికి 'ప్రజ్ఞుఁడు'(దొడ్డికాళ్ళవాఁడు) — అను నర్థ మీయఁ బడినది. ఇది పొరపాటు.

సీ. భేషజాభిధము శోభిలుచుండు మందునా;
భిషగభిఖ్య వెలుంగు వెజ్జునాఁగఁ;
దెవులునాఁ, గింకనా నవు నుపతాపంబు;
సన్నిపాతంబగు జన్నియనఁగ;
వాతామయంబొప్పు వాయినాఁ; బడిసెమ
నంగఁ బ్రతిశ్యాయ సంగతమగుఁ;
దుమ్ము అనంగను క్షుతసంజ్ఞ విలసిల్లుఁ;
దిమిరి యనంగను దిమిరమమరు;
తే. నుక్కిసయనంగ, దగ్గన, నుబ్బసమనఁ
గాసనామంబు తనరారు; శ్వాస పేరు
రొప్పన, వగర్పనా, రొండు, రోఁజుడనఁగ
ధవళకాయ! విఘాతశాత్రవనికాయ! 35

టీ. మందు = ఔషధము; వెజ్జు = వైద్యుఁడు; తెవులు(తెగులు), కింక—రోగము పేళ్లు; జన్ని = సన్నిపాతరోగము; వాయి = వాతరోగము; పడిసెము ప్రతిశ్యాయ రోగము; తుమ్ము = క్షుతము; తిమిరి (తిమిర) = తిమిరరోగము (ఒకానొక నేత్రరోగము); ఉక్కిస, దగ్గు, ఉబ్బసము—క్షవథువు (దగ్గు) పేళ్లు; రొప్పు, వగర్పు, రొండు, రోజుఁడు—ఎగుబుస పేళ్లు.

సీ. జ్వరనామమలరు వెచ్చన, వెక్క, వేఁకినాఁ;
బాలుడునాఁగను బాండువు తగు;
సొమ్మసిల్లుటయన, సొలపు, సొరుగునాఁగ
మూర్ఛ సమాఖ్య లిమ్ముగఁ దనర్చుఁ;
గామలాభిధయగుఁ గామెలయన; నైర
యన నక్షిరోగాహ్వయంబు చెల్లుఁ;

పారుడునాఁగను, పాచనమనఁగను
గ్రహణినామంబులు గ్రాలు; నీరు
తే. కట్టనఁగ మూత్రకృచ్ఛ్రంబు దొట్టెలుఁ; గడు
పుబ్బు నానాహ సంజ్ఞయై యొప్పు; నఱక,
మట్టె, మఱుకువనంగను నగు నజీర్తి;
యలరు మొలకయనంగను నర్శముభవ! 3

టీ. వెచ్చ, వెక్క, వేఁకి—జ్వర నామములు; పాలుడు = పాండు రోగము; సొమ్మసిల్లుట, సొలపు, సొరుగు, (సొరగు)—మూర్ఛ పేర్లు; కామెల (కామెరల) = పసిరికలు (కన్నులు పచ్చగానగు రోగము); ఐర (అయిర, అవిర) = కండ్లకలఁకవంటి నేత్ర రోగము; పారుడు, పాచనము (పాసనము)—భేదుల రోగము (గ్రహణి) పేళ్లు; నీరుకట్టు = మూత్రబంధ రోగము. కడుపుబ్బు = మలమూత్రములు బంధించుటచేఁ గడుపుబ్బెడి రోగము; అఱకము (అఱుగమి), అట్టెము, అఱుకువ—అజీర్తికి (అజీర్ణ రోగమునకు) పేర్లు; మొలక = మూలవ్యాధి (అర్శము).

తే. తోఁచును దలేరునా శిరస్తోదసంజ్ఞ;
చిరుగుడనఁ ద్వగ్గతవ్యాధి; చిడుము, గజ్జి
నాఁగ ఖర్జువు; దురదనా నస, నవ, కసి,
తీఁటనాఁగను గండూతి తేటగాంచు. 37

టీ. తలేరు (తలయేరు) = తలనొప్పి; చిరుగుడు = చిన్నతామర యనెడు చర్మ రోగము; చిడుము, గజ్జి—ఖర్జువనెడు చర్మవ్యాధి పేళ్ళు; దురద, నస, నవ (నవ్వ), కసి, తీఁట—కండూతి (జిల) పేర్లు.

క. వ్రణముగుఁ బుండన; నల్ప
వ్రణమొప్పున్ గురుపనంగ; వావిరి మర్మ

వ్రణము దగు మండిలూటన
గణనాతీత గుణజాల! గణపరిపాలా! 38

టీ. పుండు = వ్రణము; కుఱుపు = అల్ప వ్రణము(సన్ననిపుండు); మండిలూటి = మర్మ వ్రణము (పైకి పొడసూపక లోన రంధ్రము గల్గియుండు పుండు).

క. స్ఫోటకనామంబులు పరి
పాటిం బొటిలుచునుండుఁ బొటకమనఁగాఁ,
బోటకమన ధనురాయిత
హాటకనగరాజ! దళిత తార్క్ష్యమ తేజా! 39

టీ. పాటకము, పోటకము—బొబ్బల రోగము పేళ్లు.

తే. దద్దురన, నాణెయనఁగను దద్రువలరుఁ;
జెల్లుచుండును శ్లేష్మంబు కళ్లెయనఁగ;
నట్టనాఁ, జట్టనాఁగను, దిత్తినాఁగఁ,
దోలనఁగఁ ద్వక్కు దోఁచు నిస్తుల చరిత్ర! 40

టీ. దద్దురు (దద్దు), అణె (అనె)—పైత్యమువలన చర్మము అటనట పొంగుటకు పేళ్లు; కళ్లె = శ్లేష్మము; అట్ట, చట్ట, తిత్తి, తోలు—చర్మము పేర్లు.

తే. కవుచు, నంజుడు, చియ్యనాఁ, గండయనఁగ
మాంసమగు; దస్సనాఁగ దుర్మాంసము తగు;
నుప్పుఁగండయనాఁ జాల నొప్పు శుష్క
మాంస; మురహర సతత మీమాంస వినుత! 41

టీ. కవుచు, నంజుడు, చియ్య, కండ—మాంసము పేళ్ళు; తస్స = చెడుమాంసము; ఉప్పుఁ గండ = ఎండబెట్టిన మాంసము.

క. అత్తున్ రుధిరాభిఖ్యలు

నెత్తురునా; నెఱ్ఱ, నల్ల, నెత్రన నిలలోఁ;
జొత్తనఁ గృత్రిమరక్తము
పొత్తగనుం జీమునాఁగఁ బూయాఖ్య శివా! 42

టీ. నెత్తురు, ఎఱ్ఱ, నల్ల, నెత్రు—రక్తము పేళ్ళు; జొత్తు = కృత్రిమ రక్తము (రక్తమువలె నుండునది); చీము = పూయము.

సీ. హృదయాఖ్య లగుచుండు నెదయన, గుండెనాఁ;
గందనగాయనాఁ, *గారిజమనఁ;
గ్రొవ్వు అనా వస నివ్వటిల్లు ధరిత్రి;
నరమనంగను ధర నాడి చెలఁగు;
మెదడన మస్తిష్కము తనర్చుఁ; గ్రమమునఁ
గండమక్కయనంగఁ గాలఖండ
మలరొందుఁ; బ్రేగన నాంత్రంబు; మూలుగు
నాఁగను మేల్మజ్జ నామకమగుఁ;

తే. బొమిక, నెర, కె, మ్మెముకయనఁ బొదలు నస్థి;
ముడుసునా గ్రంథిలాస్థి చొప్పడును; పూస
యెముకనాఁగను, మఱియుఁ గ్రోలెముకనాఁ గ
శేరుకాఖ్యలు నిష్కర్మ! మేరుధర్మ! 43

* 'కారిజము'నకు 'కాలేయము' (Liver) అని యర్థము. కాలేయమునకు లోకమునఁ గల 'నల్లగుండె'—అనేడి వ్యవహారము ననుసరించి ప్రకృత నిఘంటుకారుడు 'కారిజ'మను పదమును హృదయమునకుఁ బర్యాయపదముగా గ్రహించెనని భావింపఁదగును.

టీ. ఎద, గుండె, కందనగాయ, కారిజము (?)—హృదయము పేర్లు; క్రొవ్వు = వస; నరము = నాడి; మెదడు = మస్తిష్కము; కండమక్క (కండమక్క) = కాలఖండము(కడుపులో కుడిప్రక్క నల్లనై యుండెడి మాంసము); ప్రేగు (ప్రేవు) = అంత్రము; మూలుగు (మూలగ) = మజ్జ (ఎముకలలోపలి క్రొవ్వు - నెనడు); బొమికె, నెరక, ఎమ్ము, ఎముక - అస్థికి పేళ్ళు; ముడుసు = గ్రంథిలాస్థి (వెన్నెముక క్రింది చిట్టచివరి పూస - ముడ్డి పూస); పూస యెముక, క్రోలెముక (కోలెముక)—కశేరుక (వెన్నెముక) పేరులు.

చ. కనుఁగొనఁగాఁ గరోటి తగుఁ గప్పెర, పుఱ్ఱియనాఁగఁ, బుచ్చెనాఁ
బునుకయనంగ; బోలెయన, బోఁకియనాఁగను, బెంకు పెంచునాఁ
గను దగుఁ దద్విశేషములుగా; మలవాచకమౌను మేదినిన్
నెనరుగ మష్టునా, మసటు, నింపిరినాఁగను శాంకరీధవా! 44

టీ. కప్పెర, పుఱ్ఱియ (పుఱ్ఱె), పుచ్చె, పునుక—కపాలాస్థి పేళ్ళు; బోలె, బోఁకి, బోఁకె, పెంకు, పెంచు(పెంచుక)—ఒక విధమగు కపాలము పేరులు. మష్టు(మస్టు), మసటు, నింపిరి—ముఱికి(మాలిన్యము) పేళ్ళు.

క. గులిమియనఁ గర్ణమలమగుఁ;
గొలఁది మిగుల నక్షిమలమగుం బుసియన; భూ
తలమున విష్ఠాభిధ వ
ర్తిలు నేర్గడమనఁగఁ బార్వతీరమణీశా! 45

టీ. గులిమి (గులిబి, గుబిలి, గుమిలి) = కర్ణములందలి మలము; పుసి = కన్నుల మాలిన్యము; ఏర్గడము (ఏరుగడము, ఏరుగు) = అమేధ్యము.

క. మేను అనా మై, మయి, నె
మ్మేను అనా, నొడలనంగ, మే, మెయినాఁగా
జానుగ శరీరనామం
బౌ; నిల మర్మాఖ్య కీలు- అన, నాయమనన్, 46

టీ. మేను, మై, మయి, నెమ్మేను, ఒడలు, మే, మెయి—శరీరము పేళ్లు; కీలు, ఆయము—మర్మమునకు (ఆయువు పట్టునకు) పేరులు.

క. వాలాయము నెన్నఁగ *ముం
గాలన, మీఁగాలనంగఁ గనుఁ బ్రపదాఖ్యల్;
కాలం, జడు, గఱహజ్జన
మేలాఁ బాదతలసంజ్ఞ మిహికాంశుధరా! 47

టీ. ముంగాలు, మీఁగాలు—ప్రపదమునకు (పాదముమీది భాగమునకు పేళ్లు; కాలు, అంజ (హజ్జ), అడుగు, అఱహజ్జ—పాదతలమునకు (పాదము క్రింది భాగమునకు) పేరులు.

క. తోడరున్ గుల్ఫాహ్వయములు
గుడిగెయనా, మండయనఁగ, గుత్తియనంగా;
మడమయనఁ బార్ష్ణి తగుఁ; జిఱు
దొడయనఁ, బిక్కయన జంఘ తోఁచుఁ గపర్ది! 48

టీ. గుడిగె, మండ (చీలమండ), గుత్తి(గుది)—గుల్ఫములకు (కాలి మడమ కిరుప్రక్కలనుండు బుడిపెలకు) పేళ్ళు; మడమ = చీలమండ దిగువ నుండు భాగము (గుదికాలు); చిఱుదొడ, పిక్క—జంఘకు (మోఁకాలిదిగువ నుండు కాలి వెనుకటి భాగమునకు) పేర్లు.

---

* ఈ నిఘంటుకారుఁడు 'ముంగాలు' అను పదమును 'ప్రపదము' (పాదముమీఁది భాగము) అను నర్థముగలదిగాఁ జేర్కొనినాఁడు. ఆంధ్ర భాషార్ణవములో దీనికి 'పాదాగ్రము' (పాదముయొక్క ముందు భాగము) అను నర్థమీయఁబడియున్నది :

"..............................పా
దాగ్రము ముంగాలటంచ నఁదగు."

— 2 కాం., 135 ప.

కావున 'ముంగాలు' అనఁగా 'పాదాగ్రము' అనునదే సముచితమైన యర్థము.

క. ముడుకు అనా, మోఁకాలన
నొడికంబుగ జానువొప్పు; నూరువు పేళ్లోఁ
దొడయనఁగఁ, గుఱువునాఁ; బెం
దొడయన నూరుముఖసంజ్ఞ తోఁచుఁ బినాకీ! 49

టీ. ముడుకు(ముడుము),మోఁకాలు—జానువు పేళ్ళు; తొడ, కుఱువు-ఊరువు పేర్లు; పెందొడ = తొడయొక్క మొదటి భాగము (ఊరు ముఖము).

క. చెలువుగ వస్తి సమాఖ్యలఁ
గలుగుఁన్ క్రిఁగడుపు, పొత్తికడుపు అనాఁ; బొ
క్కిలినాఁగ నాభి శోభిలు;
మొలయనఁ గటిశాభిధేయము విరూపాక్షా! 50

టీ. క్రిఁగడుపు, పొత్తికడుపు—నాభి క్రింది యుదర భాగమునకు పేళ్ళు; పొక్కిలి = బొడ్డు; మొల = కటి (నడుము దిగువ భాగము).

క. పిఱుఁదు అనంగ నితంబం
బరకటన నితంబపార్శ్వమగు; రొండియనా
నొరయుఁ గటిప్రోథ; గుద
మ్మురయమ్మున మించు ముడ్డి, మూఁడియనంగన్. 51

టీ. పిఱుఁదు = నితంబము; అరకట = నితంబ పార్శ్వము; రొండి = నితంబము యొక్క యెత్తు ప్రదేశము; ముడ్డి, మూఁడి—గుద నామములు.

క. మఱుఁగొంప. బుఱ్ఱ, దుబ్బన
స్మరగృహనామములు; శిశ్నసంజ్ఞలు మించున్

ధర బుల్ల, చుల్ల, కచ్చన
ద్విరదాసురహరణకృత్య! దివిజస్తుత్యా! 52

టీ. మరుకొంప, బుయ్య, దుబ్బ—మరుని గృహము పేళ్ళు; బుల్ల, చుల్ల, కచ్చ—శిశ్న సంజ్ఞలు.

తే. బీరిజంబులు నా, బాల సేరులనఁగ
నండములకును బేళ్లగుచుండు నుర్విఁ;
దికమనఁగ ముచ్చ యనఁగను త్రికము; కుక్షి
బొజ్జ, బొజ్జనఁ, గడుపనఁ, బొట్టయనఁగ. 53

టీ. బీరిజములు, బాలసేరులు—వృషణముల పేళ్లు; తికము, ముచ్చ — వెన్నెముకకు దిగువ నున్న ప్రదేశము (ముడ్డి పూసయుండు చోటు—త్రికము) పేళ్లు; బొజ్జ, బొజ్జ, కడుపు, పొట్ట—కుక్షి పేరులు.

క. చాఁచియనాఁ, బాలిండ్లు - అ
నాఁజనుఁ, జను, గుబ్బ, చన్ను నాఁ గుచసంజ్ఞల్;
చూచుకములు చనుముక్కులు
నాఁ, జనుమొనలనఁగ సోమ! నాట్యప్రేమా! 54

టీ. చావి, పాలిండ్లు, చను, గుబ్బ, చన్ను, (చండ్లు)—స్తనముల పేళ్ళు; చనుముక్కులు, చనుమొనలు—చూచుకముల పేర్లు.

చ. ఎడయన, ఱొమ్ము, అక్కురవు, నె, డ్డెద, బోరన వక్షసంజ్ఞ లే
ర్పడుఁ; జరమాంగనామములు రాగిలు వెన్ననఁగాను, వీఁపు నాఁ,
బెడకయనాఁ దదీయ ఘనభేదము; స్కంధసమాఖ్య శ్లాఘు నె
క్కుడుగను మూఁపటంచనఁగఁ, గొప్పరమంచన వహ్నిలోచనా!

టీ. ఎడ (ఎడఁద), ఱొమ్ము, అక్కు, ఉరవు (ఉరవ), ఎడ్డ (ఎడ్డ), ఎద, బోర—వక్షమునకు పేళ్ళు; వెన్ను, వీఁపు—చరమాంగమునకు (వెనుక

మేనికి) పేరులు; పెడక (పెణక) = ఒక విధమయిన వీఁపు; మూఁపు, కొప్పరము—స్కంధమునకు (భుజము పై భాగమునకు) పేర్లు.

క. కక్ష తగున్ చంకిలియనఁ;
బక్షంబగుఁ బక్క, తెక్క, బరి రెట్టయనాఁ;
నీ క్షమలోఁ బార్శ్వమనఁ;
బక్షగతిన్ సూరె, కెలను, బగి, ప్రక్కయనన్. 56

టీ. చంకిలి (చంక) = కక్షము (బాహువుయొక్క మూలము); పక్క (పక్కియ), తెక్క, బరి, రెట్ట—పక్షమునకు (మనుష్యుని) తెక్కకు పేళ్ళు; సూరె, కెలను (కెలఁకు), బగి, ప్రక్క—చంకల క్రింది ప్రదేశమునకు (పార్శ్వమునకు) పేరులు.

సీ. అవలగ్నమగు నడుమన, లీగు, కౌనునా;
బుజమున, జబ్బన భుజము తనరుఁ;
జెలఁగుఁ గూర్పరము మోచెయ్యి యనంగను;
సంది, సందిలియనఁ జనుఁ బ్రగడము;
ముంజేయినాఁగ నిముష్మగఁ బ్రకోష్ఠము తగు;
మణిబంధనామంబు మలయును మణి
కట్టునాఁ; జే, చేయి, కై, కయి, కేలనాఁ,
జెట్టనాఁ గరసంజ్ఞ చెన్నుగాంచుఁ;

తే. గరతలం బఱచెయ్యనాఁ బరఁగును; పిడి
చెయ్యనాఁ గరపృష్ఠమౌ; నొయ్య వ్రేల
నంగ నంగుళమగుచుండు నంగరహిత
హా సిద్ధి తేయ! దాసీకృతాది తేయ!

టీ. నడుము, లీగు, కౌను—శరీరమధ్య భాగమునకు పేళ్ళు; బుజము జబ్బ (చట్ట) — భుజమునకు పేర్లు; మోఁచెయ్యి (మోఁచేయి) = బాహువు నడిమి ముడి (కీలుగల ప్రదేశము); సంది, సందిలి — ప్రగండమునకు (మోఁచేతి నుండి భుజమువఱకుఁ గల దండచేతికి) పేళ్ళు; ముంజేయి (ముంజెయి) = ప్రకోష్ఠము (మణికట్టువఱకుఁ గల మోఁచేతి క్రింది భాగము); మణికట్టు (మనికట్టు) = మణిబంధము (హస్తము యొక్క మొదలి భాగము); చే, చేయి, కై, కయి, కేలు, చెట్ట — హస్తము పేళ్ళు; అఱచెయ్యి (అర చేయి) = లో చెయ్యి (కరతలము); పెడచెయ్యి = కరపృష్ఠము (చేతి వెనుక భాగము); వ్రేలు = అంగుళి (అంగుళము).

మ. చను నంగుష్ఠము బొట్టవ్రేలు - అనఁ; దర్జన్యాభిధానంబు జు
త్తైన వ్రేలంచన; మధ్యమాహ్వయము వర్తిల్లుం గదా నడ్మి వ్రే
లనఁగా; క్షోణి ననామికాఖ్య నియతంబౌ దబ్బ వ్రేలంచనా;
ననుపొందుం జిటివ్రేలునాఁగను గనిష్ఠాభిఖ్య విశ్వేశ్వరా! 58

టీ. బొట్టవ్రేలు (బొటవ్రేలు, బొట్టనవ్రేలు, బొటనవ్రేలు) = అంగుష్ఠము; జుత్తెనవ్రేలు; (జుత్తనవ్రేలు, జుట్టనవ్రేలు) = చూపుడువ్రేలు (తర్జని); నడిమివ్రేలు (నడివ్రేలు) = మధ్యమాంగుళి; దబ్బవ్రేలు (దర్భవ్రేలు) = అనామిక; చిటివ్రేలు (చిటికెనవ్రేలు = కనిష్ఠిక (చిన్నవ్రేలు).

మ. ప్రయుతం బొప్పఁగ గోరునా నఖమగుం; బ్రాదేశనామంబు జు
త్తెయనా; జేనయనా వితస్త్యభిధ సంధిల్లున్; ప్రసృత్యాఖ్య చే
రయనాఁ; జప్పటనాఁ జపేటము తగున్; రంజిల్లు హస్తంబు మూ
రయనా; బారయనాఁగ వ్యామముతగున్ రామ్యార్చితాంఘ్రిద్వయా!

టీ. గోరు = నఖము; జూత్తె (జుత్త, జుట్ట) = చాపఁబడిన బొటన వ్రేలి చూపుడువ్రేలి నడిమి కొలత; జేన = చాపఁబడిన బొటనవ్రేలి చిటికెనవ్రేలి నడిమి కొలత (వితస్తి — పండ్రెండంగుళములు); చేర = ప్రసృతి (బొటనవ్రేలు వంచిన యఱచేయి); చప్పట = వాడుగ చాచిన

యఱచేయి (చపేటము); మూర = హస్తము (రెండుజేనల పరిమాణము);
బార = ఇరువైపుల చాపఁబడిన బాహువుల నడిమి పరిమితి.

క. పడిఁదగు నికుబ్జహస్తము
పుడిసిలియన; ముష్టి సంజ్ఞ పొలుచుఁ బిడియనాఁ,
బిడికిలియన; దోయిలినా
నడరున్ అంజలిసమాఖ్య అమలసమాఖ్యా! 60

టీ. పుడిసిలి = బాగుగా వంచిన చేరలోని నడిమి భాగము; పిడి, పిడికిలి—ముష్టికి (గుప్పిలికి) పేర్లు; దోయిలి (దోసిలి) = అంజలి.

చ. నిలువు అనంగఁ బౌరుషము నెక్కొనుఁ; గౌఁగిలినాఁగ దోర్యుగీ
వలయము; కంఠనామము ధ్రువంబగు గొంతుక, కుత్తుకంచనాఁ,
గొలికియనంగ, బొండుగనఁ; గుంభిని నఱ్ఱు, మెడంచనాఁగఁ జె
న్నలరును గ్రీవసంజ్ఞ; ముఖమౌ మొగమంచన, మోమునా శివా!

టీ. నిలువు = పురుషుని ప్రమాణము (చేయిపైకెత్తి నిలువఁబడిన పురుషుని కొలత); కౌఁగిలి = రెండు బాహువుల కలయికచే నేర్పడు వలయము; గొంతుక (గొంతు), కుత్తుక, కొలికి, బొండుగు(బొండుగు)—కంఠము పేళ్లు; అఱ్ఱు, మెడ—కంఠముయొక్క వెనుకవైపు(గ్రీవము)నకు పేరులు; మొగము, మోము—ముఖము పేళ్ళు.

క. వా, వాయి, మూతి, నోరనఁ
గా వక్త్రము తనరు; నాసికము ముక్కు అనా;
మోవియనం, బెదవియనం
గా వాతెఱనాఁగ నోష్ఠ్రకాలు గిరీశా! 62

టీ. వా, వాయి, మూతి, నోరు—వక్త్రము పేళ్ళు; ముక్కు = నాసికము; మోవి, పెదవి, వాతెఱ—ఓష్ఠము పేరు.

క. అవుడనఁగా నోష్ఠాధర
మవుఁ; జుబుకాభిఖ్య గడ్డమనఁగా; గండం
బవుఁ జెక్కు, చెంక, చెక్కిలి,
గవుదనఁ, జెలిపెయన; హనువు కటమర యనఁగన్. 63

టీ. అవుడు (ఔడు) = క్రింది పెదవి; గడ్డము (గద్దువ) = చుబుకము; చెక్కు, చెంక, చెక్కిలి, గవుద(గౌద), చెలిపె(చెలిపి) — కపోలమునకు (గండస్థలమునకు) పేళ్లు; కటమర(కటుమరలు, కటుమర్లు) = హనువు (చెక్కిలి వెనుక నుండు ప్రదేశము).

క. క్రాలున్ దంతాఖ్యలు ప
ల్చాలన; దంష్ట్రాభిధం బెసఁగుఁ గోఱయనాఁ;
దాలు సమాఖ్యలు తనరున్
తాలువ యన, దవుడయనఁగ, దవడయనంగన్. 64

టీ. పల్చాలు = దంతముల వరుస; కోఱ = దంష్ట్రము(కోఱపన్ను); తాలువ(తాళువ), దవుడ(దౌడ), దవడ — తాలువునకు పేళ్ళు.

సీ. జిహ్వయగా నాల్కనా; సెలవునా సృక్వణి;
నుదురునా నిటలాఖ్య యొదవుచుండు;
భ్రూసంజ్ఞ బొమయనఁ బొదలుఁ; బాపయనంగ,
నాబయనఁగఁ దారకాఖ్య లమరు;
గోళకం బొప్పును గ్రుడ్డనఁ; బర, పొర
యనఁ బటలము; కన్ను అనఁగ నక్షి;
వీక్షించుననుటకు వెలయును. దిలకించెఁ,
గనుఁగొనెఁ, గాంచెఁ, గన్గొనియెననఁగ;

తే. నశ్రువలరారుఁ గన్నీరటంచనంగ;
రెప్పనాఁగను పక్ష్మంబు ఒప్పుచుండుఁ;
జెప్ప ఘనపక్ష్మ తొంగలిరెప్పలన; న
పాంగమగుచుండుఁ-గ్రేఁగన్ను అన మహేశ! 65

టీ. నాల్క (నాలుక, నాలిక) - జిహ్వ; సెలవు (సెలవి) = పెదవి మూల; నుదురు = నొసలు; బొమ = కనుబొమ్మ; పాప, అబ — కంటి నల్లగ్రుడ్డు నడిమిభాగము; గ్రుడ్డు = కంటి గ్రుడ్డు; పర, పొర — కంటికి నేర్పడెడు పొరయొక్క పేళ్ళు; కన్ను = అక్షి; తిలకించెను, కనుఁగొనెను, కాంచెను, కన్గొనియెను — వీక్షించెననుటకు పేర్లు; కన్నీరు = అశ్రువు; రెప్ప = కంటిరెప్ప (పక్ష్మము); తొంగలి రెప్ప = (దట్టమైన వెంట్రుకలు) గల కంటిరెప్ప; క్రేఁగన్ను (క్రేవగన్ను) = కడగన్ను.

క. చెవియన, వీను అనంగను
శ్రవణము; కర్ణాదికము పరఁగు గూబయనా;
నవు సిరసు, నెత్తి, తలయన
నవని శిరోనామకంబు హస్తకురంగా! 66

టీ. చెవి, వీను — శ్రోత్రము పేళ్ళు; గూబ = చెవి మొదటిభాగము; సిరసు, నెత్తి, తల — మస్తకము పేర్లు.

సీ. ఔదలయన శిరోఽగ్రాఖ్య; యుచ్చెనయన
బ్రహ్మరంధ్రాభిధ పరఁగుచుండు;
వెండ్రుకయన, నవి, నెఱికనాఁ దగుఁ గేశ;
మలకలు, కురులన నలరు బహుళతఁ;
బరఁగు ముంగురులన భ్రమరక సంజ్ఞ; కూఁ
కటియన గాకపక్షంబు చెలఁగు;

గొప్ప, తుఱుము, మూల, క్రొవ్వేదనాఁగను
గబరిక నామముల్ గ్రాలుచుండు;

తే. చెలువుగను కేశబంధవిశేషసంజ్ఞ
క్రొమ్ముడియనంగ, వెదయనఁ, గొండె, కీలు
గంటునా, నూనె ముడియనఁ గలుగుఁ; బాప
టయన సీమంత సంజ్ఞ భాస్వయుతధామ! 67

టీ. ఔదల = శిరస్సుయొక్క ముందు భాగము; ఉచ్చెన (ఉచ్చన, ఉచ్చి) = మాడు పట్టు (నడి నెత్తి); వెంట్రుక, నెఱి, నెఱక—కేశముల (తల వెంట్రుకల) పేళ్ళు; కురులు = సొంపుగా రేఁగి, యించుక వంకరలై యుండు తల వెంట్రుకలు ('కురులు' నిత్య బహువచనాంతము); ముంగురులు (ముందు + కురులు) = నొసటియందుఁ గదలాడెడు అలకలు; కూఁకటి = చిఱుజుట్టు (పిల్లజుట్టు—శిఖండకము); కొప్పు, తుఱుము, మూల, క్రొవ్వెద—ముడివైచిన తల వెంట్రుకల సన్నివేశమునకు పేళ్ళు; క్రొమ్ముడి, వెద, కొండె, కీలుగంటు, నూనెముడి—తలవెంట్రుకలను తీర్చి ముడి వేయుటలోని వేర్వేఱు భేదములు; పాపట తల వెంట్రుకల నడిమి తిన్నని రేఖ (సీమంతము)

క. జొంజాటు, సిక, జుట్టు-అనాఁ

కం. జొంచన శిఖ తత్పర్యాయ గడకం జడయు
న్నరి, జట; వేణీసంజ్ఞ నై
యుంజను వేనలియగుంగ సుదయాపాంగా! 68

టీ. జొంజాటు, సిక, జుట్టు, చుంచు—శిఖకు (తల నడిమి జుట్టునకు) పేళ్ళు; జడ = జట (మునులు మొదలయిన వారి జట); వేనలి = వేణి (అల్లిన జడ).

క. సొమ్మనఁ, దొడవనఁగా, రవ
ణమ్మన, మిన్నయనఁ, దొడగు నా భూషణనా
మమ్మగు; విలసిల్లుఁ గిరీ
టమ్మిలఁ దలకట్టునా జటాజూటధరా! 69

టీ. సొమ్ము, తొడవు, రవణము, మిన్న, తొడగు—ఆభరణములకు (నగలకు) పేళ్ళు; తలకట్టు = కిరీటము (రాజులు మున్నగువారు రాజ్యాధికార సూచకముగ ధరించెడి విలువైన 'తలపాగా'ను 'తలకట్టు' అని వ్యవహరించుట కలదు. ఇదియే క్రమముగఁ గిరీటార్థకమైనది.)

తే. వాసిఁ గాంచు లలాటిక బాసికమనఁ;
గర్ణిక తనర్చు దుద్దనఁగాఁ; జెవాకు,
విచ్చుటాకు ననంగను హెచ్చుఁ గర్ణ
పత్రనామంబు నతశతపత్రజన్మ! 70

టీ. బాసికము = లలాటిక(నొసటియందుఁ గట్టెడి పెండ్లి యలంకారము); దుద్దు = కర్ణిక (అంతయు బంగారుతోఁ జేయఁబడిన చెవికమ్మ); చెవాకు (చెవ్వాకు), విచ్చుటాకు—కర్ణపత్రము (స్త్రీలు చెవులందు ధరించు లక్కాకు) పేళ్ళు.

క. కమ్మయనా భువిఁ దాటం
కమ్మగు; రతనములు పొదువఁగాఁ దగు తాటం
కమ్మలరుచుండుఁ బంజుల
కమ్మయనా ధృతపినాక! గాఢ వివేకా! 71

టీ. కమ్మ తాటంకము (రాళ్ళు పొదిగిన బంగారు కమ్మ); పంజుల కమ్మ = రత్న తాటంకము రత్నములు పొదిగిన బంగారు కమ్మ—రవ్వల కమ్మ).

తే. కర్ణ వేష్టనము ప్రోఁగుఁ గ్రాలుఁ; దద్వి
శేషములు జగతీస్థలిఁ జెల్లు నొంట్లు,
పోఁగులనఁగను, గంటీలునాఁగఁ, జౌక
టులు అనంగను గుహనావటుస్వరూప ! 72

టీ. ప్రోఁగు (పోఁగు) = కుండలము; ఒంట్లు, పోఁగులు, గంటీలు, చౌకటులు (చౌకట్లు)—చెవి పోఁగులలోని భేదముల పేరులు.

సీ. బొగడ, బవిరె, *చెవులపూ, రావిరేక, కుం
పెనయనఁ గర్ణమండనము లెసఁగు;
గళభూషలు కుతికంటునా, మెడనూలు,
కంటసరియనంగఁ, **గంటెనఁదగుఁ;
కరభూషణములగుఁ గడియము, బా, ద్దొత్తు,
గాజు, సూడిగము, చేకట్లు నాఁగఁ;
హారి, నేవళము, పదకము, లంబెసనా ల
లంతికా భేదముల్ వంతుకెక్కుఁ;
తే. దావళంబన, సరియనఁ, గ్రోవయనఁగఁ,
చేరునా, దండయనఁగను జేరునాఁగ
హారము చెలువొందు; సరవిశేషమగు బన్న
సరమనంగను స్ఫురదురస్సరవిభూష ! 73

టీ. బొగడ(బుగడ), బవిరె(బవిర); చెవులపూ(చెవులపువ్వు), రావిరేక (రారేక). కుంపెన—కర్ణభూషణముల యందలి భేదములకు పేర్లు.

* "చౌలపూ" — అని పఠించినచో గణభంగముండదు.
** 'కంటె + అనఁదగు' — అని విభజనము

కుతికంటు. మెడనూలు, కంటసరి, కంటె—గుండ్రని కంఠాలంకార భేదముల పేళ్లు; కడియము, బొద్దు, ఒత్తు, గాజు, సూడిగము, చేకట్లు—చేతుల కలంకరించుకొను వేర్వేఱు ఆభరణముల పేళ్లు; తాళి,నేవళము, పదకము,లంబెస—కంఠమున వ్రేలాడు వేర్వేఱు హారాలంకారముల పేరులు; తావళము (తావడము), సరి, క్రోవ(కోవ), పేరు, దండ, చేరు— సరమునకు (రుద్రాక్షలు, రత్నములు మున్నగువానితోఁ గూర్పఁడిన యొంటిపేట హారమునకు) పేళ్ళు; బన్నసరము = సరవిశేషము (నానావిధములైన మణులు గూర్చిన హారము).

సీ. అంగదసంజ్ఞ పొసంగును బాహుపు
రియునాఁగ, సందికడియమనఁగ;
నొడ్డాణమనఁ గాంచి యొప్పును; మొలనూలు
నాఁగను గటిసూత్రనామకమగు;
నంగుళీయకమగు నుంగరమనఁగఁ; బా
దాంగద మొప్పారు నందెయనఁగఁ;
గంటన ఘంటాఖ్య; గజ్జె, మువ్వనఁ, జిఱు
గంటనాఁగను క్షుద్రఘంటిక తగు;
తే. వీరముద్దె, మట్టె, బిబ్బిలికాయ, పి
ల్లాణియుఁ, జిటిబొద్దు లలిఁ బదాంగు
ళీ విభూషణంబులై వాసి కెక్కును
విబుధజనశరణ్యా! విపులపుణ్యా! 74

టీ॰ బాహుపురి, సందికడియము — భుజకీర్తుల పేళ్ళు; ఒడ్డాణము (ఒడ్డణము) స్త్రీలు నడుమున బిగువుగ ధరించెడు బంగారు, లేదా వెండి రేకుతోఁ జేయఁబడిన) యాభరణము (కాంచి); మొలనూలు = మొలత్రాడు;

ఉంగరము - అంగుళీయకము; అందె = స్త్రీలు కాళ్ళయందు ధరించెడు (కదలునపుడు శబ్దించు) నూపురము; గంట = ఘంట; గజ్జె, మువ్వ; చిఱుగంట—చిఱుగజ్జెల పేళ్ళు; వీరముద్దె (వీరమద్దె), మట్టె, బిబ్బిలికాయ, పిల్లాణి, చిటిబొద్దు—ఇవి యైదును క్రమముగా కాలియైదు వేళ్ళయందు ధరించు సొమ్ముల పేళ్ళు:—

వీరముద్దె—కాలి బొటనవ్రేలియందు ధరించునది;
మట్టె—కాలి చూపుడువ్రేలియందు ధరించునది;
బిబ్బిలికాయ—కాలి నడిమివ్రేలియందు ధరించునది;
పిల్లాణి—కాలి నాల్గవ వ్రేలియందు ధరించునది;
చిటిబొద్దు—కాలిచిటికెన వ్రేలియందు ధరించునది.

క. పుట్టమనఁ, గోక, చీరనఁ,
గట్టనమనఁ, గోక, సేల, కప్పడమనఁగ
న్పట్టున్ వస్త్రాభిఖ్యలు;
గొట్టుఁగ సూక్ష్మాంబరంబగున్ వలిపెమనన్. 75

టీ. పుట్టము, కోక, చీర, కట్టనము(కట్టడము), సేల (చేల), కప్పడము -వస్త్రముల పేళ్ళు; వలిపెము (వలిపము) = సన్నని వస్త్రము (వలువ)

క. విరళతరవస్త్ర మడ రుడు
గరనా; సాంద్రాంశుకంబు గడితమనఁగ; ముం
గరి, సాలువయన శాటిక
పరఁగున్; లుంగయన వస్త్రభారము రుద్రా! 76

టీ. ఉడుగర = సన్నని నాజూకు నేతగలిగి, కానుకగా నీయఁదగి యుండు వస్త్రము; గడితము(సుగ్గడితము) - చిక్కనినేతగల వస్త్రము; ముంగరి (?), సాలువ (సేలువ)—సన్న్యాసులు మున్నగువారు ధరించెడి ప్రత్యేకమగు నుత్తరీయమునకు పేళ్లు.

క. పొరిఁ జాఁపన దీర్ఘమగున్;
పరిణాహంబగుఁ దనర్పునా, వెడలుపనన్;
చెఱఁగన వసనాగ్రంబగు;
నరుదుగ నంచలము మించు నంచు ననంగన్. 77

టీ. వాఁపు = (వస్త్రములు మున్నగువాని) పొడవు; తనర్పు, వెడలుపు—వెడల్పు పేరులు; చెఱఁగు = వస్త్రముయొక్క కొన; అంచు = కొన (చివరి భాగము).

క. చేకమనఁగ దశ వెలయున్;
పోఁకముడి యనంగ నీవి పొదలుం; గచ్చా
నేకములు కాసె, పింజెనఁ
గాఁ, గుచ్చెల, చుంగు, రింగు, కచ్చె, నెఱికనన్; 78

టీ. చేకము = వస్త్రపుటంచుభాగము(దశ); పోఁకముడి = కోకముడి (పోఁకవంటి యాకారము గల ముడి); కాసె, పింజె, కుచ్చెల (కుచ్చె), చుంగు, రింగు, కచ్చె (కచ్చ), నెఱిక (నెఱి)—వస్త్రములను ధరించుటలో మడచు వస్త్రపు మడఁతల పేళ్లు,

మ. సరవిం గావియనంగ నుప్పతిలుఁ గాషాయంబు; రక్తామలాం
బరమౌఁ జందురుకావినాఁగను; గుసుంభాకాంతి చెంగావినా;
ధరలోనం గలధౌతవస్త్రములు తథ్యంబౌను సీరాజినా,
బురుసానా, జరపోసునాఁ, దగటినాఁ బుష్పంధయజ్యాహరా! 79

టీ. కావి = కాషాయవర్ణముగల వస్త్రము; చందురు కావి (చందుర కావి) = సిందూరవర్ణము గల వస్త్రము; చెంగావి = కుసుమపువ్వువంటి యెఱ్ఱని రంగుగల వస్త్రము; సీరాజి (నేరాజు), బురుసా, జరపోసు (జరబాజి), తగటి—వెండి జరీగల తెల్లని వస్త్రముల పేళ్లు.

క. మడుఁగనఁగ ధౌతవస్త్రం;
బొడియనఁగ వస్త్రపుటి నామ మొప్పుచునుండున్;
పడమనఁగఁ బటము తనరున్;
తొడరుఁ గటీపటసమాఖ్య దోవతియనఁగన్. 80

టీ. మడుఁగు(మడి) = ఉదికిన వస్త్రము; ఒడి = వస్త్రపుటి (కూర్చుండి నపుడు తొడలపై నేర్పడు బుట్టవంటి వస్త్రాకృతి; పడము = పటము (సుచేలకము — అనఁగా 'మంచివస్త్రము'); దోవతి = పురుషులు కట్టుకొనెడి వస్త్రము.

సీ. కంచెలయనఁగను గంచులీ సంజ్ఞ; ప
 య్యంట, పయ్యెదన సంవ్యానమలరుఁ;
గ్రాలుఁ గుళ్ళాయినాఁగను వస్త్రముకుటము;
 తద్భేదగరిమ చౌతనఁ, దపార
మనఁగ, నుష్ణీషంబు చనుఁ బాగనాఁగఁ; గూ
 ర్పాసాఖ్య మెఱయుఁ గుప్పసమనంగ,
నంగన, దుత్తాయి, యరచట్ట, కుబుసము
 అనఁగ; హసావళియనఁగ, దువ్వ
తే. టమన దుప్పటియగు; నది యమరఁ గూర్ప
కున్న రెంటెమనంగను గొఱలు; గింటె
మనఁగ రెండేసిపోఁగుల నలరువలువ
నముచిసూదన సంసేవ్య! నతశరవ్య! 81

టీ. కంచెల = అవిక (కంచుళి); పయ్యంట (పయ్యంట, పైఁట, పయఁట), పయ్యెద (పైయెద) — కాంతల యుత్తరీయమునకు పేళ్లు కుళ్లాయి(కుళ్లాయి) = వస్త్రముతో నిర్మించిన కిరీటము (టోపీ); చౌతు,

తపారము—కుళ్లాయల యందలి భేదముల పేర్లు; కుప్పసము, అంగి, దుత్తాయి, అరచట్ట, కుబుసము—అమర్చినట్లు శరీరము నంటియుండు చొక్కా పేళ్లు; దువ్వటము, దుప్పటి (దుప్పటము)—కప్పుకొను బట్టకు (ద్విపటికి) పేరులు; రెంటెము = కుట్టువేయఁబడని దుప్పటము; గింటెము (గెంటెము)=జంట పోఁగులతో నేయఁబడిన వస్త్రము.

క. పురుషాంతరీయమగు న
త్సరణిం జల్లాడమనఁగఁ, జల్లడమనఁగాఁ;
దరుణీమహాంతరీయము
పరమాద్భుతమొప్ప నలరుఁ బావడయనఁగన్. 82

టీ. చల్లాడము, చల్లడము—మగవారు ధరించులాఁగు; పావడ= స్త్రీలు ధరించు లుంగి (అంగదట్టము).

సీ. ప్రచ్ఛదంబగుచుండుఁ బచ్చడమన; నూర్ధ్వ
వస్త్రంబు పంచెన వలెలు; జీర్ణ
వస్త్రంబు చింపినా; వసుధఁ గౌపీనంబు
గోఁచి, కచ్చడమన, గోణమనఁగ,
బొట్టమంచనఁగను బొలుచు; రల్లక సంజ్ఞ
గోరుపడంబన మీఱుఁ; గంథ
యన బొంత తగు; వితానాఖ్య మేల్కట్టు, క
ల్పడమన, నొప్పు నుల్లెడనఁ, జందు
తే. వాయనా, నుల్లబము; పటవాసమగు గు
డారు, గొల్లెన, డేరీజనా రహించు;
యవనికాభిఖ్య వెలయును జవనికయన
షణ్ణవత్యంగుళాంగ! భూషాభుజంగ! 83

టీ. పచ్చడము = కప్పుకొనుట, పఱచుకొనుట — ఈ రెండింటి కుపయోగపడు మందమైన దుప్పటము; పంచె = ఊర్ధ్వవస్త్రము (ఇక్కడ 'పై పంచె' యని యర్థము); చింపి = చినిఁగిన వస్త్రము (జీర్ణవస్త్రము); గోఁచి, కచ్చడము, గోణము, బొట్టము (పొట్టము)—కౌపీనము పేళ్లు; గోరుపడము (గోర్పడము, గొఱుపడము) = గొఱ్ఱెలు మొదలగు వాని యున్నితో నేసిన యొక విధమగు పచ్చడము (కంబళి); బొంత (గంత) గుడ్డలు చేర్చి కుట్టిన పచ్చడము (కంథ); మేల్కట్టు, కల్వడము, ఉల్లెడ (ఉల్లడ), చందువా, ఉల్లబము—పందిరి మున్నగువాని పై కప్పునం దలంకరించిన వస్త్రాలంకారమునకు (చాందినికి) పేరులు; గుడారు (గుడారము, గూడారము, గూడారు), గొల్లెన, దేరీజ (దెరిజ)—వస్త్రముతో నేర్పఱచిన గృహము (డేరా) పేళ్ల; జవనిక = తెర.

క. వసన రచిత భిత్తి కనా
తి, సరాతియనంగ నొప్పుఁ; దిరముగ నభ్యం
గ సమాఖ్యలు తలయంటన,
వెసఁ దలగడుగనఁగ శర్వ! వృషగంధర్వా! 84

టీ. కనాతి (కణాతి గోడ), సరాతి—గుడ్డతో గోడవలె నేర్పఱచిన తెరకు పేళ్లు; తలయంటు, తలగడుగు—అభ్యంగన స్నానమునకు పేర్లు.

క. పులుముడన మార్జనంబగు;
నలుఁగన నుద్వర్తనము; గనం జూర్ణము సం
ధిలుఁ జిక్కసమన; స్నానం
బలరుం బుడుకనఁగఁ; దిలకమన బొట్టు దగున్. 85

టీ. పులుముడు = శరీరాదులను రుద్ది శుభ్రపఱచుట; నలుఁగు = తల యంటుకొనినపుడు పిండితో నొడలు రుద్దుకొనుట; చిక్కసము = సున్నిపిండి; బుడుక (మునుక) = స్నానము; బొట్టు = తిలకము.

క. కేరం గుంకుమనాఁ గా
శ్మీరము; చెందిరమనంగ సిందూరము; లా
త్తారసము లత్తుకనఁ బొలు
పారున్; లాక్షయన లక్కయగు నిటలాక్షా! 86

టీ. కుంకుమ = కుంకుమపువ్వు (కాశ్మీరజము); చెందిరము=సిందూ రము; లత్తుక = లక్కయొక్క ద్రవము; లక్క = లాక్ష వెట్టునుండి తీసిన బంక.

ఆ. జాజికాయ యనఁగ జాతీ ఫలంబు; జా
పత్రియనఁ దదీయ పత్రమొప్పు;
నొనరుఁ బిల్లిగడ్డయన బిడాలకము; జ
వాదినాఁగ సాంకవంబు శర్వ! 87

టీ. జాజికాయ = జాతిఫలము; జాపత్రి (జాపత్తిరి) = జాతిపత్రము; పిల్లిగడ్డ = పునుఁగుపిల్లి శరీరమందలి పరిమళద్రవ్య ముండు తిత్తి; జవాది (జవ్వాది, జవ్వాజి, జవాజి) = జవ్వాజిపిల్లియొక్క కోశమునుండి తీయఁ బడు సుగంధద్రవ్యము.

క. గోరోజనంబనంగను
గోరోచన నామకంబగుం; గపురము, గం
బూరము, సిరము అనాఁగ
ర్పూరము; శ్రీఖండ మొగినవు మలాకనఁగన్. 88

టీ. గోరోజనము = గోరోచనము (గోవుల శరీరమున లభించు పసుపుపచ్చని ద్రవ్యము); కపురము (క్రపము), గంబూరము, సిరము— కర్పూరము పేళ్లు; మలాక = శ్రీగంధము.

సీ. గందవొడియనంగ గంధ చూర్ణంబగు;
యక్షకర్దమనామ మలరుఁ గలప
మనఁ, గదంబంబన; నడరుఁ బుష్పాంజలి
సేసనా; మాలిక చెల్లుచుండుఁ
దోమాలెనాఁగను; దోఁచు మాల్యగ్రంథి
పూల పొట్లమన; నాభోగసంజ్ఞ
నెఱితనంబు - అనంగ; నొఱగునాఁగఁ, దలాడ,
తలయంపియన నుపధానము తగుఁ;
గీ. దలిమము అనంగ శయ్యాభిధానమలరు;
ఖట్వానామము శోభిల్లుఁ గంకటియన;
నవనిఁ గోడు అనంగ ఖట్వాంగము తగుఁ;
గటమగుం జాఁపయన భోగి కటకవలయ! 89

టీ. గందవొడి = బుక్కాపొడి (సువాసన ద్రవ్యములతోఁ జేసిన చూర్ణము); కలపము, కదంబము—పరిమళ ద్రవ్యములు కలిపి చేసిన లేపన ద్రవ్యము (యక్షకర్దమము); సేస = పుష్పాంజలి; తోమాలె = పెద్ద పూలదండ; పూలపొట్లము - ఒకవిధమగు పూలదండ (పూలను గుత్తులుగాఁ జేర్చి కట్టిన పూలమాల); నెఱతనము = నిండుదనము (పూవులు మున్నగువాని యలంకారముయొక్క సమృద్ధి); ఒఱగు (ఒరగు), తలాడ (తలగడ), తలయంపి (తలాఁపి) — దిండు పేళ్లు; (తలిమము, తలివము, తడిమము, తడిబము)—పానుపు పేర్లు; కంకటి = మంచము, కోడు = మంచముయొక్క కాలు; చాఁప = కటము (తుంగగడ్డి మున్నగువానితో వేసిన యాస్తరణము).

క. కందుకము మెఱితము బంతి య
నం; దీపాభిఖ్య దివియనా; వర్తి వెలుం

గొందును వత్తియనా; ధా

త్రిందగుఁ గరదీపికాఖ్య దివిటి యనంగన్. 90

టీ. బంతి = పిల్లలాడుకొను చెండు; దివియ (దివ్వియ, దివ్వె, దీవె, దివె, దీవియ) = దీపము; వత్తి = దీపపువర్తి; దివిటి (దివటి, దీవటి, దివ్వటి) = కరదీపిక (కాఁగడా).

తే. వఱలు నీరాజనంబు నివ్వాళియనఁగ,

నారతియనంగ; గద్దియనాఁ బ్రపీఠ

మమరుఁ; జదిరికయనఁగఁ గటాసనమగుఁ;

బలకయన ఫలకంబగు ఫాలనేత్ర! 91

టీ. నివ్వాళి (నివాళి), ఆరతి—కర్పూర దీపాదులతో నిచ్చు మంగళ హారతి; గద్దియ (గద్దె) = పీఁట; చదిరిక (చదర) = సమ చతురస్రమగుచాప; పలక = కూర్చుండుట కనువగు కొయ్యబల్ల.

సీ. మొనయుఁ ద్రిపాత్పీఠి ముక్కాలి పీఁటనాఁ;

గ్రాలుఁ గరాటంబు కరవటమన;

జాలవల్లికనఁ దాఁబూలపాత్రాభిధా

నంబు; సంపుటమగు సంబెళయనఁ;

దాంబూలధాన్యభిధం బడపమనంగ;

ఖాదిరమేపారుఁ గాఁచనంగఁ;

దద్ఘుటికాభిఖ్య తగుఁ గైరవడి యనఁ;

దాంబూలమొప్పును తమ్మలమన;

తే. ధరణిఁ గాళాంజియనఁ బతద్గ్రాహిణి తగుఁ;

జొటనా, గూఁడునాఁగఁ బంజరము తనరు;

వ్యజనము తనర్చు సురఁటి, వీవనయనంగ
దళితపాతకజాత ! కైతవ కిరాత ! 92

టీ. ముక్కాలిపీఁట = త్రిపాత్ప్రతిక; కరాటము, కరవటము—కాటుక మున్నగునవి యుంచెడు చిన్న బరణి; జాలవల్లిక = తమలపాకులు మున్నగునవి యుంచెడి పళ్లెము; సంబెళ (సంబెల) = తాంబూల ద్రవ్యము లుంచుకొనెడు చిన్నపెట్టె; అడపము = వక్కలాకుల తిత్తి; కాఁచు = తాంబూలమందుపయోగించు ఒకదినుసు వస్తువు (ఖాదిరము); కైరవడి = కాఁచుతోఁజేసిన యుండ (ఖాదిర ఘుటిక); తమ్మలము = తాంబూలము; కాళాంజి (కళాచిక) = తమ్మయుమిసెడి పాత్ర; చౌట, గూఁడు—పంజరము పేళ్లు; సురఁటి, వీవన—విసనకఱ్ఱ పేరులు.

తే. తోఁచుఁ గేశప్రసాధని దువ్వెనయన;
పాగు నీర్వెనయనఁగ లిక్షాభికర్షి;
కంకతిక వాచకంబు చిక్కంటె యనఁగ;
నద్దమన ముకురాభిధమహా మహేశ ! 93

టీ. దువ్వెన = కేశప్రసాధని; ఈర్వెన (ఈర్పెన) = పేలను, ఈళ్ళను ఈర్చెడి పొడుగాటి దువ్వెన; చిక్కంటె (చిక్కంటి) = వెండ్రుకల చిక్కు తీయుట కుపయోగించు లావు పండ్ల దువ్వెన; అద్దము = దర్పణము.

బ్రహ్మ వర్గము

క. వంగసము, సంతు, కొలమన,
వంగడమనఁ, బదుగనంగ వంశము పేళ్లౌ;
సంగతిఁ బాఉఁడు, రాచ య
నం, గోమటి, రెడ్డినాఁగ నాల్గు కులములౌ. 94

టీ. వంగసము (వంగడము), సంతు, కొలము, పదుగు — వంశము పేళ్లు; పాఱుఁడు, రాచ, కోమటి, రెడ్డి—ఇవి వరుసగా నాలుగు కులముల (జాతుల) పేర్లు.

తే. మంచివాఁడన, ససువునా, మంచి, సాదు
వనఁగ సజ్జనుఁడొప్పు; బ్రాహ్మణ సమాఖ్య
యాఁ బుడమివేల్పు, పాఱుఁడు, బాఁపఁడనఁగ,
జన్నిగట్టన శైలరాజన్నివేశ! 95

టీ. మంచివాఁడు, ససువు, మంచి, సాదువు—సజ్జనుని పేళ్ళు; పుడమివేల్పు, పాఱుఁడు, బాఁపఁడు (బాపనుఁడు), జన్నిగట్టు—విప్రుని పేర్లు.

తే. పండితాభిధములు మనుచుండు నెఱుక
గలుగువాఁడు అనాఁ, దెల్వికాఁడనంగఁ,
బెద్ద, చదువరినాఁగను; దద్ద యొజ్జ
యన నుపాధ్యాయుఁడగు; జన్నమన మఖంబు. 96

టీ. ఎఱుక గలుగువాఁడు, తెల్వికాఁడు, పెద్ద, చదువరి—విద్వాంసుని పేళ్ళు; ఒజ్జ = ఉపాధ్యాయుఁడు (వేదాధ్యాపకుఁడు); జన్నము = యజ్ఞము.

తే. చదువునాఁగను బ్రహ్మయజ్ఞంబు తనరు;
వేలిమన దేవయజ్ఞంబు; విందునా మ
నుష్య యజ్ఞము చెల్లుఁ; దనువు అనఁ బితృ
యజ్ఞమగు; బడ్మినా భూతయజ్ఞ మధవ! 97

టీ. చదువు బ్రహ్మయజ్ఞము (వేదమును పఠించుట); వేలిమి = దేవ యజ్ఞము (గృహస్థుఁ డాచరించు నిత్యాగ్నిహోత్రవిధి); విందు = మనుష్య యజ్ఞము (అతిథిపూజ); తనువు = పితృయజ్ఞము (పితరుల కొసంగు తర్పణా దికము); బడ్మి (బడిమి) = భూతయజ్ఞము (ఆ యా ప్రాణులకు గృహస్థుఁడు నిత్యము అన్నాదికము నొసంగుట).

Note:—గృహస్థుఁడు ప్రతిదిన మాచరించు పైయైదు కార్యములు 'పంచ యజ్ఞము' లనఁబడినవి.

సీ. ఒప్పు నాస్థానాఖ్య యోలగమనఁగను;
ప్రబలుఁ దైర్థికసభ పరుసయనఁగ;
నిగిరికయంచనఁ దగు హావిష్యము; కూకు,
పాలవి ర్గామిక్ష ప్రజ్వరిల్లు;
లలిఁ బాయసాఖ్య పొంగలియనఁ; బులగమ
నాఁ గృసరాన్న చిహ్నంబు; దాన
మడరుఁ బె, ట్టొసఁ,గీగి, పుడికిరింత యనంగ;
వెలయును యాచన వేఁడుటయన;
తే. విందన నతిథి నామమౌ; వెదకుడనఁగ,
నెమకుడన, రోయుటయన నన్వేషణమగు;
నుజ్జగింపన, విడుపన, నుజ్జనమనఁ,
జనును వీడ్కోలు నా విసర్జనము భర్గ! 98

టీ. ఓలగము = కొలువు (ఆస్థానము); పరుస = తీర్థయాత్ర లొనర్చు నిమిత్త మొకటిగాఁ జేరిన జనుల సమూహము (పరిషత్); ఇగిరిక (ఇగిరికె, ఇవిరిక) = హోమము కొఱకై వండిన యత్తెసరన్నము; కూకు, పాలవిర్గు (పాలవిఱుగుడు)—పెరుగుతోఁ గూడిన వేఁడిపాలి పేళ్ళు; పొంగలి = పాయసము; పులగము = పెసరపప్పుతోఁ గలిపి వండిన యన్నము; పెట్టు, ఒసఁగు, ఈగి (ఈవి), పుడికిరింత (పుడుకు)—దానము పేళ్ళు; వేఁడుట = యాచించుట; విందు = అతిథి; వెదకుడు (వెదకుట), నెమకుడు (నెమకుట), రోయుట (రోయుడు)—అన్వేషించుటకు పేర్లు; ఉజ్జగింపు, వీడుపు, (విడి, విడుట, విడుదల), వీడ్కోలు—వదలిపెట్టుటకు పేళ్ళు.

క. రాగిలు నభిగమనం బెదు
రేగుటయన, నెదురుకొనుట, యెద్రిగోలు - అనం
గా; గారవింపు, గారము
నా గౌరవమెసఁగుఁ గాంచనాగశరాసా! 99

టీ. ఎదురేగుట, ఎదురుకొనుట, ఎ(ద్రి)కోలు (ఎదిరి కోలు) — గౌరవ సూచకముగా లేచి యెదురుగా వెళ్లుటకు పేళ్ళు; గారవింపు, గారము (గారవము)—గౌరవము పేర్లు.

చ. తిరుగుట, త్రిమ్మ, త్రిప్పుటనఁ దేటగుఁ బర్యటనాభిధానముల్;
సురుచిరరీతి వార్పన వసుంధర నాచమనీయసంజ్ఞయా;
స్థిరతరమౌన నామకము చెన్నగుఁ బల్కమినాఁ; గ్రమంబగున్
పరువడియుంచనన్, వరుసనాఁ; దడఁబాటన వ్యత్యయంబగున్. 100

టీ. తిరుగుట, త్రిమ్మ (త్రిమ్మట), త్రిప్పట — సంచరించుట పేళ్ళు; వార్పు = ఆచమించుటకును, ఆచమించుట కర్తమైన జలమునకును పేరు; పల్కమి = మౌనము; పరువడి, వరుస—క్రమమునకు పేర్లు; తడఁబాటు (వీడ్పాటు) = తార్మాఱు (వ్యత్యయము).

క. చతురతఁ గట్టడయన దై
వతకార్య నియామకంబు వన్నెవహించున్;
వ్రతమలరు జన్నె, జన్నియ,
బతమన; నుపవాస మొప్పుఁ బ, స్తిల్లియనన్. 101

టీ. కట్టడ = దేవతాకార్యము నుద్దేశించి చేసెడి నిశ్చయము; జన్నె, జన్నియ, బతము—వ్రతము పేళ్ళు; పస్తు, ఇల్లి—ఉపవాసమునకు (ఒక్క ప్రొద్దునకు పేర్లు.

సీ. మ్రొక్కు, దండము, కేలుమోడ్పు, అఁగుడునాఁగ
నతికిఁ బేళ్లగుఁ; జెంగనాలు, డెంక
ణాలు, జోహార్లు, జోడా, లల్లొనేరేళ్లు
అనఁ దద్విశేషసమాఖ్యలగును;
వెసఁ బ్రార్థనాభిఖ్య వేఁడికోలన; భిక్ష
బికిరము, జోగునా, బిచ్చ, మాయ

వారమనంగను; వటుఁడొప్పు వడుగునా;

గేస్తునాఁగ గృహస్థు గేరుచుండు;

తే. *నడవిటెంకన, జడదారియనఁగను, వన

వాసి భాసిలుచుండు; సన్న్యాసి కావి

గోఁచి తాల్పరియన; యోగి తోఁచు జోగి

నాఁగ; ఋషిసంజ్ఞ జడదారినా గిరీశ! 102

టీ. మ్రొక్కు, దండము, కేలుమోడ్పు (కేలుమొగ్గ), ఎఱఁగుడు (ఎరఁగుడు)—నమస్కారము పేళ్లు; దెంగనాలు, డెంకణాలు (డెంకనాలు), జోహర్లు, జోడాలు, అల్లొనేరేళ్ల—నమస్కారములయందలి భేదములు; వేఁడికోలు (వేఁడుకోలు, వేఁడికోళ్లు) = అభ్యర్థించుట; బికిరము, జోగు, అయవారము—భిక్షమెత్తుటకు పేర్లు; వడుగు – బ్రహ్మచారి; గేస్తు = గృహస్థుఁడు; అడవిటెంకి (అడవి నెలవరి), జడదారి — వనవాసి (వానప్రస్థుని) పేళ్లు; సన్న్యాసి, కావిగోఁచితాల్పరి — సంన్యాసి పేరులు; జోగి = యోగి (యోగాభ్యాసపరుఁడు); జడదారి (తపసి) = ఋషి (సత్యవాక్కుగలవాఁడు (ముని).

తే. సొరిది జన్నిదమన యజ్ఞసూత్రమగును;

బుడ్డిగయనాఁ గమండలు పొలుచుఁ; గక్క

పాల తగుఁ గకపాలనాఁ; గడవసము, క

ళాసమన భార్యచర్మాఖ్య దాసపోష! 103

టీ. జన్నిదము (జందెము) = యజ్ఞోపవీతము; బుడ్డిగ (బుడిగ, బుడిపి) = కమండలువు (సన్న్యాసులు మొదలగువా రుపయోగించు జలపాత్రము); కకపాల (కక్కపాల) = యోగులు మున్నగువారి జోలె; కడవసము (కళవసము), కళాసము (కడాసము) = యోగులు మున్నగువారు ధరించు చర్మము (జింక, పులి మున్నగు జంతువులకుఁ జెందిన చర్మము).

* అడవిటెంకి + అనన్—అని విభజనము.

క. జపితృ కరస్థిత వేత్రా
ఖ్య పటిష్ఠత్వమ్ము జగతిఁ గను లాతమనా;
వపనాభిధ గొఱుగుడనా;
నుపనయనాఖ్య వడుగనఁగ నొప్పు మహేశా! 104

టీ. లాతము = యోగులు మున్నగువారు జపము చేయునపుడు చేతిక్రింద నుంచుకొనెడు దండము (కఱ్ఱ); గొఱుగుడు (కొఱుగుట) = క్షురకర్మ; వడుగు = ఉపనయనము (వేదాధ్యయనము నిమిత్తము గురువు నొద్ద కేగుట కర్హత కల్గించు సంస్కారము).

ఆ. పెండ్లి, కాలుద్రొక్కు, పెండిలి, చేపట్టు
నా వివాహసంజ్ఞ; లీవిఁ బెండ్లి
కూఁతురనఁగఁ, బెండ్లికొడుకనఁగాను వ
ధూవరాఖ్యలొప్పు భావజారి! 105

టీ. పెండ్లి, కాలుద్రొక్కు, పెండిలి, చేపట్టు—వివాహము పేళ్లు; పెండ్లికూఁతురు = వధువు; పెండ్లికొడుకు = వరుఁడు.

తే. కూడుటనఁ, గవయుటయనఁ, గూటమియన
నొనరు రతిసంజ్ఞ; మిగులఁ బొత్తన సజగ్ధి;
పాలిక యనంగ నంకురార్పణశరావ;
ముంకువనఁ గన్యకాశుల్క మొప్పు నభవ! 106

టీ. కూడుట (కూడిక), కవయుట, కూటమి—సంభోగము పేళ్లు; పొత్తు = అనేకు లొక పాత్రమున భుజించుట; పాలిక = నవధాన్యములు మొలకెత్తుట కుపయోగించు మూఁకుడు (జాజాల పాలిక); ఉంకువ = కన్యాశుల్కము.

క. కన నరణమనఁగ హరణమ
గు; నుపరిరతియు మగపోల్కి కూటమియన నొ
ప్పును; లోఁగ్రుక్కన, వెలి గ్రు
క్కన మణితాభిధము వెలయు నగజాధిపతీ! 107

టీ. అరణము = పెండ్లికూఁతురునకు తండ్రి యిచ్చు కానుక; మగపోల్కి కూటమి (పైకూటమి) = పురుషాయితము; లోఁగ్రుక్క, వెలిగ్రుక్క—మణితము (రతిసమయకూజితము) పేళ్లు.

సీ. చందువంకలనంగ సందిటఁ గలవి; మొ
గలిరేకులన మెడఁ గల్గునవియుఁ
దగుఁ; జంట నెమలియడుగులునాఁగను; అమ్మ
లన వీఁపుపై నొప్పునవియుఁ; గల్వ
రేకులనంగ వర్తిలుఁ బిఱుందులనున్న
యవి; మఱి మీఁజెయ్యియందుఁ, జెక్కు
టను, దోడకడను నిల్చినవి క్రొన్నెలలన
నలరు నఖక్షతాహ్వయము లిట్లు;
తే. కడఁకఁ బలునొక్కులనఁ, బలుగంట్లనఁ, బలు
కెంపులనఁగ రదక్షతల్ సొంపుగాంచు;
ఖ్యాతిగనుఁ జుంబనాఖ్య ముద్దనఁగ నంబి
కాపరీరంభణోత్కంఠ! కాలకంఠ! 108

టీ. చందువంకలు (చందురు వంకలు) = దండచేతిక్రిందఁ జేయఁబడిన నఖక్షతములు; మొగలిరేకులు = మెడ (కంఠము) నందలి నఖక్షతములు; నెమలి యడుగులు = చన్నులందలి నఖక్షతములు; అమ్మలు = వీఁపుమీఁది నఖక్షతములు; కల్వరేకులు = పిఱుఁదులపైని నఖక్షతములు;

క్రొన్నెలలు = మీఁజేతియందు, చెక్కిళ్ళపై, తొడలయందు నిల్పిన నఖక్షతములు; పలునొక్కులు, పలుగంట్లు, పలుకెంపులు—దంతక్షతముల పేళ్లు; ముద్దు = చుంబనము.

క్ష త్రి య వ ర్గ ము

సీ. క్షత్రియాభిధము జగంబున హెచ్చగు
రాచవాఁడనఁగను, రాజనంగ;
సాహేబు, దొర, పాదుశా, దునెదారి, వ
జీరు, జేఁ,డొడయఁడు, జియ్య, రాయఁ,
డేలిక, రా, నాయఁ, డెకిమీఁడు, మన్నెతు
పాసి, సామియనా నృపాలుఁడలరు;
లక్కుమనుఁడనంగ లక్ష్మణుం డొప్పును;
జముకందన నజాతశత్రుఁ డమరుఁ;
తే. బృథివిఁ బయ్యెరబుడుతనా భీముఁడెసఁగు;
వెన్నుమచ్చగలాఁడునా విజయుఁ డొనరు;
నకుల సహదేవ సంజ్ఞలౌను కవలనఁగ
నిఖిలవాచంయమారాధ్య ! నిగమ రథ్య ! 109

టీ. రాచవాఁడు, రాజు — క్షత్రియునిపేళ్లు; సాహేబు, దొర, పాదుశా, దునెదారి (దునేదారి, దునీదారు), వజీరు, జేఁడు, ఒడయఁడు, జియ్య, రాయఁడు, ఏలిక, రా, నాయఁడు, ఎకిమీఁడు, మన్నెతుపాసి, సామి —భూమినిఁ బాలించువాని పేళ్ళు; లక్కుమనుఁడు = లక్ష్మణుఁడు; జముకందు ధర్మరాజు; పయ్యెర బుడుత = భీమసేనుఁడు; వెన్నుమచ్చ గలాఁడు = అర్జునుఁడు; కవలు = నకుల సహదేవులు.

తే. తెలఁగు దుశ్శాసనుఁడు దుస్ససేనుఁడనఁగ;
నొప్పు రారాజనంగ దుర్యోధనుండు;
విరటుఁడనఁగ విరాటుండు వెలయు; మన్నె
వాఁడనంగను మండలేశ్వరుఁడు శర్వ! 110

టీ. దుస్ససేనుఁడు = దుశ్శాసనుఁడు; రారాజు = దుర్యోధనుఁడు; విరటుఁడు = విరాటరాజు; మన్నెవాఁడు = భూమియందలి కొంతభాగము నేలు సామంతరాజు (మన్నీఁడు).

క. మీఱుఁ బ్రెగడనఁ బ్రధానుఁడు;
ధారుణిఁ దీర్పరియనంగ ధర్మజ్ఞుఁడగున్;
ఆరక్షకాఖ్య తలవరి,
యారెకుఁడన; *నెగ్గడన మహాషండుఁడగున్. 111

టీ. ప్రెగడ (ప్రెగ్గడ) = ప్రధానుఁడు (అమాత్యుఁడు); తీర్పరి = ధర్మజ్ఞుఁడు (న్యాయాధికారి); తలవరి (తలారి), ఆరెకుఁడు—రాజదండనములను అమలు పఱచుచుండు కావలికాని పేళ్లు; ఎగ్గడి = అంతఃపురమందలి కావలివాఁడు.

సీ. బొందడీఁడనఁగను బొందుఁ గంచుకి సంజ్ఞ;
కటికవారనఁగను, గట్టికలనఁ,
బణిహారులనఁగఁ గన్పడు వేత్రహస్తాఖ్య;
చారులు వేగులవారనంగ;
దళకర్త నామంబు దణియనఁ బరఁగును;
జీతగాఁడన నొప్పు సేవకుండు;
చను భటాభిఖ్య బంటన, లెంకయన, జోదు
నాఁదగుఁ దెంపరినాఁగ శూరుఁ

* ఎగ్గడి + అనన్— అని విభజనము.

తే. డలుపఁ గాల్వురనాఁగ రంజిలుఁ బదాతి;
సూడునా, గొంగయనఁ, బగవాఁడు నాఁగఁ,
గంటనఁగ, మార్తుఁడనఁగఁ, బగతుఁడనంగ
వైరినామంబు లగుచుండు వామదేవ! 112

టీ. బొందడీఁడు = కంచుకి(అంతఃపుర రక్షకుఁడు); కటికవారు, కట్టికలు, పణిహారులు—వేత్రములను ధరించి, రాజమందిర ద్వారములలోఁ గావలి కాయుచుండు ప్రతీహారుల పేర్లు; వేగులవారు(వేగరులు) = గూఢచారులు; దణి - సేనాపతి (దళవాయి); జీతకాఁడు సేవకుఁడు; బంటు, లెంక, జోదు—యుద్ధభటుని పేళ్లు; తెంపరి = శూరుఁడు; కాల్వురు = కాల్బలము (పదాతి); సూడు, గొంగ, పగవాఁడు, కంటు, మార్తుఁడు, పగతుఁడు—శత్రువు పేళ్లు.

సీ. నెచ్చెలి, చెలికాఁడు, నెయ్యుఁడు, చెలి, సంగ
డీఁడు - అనఁ, బొందుకాఁడనంగ
మిత్రనామంబులు మెఱయు; నొంటమి, పగ,
వేరమనంగ విద్వేషమలరు.
బట్లు, గ్రిక్కులనాఁగఁ బాఠకాఖ్యలు గేరు;
నచ్చినవాఁడన నాప్తుఁడమరుఁ;
గరణమంచనఁగను గణకాఖ్యయగు; లిపి
కారకుండొప్పు లేకరియనంగ;

తే. నక్కరము, లచ్చరములన నక్షరములు;
వ్రకార, గిలకయనా రేఫ గ్రాలుఁ; గియ్య
యన యకారంబు తగు; నుడియనఁగ వట్రు
వయనఁ జెల్లు ఋకారంబు వామదేవ! 113

టీ. నెచ్చెలి, చెలికాఁడు, నెయ్యుఁడు, చెలి, సంగడీఁడు, పొందుకాఁడు—మిత్రుని పేళ్లు; ఒంటమి, పగమి, పగ, వేరము—విరోధము పేరులు; బట్లు, క్రిక్కలు—స్తుతిపాఠకుల పేర్లు; వచ్చినవాఁడు ఆ ప్తుఁడు; కరణము = లెక్క వ్రాయువాఁడు (గణకుఁడు); లేకరి = వ్రాయసకాఁడు; అక్కరములు, అచ్చరములు—అక్షరముల పేళ్ళు; క్రార, గిలక—రేఫహల్లు పేరులు; సుడి, వట్రువ—వట్రువసుడి (ఋత్వము) పేళ్లు.

క. నిడుదయన దీర్ఘమగు; బ
ల్విడి బొట్టన, సున్నయనఁగ బిందువు వెలయున్;
కడువడి సంయుక్తం బే
ర్పడు జడ్డయనంగ నంగభవమదభంగా! 114

టీ. నిడుద దీర్ఘము; బొట్టు, సున్న—అనుస్వారము పేళ్ళు; జడ్డ = రెండు హల్లులు కలిసిన సంయుక్తాక్షరము.

ఆ. కమ్మయనఁగ లేఖ గ్రాలుఁ; గిల్లాకునా
ఖండపత్రికాఖ్య; గంటమనఁగ
నమరు లేఖనీసమాహ్వాయం బిలలోన
రాయబారియనఁగ రాజదూత. 115

టీ. కమ్మ = లేఖ; కిల్లాకు (కిళాకు) = చిన్న యుత్తరము (చీటి); గంటము = లేఖిని (తాటియాకులపై వ్రాయుట కుపయోగించు సాధనము); రాయబారి = రాజుయొక్క దూత.

క. తెరువరియనఁ బథికుఁడు; చొ
ప్పరియన మార్గజ్ఞుఁడలరుఁ; బలుపట్టడనా
జరుగుం బౌరశ్రేణికిఁ;
బరిహృత విపుల భవపాశ! పంచముఖేశా! 116

టీ. తెరువరి = బాటసారి; చొప్పరి = త్రోవ తెలిసినవాఁడు; పలుపట్టడ = పౌరుల సమూహము (ప్రజానీకము).

క. క్షోణీస్థలి రాజ్యాంగమ
రీణ ధురీణమగు సామి, ప్రెగ్గడ, చెలి, యు
గ్రాణము, తిరస్తు, దుర్గము,
రాణువనా నుతహరీందిరాణువలగ్నా ! 117

టీ. సామి = రాజు, ప్రెగ్గడ = మంత్రి, చెలి = చెలికాఁడు, ఉగ్రాణము = బొక్కసము, తిరస్తు = రాష్ట్రము, దుర్గము = కోట, రాణువ = సైన్యము—ఈ యేఁడింటికిని రాజ్యముయొక్క 'సప్తాంగము'లని పేరు.

క. మునుకొని షడ్గుణములు పెం
పున నమరున్ సంది, పోరు, పోక, యునికి, రెం
టన, నండనఁగఁ; ద్రిశక్తులు
మనుఁ బోఁడిమి, జతనమనఁగ, మంతనమనఁగన్. 118

టీ. సంధి = సంధిచేసికొనుట, పోరు = యుద్ధము, పోక = దండయాత్ర, ఉనికి = సమయమునకై వేచియుండుట, రెంట = పైకి మిత్రునివలెఁ గనఁబడుచు, లోపల శత్రుత్వము వహించియుండుట, అండ = తనకంటె బలవంతుఁడైనవాని యండ గొనుట — ఈ యాఱింటిని రాజనీతి విషయమున 'షడ్గుణము'లందురు; పోఁడిమి (వాఁడి) = ప్రభు శక్తి, జతనము = ఉత్సాహ శక్తి, మంతనము=మంత్ర శక్తి—ఈ మూఁడింటికి 'శక్తిత్రయ'మని పేరు.

క. కరమమరుఁ దగ్గు, నిల్కడ,
పెరుగుడనఁ ద్రివర్గ సంజ్ఞ; పెంపగు విశ్వం
భరయందున మం, చీగన,
*వెరు, కొట్టనఁ జతురుపాయవృత్తులు గిరిశా ! 119

* 'వేరు' — అను పదము ఛందో నిర్బంధమువలన 'వెరు' అని ప్రయోగింపఁబడినది.

టీ. తగ్గు = క్షయము, నిల్కడ = స్థితి (స్థానము), పెరుగుడు = వృద్ధి — ఈ మూఁడిటికి త్రివర్గమని పేరు; మంచి = సామము, ఈగి = దానము, వేరు (వేఱు) = భేదము, కొట్టు = దండము — ఈ నాలుగును 'చతురుపాయము' లనఁబడును.

సీ. వాఁడిమినాఁ బ్రతాపంబగు; విజనాఖ్య
లేపారు నొంటిపా, టేకతమన;
వెలయు నమ్మికనాఁగ విశ్వాసనామంబు;
నిష్కళంకాభిఖ్య నిమ్మళమన;
నిశ్చింతయన నొప్పు నెమ్మదియనఁ; బాడి
నాఁ, దగవు - అనంగ న్యాయమలరు;
మనును చాలికనా సమర్థాఖ్య; సెలవునా
నానతి, ముదలనా నాజ్ఞ చెలఁగు;
తే. నుగ్గడయనంగఁ; గరియనా నొప్పు మేర;
దుడుకు, నేరమి, నేర, మాగడము, దుండ
గంబు, తప్పితమనఁగను గ్రాలుచుండు
జగతి నపరాధసంజ్ఞలు జగదధీశ ! 120

టీ. వాఁడిమి (వేఁడిమి) = ప్రతాపము (ప్రభావము); ఒంటిపాటు, ఏకతము — ఏకాంతముగ (నిర్జనముగ) నున్న స్థలము పేళ్లు; నమ్మిక (నచ్చిక) = విశ్వాసము; నిమ్మళము = కళంకము లేనిది; నెమ్మది = చింత లేని మనస్సు (నిర్విచారస్థితి); పాడి, తగవు—న్యాయము పేర్లు; చాలిక = సామర్థ్యము; సెలవు, ఆనతి (ఆన), ముదల—ఆజ్ఞ పేళ్లు; ఉగ్గడ (ఉగ్గడి, ఉగ్గుడు), కరి — మేర (గడువు) పేరులు; దుడుకు, నేరమి, నేరము, ఆగడము, దుండగము, తప్పితము, (తప్పిదము) — అపరాధము పేళ్లు.

క. బెడిగయన, నప్పనం, బరి,
బడి, పంగము, పంజి, కోరు, పగిదియునాఁ, జొ
ప్పడు భాగధేయనామము;
వడి లంచమనంగ నుపద వసుధం జెల్లున్. 121

టీ. బెడిగ, అప్పనము, అరి, బడి, పంగము, పంజి, కోరు, పగిది (పగిడి) — రాజునకుఁ జెల్లింపవలసిన పన్ను పేళ్లు; లంచము = ఉపద (ప్రయోజనము నుద్దేశించి యిచ్చు కానుక).

క. పూను నుపాయన సంజ్ఞలు
కానుక, నూడిదెయనంగఁ, గప్పం, బులుపా
నా, నులుప, యుపారంబనఁ,
గానికన వికాసచంద్రికాసమహాసా! 122

టీ. కానుక, నూడిదె (నూడిద), కప్పము, ఉలుపా, ఉలుప, ఉపారము, కానిక — రాజును దర్శింపనేగినపు డిచ్చు చేకానుక పేళ్ళు.

క. చామరమగు సీవిరి, విం
జామర, వీచోపునాఁగఁ; ఛత్త్రాభిధమా
వేమఱు గొడు, గెల్లియన భ
వా! మఱి జిడుగనఁగ వర్షవారణ మలరున్. 123

టీ. సీవిరి, వింజామర, వీచోపు — చమరీమృగముల వెండ్రుకలతోఁ జేయఁబడిన వీవనల పేళ్ళు; గొడుగు (గొడువు), ఎల్లి — ఛత్త్రము పేర్లు; జిడుగు (గిడుగు) = వానలో నుపయోగించు కామ లేని యొక విధపుగు గొడుగు.

తే. జంపు, జగజంపు, జల్లి నా ఝల్లరి తగుఁ;
నరిగెయనఁ జర్మఫలకంబు మెఱయుఁ గిండి

నాఁగ భృంగారు నామమెన్న; బిరుదాఖ్య
బిరుదునా భూరిశాంత! భూభృన్నిశాంత! 124

టీ. జంపు, జగజంపు, జల్లి—గొడుగుయొక్కయంచు చుట్టు నుండు ముత్యాల జాలరు పేళ్ళు; అరిగె (అరిగ) = చర్మముతో నిర్మింపఁబడియుండు డాలు; గిండి=సన్నని మెడగల బంగారు చెంబు; బిరుదు = బిరుదము

క. వేలమన, వీడుపట్టనఁ,
పాలెమన, బిడారునాఁగఁ బ్రబలున్ శిబిరా
ఖ్యాలి; చదలమంచనఁగను
వాలాయముగాను స్కంధవారము వెలయున్. 125

టీ. వేలము, వీడుపట్టు(విడిదిపట్టు), పాలెము, బిడారు — సేనా నివేశము (శిబిరము) పేరులు; చదలము = కాల్బలము.

సీ. గబ్బుచెంపమెకంబు, గా, రేనుఁ, గేన్గు, చే
గల మెకమ్మనఁ, బెద్దతలమెకమన,
హత్తియనంగఁ, బెద్దడుగుల మెకము, రెం
టను ద్రాపుడు మెకంబు_అనఁగ, వెల్ల
కొమ్ముల నొప్పు మెకమ్ము, సిబ్బెపుటొడల్
గల మెకమ్మనఁ బేళ్ళు కరికి నలరు;
మొక్కడీఁడనఁగఁ గొమ్ములు లేని హస్తికిఁ;
గలభంబు గున్ననాఁగను జెలంగుఁ;
తే. గరిణి చెల్వొందుఁ బిడియేనుఁగనఁగఁ; దొండ
మనఁగ శుండాభిధమ్ము; పొడలనఁగఁ బద్మ
సంజ్ఞ; గీఁకన ఘీంకారశబ్ద మడరు;
మదము విలసిల్లు మత్తునా, మస్తు _ అనఁగ. 126

టీ. గబ్బు చెంప మెకము, గౌరు, ఏనుఁగు, ఏన్గు, చే గల మెకము (తొండముగల జంతువు), పెద్దతల మెకము, రెంటను ద్రావుడు మెకము, వెల్ల కొమ్ముల నొప్పు మెకము, సిబ్బెపు టొడలుగల మెకము—ఏనిక పేళ్లు: మొక్కడీఁడు (మొక్కటీఁడు) దంతములు వచ్చియు రాని యేనుఁగు; గున్న = పిల్ల యేనుఁగు; పిడి యేనుఁగు = ఆఁడేనుఁగు; తొండము = తుండము; పొడలు = యౌవన మదముచే నేనుఁగు శరీరమునందుఁ బొడమెడు సిబ్బెపు బిందువులు; గీఁక = ఘీంకారధ్వని; మత్తు, మస్తు — ఏనుఁగు మదము పేర్లు.

శా. ఆలానంబగుఁ గట్టకంబమనఁ; దోత్త్రాభిఖ్యయౌ నారెనా;
శ్రీలొందున్ నిగళాఖ్య సంకెలయనా; సృణ్యాహ్వాయంబుర్వీలోఁ
గ్రాలు న్నంకుసమంచనా; నొరిజనాఁ గక్ష్యాభిధంబొప్పుఁ; జౌ
డోలీయంచన నేన్గుమీఁదఁ జెలువౌ డోలాహ్వ సర్వేశ్వరా! 127

టీ. కట్టుకంబము = ఏనుఁగును గట్టివేయు స్తంభము (ఆలానము); ఆరె (ఆరెగోల) = ప్రక్కలను పొడుచుట కుపయోగించు వెదురుకఱ్ఱ; సంకెల = ఏనుఁగు కాలికివేయు ఇనుపగొలుసు; అంకుసము (సిడి) = అంకుశము; ఒరిజ = ఏనుఁగు నడుమునకుఁ గట్టు తోలుపట్టీ; చౌడోలీ (చౌడోలు) = అంబారి తొట్టి.

క. పంగెనయున, నోదమనాఁ,
బంగిణియన వారి సంజ్ఞ ప్రభవిల్లును ధా
త్రిం గవు లౌరాయన సా
రంగాజినవాస! శిఖరిరాజనివాసా! 128

టీ. పంగెన, ఓదము, పంగిణి (పంగిడి) — ఏనుఁగులఁ బట్టుకొనుట కేర్పఱచిన గోయి పేళ్లు.

సీ. ఎక్కిరింతయనంగ, జక్కియనాఁగను,
వాపురమనఁగను. వారువమన,

మావు, గుఱ్ఱంబు, హుమాయి, పటాణి, బా
బా, తత్తడియనఁగఁ బరఁగు వాజి;
యున్నత సైంధవంబొప్పఁ దేజియనంగ;
నవు నీచహాయము తట్టువయనంగఁ;
గత్తళానియనంగ నగును వర్మిత హరి;
తురికి, కచ్చి, హారబ్బి దోఁచు దేశ

తే భేద తురగ సమాఖ్యలు; పృథ్వి బడబ
దనరు గోడిగయనఁ; బంచధారలొప్పు
నౌర రవగాలు, జోడనఁ, బేరెమనఁగఁ,
జౌకళింపు, దువాళమనాఁ గపర్ది! 129

టీ. ఎక్కిరింత, జక్కి, వావురము, వారువము, మావు, గుఱ్ఱము, హుమాయి, (హుమా), పటాణి, బాబా, తత్తడి — అశ్వము పేరులు; తేజి = ఉన్నతమైన గుఱ్ఱము (ఎత్తైన, మేలుజాతి గుఱ్ఱము); తట్టువ = తక్కువజాతి గుఱ్ఱము; కత్తళాని (కత్తలాని, కత్తలాణి) = కవచము తొడిగిన యశ్వము; తురికి = తురికీ (టర్కీ) దేశపు గుఱ్ఱము; కచ్చి = కచ్చి (భరుకచ్ఛము—(బ్రోచ్) దేశపు గుఱ్ఱము; హరబ్బి = అరేబియాదేశపు గుఱ్ఱము; గోడిగ = ఆఁడుగుఱ్ఱము; రవగాలు (రవాలు) = గుఱ్ఱముయొక్క ఐదు విధములగు నడకలలో (పంచధారలలో) మొదటిది (ఆస్కందితము); జోడన = పంచధారలలో రెండవది (ధౌరితకము — దౌడు); పేరెము = ఇది మూఁడవ ధార (రేచితము); చౌకళింపు (చౌకళింత) = ఇది నాలుగవ విధమగు నడక (వల్గితము); దువాళము (దువాళి) = ఇది యైదవ ధార (ప్లుతము)

తే సరవి సకిలింపునాఁగ హేషారవంబు;
స్కంధమగుఁ గందమనఁగఁ; బుచ్ఛంబు లవిటి

నాఁగఁ; గొనయనఁ గేసరనామములను;

గొరిజయన, డెక్కయనఁగను ఖురము వెలయు. 130

టీ. సకిలింపు (సకిలింత) = గుఱ్ఱపు కంఠధ్వని; కందము గుఱ్ఱము యొక్క మూఁపు; లవిటి = గుఱ్ఱముతోఁక; కొస = గుఱ్ఱపు జూలు; గొరిజ, డెక్క — గుఱ్ఱము కాలి గిట్ట పేళ్లు.

శా. వాజిత్రాణము సెల్లుఁ బక్కరయనా; వల్గాహ్వయా వాగెనాఁ;

గ్రైజామోరయనం దురంగమశిరః కంపంబుఁ; గళ్ళెంబనాఁ

దేజంబొప్పు ఖలీననామకము; వీతిగ్రీవభూషాభిధం

బౌఁ జూడంగఁ దలాటమంచనఁగఁ; బల్యాణాఖ్య పల్లంబనన్. 131

టీ. పక్కెర = గుఱ్ఱముయొక్క కవచము; వాగె = గుఱ్ఱము నోటి కళ్లెమునకుఁ దగిలించియుండు పగ్గము; కళ్లెము = గుఱ్ఱము నోటియందలి కళ్యము; తలాటము = గుఱ్ఱము మెడపై (శిరస్సుపై) నలంకరించియుండు తురాయి; పల్లము (పల్లన) = గుఱ్ఱముపై వేయు మెత్త.

క. అరుదుగ మొగముట్టనఁదగు

హరిముఖభూషణము; జానమన జీనమగున్;

తరటనఁ, జబుకనఁ గశయగుఁ;

గొఱపమనన్ క్షురప్రసంజ్ఞ గొఱలు నుమేశా! 132

టీ. మొగముట్టు = గుఱ్ఱము ముఖమునందుంచు భూషణము; జానము = జీను; తరటు (తఱటు), చబుకు (చౌకు) — కొరడా పేళ్లు; కొఱపము = గుఱ్ఱమును తోమెడి పనిముట్టు.

తే. తంగనఁ దురంగమధ్య బంధనము తనరు;

సంకపన్నెయనంగను సవ్యపార్శ్వ

లంబి రజ్జువు ధరణిఁ జెలంగు; నలరు

సప్తిపశ్చాదభిఖ్య పంచకమనంగ. 133

టీ. తంగు (టంగు) జీను జాఱకుండునట్లు గుఱ్ఱము నడుమునకుఁ గట్టెడువారు (తోలుపట్టి); అంకవన్నె (అంకెవన్నె) = గుఱ్ఱమున కిఱు ప్రక్కల వ్రేలు త్రాడు (రౌతు గుఱ్ఱము నెక్కుట కుపయోగ పడునది); పంచకము = గుఱ్ఱముయొక్క వెనుక భాగము.

క. ఘాసిలు నశ్వాహారము
వాసిగఁ గవణంబనంగ వసుమతిలోనన్;
వేసరమన, వేసడమన
వ్యాసటిక చెలంగుచుండు వ్యాసస్తుత్యా! 134

టీ. కవణము = గుఱ్ఱపుదాణ; వేసరము, వేసడము (వేసటము) — కంచరగాడిద పేళ్లు.

సీ. రతమనఁ, దేరు, అరదమన రథసంజ్ఞ;
బండినా శకటాఖ్య ప్రజ్వరిల్లు;
నవుఁ దృణాద్యానయనాభిధ సరవడి
యనఁ; గట్లమంచము అనఁగ యాప్య
యానమౌ; నుయ్యెలయనఁగ, నుయ్యాలనా
లాలి, తొట్టియనఁ బ్రేంఖోళిక తగుఁ;
బల్లకినాఁగను పల్యంకికాభిఖ్య;
యాందోళికాహ్వయం బందలమన;
తే. బండికల్లనఁ జక్రంబు పరఁగు; నెమ్మి,
కమ్మి యన నేమి; కూబరాఖ్య దగును పర
మనఁగ; నిరుసన నక్షాహ్వయంబు; ధాని
తకమలరు నాణి, చీలనా దైవరాయ! 135

టీ. రతము, తేరు, అరదము — రథము పేరులు; బండి = శకటము; సరవడి = గడ్డి మున్నగువానిని వేసి, యీడ్చుకొనివచ్చు నొకవిధమగు బండి (దీనికిఁ జక్రము లుండవు); కట్లమంచము (కట్ల) = మంచపుడోలి; ఉయ్యెల, ఉయ్యాల, లాలి, తొట్టి (తొట్ల) — బిడ్డలను పరుండఁబెట్టి యూఁచెడి డోల పేళ్లు; పల్లకి - పల్యంకిక; అందలము = ఆందోళిక (మనుష్యులు మోయు నొక విధమగు వాహనము); బండికల్లు = చక్రము; నెమ్మి (నెమ్ము), కమ్మి — బండి చక్రము చుట్టు నుండెడి యినుపకట్టు పేళ్లు; * పరము = బండిపై నుండు కట్టుచత్రము, బండిని కాఁడితోఁజేర్చి కట్టెడి ప్రదేశము; ఇరుసు = అక్షము; ఆణి, చీల (చిలుక) — ఇరుసు తుది చీల పేర్లు.

క. నొగయన యుగంధరము దగు;
యుగనామము కాఁడినాఁగ; నొగి వాహనమా
నెగిరింతనఁ; నాధోరణుఁ
డగు మావంతుఁడన శారదాభ్రశరీరా! 136

టీ. నొగ = బండి ముందు భాగమందలి నొగ కట్టులు (నొగలు); కాఁడి = యుగము; ఎగిరింత (ఎకిరింత) = వాహనమగు జంతువు; మావంతుఁడు (మావతుఁడు) = మావటీఁడు.

తే. సాని, సాహిణి, రౌతునా సాది; యశ్వ
పాలుఁడు గుఱ్ఱాలగోచనఁ; బారివాఁడ
నాఁ బరిచరుండు; వారవాణంబు నమరు
బొందు, కత్తళమన, జిరా, బొందళమన. 137

టీ. సాని, సాహిణి, రౌతు (రావుతు) — గుఱ్ఱపు రౌతు పేళ్లు; గుఱాల గోచ = గుఱ్ఱములఁ గాపాడువాఁడు; పారివాఁడు = సేనయందు

---

* 'పరము' — అను పదమునకు రెండు విధములగు అర్థము లుండుట గమనింపఁదగినది.

రాజాజ్ఞ నెఱవేర్చుచుండు పరివారకుఁడు; బొందు, కత్తళము, జిరా (జీరా). బొందళము — కవచము పేళ్లు.

తే చను శిరస్త్రము గొగ్గి, సీసకము, బొమిడి
కమన; సన్నాహనామంబు లమరు నాయి
తంబనాఁగను, గట్టాయితంబన, సమ
కట్టినదియన, ధన్వి విల్కాఁడనంగ. 138

టీ. గొగ్గి, సీసకము, బొమిడికము—శిరస్త్రాణము పేళ్లు; ఆయితము, కట్టాయితము, సమకట్టినది — సిద్ధపఱచియుండుట పేళ్లు; విలుకాఁడు = విల్లు పట్టినవాఁడు (ధన్వి).

క. కన మాసటీఁడునా, సా
దన కాఁ డనఁగాను శస్త్రదక్షుం డలరా
రును; జెట్టి నాఁగ మల్లుం;
డనిశము మల్ల చఱుపన భుజాస్ఫాలనమా. 139

టీ. మాసటీఁడు (మాస్టీఁడు), సాదనకాఁడు — ఆయుధప్రయోగమున నేర్పరియైన వానిపేళ్లు; జెట్టి = మల్లుఁడు; మల్లచఱుపు = భుజమును, దండచేతిని అఱచేతితోఁ గొట్టుట.

సీ. బాసట, వెంబడినా సహాయాభిధ;
మొనయన వాహినీముఖము వెలయు;
వ్యూహనామకమగు నొడ్డనమన, మొగ్గ
రంబన; సంపద రాజిలు సిరి,
కలిమినాఁ; బేదఱికంబు, నిప్పచ్చరం
బన, నెవ్వ, లేమి రిక్తాహ్వయములు;

సేగి, సిలుఁగుఁ, జేటు, చెట్టనా నాపద
ఁగాలు; నాయుధసంజ్ఞ కైదువయనఁ;

తే. కత్తియన ఖడ్గమలరు; సింగాణి, విల్లు
నంగ ధనురాఖ్య; కొప్పన నటని; లస్త
కంబు గనుపట్టుఁ బిడికిటికట్టునాఁగ;
గొనయ, మరి, నారి, యల్లెనా గుణము శర్వ! 140

టీ. బాసట, వెంబడి — సహాయము (సహాయకుని) పేరులు; మొన = సేనాముఖము; ఒడ్డనము, మొగ్గరము — రణరంగమున సైన్యములను వివిధాకారములలో నిల్పుటకు పేళ్లు; సిరి, కలిమి — సంపద పేళ్లు; పేదఱికము, నిప్పచ్చరము, నెవ్వ, లేమి — దారిద్ర్యము పేర్లు; సేగి, సిలుగు, చేటు, చెట్ట — ఆపద పేళ్లు; కైదువ = ఆయుధము; కత్తి = ఖడ్గము; సింగాణి, విల్లు — ధనువు పేళ్లు; కొప్పు = వింటికొన; పిడికిటి కట్టు = వింటి నడిమి భాగము (లస్తకము); గొనయము, అరి, నారి, అల్లె— అల్లె త్రాటి పేరులు.

క. అగణితమార్వారోహణ
మగు మోపెట్టుటయనంగ; జ్యాకృష్టి తగున్
తెగయన; లకోరి, కోల య
నఁగ, నమ్మనఁ, జిలుకు, తూపునా శరము హరా! 141

టీ. మోపెట్టుట = విల్లెక్కుపెట్టుట; తెగ = బాణము నెక్కుపెట్టిన వింటి త్రాటిని లాగుట; లకోరి, కోల, అమ్ము, చిలుకు, తూపు — బాణము పేళ్లు.

క. నారసమనఁ గుతలంబున
నారాచంబమరు; ములికినా ఫలనామం

బేరువడుఁ బింజ, కొాదయన

నారాఢిన్ పుంఖసంజ్ఞయగు సర్వజ్ఞా! 1?2

టీ. నారసము - ఇనుప బాణము (నారాచము); ములికి = బాణము చివరి యుక్కుమొన (ఫలము); పింజ, కొాద రొాద — బాణముయొక్క పిడి (పుంఖము) పేళ్లు.

క. బాణౌఘం బంపఱయన;

నాణెంబుగ లెప్ప, గుఱియనా లక్ష్యమగుం;

దూణీరంబగుఁ బొాది, దొాన,

పాణివడము, తరకసంబు, బత్తళికయనన్. 143

టీ. అంపఱ (అమ్ము + పఱపు) = ఒకదానివెంట నొకటిగా విడువఁబడు బాణములగుంపు; లెప్ప (లెప్పము), గుఱి — బాణము పడు చోటు; పొది, దొన, పాణివడము, తరకసము, బత్తళిక — అమ్ముల పొది పేళ్లు.

క. సరళముగ వాలు, ఖండా,

కరవా, లడిదంబు నాఁగ ఖడ్గాఖ్య; వసుం

ధర దార, దారి, వాయన

నురవడి ధారాభిధాన మురగవిభూషా! 144

టీ. వాలు, ఖండా, కరవాలు, అడిదము — ఖడ్గము పేళ్లు; దార, దారి, వాయి — కత్తి మున్నగు నాయుధములయొక్క వాదరకు (పదను గల యంచునకు) పేళ్లు.

క. ఒఱయనఁ గోశంబగు; వా

విరిఁ గోశాచ్ఛాదియగు భువి గలీబన; నే

ర్పెఱ పలకనాఁగ ఫలక మ

లరు; ఖేటకనామకంబిలన్ కేడెమనన్. 145

టీ. ఒఱ = కత్తి యొఱ (కోశము); గలీబు = కత్తియొఱయొక్క గవుసెన; పలక = డాలువంటి యాయుధము (ఫలకము); కేడెము = చర్మము తొడిగిన గుండ్రని డాలు.

*సీ. చిల్లగోలయన రంజిలుఁ భిండివాలమ్ము;
          గదయన ముద్గరాఖ్య వెలుఁగొందుఁ;
   బిడెమనంగఁ గరాసి పేరువహించును;
          కోఱలుఁ గుఠారంబు గొడ్డలియన;
   జనుఁ దోమరంబు నేజాయనంగను; జము
          దాడియనా యమధాటి చెలఁగు;
   భల్లాభిధంబగు బల్లెమనా; నీఁటె
          యనఁగను గుంతాహ్వాయంబు చెలఁగు;
   గోరకయనా నల్పకుంతమౌ; సెలకట్టె
          యన శల్యమగుఁ; బట్టెమనఁగ బట్టి
   సాఖ్య; పరశ్వధమగు గండగొడ్డలి
          నా; సురియనఁ జూరినామకమగు;
   వంకియనంగను వక్రశస్త్రంబగు;
          సబళియనంగను సబళమలరు;
   నొడిసెయనంగను నొప్పు నావిద్ధము;
          గ్రాలుఁ ద్రికాస్థి త్రికట్టియనంగ;
తే. లగ్గనంగను బ్రాకారలంఘనంబు;
   అరుగుడనఁ దర్లుడన్న బైనమనఁగ యాత్ర;

* ఈ పద్యమున నెనిమిది సీసపాదములు కూర్పఁబడియున్నవి.

వెడలుటయనంగ నిర్గమవిధి దనర్చు
స్ఫురితపంచాస్య! సంతతాచరితలాస్య! 146

టీ. చిల్లగోల = భిండివాలము (వడిసెలవంటి యాయుధము); గద (గుదె) = కుఱుచ యినుపగుదియ; పిడెము = చేకత్తి (పిడిబాకు - కరాసి); గొడ్డలి - కుఠారము; నేజా (నేజ) = ప్రాసమనెడు ఆయుధము; జముదాడి = నిడుపాటి పిడిగల యొకవిధమగు కత్తి (జముదండె, జముదళము); బల్లెము = భల్లము (పొడుగాటి యినుపబాణము); ఈఁటె = కుంతమను పేరుగల ఆయుధము; గొరక = చిన్నయీఁటె; సెలకట్టె శల్యము (సెలగోలయను నాయుధ విశేషము); పట్టెము = పట్టాకత్తి (ఇరువైపుల పదును గల పెద్దకత్తి); గండగొడ్డలి = పరశువను ఆయుధము; సురియ (సురె), చూరి — ఛురిక (ఒక విధమగు చిన్నకత్తి), పేళ్ళు; వంకి = వంకరకత్తి (వంకిణి ; సబరి (సబడి) = ఈఁటెవంటి యాయుధము (సబళము); ఒడిసె = కన్నములు వేయుటలో నుపయోగపడు నాయుధము (ఆవిద్ధము); త్రిక్కటి (తిక్కటి) = మూఁడు కఱ్ఱులతోఁ గూడియుండు ఆయుధవిశేషము; లగ్గ = కోటపై కెగఁబ్రాఁకుట; అరుగుడు (అరుగడము), తర్లుడు (తరలడము), పైనము — దండయాత్రకు (ప్రయాణమునకు) పేర్లు; వెడలుట (వెలువడుట) = బయలుదేఱుట.

క. త్రుమ్ము, తురుము, దవ, పదడన,
దుమ్ము, దుమారమ్మునాఁగ ధూళికిఁబేళ్లౌ;
నిమ్ముగను నుగ్గు, సున్ని, ప
రుమ్ము, పొడుము, పొడియనఁగ నెఱయుఁ జూర్ణాఖ్యల్. 147

టీ. త్రుమ్ము, తురుము (తుమురు), దవ(దువ్వ), పదడు (పదటు), దుమ్ము, దుమారము — ధూళిపేళ్లు; నుగ్గు, సున్ని, పరుము (నురుము), పొడుము, పొడి — ఏదేని యొక వస్తువుయొక్క చూర్ణము పేరులు.

క. పడఁగయన, డాలునాఁగను,
సిడమనఁగాఁ, డెక్కెమనఁగ, జెండాయన ను

ర్వాడి వై జయంతి కాభిధ
యుడుపార్థకలాప ! రవిశతోపమదీపా ! 148

టీ. పడఁగ, డాలు, సిడము, టెక్కెము (టెక్కియము), జెండా — పతాకము పేళ్లు.

క. మహి నోహరిసాహరియన
నహమహమిక సంజ్ఞ; సారియన నలరున్ వి
గ్రహయాత్ర; శక్తిదగు నహ
రహముం బీచమన, సత్తువన, నోపికనన్. 49

టీ. ఓహరిసాహరి = అహమహమిక ('నేను నే' నని ముందుకు వచ్చు వీరులయందలి యహంకార భావము); సారి = దండయాత్ర; పీచము, సత్తువ, ఓపిక — బలిమి(శక్తి)కి పేర్లు.

క. అఱిముఱి శౌర్యాహ్వయములు
కఱుకు, కడిమి, యుక్కు, గట్టి, కడిఁదియు నాఁ జే
తులు; దెబ్బలగొట్టనఁగాఁ,
బిఱికియనాఁ, బందనాఁగ భీతునకు నజా ! 150

టీ. కఱుకు, కడిమి, ఉక్కు, గట్టి, కడిఁది — పరాక్రమము (శౌర్యము) పేళ్ళు; దెబ్బలగొట్టు (దొబ్బలగొట్టు), పిఱికి, పంద — భీతుని (భయపడినవాని) పేళ్ళు.

క. పోరాట, చివ్వయనఁ, గం
గారు, గొడవ, కలను, దురము, కంగిస యనినాఁ,
బోర్, రాలము, పోట్లాటనఁ
గా రణసంజ్ఞలగు గిర్యగారస్థైర్యా ! 151

టీ. పోరాట, చివ్వ, కంగారు, గొడవ, కలను, దురము, కంగిస, అని, పోరు, ఆలము, పోట్లాట — యుద్ధము పేరులు.

తే. పెనఁకువయనంగ, గుద్దులాటన నియుద్ధ
నామమగు; దొమ్మినాఁగ, దండడియనంగ
సంకులరణాభిధేయ మెసంగు; నెక్క-
టనఁగ హరువొందు నొంటి పోట్లాట భర్గ! 152

టీ. పెనఁకువ, గుద్దులాట — ఆయుధములు లేకుండ ఇరువురు కలియఁబడి యుద్ధము చేయుట(పెనఁగులాట) పేళ్ళు; దొమ్మి, దండడి— అనేకులు కలియఁబడి యుద్ధము చేయుటకు పేర్లు; ఎక్కటి (ఎక్కటి బవరము) = ఒంటి పోట్లాట (ద్వంద్వయుద్ధము).

క. చను మూర్ఛాఖ్యలు మైమఱ
పనఁగ, సుమాళమన, సొలపు-అన, బ్రమరియనా;
ననుమర్దనమగు రాయిడి
యన, రారాపనఁగ, రంపు - అన ననఘాత్మా! 153

టీ. మైమఱపు (మైమఱుపు), సుమాళము, బ్రమరి(బవిళి) — మూర్ఛ పేరులు; రాయిడి, రారాపు, రంపు (అంపు)—శత్రువునకుఁ (ఆతని రాష్ట్రమునకు) గల్గించెడి యొత్తిడికి పేర్లు.

క. పలుమఱు నుపద్రవాభి
ఖ్యలు దగు నావడియనంగ, హావడియనఁగా;
వలసయనఁ బ్రవాసంబగు;
గెలువడి, గెలుపు, గెలివన నొగిం జయమొప్పున్. 154

టీ. ఆవడి, హావడి — ఉపద్రవము పేళ్ళు; వలస = స్వదేశమును విడిచి పరదేశమునకేఁగి నివసించుట; గెలువడి (గెలివిడి), గెలుపు, గెలివి— గెలుచుటకు పేరులు.

సీ. పరువు, పరుగనఁ జేపడు ధావనాభిఖ్య;
గునుకన నల్పధావనము చెలఁగు;
నపసరణాఖ్య చెల్వారుఁ దొల్గుడనంగఁ,
దలఁగుడనంగను; వెలయుచుండు
నపజయనామధేయములు బన్నము, విఱు,
గోటమియంచన, నోడుటనఁగఁ;
గూలుట, తెగుట, యీల్గుట, డీలుపడుట, క్రుం
గుట, ద్రుంగుటనఁగఁ దగు స్మరణము;
తే. చితియగు నొప్పదయనఁగ; నంచిత కబంధ
సంజ్ఞ మొండెమనంగను; సబము, పీనుఁ
గనఁగ శవనామమగు; శవయానమలరుఁ
బాడె, బడియన రవితనూభవ విపక్ష! 155

టీ. పరువు, పరుగు — పరుగెత్తుట పేళ్లు; గునుకు (గునుకుడు) = మెల్లని పరుగు; తొల్గుడు (తొలఁగుడు), తలఁగుడు — ప్రక్కకుఁ దొలఁగిపోవుట పేర్లు; బన్నము, విఱుగు, ఓటమి, ఓడుట - అపజయము పేరులు; కూలుట, తెగుట, ఈల్గుట, డీలుపడుట, క్రుంగుట, ద్రుంగుట— మృతినొందుటకు పేళ్ళు; సొద = చితి; మొండెము = శిరస్సు లేని శరీరము; సబము, పీనుఁగు—శవముపేర్లు; పాడె, బడియ—శవవాహనము పేళ్ళు.

క. పిలుచన్ మసనము, కాడన,
నొలికియనాఁగను శ్మశానమొప్పుం; గారా
నిలయము బందికమనఁగను;
జెలువొందుం బ్రగ్రహంబు చెఱయన నభవా! 156

టీ. మసనము, కాడు, ఒలికి—వల్లకాటి పేళ్ళు; బందికము (బందిగము) వెలసాల; వెల = వెలపట్టిన ప్రాణి.

క. విదితమగు జీవనాఖ్యలు
బ్రదుకు, మనికి, మన్నినాఁగఁ బ్రదిమియనఁగ; ము
ద్ర దగుం జప్పయనఁగను
ద్రిదశేంద్రధ్యేయ! సమ్ముదితరాధేయా! 157

టీ. బ్రదుకు (బ్రతుకు), మనికి, మన్ని(మనుట), బ్రదిమి— మనుగడకు (జీవనమునకు) పేళ్ళు; చప్ప (చఫా) = ముద్ర (మొహరు).

వైశ్యవర్గము

క. వెడఁగా వైశ్యాఖ్యలు తోడ
కొడుకన, బేరియన, బచ్చు, కోమటి, తిగవం
గడవుం బుట్టువనంగను;
నడవడియన, నడత, నడకనా వృత్తి తగున్. 158

టీ. తోడ కొడుకు, బేరి, బచ్చు, కోమటి, తిగ వంగడవుంబుట్టువు—వైశ్యుని పేర్లు; నడవడి, నడత, నడక—ప్రవర్తన పేళ్ళు.

క. చను సేవానామము కొలు
వన; వేడుటయనఁగ యాచ్ఞ; యరవడియన, న
ప్పన, ఋణము; వృద్ధి తగు వ
డ్డన, తేమానంబనా గజాజినవసనా! 159

టీ. కొలువు=సేవావృత్తి; వేడుట = యాచించుట; అరవడి, అప్పు—ఋణము పేళ్ళు; వడ్డి, తేమానము (తేమనము)—వృద్ధి పేర్లు.

తే. ఒప్పు నప్పులవాఁడన నుత్తమర్ణ
సంజ్ఞ; యధమర్ణనామంబు సంఘటిల్లు

నరువరియు నాఁగఁ; దాకట్టనంగఁ, గుదువ
యనఁగ నాయకమలరు నిరంతరాయ ! 160

టీ. అప్పుల వాఁడు = ఋణదాత (ఉత్తమర్ణుఁడు); అరువరి (అరవరి) = అప్పుగైకొనినవాఁడు (అధమర్ణుఁడు); తాకట్టు, కుదువ — ఆయకము (వారకము)నకు పేళ్ళు.

క. దీపించు దుక్కిముచ్చునఁ,
గాఁపనఁ గమతీఁడు, కమతగాఁడనఁ గృషికా
ఖ్యాపాదనమగుఁ; దిల్యము
ప్రాపించున్ నువ్వుచేను ప్రమథాధిపతీ ! 161

టీ. దుక్కిముచ్చు, కాఁపు, కమతీఁడు (కమ్మతీఁడు), కమతగాఁడు— కృషీవలుని పేళ్ళు; తిల్యము = నువ్వులు (తిలలు)పండు పొలము.

తే. చేననంగను జెలికనా క్షేత్రమొప్పు;
మడియనంగను గేదారమడరుచుండుఁ;
బెల్ల, గడ్డయనంగను, బెట్ట, పిట్ట
యనఁగ లోష్టంబునకుఁ బేరు లష్టమూర్తి ! 162

టీ. చేను, చెలిక—పంట పొలము పేళ్ళు; మడి = వరిమడి; పెల్ల (పెళ్ల), గడ్డ, పెట్ట (పెడ్డ, బెడ్డ), పిట్ట — మట్టి గడ్డయొక్క పేర్లు.

క. అవదారణమగుఁ బారనఁ;
గువలయమున గుద్దలియనఁ గుద్దాలాహ్వాం
బవుచుండుఁ; బ్రతోదాభిధ
ము విరాజిలు నబ్బురముగ ములుకోలయనన్. 63

టీ. పార = అవదారణము (భూమినిఁ ద్రవ్వెడి సాధనము); గుద్దలి = కుద్దాలము (భూమిని లోఁతుగాఁ ద్రవ్వెడి యొక సాధనము); ములుకోల = ములుగఱ్ఱ (ప్రతోదము).

సీ. కొడవలియన దాత్రమడరుఁ; గూలనఁగ ల
విత్రమూలాభిఖ్య వెలయుచుండు;
హలనామధేయంబు కలపయనంగను;
మ్రోకనా యోక్త్రంబు ప్రాకటముగఁ;
దగు గళరజ్జువు తలుగునాఁ బలుపునాఁ;
బ్రగ్రహవాచియౌఁ బగ్గమనఁగ;
నగు నేరనా లాంగలాదిక సంజ్ఞ; త
దర్థాభిధానమౌ నరకయనఁగ;
తే. నాఁగలియనంగ లాంగలనామమొప్పు;
నీషనామకమలరారు నేఁడికఱ్ఱ
నాఁగ, నేరితకోలయనాఁగ; మేఁడి
యన హలాంగసమాఖ్య గుణౌఘముఖ్య! 164

టీ. కొడవలి = దాత్రము (గడ్డి మున్నగువానినిఁ గోసెడు సాధనము); కూలు = కొడవలి పిడిలోని మూలభాగము; కలప = నాగలియొక్క దుంప; మ్రోకు (మోకు) = నాఁగటిని కాఁడికిఁ గట్టు లావైన త్రాడు; తలుఁగు (తగులు), పలుపు—పశువుల మెడకుఁ దగిలించెడి త్రాడు; పగ్గము = పశువుల ముఖములకుఁ దగిలించియుండు పొడవగు సన్నని త్రాడు; ఏరు = నాఁగలి, మేఁడి మున్నగువాని సమిష్టి; అరక = ఎద్దులు పూన్చిన నాఁగలి; నాఁగలి = లాంగలము; ఏఁడి కఱ్ఱ (ఏఁడికోలఏరితికోల) = నాఁగలియొక్క దండము పేరు, మేఁడి = మేఁడితోఁక.

క. పలుగన, నక్కన ఫాలా
ఖ్యలు తగుఁ; గినుకయనఁ దుక్కియనఁగా, గృషిసం
జ్ఞలు; చాలన సీతాభిధ
పొలుచుం దొలిదుక్కియనఁగ మున్నరక తగున్. 165

టీ. పలుగు, నక్కు—నాఁగటి కఱ్ఱుపేళ్లు; కిసుక, దుక్కి—సేద్యము పేరులు; వాలు = సీత (నాఁగటి వాలు); మున్నరక తొట్టతొలి దుక్కి వ్యవసాయ ప్రారంభము).

తే. ఖలసమాహ్వయమలరును కళ్లమనఁగ;
గట్టుఁగొయ్యన, గుంజనాఁగఁ దగు మేధి;
పైరునాఁగను సస్య మొప్పారుచుండు
యతి మనోజ్ఞ నిమగ్న! నిర్గత విమగ్న! 66

టీ. కళ్లము = ధాన్యము నూర్చెడి చోటు (ఖలము); కట్టుఁగొయ్య, గుంజ—పశువులను గట్టివేయుటకై పాఁతిన కఱ్ఱ; పైరు (పయిరు = సస్యము.

సీ. తీఁగమల్లియలు, ముత్తెసరులు, చిఱువరి,
భోజనప్రియములు, రాజనములు,
కస్తూరిపట్టియల్, గంగాజలంబులు,
పుష్పమంజరు, లిప్ప పూలు, పచ్చ
గన్నెరుల్, చంద్రవంకలు, నాగకేసరుల్,
వెన్నముద్దలు, పాలవెల్లువలును,
గరుడవాహనములు, గౌరికుంకుమములు,
బుడమలు, బలరామభోగములును,
తే. చెన్నఁగులు, నేన్గుఁగొమ్ములుఁ, జెన్నుగల్గు
రెడ్డివంకలునాఁగను వ్రీహిభేద
మలరు; వడ్లనఁగా, వరియనఁగ నొప్పు
వ్రీహిసామాన్యసంజ్ఞ శేషాహిశయ! 167

టీ. తీఁగెమల్లియలు, ముత్తెసరులు, చిఱువరి (చిరుతరి), భోజనప్రియ ములు, రాజనములు, కస్తూరిపట్టియలు, గంగాజలములు, పుష్పమంజరులు,

ఇప్పపూలు, పచ్చగన్నెరులు, చంద్రవంకలు, నాగకేసరులు, వెన్నముద్దలు, పాలవెల్లువలు, గరుడవాహనములు, గౌరీకుంకుమములు, బుడమలు, బలరామభోగములు, వెన్న(గులు (వెన్నుగలు), ఏనుగుకొమ్ములు, రెడ్డివంకలు— వడ్లయందలి వేర్వేఱు భేదముల పేళ్లు; వడ్లు, వరి—వడ్లతెగలన్నింటికిని సామాన్యమైన పేర్లు.

సీ. *గోధూమనామంబు గోదుమంచనఁ; గలా
యాఖ్య లంకయనంగ; నారుగనఁగఁ
గోద్రవంబగుఁ; బ్రియంగువు కొఱ్ఱనాఁ; దమిం
ధసమాఖ్య చోడెనాఁ, దమిఁదె, రాగి
యన; యావనాళాఖ్యయగు జొన్ననా; గంటె
యన, సజ్జనాఁగ సర్జాభిధంబు;
ఛామయనంగను శ్యామాకము తనర్చు;
వరకము చెన్నొందు వరిగయనఁగఁ;
తే. బెసరనాఁగను ముద్గంబు పేరు గాంచు;
మినుమనా మాషనామంబు మించు; ననుము
నంగ నిష్పావ శబ్దంబె సంగు; బబ్బ
రయన బర్బర సంజ్ఞయౌ రాజముకుట! 18

టీ. గోదుమ (గోధుమ) = గోధూమధాన్యము; లంక = గుండ్రని సెనగలు (బటానీలవంటివి); అరుగ = అరికలు (కోద్రవము); కొఱ్ఱ = ప్రియంగువు; బోడె (బోడి), తమిఁదె (తవిఁద), రాగి—రాగిధాన్యము—

*(ఈ పద్యము మొదలుకొని 170 వ పద్యము వరకుఁగల మూఁడు పద్యములలో పేర్కొనఁబడిన పదములు ఆయా పేరిటి పైరులకు, ఆయా ధాన్యములకు సమముగా వ్యవహరింపఁబడుచుండును.

(తమింధము) పేళ్లు; జొన్న - యావనాళమను ధాన్యము; గంటె (గంటి), సజ్జ—సర్జధాన్యముపేర్లు; చామ శ్యామాకమను పేరుగల యొక తృణ ధాన్యము; వరిగ (వరగ) = వరిగపైరు; పెసర = ముద్గమనుపేరుగల పప్పుదినుసు; మినుము = మాషము; అనుము నిష్పావమను పేరుగల పప్పుధాన్యము; బబ్బర (బొబ్బర) = ఒక దినుసు అలసందలు.

క. ఇలఁ దువరాభిధ కందన;
నలసందన రాజమాష మడరు నవనిలో;
నులవయనఁ గుళుత్థంబగుఁ;
దిలకించున్ నూవనంగఁ దిలసంజ్ఞ శివా! 169

టీ. కంది = తువరి; అలసంద = రాజమాషము; ఉలవ(ఉలువ) = కుళత్థము; నూవు (నువ్వు) = తిలలు.

క. సెనగయనఁ జణకమగు; మెం
తన మేంథి సమాఖ్య ధరణిఁ బ్రఖ్యాతమగున్;
జనుమన శణాఖ్య; దవసం
బన, గొలుచు - అనంగ ధాన్య మలరారు శివా! 1 0

టీ. సెనగ (సెనిగ, సనగ) = చణకము; మెంతి మేంథి; జనుము = శణము (జనుపపైరు); దవసము, కొలుచు — ధాన్యము పేళ్లు.

క. శూకంబొప్పను ముల్లు - అ
నాఁ గణిశాఖ్య తగు వెన్ను నా; నుంకు - అనా
జోకదగు సస్య కుసుమా
ఖ్యాకము; బుసియన బుసాఖ్య గనుపట్టు శివా! 171

టీ ముల్లు = వరి, యవ మున్నగువాని ముల్లు (అగ్రభాగము); వెన్ను (ఎన్ను) = వరిమొదలగువాని కంకి; నుంకు = కంకిమీఁదిపూఁత (జొన్న లోనగువాని కంకులపైఁ గన్పట్టును); బుసి = పొట్టు.

సీ. ఉముకనాఁగను దుమ్ము మెప్పారుఁ; దృణధాన్య
ములు దగు దూసరుల్, గొలివెలనఁగఁ;
జను నులూఖలము ఱోలనఁ; రోఁకలియనా ము
సలమగుఁ; బొన్నునా శంబరాఖ్య;
పరఁగుఁ జేటయన శూర్పంబు; జల్లెడయనఁ
జాలని వెలయుఁ; గండోల సంజ్ఞ
గంపయనాఁ; బిటకంబగుఁ బుట్టిక
యనఁ; గుసూలాహ్వయం బలరియుండుఁ

తే. కణజమన, గాదెయనఁగను, గరిసెయనఁగ;
నూబయనఁ, బాఁతఱయనంగ శోభగాంచు
చుండు ఖాతవిశేషముల్ క్షోణియందు
భక్తజననందనారామ! భయవిరామ! 72

టీ. ఉముక (ఊఁక) = ధాన్యముపైనుండు పొట్టు; దూసరులు, గొలివెలు—ఆ యా గడ్డిధాన్యముల పేళ్లు; ఱోలు = ఉలూఖలము; రోఁకలి = ముసలము; పొన్ను = రోఁకలికొన కమర్చిన లోహవలయము (శంబరము); చేట శూర్పము (చెరగునట్టి సాధనము); జల్లెడ = జల్లించుట కుపయోగించు సాధనము (చాలని); గంప = బద్దలతో నల్లిన పెద్ద పాత్రము; పుట్టిక (పుటిక, బుట్టి) = బుట్టపేరు (పిటకము); కణజము, గాదె, గరిసె—ధాన్యము నిలువయుంచుటకై యేర్పఱచిన బొట్టపేళ్లు; ఊబ, పాఁతఱ = ధాన్యాదులను పోసియుంచు నిమిత్తము భూమియం దేర్పఱచిన నిర్మాణముల పేర్లు.

ఆ. వంటయిల్లనంగ, వంటిల్లనంగను,
ధానసంబునా మహానసాహ్వ

యము; సువారమనఁగనగు సూపకారంబు
ప్రమథ చిత్తసదన! పంచవదన! 173

టీ. వంటయిల్లు, వంటిల్లు, బానసము—వంటశాల పేళ్లు; సువారము వంట (సూపకారము).

చ. వలనుగఁ గుంభిని న్నిగులు వంటలవాఁడన సూపకారకుం;
డలవడఁ బ్రొయ్యియంచనఁగ నంతికసంజ్ఞ; తదీయ మూర్ధ్ని పొ
క్కలియన: దాలి, తంపనఁదగున్ పిటకోత్కరయంత్ర; మష్ట ది
క్కులఁదగుఁ గుండ మకము గుండమటంచన, గొండమంచనన్.

టీ. వంటలవాఁడు = వంటలు చేయువాఁడు (సూపకారకుఁడు); ప్రొయ్యి (పొయ్యి) = అంతికము; పొక్కలి = ప్రొయ్యిగడ్డ; దాలి, తంపి (త్రంపి) = నేలను త్రవ్వి పిడుకలతో నేర్పఱచిన ప్రొయ్యి; గుండము, గొండము—ఎనిమిది దిక్కుల(అన్నివైపుల) మండుచుండు కుండము (నిప్పుల గుంట).

సీ. కుంపటినాఁగఁ దగున్ హసంతిక; మల్లె,
నిప్పుక, లైదార, నెరపులనఁగ,
ని, ప్పింగలమ్మన నిగుడు నంగారంబు;
వన శిఖి కారుచిచ్చన, నెరగలి
యన; మిణుఁగుఱులన నదరులునా స్ఫులిం
గాళి; మంటయనఁ గీలాహ్వయంబు;
పొగ, పొవయన ధూమమగు; నీఱు, నిగుఱు, బూ
డిదయన భస్మాఖ్యపొదలుఁ; గొఱవి
తే. యన్నఁగ నుల్కము; కచ్చికయనఁగ దగ్ధ
పిటకమలరుఁ; దుషానలాభిధము కుమ్ము

నాఁగ; బొగ్గన, నల్లయన గఁ గాలి
కా సమాఖ్య తగుం గాలికాస చేత ! 175

టీ. కుంపటి నిప్పుల ప్రొయ్యి (హసంతిక); మల్లె, నిప్పుకలు, ఐదార (వైరవులు), నెరవులు, నిప్పు, ఇంగలము — కట్టెయందలి నిప్పుల పేళ్లు; కారుచిచ్చు (కార్చిచ్చు), ఎరగలి—అడవియందలి దావాగ్ని పేళ్లు; మిణుఁగురులు (మిడుఁగురులు), అదరులు—నిప్పురవ్వల పేర్లు; మంట = అగ్నిజ్వాల; పొగ, పొవ —ధూమము పేరులు; నీఱు, నిగుఱు, బూడిద—భస్మము పేళ్లు; కొఱవి = మంటలేని నిప్పుకట్టె; కచ్చిక = కాలిన పిడుక; కుమ్ము ఊఁక నిప్పు; బొగ్గు, నల్ల—బొగ్గుల పేళ్లు.

క. మంగలమన భ్రాష్ట్రాఖ్య భు
విం గేరున్; బెనమనంగ స్వేదని వెలుఁగొం
దుం; గందువు కంచుడనా
గం; గుతువగు సిద్దెయనఁగ గంగాసంగా ! 176

టీ. మంగలము = వేఁపుడు చట్టి; పెనము (పెన్నము) = దోసెలు, భక్ష్యములు, రొట్టెలు మున్నగునవి కాల్చెడి యినుపరేకు; కంచుడు (కంచు కంటు) = బాణలి; సిద్దె నూనె పోసియుంచు సన్నని మూఁతిగల చర్మపుఁ బాత్రము.

తే. గరిఁటెనా, గంటెనాఁగను గంటి తనరు;
నల్ప కంటి తగున్ మిల్లియనఁగఁ; దెడ్డు
అనఁగఁ దంకువు; దారుహస్తాహ్వయంబు
చట్టువనఁగను సాలూరు పట్టణేశ ! 177

టీ. గరిఁటె, గంటె —ఇత్తడి, ఇనుము మున్నగు లోహములతోఁ జేయఁబడిన యుపకరణము (కంటి); మిల్లి (మిళ్లి) = చిన్నగరిఁటె; తెడ్డు —కొయ్య గరిఁటె; చట్టువ (చట్టువము) = హస్తముయొక్క ఆకృతిగల కొయ్య గరిఁటె

క. చౌకీలన, హరివాణమ
నాఁ గంచము, తట్ట, తెలియనాఁ, దళిహయనాఁ
గాఁ గంసాఖ్యలు; పాత్ర శు
భాకరమగుఁ బళ్లెరంబు అనఁ, బళ్లెమనన్. 178

టీ. చౌకీలు (చాకీలు), హరివాణము, కంచము, తట్ట, తెలియ (తెలె), తళిహ (తళిగ)—భోజనపాత్ర పేరులు; పళ్లెరము, పళ్లెము—శుభకరములగు (మంగళకరములగు) తమలపాకులు మున్నగు వస్తువులుంచెడి పాత్రము పేళ్లు.

క. గిన్నెయనఁ, గోర, దబ్బర
యన్నం జషకమగుఁ; బుల్లెయన దళపాత్రా
భ్యున్నతి; పత్రచషకమగు
దొన్నెయనఁగ, దొప్పయనఁగఁ దోఁచుఁగపర్దీ ! 179

టీ. గిన్నె, కోర, (దబ్బర)—పానపాత్ర పేర్లు; పుల్లె = విస్తరి; దొన్నె, దొప్ప—ఆకుతో నేర్పఱచిన గిన్నె పేళ్లు.

సీ. నీరాడనంగను నెగడు నలంజర;
ఘటము శోభిల్లును కడవయనఁగ;
బాననాఁ దతముఖ భాండాభిధ; పనంటి
నా జలానయనభాండము తనర్చు;
వెసలన నల్పభాండ సమాఖ్య; బుడ్డియ
నా స్వల్పవదన భాండము చెలంగు;
నిలుచును లోవినా నిమ్నభాండాఖ్య; గూ
న యనంగఁ బ్రాంశుభాండము వెలుంగు;

తే. దుగ్ధభాండాభిధానంబు దుత్తయనఁగఁ;
గ్రాలు చుంచు గళంతిక గరిగెయనఁగ;
లడ్డిగయనాఁగ వేణుపాత్రాహ్వయంబు;
ప్రమిదనా దీపికాపాత్ర పరఁగు శర్వ! 180

టీ. నీరాడు = అలంజరము (వేఁడినీళ్ల కాఁగు); కడవ = ఘటము (చిన్న మూతిగల మట్టిపాత్రము); బాన వెడల్పు మూతిగల పాత్ర; బుడ్డి = మిక్కిలి సన్నని మూతిగల పాత్ర; లోవి = స్తోత్రైన కుండ; గూన = ఎత్తైన భాండము; దుత్త పాలకుండ; గరిగె(గరిగ) వంచుటకు వీలైన సన్నని ముక్కుగల చిన్నపాత్ర; లడ్డిగ వెదురుతోఁ జేయఁబడిన సన్నని మూఁతిగల పాత్ర; ప్రమిద = దీపము వెలిఁగించు చిన్న మూఁకుడు.

క. మూఁకుడఁన వర్ధమానక
మాఁ; గూరయనంగ శాకమగు; సూపాఖ్యల్
చేకూరుఁ బప్పు, బేడనఁ;
బైకొను నుపదంశ సంజ్ఞ పచ్చడియనఁగన్. 181

టీ మూఁకుడు = వర్ధమానకము (కుండమీఁద మూయుట కుపయోగించు మట్టిపాత్ర); కూర = ఆకుఁగూర (శాకము); పప్పు, బేడ—కంది, సెనగ మున్నగు పప్పుదినుసు పేర్లు; పచ్చడి = నంజుకొనుట కుపయోగించు వ్యంజన విశేషము.

ఆ. శాకనాళ సంజ్ఞ చనుఁ గమ్మ, కాఁడనఁ;
జింతపండనంగఁ జెందుఁ దింత్రి
ణీక నామకంబు, నెగడు సంబారన
వేశవార మగని వేశ! యీశ! 182

టీ. కమ్మ, కాఁడ - ఆకుఁగూరయొక్క కాఁడ పేర్లు; చింతపండు = తింత్రిణీకము; సంబారు = పులుసులు, కూరలు మొదలగువానితో వేయు దినుసుల సమూహము (సంభారము).

సీ. రామఠాభిఖ్య మెఱయు నింగువయును;
మిరియమునాఁగ మరీచిక తగు;
బండారనంగను బసుపునాఁగ హరిద్ర;
నల్ల జిలకఱ, సోఁపునాఁగ సుషవి;
మెంతియనంగను మేంథి విరాజిల్లు;
నార్ద్రకాఖ్య వెలుంగు నల్లమనఁగఁ;
గొత్తిమిరియనఁగను గుస్తుంబరీప్రఖ్య;
నాగరమగు సొంటినాఁగ; లవణ
తే. మొప్పు నుప్పనఁ; గడుగన నొనరుచుండుఁ
దండులక్షాళన పయోభిధాన; మార
నాళమేపారుఁ గూరాడు నాఁగ;.... ....
.... 183

టీ. ఇంగువ = రామఠము (హింగువుచెట్టు జిగురు); మిరియము = మరీచిక; బండారు, పసుపు—హరిద్ర పేళ్లు; నల్లజిలకఱ, సోఁపు—సుషవి పేళ్లు; మెంతి = మేంథి; అల్లము = ఆర్ద్రకము; కొత్తిమిరి = కుస్తుంబరి; సొంటి = శొంఠి; ఉప్పు = లవణము; కడుగు = బియ్యము కడిగిన నీళ్లు; కూరాడు = పులిసిన కడుగు.

తే. ప్రబలుఁ గౌబేరనామ మంబలియనంగ;
జావనాఁగను విస్రావసంజ్ఞ; కట్టు
నాఁగ యూషము చారు; *పణాదమనఁగఁ;
గండచక్కెరయనఁగ మత్స్యండి తనరు. 184

టీ. అంబలి = పిండివేసి కాఁచిన ద్రవపదార్థము; జావ = పలుచగాఁ గాఁచిన ద్రవరూపమగు ఆహారపదార్థము; కట్టు, చారు, — కందిపప్పు

*'పణిదము'—అనునది సరియైన రూపము.

తే. దుగ్ధభాండాభిధానంబు దుత్తయనఁగఁ;
గ్రాలు చుండు గళంతిక గరిగెయనఁగ;
లడ్డిగయనాఁగ వేణుపాత్రాహ్వయంబు;
ప్రమిదనా దీపికాపాత్ర పరఁగు శర్వ! 180

టీ. నీరాడు = అలంజరము (వేఁడినీళ్ల కాఁగు); కడవ = ఘటము (చిన్న మూతిగల మట్టిపాత్రము); బాన వెడల్పు మూతిగల పాత్ర; బుడ్డి = మిక్కిలి సన్నని మూతిగల పాత్ర; లోవి = లోఁతైన కుండ; గూన = ఎత్తైన భాండము; దుత్త పాలకుంత; గరిగె(గరిగ) వంపుటకు వీలైన సన్ననిముక్కుగల చిన్నపాత్ర; లడ్డిగ వెదురుతోఁ జేయఁబడిన సన్నని మూఁతిగల పాత్ర; ప్రమిద = దీపము వెలిఁగించు చిన్న మూఁకుడు.

క. మూఁకుడఁన వర్ధమానక
మాఁ; గూరయనంగ శాకమగు; సూపాఖ్యల్
చేకూరుఁ బప్పు, బేడనఁ;
బైకొను నుపదంశ సంజ్ఞ పచ్చడియనఁగన్. 181

టీ మూఁకుడు = వర్ధమానకము (కుండమీఁద మూయుట కుపయోగించు మట్టిపాత్ర); కూర = ఆకుఁగూర (శాకము); పప్పు, బేడ—కంది, సెనగ మున్నగు పప్పుదినుసు పేర్లు; పచ్చడి = నంజుకొనుట కుపయోగించు వ్యంజన విశేషము.

ఆ. శాకనాళ సంజ్ఞ చనుఁ గమ్మ, కాఁడనఁ;
జింతపండనంగఁ జెందుఁ దింత్రి
ణీక నామకంబు, నెగడు సంబారన
వేశవార మగని వేశ! యీశ! 182

టీ. కమ్మ, కాఁడ – ఆకుఁగూరయొక్క కాఁడ పేర్లు; చింతపండు = తింత్రిణీకము; సంబారు = పులుసులు, కూరలు మొదలగువానితో వేయు దినుసుల సమూహము (సంభారము).

సీ. రామఠాభిఖ్య మెఱయు నింగువయన;
మిరియమునాఁగ మరీచిక తగు;
బండారనంగను బసుపునాఁగ హరిద్ర;
నల్ల జిలకఱ, సోఁపునాఁగ సుషవి;
మెంతియనంగను మేంథి విరాజిల్లు;
నార్ద్రకాఖ్య వెలుంగు నల్లమనఁగ;
గొత్తిమిరియనఁగను గుస్తుంబరీప్రఖ్య;
నాగరమగు సొంటినాఁగ; లవణ

తే. మొప్పు నుప్పనఁ; గడుగన నొనరుచుండుఁ
దండులక్షాళన పయోభిధాన; మూర
నాళమేపారుఁ గూరాడు నాఁగ;.... ....
.... 183

టీ. ఇంగువ = రామఠము (హింగువుచెట్టు జిగురు); మిరియము = మరీచిక; బండారు, పసుపు—హరిద్ర పేళ్లు; నల్లజిలకఱ, సోఁపు—సుషవి పేళ్లు; మెంతి = మేంథి; అల్లము = ఆర్ద్రకము; కొత్తిమిరి = కుస్తుంబరి; సొంటి = శొంఠి; ఉప్పు = లవణము; కడుగు = బియ్యము కడిగిన నీళ్లు; కూరాడు = పులిసిన కడుగు.

తే. ప్రబలుఁ గౌబేరనామ మంబలియనంగ;
జావనాఁగను విస్రావసంజ్ఞ; కట్టు
నాఁగ యూషము చారు; *పణాదమనఁగఁ;
గండచక్కెరయనఁగ మత్స్యండి తనరు. 184

టీ. అంబలి = పిండివేసి కాఁచిన ద్రవపదార్థము; జావ = పలుచగాఁ గాఁచిన ద్రవరూపమగు ఆహారపదార్థము; కట్టు, చారు, — కందిపప్పు

*'పణిదము'—అనునది సరియైన రూపము.

మున్నగువాని సారముతోఁగూడిన రసము పేళ్లు; పణ్తిదము (పడిదము, పడిదెము) = ఒక విధమగు బెల్లపుఁ బాకము; కండచక్కెర = కలకండ.

క. స్థిర గుడమడరున్ బెల్లము,
వెలికడమన; శర్కరాఖ్య చెన్నొందుం జ
క్కెర, పంచదారనా; ను
ర్వరఁ బులకండంబు శర్కరాభేదమగున్. 185

టీ. బెల్లము, వెలికడము—గుడము పేళ్లు; చక్కెర, పంచదార—చక్కెర పేర్లు; పులకండము = ఒక దినుసు చక్కెర (స్వచ్ఛమైన కలకండ).

తే. సిగరయునఁగను శిఖరిణి చెలఁగు; శూల్య
సంజ్ఞ కలికుట్లు నాఁగ; మాంసరస మొప్పు
నాణమన; క్షారభావితనత శలాటు
వూరుఁగాయనఁగాఁ జారణోరుగేయ! 186

టీ. సిగర (సిగరి) = మెంతిమజ్జిగ (శిఖరిణి); కలికుట్లు = ఇనుప చువ్వలకుఁ గ్రుచ్చి కాల్చిన మాంసపు ముక్కలు; ఆణము = మాంసరసము; ఊరుఁగాయ = ఉప్పుతో నూరఁబెట్టిన నిమ్మ, మామిడి మున్నగు కాయలతోఁ జేయఁబడిన యుపదంశము.

క. అగు సంస్కార సమాఖ్యలు
పోఁగపనఁ, దాలింపు, తిరుగఁబోఁతయనంగా;
జిగురు, మిసిమి, మిహి, నిద్దము,
జిగట, నునుపు, చిక్కనయన స్నిగ్ధాఖ్యలగున్. 187

టీ. పోగపు, తాలింపు, తిరుగఁబోఁత—పోతాళించుట పేళ్లు; జిగురు, మిసిమి, మిహి, నిద్దము, జిగట, నునుపు, చిక్కన—నున్ననితనమునకు పేర్లు.

తే. పొదలు ధానాభిధానంబు బొరుగులనఁగఁ;
గేరుఁ గుల్మాషసంజ్ఞ గుగ్గిళ్లనంగ;
లాజ లొలిఁ దనర్చుఁ బేలాలనంగ;
నటుకులను మించుఁ బృథుకాహ్వయంబు లీల ! 188

టీ. బోరులు (బొరుగులు) = వేఁచిన వడ్లు, యవలు మున్నగునవి; గుగ్గిళ్లు (గుగ్గుళ్ళు) = అర్ధపక్వములైన సెనగలు మున్నగునవి; పేలాలు = మంగలమున వేయింపఁగాఁ బ్రేలిన గింజలు; అటుకులు (అటుకులు) = చిపిటుకములు.

తే. బ్రాలనఁగ నక్షతల్ దగుఁ; బ్రార్థనాక్ష
తాళి ప్రోబిళ్లు అను పేళ్లనలరు; బియ్య
మనఁగఁ దండుల నామంబు మను; జలీక
రణము తవుడన ఘనవితరణ సుశీల ! 89

టీ. ప్రాలు = అక్షతలు (అక్షింతలు); ప్రోవిళ్ళు (ప్రోబిళ్ళు) = రాఁబోవు మంచి పెద్దల నెఱుంగుటకై చల్లునట్టి అక్షతలు; బియ్యము = తండులములు; తవుడు = బియ్యముమీఁది ధూళి (తౌడు).

తే. చనును పిష్టాఖ్య పిండినా, సత్తునాఁగ
స్తకు వెలయు; విఘృష్టిసంజ్ఞ హావణొందుఁ
జలిమిడియనా; నపూపవాచకము కజ్జ,
మప్ప, మప్పచ్చి యనఁగను నర్జునాంగ! 190

టీ. పిండి, సత్తు—బియ్యము మున్నగువాని పొడికి పేళ్లు; చలిమిడి (చలివిడి) = చలిబిండి; కజ్జము (కజ్జాయము), అప్పము, అప్పచ్చి— అపూపము పేరులు.

ఉ. పూరిసమాహ్వయం బెసఁగు బూరెయనా; మధుపూరితంబు చె
న్నారు ధరిత్రిఁ దేనెతొలయంచు; నపూపలి యప్పడంబనా;

ఘారికా నామధేయమగు గారెయనంగ; మడుంగుఁబూవునాఁ
డేరుఁ గుబేరమూల; మిలఁ దిమ్మనమంచనఁ దేమనంబగున్. 191

టీ బూరె = పూరి; తేనెతొాల (తేనెతొాన) = తేనెలో నానవేసిన యొకవిధమగు భక్ష్యము; అప్పడము = మినుపపిండితోఁ జేయఁబడిన యొక భక్ష్యము (అపూపలి); గారె = ఘారిక; మడుఁగుఁబూవు (మణుఁగు బూవు) = చుట్టలు చుట్టలుగా నుండెడు నొకవిధమైన పిండివంట; తిమ్మనము = ద్రవరూపముగ నుండు తియ్యని వ్యంజనము (తేమనము).

క. అతిసెయన నతిరసం; బు
క్కెఅయన నుత్కారికాఖ్య గేరు; వడయనా
నురువగు మాషాపూపము;
వటులున్ వటకాభిధంబు వడియమనంగన్. 192

టీ. అటిసె = ఆతిరసము; ఉక్కెఅ = ఉత్కారికయను భక్ష్య విశేషము; వడ = మినుపపిండితోఁ జేయఁబడిన యొకవిధమగు గారె; వడియము = వటకము.

సీ. సేవికల్ చెలువొందు సేవెలనంగను;
మండకాభిధమగు మండెఁగలన;
శష్కులీనామంబు చక్కిలంబనఁగను;
బుద్బుదంబొప్పును బుబ్బుదమన;
లడ్డువయంచన లట్వావ్వాయము; మోద
కంబగుఁ గుడుమునాఁ; గ్రాలు సారె
సత్తులనంగను, జంతికెలనఁగ యం
త్రికసంజ్ఞ భూతధాత్రినిఁ దనర్చు;

తే. మఱియుఁ దిలగోళకాఖ్య చిమ్మిలియనంగ;
భక్ష్య భేదాభిధానముల్ ప్రజ్వరిల్లు
రొట్టె, నిప్పటి, యట్టు, నీరొట్టు, దోసె,
నిడ్డెనయనంగ దాంతవనీ వసంత ! 193

టీ. సేవెలు (సేవియలు) = సేమ్యాలు; మండెఁగలు (మండిఁగలు) - మండకములను పేరుగల మృదువైన భక్ష్యములు; చక్కిలము గుండ్రని చుట్టలుగాఁ జేయఁబడు భక్ష్యవిశేషము; బుబ్బుదము = ఫేనీలవంటి భక్ష్యము లడ్డువ = లడ్డు; కుడుము = పూరణము నింపి చేసిన భక్ష్యవిశేషము (పూర్ణ గుడుము); సారెసత్తులు, జంతికలు—చుట్టలు చుట్టలుగాఁ జేయఁబడు 'యంత్రిక' లనెడు భక్ష్యముల పేళ్ళు; చిమ్మిలి (చిమ్మిరి) = బెల్లముగలిసిన నువ్వులపిండితోఁ జేసిన యుండ; రొట్టె, నిప్పటి (నిప్పట్టు), అట్టు, నీరొట్టు, దోసె (దో - సెయి), ఇడ్డెన (ఆవిరి కుడుము)—ఆయా భక్ష్యవిశేషముల పేరులు.

తే. ఓమటి, పసాద, మోగిర, మోరెమనఁగ,
బువ్వనా, వంటకము, కూడు, బోనమనఁగ,
బాతునా నన్నసంజ్ఞ విఖ్యాతమయ్యె;
మెతుకు నాఁగఁ బులాకమాఁ గ్రతువిదారి ! 194

టీ. ఓమటి పసాదము, ఓగిరము, ఓరెము, బువ్వ, వంటకము, కూడు, బోనము, బాతు —అన్నము పేళ్ళు

సీ. నూనెనాఁ దైలాభిధానమేర్పడు; నాము
డంబన నేరండతైలమొప్పుఁ;
బేఁడనా గోమయాభిధ చెల్లుచుండుఁ; ద
త్పిష్టక మమరును పిడుకయనఁగ;
నగుఁ బాఁడినాఁ బయస్యాభిఖ్య; పాలువ్రాఁ,
భోసనాళనఁగను భోళు బష్ఠాంత ...

క్షీరమ్ము చెలఁగుఁ; దద్ధార గుమ్మన; మించుఁ
గదలు మండాఖ్య మీఁగడ యున; నవ
తే. నీత మొప్పును వెన్నన; నెయ్యి నా ఘృ
తాహ్వయము వన్నెకెక్కు; స్నేహంబు మీఱుఁ
జమురు, మెఱుఁగనఁ; బెరుగన నమరును దధి;
మథితమగుఁ గాను; చల్ల నా మజ్జిగయగు. 195

టీ. నూనె = తైలము (చమురు); ఆముదము = ఏరండ తైలము; పేఁడ గోమయము (పెండ), పిడుక (పిడక) పేడఁతోఁజేసిన కరీషము; పాఁడి = పాలు, మఱియు వానినుండి యేర్పడు వెన్న మున్నగువాని సామూహిక నామధేయము; పాలు, పోసనాలు - క్షీరముల పేళ్ళు; గుమ్మ = పాలు పిండునప్పటి ధార; మీఁగడ = కాఁచిన పాలపైనుండు తెట్టె (మీఁది + కడ); వెన్న = నవనీతము; నెయ్యి (నేయి) - ఘృతము; చమురు, మెఱుఁగు —జిడ్డు పేర్లు; పెరుగు దధి; కాను = చిక్కఁగాఁ జలికిన పెరుగు; చల్ల; మజ్జిగ = పెరుగులో నీళ్లుపోసి బాగుగాఁజిలుకఁగా నేర్పడినదాని(తక్రము) పేళ్లు.

క. ఆఁకలియన, గొదనాఁగా,
నాఁకొంటయనంగ క్షుత్తు - అలరుం; గమినాఁ
గాఁ గబళనంబు; కడియనఁ
గాఁ గబళంబొప్పు నాపగాకలితజటా! 196

టీ. ఆఁకలి, గొద, ఆఁకొంట—ఆఁకలి పేళ్ళు; కమి = మ్రింగుట, కడి = ముద్ద (అన్నము లోనగువాని కబళము).

క. పిడుచయన, ముద్దయనఁ జొ
ప్పడుఁ బిండంబునకు; నీరువట్టు, దగయనా
నడరుఁ బిపాసాభిఖ్యలు
బుధుత చలివెలుంగుదాల్ప! పొలుపగు వేల్పా! 197

టీ. పిడుచ, ముద్ద—అన్నము మున్నగువానిని చేతితో గట్టిగాఁ బిసికి చేసిన ముద్దపేళ్ళు; నీరువట్టు, దగ—దప్పిపేర్లు.

క. సాపడెఁ, గుడిచెం, దినియెఁ, బ
సాపడె, నారోగణంబు సలిపె, మెసవె నాఁ
గాఁ బరఁగున్ భుజియించుట;
కేపుగ నుచ్ఛిష్టమమరు నెంగిలియనఁగన్. 198

టీ. సాపడెను, కుడిచెను, తినియెను, పసాపడెను, ఆరోగణము -(ఆరోగిణము) సలిపెను, మెసవెను—భుజించుట పేళ్లు; ఎంగిలి = తినఁగా మిగిలినది.

క. కీలారి గొల్లయన గో
పాలకుఁడగుఁ; దొఱ్ఱి, తొడుకు, పసి, పసరము నాఁ
గ్రాలున్ గోసంఘములు; ను
ద్వేలంబుగ నెద్దునాఁగ వృషభం బలరున్. 199

టీ. కీలారి (కిలారి), గొల్ల (గొల్లఁడు)—ఆవుల కాపరి పేళ్ళు; తొఱ్ఱి (తొఱ్ఱు), తొడుకు, పసి, పసరము—ఆవు, ఎనుము మున్నగు జంతువుల పేరులు; ఎద్దు = వృషభము.

తే. బసవఁ, డాఁబోతునాఁగ గోపతి తనర్చుఁ;
బొలుచుఁ గకుదభిఖ్యంబు మూఁపురమనంగ;
గంగడోలన సాస్న; శృంగంబు చెలఁగుఁ
గొమ్మునాఁగ విభూషిత కుటిలనాఁగ ! 200

టీ బసవఁడు, ఆఁబోతు—అచ్చుపోసి విడిచిన కోడె పేరులు; మూఁపురము (ఊఁపురము) = ఎద్దుపైనుండు చెండు; గంగడోలు = గోజాతి యొక్క మెడక్రింద వ్రేలాడు చర్మము; కొమ్ము = పశువుల శృంగము.

సీ. క్రేపునా, దూడనాఁ గేరు వత్సాఖ్య; లేఁ
గయనాఁగ నగుఁ దర్ణకంబు; గిత్త
యనఁగను, గిబ్బనా నార్షభ్యము చెలంగు;
వంధ్యయా వంజనా; వామన గవి
కొమరారు గిడ్డనఁ; గోడెనాఁ దర్ణాభి
ధము; తఱపావనఁ దనరు బష్క
యణి; మజ్జరియనంగ నగు నైచికి సమాఖ్య;
ఊధస్సు పొదుఁగునా నొనరు; నెమర
తే. నంగ రోమంథ సంజ్ఞ తనర్చు; గేదె,
యెనుమునాఁగను, బఱ్ఱెనా నెనుపసరము
నాఁగ మహిషి తగఁన్; దున్ననాఁగ, దుంత
నాఁగ నెనుపోతు నా మహిషాఖ్య లభవ ! 201

టీ. క్రేపు, దూడ—ఏఁడాది మించని వయస్సుగల యావు (ఎనుము) దూడపేళ్ళు; లేఁగ = క్రొత్తగా పుట్టిన దూడ; గిత్త, గిబ్బ—పొట్టిగా నుండు నెద్దు పేర్లు; వంజ (గొంజ) = గొడ్డుటావు; గిడ్డి = పొట్టియావు; కోడె = పిన్నప్రాయమున నున్న యెద్దు; తఱపి (తఱపు) + ఆవు - బాల కాలము క్రిందట నీనిన యావు; మజ్జరి = అన్ని రీతుల నుత్కృష్టమైన గోవు (నైచికి); పొదుఁగు ఊధము; నెమరు = రోమంథము; గేదె, ఎనుము, బఱ్ఱె, ఎనుపసరము — మహిషజాతిలో నాఁడు జంతువు పేళ్లు; దున్న, దుంత — దున్నపోతు పేరులు.

ఉ. మానితకీలకాభిధము మన్ననగాంచును లంకెనాఁగ; మం
థానము కవ్వమంచనఁగ; దామని దామెనయంచనాఁగ; లో

ట్టేనుఁగునా మహోక్షము మహిం దగుఁ; జుచ్చున, మేఁక నాఁగ ఛా
గీనియతాఖ్య లింపెసఁగుఁ గేశవముఖ్యమరుత్తతిస్తుతా! 202

టీ. లంకె = పశువులను గట్టివేయుట కనువుగా నేర్పఱచిన కట్టుమొదల గునది; కవ్వము = పెరుగు మున్నగువానిని మథించుట కుపయోగించు సాధనము; దామెన పొడవగు పలుపుత్రాడు; లొట్టేనుఁగు = పెద్దయొంటె; చుచ్చు, మేఁక—ఆఁడుమేఁక పేరులు.

తే. ఛాగమొప్పారుఁ జింబోతునాఁగ; మేషి
గొఱియనా; మేషసంజ్ఞ చేకుఱుఁ బొట్టేలు,
తగరునా, నేడికనఁగ; గర్దభము గాలి
గాఁడునా, రేవుగుఱ్ఱము, గాడిదయున. 203

టీ. చింబోతు(చింబు + పోతు) = మేఁకపోతు; గొఱియ (గొఱ్ఱె) ఆఁడు గొఱ్ఱె; పొటేలు (పొట్టేలు), తగరు, ఏడిక—గొఱ్ఱెపోతు పేర్లు; గాలిగాఁడు, రేవు గుఱ్ఱము, గాడిద—ఖరము పేళ్లు.

క. గోనెయనా గోణ్యభిధం
బౌ; నంకెమనం దదర్ధ; మమ్మకమనఁ బెం
పూనున్ విక్రయనామము;
మానుగ వినిమయము సెల్లు మాఱకమనఁగన్. 204

టీ. గోనె = జనుపనార సంచి (గోణి); అంకెము (అండెము) = గోనె యొక్క పరిమితిలో సగము; అమ్మకము = సరకులు విక్రయించుట; మాఱకము (మాఱుగడ) = ఒక వస్తువిచ్చి. యందులకు సమమగు విలువగల మఱియొక వస్తువును గైకొనుట.

క. విలువనఁ, గొనుటనఁ, జట్టన,
వెలయనఁగా వెలయు నుర్వి విక్రయనామం

బుః; కుదువ నాఁగ నుపనిధి
కలధౌత నగేంద్ర శరణ! కరుణాభరణా! 205

టీ. విలువ, కొనుట, జట్టి, వెల—వస్తువుయొక్క మూల్యమునకు పేళ్ళు; కుదువ న్యాసముగా నుంచిన సొమ్ము.

చ. ఒకటియనంగ నేకమగుచుండును; రెండన యుగ్మమౌఁ; దృతీ
యకమగు మూఁడునాఁగఁ; జతురాభిధ నాల్గన; నైదునాఁగఁ బం
చకమగు; నాఱునాఁగ ఋతుసంజ్ఞిక; మేడన సప్తసంఖ్య; య
ష్టక మిరునాల్గునా; నవమొసంగును తొమ్మిదినాఁగ శంకరా! 206

టీ. ఒకటి (ఒకడు) = ఏకము; రెండు = యుగ్మము; మూఁడు = తృతీయకము; నాలుగు = చతుస్సంఖ్య; ఐదు పంచకము; ఆఱు = ఋతుసంఖ్య; ఏడు - సప్తసంఖ్య; ఇరునాలుగు (ఎనిమిది) = అష్టకము; తొమ్మిది = నవసంఖ్య.

సీ. పదియన దశక; మిర్వదియన వింశతి;
యొప్పుఁ ద్రింశత్సంఖ్య ముప్పదియన;
నలసఁ జత్వారింశదాఖ్య నల్వదియనఁ;
బంచాశదాహ్వ మేఁబది యనంగ;
నఱువది యన షష్టియగు; డెబ్బదియనంగ
సప్తతి వాచిగఁ జను; నశీతి
నామకం బెనుబదినాఁ; దొంబదియనంగ
నవతి; నూఱన శతంబవు; సహస్ర
తే. సంఖ్య వేయన; నయుతసంజ్ఞ పదివేలు
నాఁగ నీగతి జగతిఁ జెన్నారు లక్ష,
కోటి, దశకోటి, శతకోట్లు పాటిగా వ
లయిత దృక్శ్రోత్ర! చారులలాటనేత్ర! 207

టీ. పది = దశకము (దస్కము); ఇరువది = వింశతి; ముప్పది = త్రింశత్ సంఖ్య; నలువది = చత్వారింశత్; ఏఁబది = పంచాశత్సంఖ్య; అఱువది = షష్టి; డెబ్బది = సప్తతి; ఎనుబది = అశీతి; తొంబది = నవతి; నూఱు = శతము; వేయి (వెయ్యి) = సహస్రసంఖ్య; పదివేలు = అయుతము. (లక్ష, కోటి, దశకోటి, శతకోటి — మున్నగాఁగల సంఖ్య లిట్లే చెన్నారును).

క. పలమగుఁ బావనఁగఁ; జతు
ష్పలములకున్ సేరు అన; వెసన్ వీసెయనాఁ
బలవింశత్యభిధానం
బిలలోఁ దద్ద్వ్యగము సెల్లు నెత్తు అనంగన్. 208

టీ. పలము = పావు (సేరులో నాలుగవ వంతు); సేరు = నాలుగు పలములు; వీసె = ఇరువది పలములు; ఎత్తు = రెండు వీసెలు (దడియము).

తే. నాల్గు కానులు దనరు నణాయనంగ;
నవియె రెండైన బేడయగా; నవియు రెండు
పావలాయన; నవి రెండు పరఁగు నర్ధ
నాఁగ; నవి రెండు రూపాయినాఁజెలంగు. 209

టీ. అణా = నాలుగు కానుల విలువగల నాణెము. బేడ = రెండణాలు; పావలా = రెండుబేడలు; అర్ధ (అర్ధ) = రెండు పావలాలు; రూపాయి (రూపాయ) = రెండు అర్ధలు.

క. ఎంచన్ సోలయనంగ ని
కుంచము; మూఁకయనంగఁ గుడపము మెఱయున్;
కంచమనఁ బ్రస్థమగుఁ; దూ
ము౦చన నాఢకసమాహ్వాయము సర్వేశా! 210

టీ. సోల నికుంచము(మానికలో నాల్గవవంతు); మానిక(మానికె) = నాలుగు సోలల కొలత; కుంచము నాలుగు మానికలు; తూము = నాలుగు కుంచములు.

క. దీనారము వరాయనఁ
గాను; దదర్ధంబు చూడఁగా మాడయనం
గా నొప్పుచుండుఁ; గాకణి
కానామము కాసునాఁగఁ గ్రాలు మహేశా! 211

టీ. వరా = వరహా (వరాహ చిహ్నముగల బంగారు నాణెము); మాడ దీనారములో సగమువిలువ; కాసు = కాకణిక (దమ్మిడీలో నైదవ వంతు).

తే. కాకణీద్వయ మొప్పును పైకమనఁగఁ;
దచ్చతుష్టయ మగుచుండు దమ్మమనఁగఁ,
దారమన; నేబునాఁగఁ దద్ద్వాదశకము;
టంకమన నిష్కసంజ్ఞ శశాంకముకుట! 212

టీ. పైకము = రెండుకాసుల నాణెము; దమ్మము, తారము —నాలుగు కాసుల నాణెము పేరులు; నేబు = పండ్రెండు కాసులు; టంకము = నిష్కము (సువర్ణ రూప్యము).

క. మను భాగాహ్వయములు వం
తనఁ, బంపనఁ, బాలునాఁగ; నగు సర్వస్వం
బనిశం బాస్తన; రొక్కం
బనఁ, బైకమనంగ ధనసమాఖ్య మహేశా! 213

టీ. వంతు, పంపు, పాలు — భాగము (విభాగాంశము) పేరులు; ఆస్తి = ఒక వ్యక్తియొక్క సమస్త సంపద; రొక్కము, పైకము — ధనము పేళ్లు.

తే. గుళిక, పూదెయనంగను ఘుటికదనరు;
రాహొడియనాఁగఁ దగు ఘృష్టరజము; చను స
లాకునాఁగ శలాక; గోళకము గుండు
నాఁగ, నుండన నరిఖండనప్రవీణ! 214

టీ గుళిక (గుళిగ), పూదె (పూజె) — బంగారు మున్నగువాని చిన్న పూసపేళ్లు; రాహొడి = జాతిపై రాచినపుడేర్పడు బంగారు మున్నగువాని పొడి; సలాకు (సలాక) = కమ్మి (శలాక); గుండు, ఉండ = గుండ్రని వస్తువు పేర్లు.

తే. లోహదళమగుఁ దగటన; లోహశకల
మమరు రవయనఁ; దప్తలోహద్వయంబు
మడ్డనంగను, జడియన మందరాద్రి
కందర క్రీడ నాథంగ! సుందరాంగ! 215

టీ. తగటు (తగడు) బంగారు మున్నగువాని రేకు; రవ (రవ్వ) = బంగారులోనగు లోహముల ముక్క; మడ్డు, జడి — కరఁగించిన లోహము పేళ్లు.

క. సతతము పచ్చ యనన్ మర
కతనామం బొప్పుచుండుఁ; గ్రాలున్ గారు
త్మతము గరుడపచ్చయనన్;
రతియనఁ దత్కాంతి వెలయు రతిపతిమథనా! 216

టీ. పచ్చ = మరకతమణి (ఆకుపచ్చని రత్నము); గరుడపచ్చ = గారుత్మతమణి; *రతి = పచ్చయొక్క కాంతి.

---

* ఈ శబ్దమునకు 'పచ్చల తూనికయందలి యొక యెత్తు' అను నర్థము సైతము కలదు. చూ. శబ్దరత్నాకరము, పుట 660.

క. ముత్తెమనన్, ముత్యంబన
ముత్తియమన మౌక్తికాఖ్య మొనయుచునుండన్;
పొతుగను దద్విశేషం
బత్తుం దారమన నాణియ, సుపాణియనన్. 217

టీ. ముత్తెము, ముత్యము, ముత్తియము — మౌక్తికముల పేళ్లు; తారము, ఆణి (ఆణియ), సుపాణి — వేర్వేఱు రకముల ముత్యముల పేర్లు.

క. వనరుహరాగంబగుఁ గెం
పన; నదియె వన్నె తక్కువ యయినం గరప
క్కనఁ జెల్లు; విడియనాఁ ద
ద్ఘనదీప్తి తనర్చు నీలఘనజిద్గ్రీవా! 218

టీ. కెంపు = పద్మరాగమణి (మాణిక్యము); కరపక్క = వన్నె తక్కువగా నుండు నొక విధమగు కెంపు; విడి = కెంపుయొక్క కాంతి.

తే. మూలరాలనఁగా, మగఱాలన, గురు
జాలనంగను బొలుచు వజ్రాల పేర్లు;
వెలయుఁ దత్ప్రతి తలుపునా; విద్రుమాఖ్య
పగడములు, మెర్గురిక్కలనఁగ నగేశ! 219

టీ. మూలరాలు, మగఱాలు, గురుజాలు — వజ్రముల పేర్లు; తలుపు = వజ్రమునకు మాఱుగా నుపయోగించెడి వజ్రమువంటి మణి; పగడములు, మెఱుఁగురిక్కలు — పవడముల పేళ్లు.

క. కఱిగండ్లు, కప్పురాలన
హరినీలము లలరు; మణిసమాఖ్య మెఱయు నే
త్తెర రతనము, మానికమన
సరభసగతిఁ బటికమనఁగ స్ఫటికంబు శివా! 220

టీ. కటిగండ్లు, కప్పురాలు — ఇంద్రనీల మణులపేళ్లు; రతనము, మానికము — అన్నివిధములైన మణుల (రత్నముల) పేళ్లు; పటికము = స్ఫటికశిల.

క. పొంగారు హిరణ్యము పొన్,
బంగారు, పసిండి, పసిఁడి, పైఁడి, పయిఁడి, హొన్,
బంగరు, పుత్తడి, సొన్నన
బుంగవకేతన ! తపస్వి పుంగవవరదా ! 221

టీ. పొన్, బంగారు, పసిండి, పసిఁడి, పైఁడి, పయిఁడి, హొన్, బంగరు, పుత్తడి, సొన్న (సొన్నము) — బంగారము పేళ్లు.

క కనక శ్రేష్ఠంబగుఁ గుం
దన, మపరంజనఁ, గడానినా, మేలిమినాఁ
గ, నుదిరన, జాళువాయన
దినకరకోటి ప్రకాశ ! దితిజ వినాశా ! 222

టీ. కుందనము, అపరంజి, కడాని, మేలిమి, ఉదిరి, జాళువా — స్వచ్ఛమై, శ్రేష్ఠమైయుండు కనకము పేళ్ళు.

సీ. రజతాభిధంబు పరఁగు మడికాసన;
నారకూటాఖ్య పెంపారుచుండు
నిత్తడినాఁగను, బిత్తళియనఁగను;
కంచు అనంగను గాంస్య మొప్పు;
రాగినాఁ దామ్రంబు రాగిల్లుచుండు; వం
గము ప్రకాశించుఁ దగరమనంగ;
నాగాఖ్య సీసమనాఁగ; నశ్మపుసార
మినుమనః; నుక్కన నెసఁగుఁ దద్వి

తే. శేషనామంబు; త్రుప్పనఁ, జిలుమనఁగఁ,
త్రుక్క నా లోహముల సంజ్ఞ దోఁచుచుండు;
గాజనంగను గాచము గ్రాలు సర్వ
సాధు సంతాన! తుషితనిర్జరవితాన! 223

టీ. మడికాసు = వెండి; ఇత్తడి, పిత్తళి (పిత్తడి) — ఇత్తళిలోహము పేర్లు; కంచు = కాంస్యలోహము; రాగి = తామ్రము; తగరము(తవరము) = తెల్లని యొక లోహము (వంగము); సీసము = సత్తు — అను పేరుగల యొక లోహము; ఇనుము = అశ్మసారము (శిలల సారము); ఉక్కు ఇనుము యొక్క విశేషము (శుభ్రపఱచిన యినుము — దీనినే 'అయస్కార' మని యందురు); త్రుప్పు (తుప్పు), చిలుము, త్రుక్కు — లోహముల మాలిన్యము పేర్లు; గాజు = కాచము.

తే. కాచచషకాహ్వయము పింగాణి, కుప్పి,
కుప్పె, కుప్పియు; హింగుళి గొజిలు నింగి
లీకమన; హరితాళ మోలిం దనర్చు
హారిదళంబనఁ బోషిత హరిదధీశ! 224

టీ. పింగాణి, కుప్పి, కుప్పె, కుప్పియ (కుప్య) — గాజు గిన్నె పేళ్ళు; ఇంగిలీకము = ఎఱ్ఱని రంగుదినుసు (హింగుళి); హరిదళము, (అర్దళము) = పసుపుపచ్చని యొక విధమైన రంగుదినుసు.

క. సిందూర నామధేయము
చెందిరమనఁ; దూదినాఁగ క్షితిలోఁ జెల్వా
రుం దూలము; పెర, తెట్టె యు
నందగు క్షౌద్రపటలంబు నందిపతాకా! 225

టీ. చెందిరము = రససిందూరము; దూది = కార్పాసము; పెర, తెట్టె (తుట్టె) — తేనెపట్టు పేళ్ళు.

క. జున్నును, దేనెయునంగను
జెన్నొందుఁ మాక్షికంబు; సిక్థాభిధ సం
పన్నమగు మైనమన నా
పన్నజనోద్ధార! నవ్య పన్నగహారా! 226

టీ. జున్ను, తేనె — మధువు పేళ్ళు; మైనము (మయినము) — తేనెతెట్టెయందలి ఘనపదార్థము (మధూచ్ఛిష్టము).

ఆశ్వాసాంతము

శా. శ్రీసాలూరు పురానుషంగ! శయరాజీవస్థ సారంగ! గౌ
రీ సీమంతవతీమణీహృదయ నీరేజాత సద్భృంగ! దు
ర్వాసో వ్యాస వసిష్ఠ కుంభజ ముఖవ్యాసంగ! యూకాశ గం
గా శీతాంశు నిభాంగ! పంచముఖలింగా! పుంగవాశ్వోత్తమా!

క. చాణూరవైరి బాణా!
బాణదశాస్యావన ప్రభావధురీణా!
రీణ కృతహిత కృపాణా!
పాణౌకృత గిరిసుతా! సుపర్వ ప్రణుతా! 228

మాలిని

నిరవధిక సమాఖ్యా! నిందితాబ్జేందుభాఖ్యా!
పరమ శివ సమాఖ్యా! ఖండనత్వ్రాభిముఖ్యా!
సరస సుగుణ ముఖ్యా! శాంకరీ దత్తసాఖ్యా!
ఖరకరజిదభిఖ్యా! కంసభిద్బద్ధసఖ్యా! 229

గద్య

ఇది

శ్రీమత్పంచ ముఖేశ్వరానశ్వర
శశ్వ దనుకంపా సంపాదిత
కవిత్వ మహత్త్వ సంపత్సంపన్న
సమున్నతామలాపురాన్వయోత్పన్న
యవిచ్ఛిన్నానారత శివార్చనారత
కాశీపతి సమాఖ్య తనూజాత *బుధజన విధేయ
సన్న్యాసి నామధేయ కవి ప్రణీతంబయిన సర్వాంధ్రసారసంగ్రహం
బను నైఘంటుక శాస్త్రంబునందు ద్వితీయాశ్వాసము.

* * * *

శ్రీమదుమారమణీమణీ ప్రమథగణ సమేత
శ్రీమత్పంచముఖేశ్వరార్పణమస్తు.

---

* ప్రథమాశ్వాసాంతమున 'సకల విద్వత్కవి విధేయ సన్న్యాసి నామధేయ ప్రణీతంబయిన' — అని కలదు.

సర్వాంధ్ర సార సంగ్రహము

తృతీయాశ్వాసము

క. శ్రీ మేనకాత్మజేశ! స
దామేనకజాతభవ శతక్రతు సుర రం
భామేనకాది యుక్త స
భాపధ్యాసీన విభవ! పంచముఖేశా! 1

వ. అవధరింపుము. 2

శూద్ర వర్గము

ఆ. తెలుఁగు శూద్రనామములు నాలవ కొలంబు
వాండ్రునాఁగ, గాఁపువాండ్రనంగ;
దద్విశేషములని విద్వజ్జనములండ్రు
వెలమ, రెడ్డి, కమ్మ, బలిజెయనఁగ. 3

టీ. నాలవ కొలంబువాండ్రు, కాఁపువాండ్రు—శూద్రుల నామములు; వెలమ, రెడ్డి (రడ్డి), కమ్మ, బలిజె — శూద్రజనుల యందలి విశేష నామములు.

సీ. కుంభకారకుఁ డొప్పుఁ గుమ్మరియనఁగ; మా
లాకార సంజ్ఞ చెలంగుచుండుఁ
బూలమ్మువాఁడన, మాలకరియనంగ;
నంచులవాఁడన మించు నవనిఁ
జిత్రకార్యభిధఁబు; చికిలివాఁడన నస్త్ర
మార్జికాస్త్రకాఖ్య మహిఁ దెలంగు;

నేతకాఁడనఁగను, నేతరి, మగ్గరి

యనఁ జనుఁ దంతువాయాఖ్య; చర్మ

తే. కారియా ముచ్చెవాఁడు, గొడారినాఁగ;

మంగి, మంగలి యన క్షురి; మను రజకుఁడు

చాకి, మడివాలు నాఁగను; శౌండికుఁడగు

నీడిగెయనంగఁ, గల్లమ్ము వాఁడన శివ! 4

టీ. కుమ్మరి = కుంభకారకుఁడు; పూలమ్మువాఁడు, పూలకరి—పూలమాలలు కట్టి యమ్మువాని (మాలాకారుని) పేళ్లు; అంచులవాఁడు = చిత్రకారుఁడు; చికిలివాఁడు (చికిలికాఁడు) = ఆయుధములకు మెఱుఁగు పెట్టువాఁడు; నేతకాఁడు, నేతరి, మగ్గరి—వస్త్రములు నేయువాని పేళ్లు; ముచ్చెవాఁడు, గొడారి—చర్మకారుని పేర్లు; మంగి, మంగలి—క్షౌరికుని పేళ్లు; చాకి, మడివాలు—రజకుని పేళ్లు; ఈడిగె (ఈడిగ), కల్లమ్మువాఁడు—కల్లుతీసి యమ్మెడు వాని పేరులు.

తే. మను నయస్కార సంజ్ఞ కమ్మరియనంగ;

మించు కాంస్యకరుం డొప్పుఁ గంచరి; యగ

సాలి, సొన్నారియనఁగఁ, గంసాలినాఁగ

స్వర్ణకారాభిధానంబు పారసి యన. 5

టీ. కమ్మరి (కనుమరి) = ఇనుపపనివాఁడు; కంచరి = కంచుపని చేయువాఁడు; అగసాలి, సొన్నారి (సొన్నరి), కంసాలి (కమసాలి), పారసి—స్వర్ణకారుని పేళ్లు.

తే. గ్రావకారాహ్వయ మొసంగుఁ గాసెవాఁడ

నంగ; వర్ధకి దనరు వడ్రంగియనఁగ;

గులిపి, మేకలవాఁడన, గొల్లయనఁగ

నలరు జాబాల సంజ్ఞ, బాలాబ్జధారి! 6

టీ. కాసెవాఁడు = జాతి పనివాఁడు; వడ్రంగి = కొయ్యపనివాఁడు (వర్ధకి); కులిపి (కురుప). మేకలవాఁడు, గొల్ల—గొల్లవాని పేళ్లు.

క. నంబియనఁగఁ, దమ్మలియనఁ,
దంబళి యన దేవలాభిధానము ధరలో
నం బిరుదు గాంచు వితత ని
తంబ స్థిత కృత్తి చేల! తాత్త్వికలోలా! 7

టీ. నంబి, తమ్మలి, తంబళి—దేవలుని (గుడిలో పూజచేయువాని) పేరులు.

ఆ. వఱలుఁ బూఁటకూళ్లవాఁడనఁ బాచక
సంజ్ఞ; జంగమనఁగ జంగమాభి
ధంబు; వాసుదేవదాసాఖ్య దాసరి
యనఁగ సర్పరాట్శయన కదంబ! 8

టీ. పూఁటకూళ్ళవాఁడు = వంట వండి డబ్బుగైకొని పూటకూళ్లు పెట్టువాఁడు; జంగము = శివభక్తుఁడు; దాసరి = విష్ణుభక్తుడు.

ఆ. తెలికవాఁడనంగఁ దిలఘాతుకాభిధ
మెఱయు; వేణుకారి మేదరయన,
మేదరి యన నొప్పు; దూదేకువాఁడు పిం
జారినా మతంగజారి శౌర్య! 9

టీ. తెలికవాఁడు = గాండ్లవాఁడు; మేదర, మేదరి—వెదురుతో తడికలు మున్నగునవి యల్లువాని పేళ్ళు; దూదేకువాఁడు, పింజారి—దూది నేకి పరుపులు కుట్టెడివాని పేళ్ళు.

క. పలుమఱు శాంఖికుఁడగు సం
ఖులవాఁడనంగ; మణికారకుండలరున్ సా

నలవాఁడనంగ, మఱి

పూసలవాఁ డనఁగాను నవకిసలజిచ్చరణా! 1

టీ. సంకులవాఁడు = శంఖపుఁజనివాఁడు; సానలవాఁడు, పూసవాఁడు—రత్నములను సానపట్టుట, పూసలు తయారు చేయుట మున్న పనులు చేయువాని పేళ్ళు.

తే. మాయదారియనా, మటుమాయకాఁడు,
మాయలాఁడనఁ, డకటొంకు, మతకరియన,
డవళి, కైలాటకాఁడనఁ, డంకు, టక్క-
రనఁగ మాయావి పేళ్ళు మాయా విదూర! 1

టీ. మాయదారి, మటుమాయకాఁడు, మాయలాఁడు, టకటొంకు మతకరి, డవళి, (రవళి), కైలాటకాఁడు, టంకు, టక్కరి—మోసగా (మాయావి) పేళ్ళు.

సీ. కటికవాఁడన మాంసిక ప్రఖ్య; నట్టువు
నా, నట్టువుఁ డనంగ నటుఁడు; భూత
ధాత్రి సుతారినా సూత్రధారక సంజ్ఞ;
తాళగిరియనంగఁ దాళధారి;
సుతికాఁడనంగను శ్రుతివిధాయి తనర్చు;
గాణయంచనఁగను గాయకుండు;
వైణికాఖ్య యెసంగు వీణెకాఁడు; నుభయ
కారి యొప్పను బయకాఁడనంగఁ;

తే. దేజరిలుఁ జారణాభిఖ్య దిమ్మరి యనఁ;
గొఱలు లఘువిద్యవాఁడు దొమ్మరియనంగ;

గారడీఁడనఁగా నుర్విఁ గ్రాలు నైంద్ర
జాలికుఁడు మించు విగత ద్విజాలి కుటిల! 12

టీ. కటికవాఁడు = మాంసమమ్మెడివాఁడు; నట్టువ. నట్టువుఁడు — నటుని పేళ్ళు; సుతారి = సూత్రధారుఁడు; తాళగిరి = తాళము వాయించు వాఁడు; సుతికాఁడు = శ్రుతివేయువాఁడు; గాణ = గాయకుఁడు; వీణెకాఁడు = వీణ వాయించువాఁడు; బయకాఁడు (బయకారి) = ఉభయకారి (జంత్ర గాత్రములు రెండిటియందు నైపుణ్యము గలవాఁడు); త్రిమ్మరి (త్రిమ్మరీఁడు) చారణుఁడు (సంచార శీలుడైన గాయకుఁడు లేదా నటుడు); దొమ్మరి = గడకట్టి యాడుట మున్నగు లఘువిద్యలను ప్రదర్శించువాఁడు; గారడీఁడు = కనుకట్టు విద్య (ఇంద్రజాలము) చూపెడువాఁడు.

ఉ. వైతనికాఖ్య సంబళమువాఁడు అనంగను, కూలికాఁడునా,
జీతపువాఁడు నాఁగను బ్రసిద్ధి గనున్ బుధకోటి మెచ్చఁగా;
భూతలమందు బెస్తయన, బోయఁడు, మోపరి, బోయి నాఁగ వి
ఖ్యాతిగ భారవాహక సమాఖ్య తగున్ దివిషద్విషద్ధరా! 3

టీ. సంబళమువాఁడు (సంబళకాఁడు), కూలికాఁడు (కూలివాఁడు), జీతపువాఁడు (జీతగాఁడు)— వేతనముగైకొని కాయకష్టము చేయువాని పేళ్లు; బెస్త, బోయఁడు, మోపరి, బోయి — పల్లకీలు మొదలగు బరువులను మోయువాని పేళ్లు.

తే. మాలఁడన, సురియాళువు, మాల, తోఁచ,
తోటినాఁ బ్లవనామమౌ; దొరలు మాది
గయన, నాసాది, గోసంగి యనఁగ, గూబ
రియన మాతంగసంజ్ఞ గౌరీకళత్ర! 14

టీ. మాలఁడు, సురియాళువు, మాల, తోఁచ, తోటి—చండాలుర పేళ్లు; మాదిగ, ఆసాది, గోసంగి, గూబరి— చర్మకారుని పేళ్లు.

సీ. మాదిగవానితో మాదిరియగుఁ గొమ్ము
కాఁడన; నెఱుకలవాఁ డనంగ
మించు నిషాదుండు; చెంచన శబరుండు;
మెంచనా మ్లేచ్ఛుండు మెచ్చఁదగుఁ; దు
రుష్కుండు తురకనా రంజిల్లుచుండు; మృ
గయుఁ డిలలో వేటకాఁడనంగఁ;
గుక్కన, వేఁపినాఁ గుర్కురంబగు; నల
ర్కము వెఱ్ఱికుక్కన; నమరు విశ్వ

తే. కద్రు జాగిలమన; బుఱుకడమనంగ
నుడుపవేఁపగు; భషకగళోరురజ్జు
దనరు సడికియ్యనా; మృగదంశకాష్ఠ
కాపంతమనఁగను కాష్ఠ చేల! 15

టీ. కొమ్ముకాఁడు = కొమ్ము నూఁదెడి మాతంగుఁడు; ఎఱుకల వాఁడు = ఎఱుక చెప్పుజాతికిఁ జెందినవాఁడు; చెంచు = శబరుఁడు (అటవికుఁడు); మెంచ (మెచ్ఛ) = మ్లేచ్ఛ జాతివాఁడు; తురక = తురుష్క జాతియుఁడు; వేటకాఁడు = వ్యాధుఁడు; కుక్క, వేఁపి (బేఁపి)—కుక్క పేరు, వెఱ్ఱికుక్క అలర్కము; జాగిలము = వేఁటకుక్క (విశ్వకద్రువు); బుఱుకడము = ఉడుములను వేఁటాడు కుక్క; సడికియ్య = కుక్కమెడకుఁ గట్టెడి త్రాడు; కాపంతము = కుక్క మెడకుఁ గట్టెడి కఱ్ఱ.

తే. దొంగ, జాజరకాఁడన, దోఁపరియన,
ముచ్చు, తెక్కలికాఁడన మోషకాఖ్య
వఱలుఁ; బొలపరియనఁ, దెరువాటుకాఁడ
నంగ మార్గమలిమ్లుచనామ మధవ! 16

టీ. దొంగ, జాజరకాఁడు (జాజిరికాఁడు), దోఁపరి, ప్రుచ్చు, తెక్కలికాఁడు—చోరుని పేళ్లు; పొలపరి, తెరువాటుకాఁడు — దారి దోఁపుడుగాండ్ర పేర్లు.

ఆ. తగు సురంగకారి తస్కరసంజ్ఞలు
కన్నగాఁ డనంగ, గండి దొంగ;
ముడియ విడుపనంగ, ముళ్లువిప్పెడు వాఁడ
నంగ జాహ్నవీ భుజంగతిలక ! 17

టీ. కన్నగాఁడు, గండిదొంగ—కన్నపుదొంగ పేరులు; ముడియ విడుపు, ముళ్ల విప్పెడువాఁడు—ముల్లెల ముడులు కత్తిరించెడి తస్కరుని (జేబుదొంగ) పేళ్లు.

తే. బందికారి తనర్చును బందికాఁడు
నాఁగ; దొరకోలు సన్న్యాసినాఁగ వేష
ములు వహించియు నమ్మించి మొనసి పిదప
నాఁచుకొనువాఁడు రాజతనగనివాస ! 18

టీ. బందికాఁడు (బందెకాఁడు) = బందిపోటుదొంగ; దొరకోలు సన్న్యాసి = దొరవలె (సభ్యునివలె) వేషము ధరించి, నమ్మించి, మోసగించు చోరుఁడు.

క. మెలఁగున్ చౌర్యాఖ్యలు తె
క్కలియన, దాపాయనంగఁ, గను గిలుబన, ప్రు
చ్చిలియన, దోఁపుడునా, దొం
గలికము, దోఁగురు అనంగఁ గౌటిల్యహరా ! 19

టీ. తెక్కలి, దాపా (దావరము), కనుగిలుబు (కనుగిలుపు), ప్రుచ్చిలి (ప్రుచ్చిమి), దోఁపుడు, దొంగలికము (దొంగలీకము), దోఁగురు—దొంగతనము పేళ్ళు.

క. బడి *గూఢనివసతికిఁ దగు
జుడుఁగు, కికురు, క్రిక్కు, పిక్కు, జుడుఁగుడునాఁ, మొ
ర్గుడునాఁ, గికురింపనఁ, బొం
చడమనఁ, గికురింతనా వెసన్ వంచనమా. 20

టీ. జుడుఁగు, కికురు, క్రిక్కు; పిక్కు, జుడుఁగుడు, మొర్గుడు (మొఱఁగుడు), కికురింపు, కికురింత——మోసము (వంచన) పేర్లు; పొంచడము = దాఁగి వేచియుండుట (గూఢవసతి).

చ. పొరిఁబొరిఁ గూటయంత్రమగు బోనన, బొందనఁ; బక్షిబంధనం
బురియనఁ, నుచ్చునాఁగ భువినొప్పు; బిసంచన, మీటయంచునా
గిరిఁగొనుచుండు నుత్పతనకీల మహాభిధ; యేతమంచనా
ధర ఘటయంత్ర సంజ్ఞ దగుఁ దాపస తాప సమీరణాహిపా! 21

టీ. బోను, బొండ—ఎలుకలు, పందికొక్కులు మున్నగు జంతువులను బట్టుట కుపయోగించు సాధనము పేళ్ళు; ఉరి, ఉచ్చు—పక్షులను బంధించుట కుపయుక్తమగు వలపేర్లు; బిస, మీట—ఏతములు మున్నగునవి కదలుట కాధారమగు చీల పేరులు; ఏతము = ఘటీయంత్రము.

క. భ్రమదంతూత్పాదనయం
త్రము తనరున్ రాట్నమనఁగఁ; దద్బంధన సూ
త్రము వడియన; గిరకయనా
భ్రమకము; కదురనఁగ [illegible] 22

---

